SRIRAMACHENDRA VILASAMU.

(PRABANDHAM.)

BY

GUNDU LAKSHMANA SASTRY

VELANGI.

1st Edition 1000 Copies.

PRINTED AT THE SARASWATI PRESS,

COCANADA.

1914.

[Annas 12.

శ్రీరస్తు.

శ్రీసీతారామచంద్ర పరబ్రహ్మణేనమః.



శ్రీరామచంద్రవిలాసము.

అను ప్రబంధము

గుండు లక్ష్మణశాస్త్రిచే రచియింపఁబడి

శతావధానులు

తిరుపతి వెంకటేశ్వరకవి సార్వభౌములచే

బరిష్కరింపఁబడి

మొదటికూర్పు 1000.

శ్రీ సరస్వతీ ముద్రాక్షరశాలయందు చాకీ చిన సూర్యారావుచే

ముద్రింపించి గ్రంథకర్తచే బ్రకటింపఁబడియె.

1914.

వెల రు 0-12-0.

శ్రీరస్తు.

సీ. శ్రీమార్న్ని కులసుధా ♦ సింధురాకాశశి, ముదునూళ్ల గోత్రజుం ♦ డుదితయశుఁడు
పాపయ్యయనుపేరఁ ♦ బరగునొక్కఁడు ఘనుం, డతనిపుత్రుఁడుసుబ్బ ♦ యాఖ్యుఁడలరు
నతనికి రెండవ ♦ యాత్మజుండై యొప్పె ♦ రామయాఖ్యుఁడు యశో ♦ రాజితుండు
నారామయాఖ్యున ♦ కర్ధాంగలక్ష్మియై, యమ్మన్నయను సాధ్వి ♦ యశముఁగాంచె.

తే. నట్టి రామాహ్వయునకున ♦ మ్మన్నయనెడు, సతికినుదయించి రిద్దరు ♦ సుతులు ఘనులు
వారిలోఁ బెద్దవాఁడుగాఁ ♦ బ్రబలియుండె, సూరయాఖ్యుఁడు సత్కవి ♦ స్తోమనుతుఁడు.

మ. కరుణాసాగరుఁ డర్థిబృందసురలో ♦ కక్ష్మాజమున్ జానకీ
పగపాదాంబుజ భక్తియుక్తుఁడు యశో ♦ వ్యాప్తాఖిలాశుండునుం
బరమార్గాదగుఁడిష్టతేజుఁడమల ♦ స్వాంతుండు ధర్మాత్ముఁడై
ధరభాసిల్లెను సూరయాఖ్యఘనుఁడే ♦ తన్మాత్రుఁడే; చూడఁగన్. 2

సీ. హరిపురాణచరిత్ర ♦ లనవరతంబుగా, నాలించుచుండున ♦ వ్యాజభక్తి
ధర్మకార్యములన్న ♦ ధనమెంతయైనఁదా, నిచ్చుచుండును జను; ♦ లెచ్చుకొనఁగ
నధికశత్రువుఁడైన ♦ నార్తిచేతను జేరఁ, గాపాడునవ్వానిఁ ♦ గరుణతోడఁ
బుణ్యాంబుఁగీర్తినిఁ ♦ బొందువాడౌటచే, సత్యంబుఁదప్పక ♦ సంచరించు.

తే. నట్టిసుగుణాళికాకర ♦ మైతనర్చు, నమితయశుఁడైనయీసూర ♦ యాఖ్యఘనుని
బహుళసంస్తుతిజేయనా ♦ వశమెయితని, సహజసుగుణాళినే యెన్నఁజాలమనఁగ. 3

తే. పుడమినొప్పెడివేట్లపాలెమ ♦ న్పురమునందు, బ్రథితసుగుణుండువల్లూరి ♦ వంశజలధి
కువలయేశుఁడు నుప్పిర్ల ♦ గోత్రజుండు, సుబ్బయాఖ్యుఁడు దనరుని ♦ స్తులయశుండు.

తే. ఆతనికి శ్రీమహాలక్ష్మి ♦ హరికిఁబలెను, భార్యయైయొప్పె మహాలక్ష్మి ♦! పరమసాధ్వి
యన్నిసుగుణంబులకు నామె ♦ యాకరమన, నామెసుగుణాళి నెన్నశ ♦ క్యంబెతలఁప.

ఉ. అమ్మహనీయదంపతుల ♦ కాత్మజయై ప్రభవంబుఁ జెంది సూ
రమ్మయనంగ నొప్పు సతి ♦ యామహాలక్ష్మినిఁ బోలియుండె సు

త్యమ్ముగనిక్కమె సద్గుణము ♦ లన్నియు నెన్నఁగ వాగధీశుఁడే

బమ్మయుఁ జాలఁడన్నఁ బెఱ ♦ వారికిశక్యమె యెంచిచూడఁగన్, 6

తే. అట్టి సూరమ్మ యానూరి ♦ యాఖ్యఘనుని, జాయయై యొప్పె సూర్యాని ♦ జాయపోలె,

వాని పదపద్మములయందు ♦ భక్తినిలిపి, నిత్యమును గొల్చు నీభామి ♦ నీమతల్లి 7

ఉ. దంపతులిద్దరున్నవిని ♦ ధర్మవిధాదరులౌట చింత్యమీ

దంపతులిద్దరున్సకల ♦ ధర్మసమాదరులైరి బాపురే

సంపదలున్న సంతసమె ♦ సంపద నేయశమొందు వారిదే

యింపగుజన్మమానుధన ♦ మెంతయుకూర్చినఁ గీర్తిగల్గునే 8

ఉ. ఇంపగురీతి నేనురచి ♦ యించిన యీరఘురామ గాథనీ

దంపతులొక్కనాఁడు విని ♦ తత్క్షణమీకృతి వేడ్కతో డము

ద్రింపనయాచితంబుగనె ♦ తృప్తిగవిత్తమొసంగి దీనిము


ద్రింపగఁ జేసినార హహ ♦ దేవునియందలి భక్తియెట్టిదో. 9

శా. ఆరోగ్యంబును బుత్రసంపదయు ధ ♦ ర్మాసక్తి దీర్ఘాయువున్

భూరత్నాశ్వకరీంద్ర గోకనకస ♦ మ్యగ్భాగ్యాది సంపత్తులం

దోరంబౌగతినిచ్చుచుండి మదిసం ♦ తోషంబుతో వీరినిన్

శ్రీరామాహ్వయుఁడైన బ్రహ్మమెపురుషున్ ♦ శ్రీనారఁ బాలించుతన్. 10



పీఠిక

శ్రీరామచంద్రవిలాసము:— ఇది రామాయణమునందలి బాలకాండములోనికథ మాత్రముం దెలుపు కావ్యప్రాయమైన పురాణము. బాలకాండకథమాత్రమే చెప్పుటచేతం గావ్యోచితములగు కొన్నివర్ణనలిందు లేకపోవుటచేఁ దత్ప్రాయమనవలసివచ్చినది కాని యితరకారణములచేఁ గాదు. ఇక్కవి పేరి పేరయ్యశాస్త్రులవారివద్ద వ్యాకరణశాస్త్రము నభ్యసించిన విద్వాంసుఁడు. కావున నిప్పటియాంధ్రకవులు పెక్కుమందికి గలిగిన లోప మిక్కవికి గానరాదు. నాటకశకమని చెప్పందగు నీకాలంబున నాటకసంఘంబులలో నటవేషము వేయువారు గూడ నాటకము వ్రాయు నీసమయంబునఁ గావ్యము వ్రాయువారే కానరారు. ఎవ్వరో యొకరిద్దరున్నను తగిన పాండిత్యముండుట దుర్లభము. యిక్కవి యిట్టి యుభయభాషాధురీణుండు ననూచానసంప్రాప్తకవితామాననీయుండు నగుటచేతనే మొదటం గావ్యనిర్మాణమున కుపక్రమించెం గాని కానిచో నాటకమే వ్రాయనెంచును. ఇందలి కవిత్వధార నిరర్గళమైనది, ఔచిత్యము శబ్దసంగ్రథననైపుణ్యము ప్రాచీనులకంటె కొంచెము తీసిపోయినను నధునాతనులకుం దీసిపోదు. ఇక్కవి నీతిబోధకములగు నర్థాంతరన్యాసములను గూర్చుటయందు గడు నేర్పరి; స్వభావోక్తియందు గూడ మిగుల నైపుణ్యము గలవాఁడు, కథపురాణకథ గదా యని ప్రకృతార్థోపస్కారకంబగు శ్లేషయందేమి మఱియు నితరాలంకారములయందేమి యిక్కవి నైపుణ్యముం జూపకపోలేదు.

ఈచెప్పిన విషయములు సత్యములని తెలుపుటకై స్థాలీపులాకన్యాయముగఁ గొన్నిపద్యములీక్రింద నుదహరించుచున్నాము గాన కవితాసారస్యసంగ్రాహిణియగు మతిగల మతిమంతులందరు చవిచూచి యానందింతురు గాత.

క. చిబుకలపలుకులరీతినిఁ గులుకును బుట్టించు ముద్దు ♦ కొమరులు చెంతం
బలికెడి పలుకులు వినఁగల కలిమికి మరి యొండు సాటి ♦ కలదే చూడన్.

ఉ. పెందొడఁ జేర్చి నందనులఁ ♦ బేరునఁ బిల్చుచుఁ జెంచు దువ్వనుం
బొందుగ దేహము న్నివిరి ♦ ముద్దులఁ బెట్టుచు ముచ్చటాడుచుం
గందువు మాటలాడినఁ బ ♦ కాపక నవ్వుచు నుండువారి యా
నందము వంటిసౌఖ్యమును ♦ నాకము గీకము నీయ నేర్చునే.

చ. సరసుల మధ్యమందినను ♦ సాగరజాస్థితి గల్గియుండినం
బరుఁడగు రాజునొక్కనిని ♦ భావరిఁ జెంతను జూచుచుండియు
న్వరుఁ డపరాశఁ బోయినను ♦ వానినె కోరును బద్మినుల్విభా
వరిఁ దమవక్త్రము ల్మొగిడఁ ♦ బద్మిని కీగుణ మస్త మేకదా.

చ. తనకు లభించుభర్త విన ♦ తాసుతవాహనుఁడంచు నెంచి పూ
జనములు సేయ కాతనిన ♦ శంబున నుండక వానిరోసి మం
తనమున నారునిం గలసి ♦ ధర్మముఁ బోకడఁబెట్టునట్టి యా
వనితనుబట్టి యగ్నిఁ బడ ♦ వైచినఁ బాపములేదు రాఘవా.

(ఇందలి కొన్ని యర్థాంతరన్యాసములు మాత్రమే సూచించితిమి చూడుడు)

1 మధుపాయిత్వము గల్గువారికిల సన్మార్గంబు సిద్ధించునే.

2 విస్తారబలాఢ్యవైరమున సౌఖ్యము లబ్బునె యెంతవారికిన్.

3 నడుమనుగల్గు సంపదలనమ్మిన మోసమురాదెయేరికిన్.

4 ఎక్కుడు బుద్ధియున్న లభియింప నిసుండగుగాదె యేరికిన్.

5 విత్తముగలవారికేగుదురు తద్రిపుతత్సఖిశేరరెవ్వరున్.

6 క్షమపయి నెంతవారికిని గాలముచెల్లిన నిల్వశక్యమే.

7 భాతిగనెచ్చటన్ సుజనవైరము మేలొడగూర్చు గాదొకో.

యిది పురాణప్రచారకులకును గావ్యపాఠకులకుం గూడదగియున్నది. సీతావివాహఘట్టమున సీతావర్ణనము యౌవనవతీవర్ణనముగా గాన్పించుచున్నను స్త్రీవర్ణనామాత్ర వ్యాపకబుద్ధితో వర్ణించినదియే కాని సీతయప్పటికి యౌవనవతి కాదని యెఱుఁగకవర్ణించినదికాదను మాయభిప్రాయమును బాలకాండములోని యవాంతరగాథలను గూడ సూచించి వదలిన యీకవి రామాయణజ్ఞతయే దృఢపరచుచున్నది. కావ్యప్రకాశికాకారోక్తములగు కవితోత్పత్తి హేతువులన్నిటిలో "కావ్యజ్ఞశిక్షయాభ్యాస" యను హేతువు తనకసమగ్రమని యీకవి తలచుతలంపే మేమిందు సవరించితిమను మాటకు తావిచ్చినది గాని మేమిందు సవరించినది లేశమాత్రమునులేదు. యీకవి పజ్జియు రామాయణము నందలి యితరకాండములనుగూడ యిట్టికావ్యములుగా రచించి లోకోపకారమునుజేయుంగాతమని యాశీర్వచించుచు నింతటితో విరమించుచున్నాము.

ఇట్లు,

శతావధానులు,

తిరుపతి వేంకటేశ్వరులు.



శుద్ధపత్రిక.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు
1	1	గియుం	గుచుం
,,	5	గాధ	కాధ
2	24	ధూర్జటి	శ్రీహర్ష
3	8	హేర్లు	హేగు
5	10	యాడు	యైన
,,	15	యయ్యుం	యైభువిఁ
6	16	యాడు	యైన
,,	20	భూమి	భూము
7	15	రికే	రిక
,,	23	రఘు రాము దేవ	మదిలాసు తేశ
8	7	నను	యును
,,	13	గనియు	గనుచు
10	12	వారి	వాని
,,	23	చియు	చుచు
11	27	నిచ్చి	నిల్చి
13	9	గళ్లకు	గనులకు
,,	10	మలులుం	మందలుం
14	4	బలాజ్ఞతరావణకృ	పరాక్రమహీనతఁగృ
,,	19	నెదుట	యెదుట
17	1	కఁగల్లు	కకల్లు
,,	7	దత్తు	దత్త్వ
19	7	కర్మల	కర్మము
,,	9	కర్మఁజేయగ	కర్మమూనిన
,,	26	నదిఁగు	నద్రి
23	3	నగ్న	వీతి
24	7	పుఁస్త్రీభేదము	స్త్రీపురుషాకృతు
25	11	నగ్న	వీతి

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
25	16	పుం(స్త్రీ)	(స్త్రీ)పురుష
26	10	నెఱు	మెఱు
,,	27	భస్మ	భ్రాంతి
27	24	నగ్న	వీతి
28	15	భ్రా	భ్రాంతి
33	9	కర్మ్రల	కర్మముల
,,	18	గ్మ్రలను	గ్మములు
34	7	క్రి	క్రి
36	20	మాయ	మూము
38	18	ర్వాంర్తి	ర్వర్తిం
46	12	కౌతు	కౌతు
47	10	మట్టి	మన్ను
52	8	నలు	నము
,,	18	సుందరకా	శుభకరకా
53	21	సుందర	సౌందర్య
71	3	మొందు	మొందు
,,	10	గబు	గంబు
72	18	దెమ్మ	దెమ్మ
76	6	నుద	సుద
,,	21	కాను	కాము
79	24	సుందరంబు	సోమ్యగంబు
84	6	ధంతమోర్వ్యాళి	ధకారాదుల
,,	,,	గింప	గించు
85	3	చటుబోయె	చుర్గ్రశించె
85	4	దను	గన
,,	9	మున్ను	పాల
,,	,,	మయ్యు	మయు

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
88	13	పురిలో	లపురిన్
,,	24	ర్లంగని	రస్థుల
92	15	క్త్షో	గ్జషో
,,	20	సుందరవి	కాంతితతి
94	11	జేరి	జేరె
95	28	దర్భు	దనర్చు
96	9	శలాతా	శిసత్తా
,,	27	రంబుగలుగు	ధాంగియైన
97	20	సుందర	సౌష్ఠవ
99	8	ధగ్న	దర్న
100	9	తొలింరా	తొలింతా
102	19	గివి	తను
103	5	తయై	తమై
104	17	హాస్త	హాస్థ
106	12	ట్టకి	ష్కికి
,,	,,	సృట్టి	సృష్టి
109	3	దేరగబం	దెమ్మనిపం
112	21	విలాప	డలీల
113	23	శము	సము
,,	24	తసా	మదా
114	13	రాఘ్య	రాంగి
120	5	శతి	శతు
,,	7	స్తుల	స్థుల
,,	22	సుసు	కుసు
122	20	ఘన	జన
127	17	రణిం	రుడిం
134	22	ట్ల	ట్లట్


వితతస్వరూపాయ ♦ హృతభక్తతాపాయ ♦ భవ్యాభిధాయతు ♦ భ్యం నమోస్తు

ఇది 43 పేజీలో 14 వపఙ్క్తిగాఁ జదివికొనవలయును.

శ్రీరస్తు.

శ్రీసీతారామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీరామచంద్రవిలాసము.



ప్రథమాశ్వాసము.

శ్రీ గౌరీశివసన్నిధిం బరఁగియుం ◆ జేతోముదం బొప్పఁగాఁ
దాఁ గండభ్రమరాళిఁ దోలుమిష నా ◆ త్మశ్రోత్రముల్వీచుచుం
బాగొప్పం బితృదేహజశ్రమజలా ◆ భావక్రియాకారియై
రాగం గౌరీశుల కాత్మమోద మిడు వి ◆ ఘ్నాధీశ్వరుం గొల్చెదన్.

ఉ. శారదచంద్రికాధవళ ◆ చారుశరీర నిజాంఘ్రిభక్తమం
దార దళత్సరోజముఖి ◆ ధాతృమనఃప్రమదప్రదాత్రి వి
స్తారదయాప్రసన్నమతి ◆ సర్వసుధీజనసేవ్యమానయౌ
శారద సత్కృపాతతిని ◆ శారదుఁగా ననుఁ జేయుఁ గావుతన్. ౨

సీ. ఒకమోము భాషతో ◆ నెకసక్కెములు వల్కు, నవ్వాంగఁ జేసి తా ◆ నవ్వుచుండ
నొకమోము సారదా ◆ ధికమానులకు నాత్మ, విజ్ఞానపద్ధతి ◆ విప్పిచెప్ప
నొకమోము కృతజంతు ◆ సుకృతదుష్కృతఫల, సూచకముఖరేఖఁ ◆ జూచుచుండ
నొకమోము భువనసృ ◆ ష్టికలావిశేషంబు, నుపవిధాతలకుఁ దా ◆ నూదుచుండ
సరస నున్నట్టి రాజహం ◆ సంబుపైనఁ, గరము సాచియుం సత్యలో ◆ కమున నింపు
కొలువుకూటంబు లోపలఁ ◆ గూరుచున్న, యంబుజోద్భవుఁ గొల్తు మో ◆ దంబుతోడ.

శా. స్వేష్వగ్నింధనరూపరాక్షసతతిం ◆ బీతాంబరోద్భాసునిన్
విష్వద్ర్యజ్ఞురమానిముఖ్యకరుణా ◆ విస్ఫారికారుణ్ సుధా
ధీష్వాస్యుం జలజోద్భవాదిదివిష ◆ ద్వేద్యాత్మతత్త్వక్రమున్
విష్వక్సేనుని శ్రీహరి న్మనమునన్ ◆ వేమాఱుఁ గీర్తించెదన్. ౪

శా. ఎచ్చోట న్వసియింతు వచ్చట సిరుల్ ◆ హెచ్చొప్పట నిప్పచ్చరం
మచ్చోట న్వసియింప నిచ్చపడవో ◆ యబ్జాక్షపత్రాక్షి! నీ

సచ్చారిత్రము నుచ్చరింతు! నెపుడున్ ♦ సద్భక్తితోనుం జొచ్చియే
లచ్చి గ్రచ్చల నిచ్చనిచ్చలు ననున్ ♦ లాలించి పాలింపుమా. 5

మ. గిరిజానాథుడు శూలపాణి హరుడుం ♦ గీర్వాణవంద్యుండు శం
కరుఁ డాకాశధునీధరుండు శశభృ ♦ త్ఖండావతంసుండు భా
సురభోగీంద్రవిభూషితాంగుఁడు లస ♦ త్సూర్యానలాబ్జాక్షుఁడున్
వరదుండై ననుఁ గాచుఁ గావుత మహా ♦ వాత్సల్యముం జూపుచున్. 6

శా. శ్రీకంఠా సురవాహినీయుపతిసం ♦ సేవ్యాంఘ్రిచందఁగా నుత్తమాం
గీకారంబున నోసంగి నాకు వరమం ♦ గీకార మీరావస్సు నే?
నీకుం జెల్లెను గాక యంబుధిసుతా ♦ స్నేహాస్పదా నన్విచారు గౌ
రీకాంత స్మృతి నెంచెదన్ సుకవితా ♦ రీత్యాప్తికై నిచ్చలున్. 7

ఉ. శ్రీరఘురామచంద్రముఁడు ♦ శీతమయూఖసమాననుండు స
త్తారకమంత్రరాజజప ♦ తత్పరభక్తహృదంబుజాతసం
చారుఁడు జానకీవరుఁడు ♦ సారగుణుండు పరుండు నాదు హృ
త్సారససంస్థితుండగుచు ♦ సారదయ న్నను గాచుఁ గావుతన్. 8

తే. గీ. మంతనంబున శ్రీరామ ♦ మంత్ర మెపుడుఁ
జింతసేయుచు నానంద ♦ చిత్తుఁడై ని
తాంతపులకితగాత్రుఁడై ♦ యలరు బుద్ధి
మంతు గుణవంతు హనుమంతు ♦ మది నుతింతు. 9

చ. కవిత జనింప నేసుమతి ♦ కారణ మయ్యెనొ రామచంద్రుఁ డీ
భువి నవతీర్ణుఁడౌటకును ♦ మున్నె రచించె నెవండు జానకీ
ధవుని చరిత్ర మట్టి వర ♦ తాపసముఖ్యుని నాకుజాతునిం
బ్రవిమలభక్తితోఁ దలఁతు ♦ మతిస్ఫురత్తి పూర్ణతఁ జెంది భాసిలన్. 10

సీ. కాళిదాసమయూర ♦ లీలాశుకవ్యాస, భవభూతిబాణభా ♦ రవిమురారి
జయదేవధూర్జటి ♦ శంకరామరసింహ, మాఘబిల్హణముఖ్య ♦ మహితమతుల
వాగనుశాసన ♦ భాస్కరశ్రీనాథ, సోమతిక్కనయజ్వ ♦ రామరాజ
భూషణతిమ్మన ♦ పోతనాప్పయభీమ, రంగనాయకరామ ♦ లింగపెద్ద
నార్యముఖులను వరసంస్కృ ♦ తాంధ్రకవుల, లక్ష్యలక్షణకావ్యాళి ♦ లక్ష్యయశుల
భక్తిఁ దలఁచెద నాదు కా ♦ వ్యము విశేష, పూజ్యతను జెంది వర్ధిలఁ ♦ బుడమి నెపుడు 11

సీ. ఏఘనుసన్నిధి ♦ కేగి సూరులు శాస్త్ర సందేహరహితులై ♦ సంతసింతు
రేబుధుం డహిపవా ♦ గీశులు మెచ్చంగ, నహిపవాగీశత ♦ నమరం జెందె
నేశాస్త్రవిత్కర్త ♦ యాశాదశాస్త్రిణ, పరిధార్యచేలమై వ్యాప్తిం జెందె
నేవిపశ్చిన్మణి ♦ యిలంగల బుధులలోం, జక్రవర్తి యనంగం ♦ జాలి యుండె
నట్టి పేర్యన్వవాయశీ ♦ తాంశుండైన
పేరయామాత్యబుధవర్యు ♦ విమలచిత్తు
నధికశాంతుని మద్గురు ♦ నాత్మం దలంచి
చేంతు లెత్తుదుం జోహారు ♦ చేతు నెపుడు. 13

చ. సుకవివరుండు గ్రంథములం ♦ జూంచి దోసంగులు మాని నేర్పుతోం
బ్రకటితతద్గుణంబులనుం ♦ బట్టి కనుంగొని సంతసించు హం
సక మధుకంబు మాని ఖల ♦ సంగతదుర్గములన్ స్వశక్తిచే
సుకరముగాం గ్రహించియును ♦ సాంపుగ సంతస మందు నైజమున్. 13

మ. కవిరాజాగ్రణులార చెప్పంబడు నా ♦ గ్రంథంబులోం బ్రభురామభూ
ధవు చారిత్రవిశేషముండె నదియేం ♦ దక్కంగ శయ్యాదిస
త్కవితాపద్ధతిం జెప్ప నావశమె మీ ♦ గ్రంథాళికంటె న్విశే
షవచోర్థంబులు లేవు చెప్పెద యథా ♦ శక్తిం గృపం జూడుండీ. 14

చ. ఘనరసయుక్తకావ్యములం ♦ గాంచి గుణాళిం బరిత్యజించి తా
రనయముం దప్పుల న్వెదకి ♦ హాస్యమొనర్తురు దుష్టబుద్ధితోం
బనసరసాలభూజముల ♦ పండ్ల మానియు నద్దుపండ్లనుం
గనుంగొని ముట్టితోం బొడుచు ♦ కాకుల రీతినిం గాకవు ల్భువిన్. 15

చ. వడి నిడుపెకడో పిదపం ♦ బ్రాసము లేస్థలమందు నుంచంగాం
బడియెనొ శబ్దజాలగస ♦ భావమదెట్టిదొ కాంచ కే; మదిం
దడంబడి మీయపూర్వకవి ♦ తాళివిమర్శనతోడ నాకృతిన్
వడివడిం దప్పు లెన్నుటకు ♦ వాంఛ యొనర్పకుడయ్య కాకవుల్. 16

వ. అని శిష్టాచారానుసారంబుగా మచ్చికీర్షితగ్రంథానంతరాయపరిసమాప్త్యర్థంబై స్వేష్టదే
వతాగురువందనసుకవికుకవినమస్కారతిరస్కారపూర్వకంబుగా వందనీయాస్మదన్వ
యపూర్వబుధయశోదర్పణంబగు మదన్వయక్రమం బెట్టిదనిన. 17

కర్తృవంశావళి

శా. మూలాధారముఖాబ్జషట్కగతుఁడై • ప్రోద్యత్సహస్రారస
న్నాళీకస్థిరవాసుఁడై చిదచిదా • నందస్వరూపాఢ్యుఁడై
లీలాకల్పితజీవనాటకజనా • ళీసూత్రధారుండునై
జ్వాలాకారత నుండు నిర్గుణపర • బ్రహ్మంబు తా భాసిలెన్. 18

చ. అతినికతంబున న్సగుణ • మంది చతుర్భుజుఁ డబ్జనేత్రుఁడున్
ధృతదరచక్రసాధనుఁడుఁ • గృష్ణశరీరుఁడు లోకరక్షణో
ద్యతుఁడు ధృతవ్రతాభిమత • దాయకుఁ డీశుఁడు నిందిరాసతీ
యుతలలితోరువక్షుఁడయి • యుప్పతిలెన్ హరి జీవగర్భుఁడై. 19

తే. గీ. అట్టి హరినాభికంజంబు • నందుఁ బుట్టి, పుండరీకాక్షు దయచేతఁ • భువనసృష్టిఁ
జేయుచును నాల్గుమోములఁ • జెందియున్న, ధాత రాజిల్లె సురసుఖ • దాతయగుచు.

ఉ. ఆపరమేష్ఠిమానసము • నందుఁ జనించియు జ్ఞానపూర్ణుఁడై
పాపవిదూరుఁడై నిజత • పఃపరిపూతవినిర్మలాత్ముఁడై
యాపరమేష్ఠిమానసము • నందు జనించిన తాపసాళిలోఁ
శ్రీపతితుల్యుఁడే యనుచుఁ • జెప్పఁగ నొప్పె నగస్త్యుఁ డీభువిన్. 21

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి • వృద్ధిగర్వం బంతఁ, జెరిచె యుక్తిగను జే • జేలు మెచ్చ
నెవ్వాఁడు నహుషభూ • మీశగర్వముఁ దోలి, పాముఁగాఁ బుడమిపైఁ • బడఁగఁ దిట్టె
నెవ్వాఁడు ధాత్రీసు • రేశ్వరాహితులైన, వాతాపి నిల్వలుఁ బట్టి • చంపె
నెవ్వాఁడు సంద్రంబు • లేడుఁ జేతిని జేర్చి, జలములఁ బీల్చి రా • క్షసులఁ జూపె
నాయగస్త్యుండు కులఋషి • యాట నతని
కులజు లెల్లరు నాగస్త్య • గోత్రులైరి
గుండువారని గృహనామ • ముండె వారి
కాశ్వలాయనశాఖవా • రైరి వారు. 22

సీ. శ్రీభీమమండల • స్థితమునఁ దుల్యాప, గాతీరవాసప్ర • కాశితంబు
సకలసంపద్రాజి • సంయుతంబు భవాని, శంకరరక్షాభి • సంగతంబు
ధర్మకార్యవిధావి • ధానాదరానేక, సుజనావళీవాస • శోభితంబు
శ్రీరావుకులసుధా • సింధురాకాతమీ, కాంతోపమానవేం • కటకుమార

మహీపసూర్యరాయ • మహిళేంద్రసద్బాహు
పాలితంబు దేవ • తాళినిలయ
విభవయుక్తమైన • వేళంగియను మహా
పురము వారి జన్మ • భూమి యయ్యె. 23

క. శాంతులు కవివరనుతధీ, మంతులు శ్రీరామభక్తి • మంతులు సుకళా
వంతులు బ్రహ్మానంద స్వాంతులు, నాగస్త్యగోత్ర • జన్ములు భూమిన్, 24

ఆ. వె. వారిలోన మున్ను • భగవత్సుధీచంద్రుఁ, డవతరించి కళల • నంది నెగడె
వారిలోన మున్ను • భగవంతుఁడౌ చంద్రుఁ, డవతరించి కళల • నందినటుల. 25

క. వరమనుజ పూజ్యుఁడా కవి, సరమను సతిఁ బెండ్లియాడె సాధుచరిత్రన్
సురమనుజపూజ్యుఁడౌ శౌ, రి రమను మును బెండ్లియాడు • రీతిని వేడ్కన్. 26

ఉ. ఆనయశాలిదంపతుల • కాత్మజుఁడై ప్రభవించి మించె ల
క్ష్మీనరసింహకోవిదుఁడు • శ్రీపతితుల్యుఁడు నుజ్జ్వలద్విశా
స్త్రైణశుభాంబరీకృతయ • శశ్శశిపరిపూర్ణుఁడు రాజలోకసం
మానితుఁ డాత్మబాంధవస • మాజశిరోమణి సత్కళాఢ్యుఁడున్. 27

క. ఆమహితుభార్యయయ్యెం, గామాంబ ప్రసిద్ధిఁ గాంచెఁ • గాంతామణియై
యామహి గల జనులెల్లరుఁ, గామాంబ యటంచుఁ దన్నుఁ • గాథల నుడువన్ 28

క. ఆమిథునంబున రామ, స్వామియుఁ బట్టాభిరామ • శాస్త్రియు ననఁగా
ధీమణు లిరువురు బుట్టిరి, భూమిపయిన్ బుధులు చూచి • పొగడుచునుండన్. 29

ఉ. సోదరు లిద్దరుం బ్రథిత • సూనులె కాని ద్వితీయుఁ డందులో
వాదిమదేభసింహమయి • వన్నెఁ గనె న్దనశిష్యకోటి కెం
తో దయఁ భోజనాదులిడి • తుష్టి యొనర్చుచు విద్యలెల్లఁ జా
నాదర మొప్పఁ జెప్పుచు ది • గంతగతామలకీర్తియుక్తుఁడై. 30

తే. గీ. అట్టి పట్టాభిరామశా • స్త్ర్యార్యుఖ్యమహిమ
వర్ణనముఁ జేయ నది స్వభా • వంబె కాని
యతిశయోక్తియుఁ గానేర • దహహ యతఁడు
పూర్వభవమునఁ జేసిన • పుణ్య మేమొ. 31

తే. గీ. ఆతనికి లచ్చమాంబిక ♦ యనఁగ భార్య
యామె సుగుణాళి పత్నిఁగ ♦ ఖ్యాతి గాంచె
యన్న మిడ నన్నపూర్ణ కే ♦ సాటి గాని
సతులధర్మంబులలో నగుం ♦ ధృతిని మించె. 32

శా. భూమిం బుట్టిరి తద్యుగంబున సుతుల్ ♦ పూర్ణప్రజ్ఞులై నల్వురై
రామబ్రహ్మము రామకృష్ణయు సు ♦ బ్రహ్మణ్యపాపాహ్వయుల్
రామాద్యుల్ పదితేర్గ దానికిఁ బరగెన్ ♦ విఖ్యాతభాస్వద్యశుల్
ధీమంతుల్ రఘురామభక్తులుఁ గృతార్థుల్ ♦ గీర్భుతవిద్యానిధుల్. 33

శా. ఆ మాన్యోత్తములందుఁ బెద్దయగు నా ♦ సంతతగ్రవ సత్ప్రియుండై
రామబ్రహ్మమనీషి యొప్పు సుగుణ ♦ భ్రాజిష్ణుఁడై సద్యశః
స్తోముండై రఘురామమంత్రజపని ♦ ర్ధూతాఖిలాఘుండునై
భూమానందుఁడునై సుతత్త్వకలనా ♦ పూర్ణప్రభావాఢ్యుఁడై. 34

తే. గీ. జనకతుల్యతఁ జెందియు ♦ జనకుమించెఁ, గళలచేతనుఁ బరతత్త్వ ♦ కళలచేతఁ
బ్రహ్మవిజ్ఞానకలితుఁడై ♦ ప్రబలె నవని, నతనివర్ణింప శేషుని ♦ కైనఁ దరమె. 35

క. రామబ్రహ్మకవీంద్రుఁడు, ప్రేమదలిర్పంగఁ దాను ♦ పెండ్లియాడెన్
కామాంబను మును విష్ణువు, శ్రీమానినిఁ బెండ్లియాడు ♦ చెన్నున నేడన్. 36

క. పతిపదములు నమ్మెచుఁ దన, పతిపదములు నమ్మియున్న ♦ పద్మకు సరియై
యతిముదమున సేవించుచు సతతముఁ గామాంబతనరె ♦ సాధ్వీమణియై. 37

క. ఆమిథునంబున రామ, స్వామిసుధీంద్రుండు పుట్టె ♦ సౌమ్యగుణుండై
భూమికశాకోవిదుఁడై, భూమిసుతానాథపాద ♦ పూజాపరుఁడై. 38

సీ. శబ్దశాస్త్రాది స ♦ చ్ఛాస్త్రంబులకు నెల్ల, నేకవి నిధియంచు ♦ నెంచఁబడెనో
సాహిత్యవిద్యార ♦ సజ్ఞత్వమున కెల్ల, నేకవి నిధియంచు ♦ నెంచఁ బడెనో
ధర్మశాస్త్రోక్తని ♦ ర్ధారణంబునకెల్ల, నేకవి నిధియంచు ♦ నెంచఁ బడెనో
పౌరాణికగ్రంథ ♦ భావబోధంబున, కేకవినిధియంచు ♦ నెంచఁ బడెనో
సరససంగీతసత్కళా ♦ సారమునకు, నేకవీశుండు నిధియంచు ♦ నెంచఁ బడెనో
నవరసాలంకృతియుగల్గు ♦ కవనమునకు, నేకవీశుండు నిధియంచు ♦ నెంచఁబడెనో

సీ. ధ్యానించినన్ రామ ♦ తారకమంత్రంబు, సీతావిభుఁడు చెంతఁ ♦ జేరవలెను
చెప్పినం జాతంబు ♦ శిష్యసంఘంబులు, సుఖబోధమున లోన ♦ సాగియవలెను

శాంచిని నన్నుచ ♦ వారణావళియెల్లఁ, బంచాస్య మంచుఁ భా ♦ వించవలెను
పట్టిన న్యోగఁబుఁ ♦ బద్మాసనస్థుఁడై, కపిలుఁడే యని జనుల్ ♦ గాంచవలెను
అట్టి రామకవీశుని ♦ యలఘుమహిమ, వర్ణనముఁ జేయ నహిబృహ ♦ స్పతివిధాత
లతనిమొద్దనె శిష్యత్వ ♦ మందియుండ, చదువుకొన్నను వర్ణింప ♦ శక్తికలుగు. 40

క. లిబ్బులపడఁతిని శ్రీహరి, యుబ్బుచుఁ బెండ్లాడురీతి ♦ యురుముదము మదిం
బొబ్బిల రామకవీశుఁడు, సుబ్బాంబనుఁ బెండ్లియాడె ♦ శుభగుణసాంద్రన్. 41

చ. పరమపతివ్రతాత్వమునఁ ♦ భర్తృపదాంబుజసేవ నిచ్చలున్
నియమముభక్తిఁ జేయుచును ♦ నిర్మలమానసయుక్తయై భువిం
బరఁగె సతీమతల్లియయి ♦ భావమునం బరమార్థచింతనా
పరమతి నన్నదానముల ♦ పాటిఁ జేయుచు సుబ్బమాంబ తాన్. 42

చ. మదిఁ బతినింబు లేక [illegible] ♦ సుం[illegible] సేవసేయుచున్
వదలక యుండెన్ రమయు ♦ భర్తృశరీరమ నొవ్వఁ జేసి తా
నదియుత నర్ధదేహమున ♦ నాత్మకయుండినఁ గౌరి భూషయుం
బసుగురి నోటిలోఁ బడకఁ ♦ భాసిలఁ దుల్యలె సుబ్బమాంబతోన్. 43

మ. అనసూయాంతులిలఁ బోలు సుబ్బమకు రా • మాఖ్యానసత్పూరికే
య్యనసూయాదిగుణప్రకాండయుతులై • యానందసంయుక్తులై
యనసూయాత్రిభవాత్మభూమురవిరో • ధ్యాత్యోశసంకాశులై
జననం బందిరి ముప్పురాత్మజులు భా • స్వత్కీర్తిగాశాంతులై. 44

శా. రామబ్రహ్మమనీషి లక్ష్మణాఁడు సు • బ్రహ్మణ్యమన్బర్లఁ జేఁ
భూమిప్రజ[illegible] రాత్మగుడుఁడై • పొల్పారి యున్నట్టి త
ద్రామస్వా[illegible]పాదభజన • ప్రాప్తాధికానందద
శ్రీమత్తారకమంత్రరాజజపసం • ప్రీతాత్మచిత్తాబ్జులై. 45

తే. గీ. వారిలోపల రెండవ • వాఁడ నేను లక్ష్మణాఖ్యుఁడ శ్రీరఘు • రామదేవ
తారకాహ్వయమంత్రసం • ధానలబ్ధ సరసకవితావిశేషత • త్వరతఁ జెంది. 46

తే. గీ. పద్యములు చాటుధారగా • హృద్య
ముగను మెచ్చుకొను నట్టుఁ [illegible] • మిత్రకవులు

కొండ రాత్మల మోదంబుఁ ♦ జెంది యుండి
నన్నుఁ గని పలికి రిట్టు లా ♦ నంద మొదవ. 47

చ. ఓకవిరాజచంద్ర సుగు ♦ ణౌఘ సమస్తకళాసుబోధసా
స్తోకమహాప్రభావ పరి ♦ తోషితశిష్యనుతా సురాంధ్రభా
షాకవితావిశేషముఁ ♦ జక్కఁగఁ జెప్పఁగలాడ వైతి వా
మాకు ముదంబు పుట్ట నిక ♦ మంచి ప్రబంధ మొకండు చెప్పుమా. 48

సీ. బహుకవీంద్రులచేతఁ ♦ బలుకఁబడ్డదిగాన, నిదియేల ననుచు నీ ♦ మదిఁ దలఁపక
వారికంటెను రస ♦ వంతంబుగా నేను, చెప్ప నేర్తునె యంచుఁ ♦ జింతఁ గొనక
రామభక్తుఁడ వీవు ♦ రాముఁ డానందంబుఁ, జెందుకొలఁదు నీవు ♦ ముందుగాను
శ్రీరామచరితంబుఁ ♦ జెప్ప లక్ష్మణకవీ? యాంధ్రభాషనుయశః ♦ ప్రాప్తికొఱకు
వాకుజాతుఁడు చెప్పన ♦ నంతరమునఁ, గాధిజాదులుఁ జెప్పరే? ♦ కాక విష్ణు
గాథయే గాథ యదిచెప్ప ♦ కవియె సుకవి, కాన రచియింపు శ్రీరామ ♦ గాథననిన.

ఉ. అప్పుడు మిత్రులం గనియు ♦ నట్టి ప్రబంధముఁ జేయ నడ్డమా
చెప్పెద మీకు సంతసము ♦ చిత్తములందుఁ జనింప నంచు నే
నప్పటికైన మోదమున ♦ నట్లు వచించియు నింటి కేగి యే
చొప్పునఁ జెప్ప నేర్తునను ♦ చు న్మదిలోఁపల నూహఁ జెందుచున్. 50

ఉ. ఎక్కడ రామగాథ మన ♦ మెక్కడ నూరులు మెచ్చునట్లుఁగా
నెక్కడ కైతముల్ నుడువ ♦ నెక్కడ కావ్యములన్ రచించుటే
నక్కట మిత్రసన్నిధి న ♦ హా యొనరింతు నటంటి వారికన్
నిక్కము వెక్కిరింతు రది ♦ నే నొనరింపకయున్న నీశ్వరా. 52

వ. అనుచుం దదేకాలోచనమనస్కుండనై యారేయి నిద్రిలుచున్నంత. 51

సీ. పులికళాసము వాడు ♦ మూఁడుకన్నులవాడు, వలకేల ముమ్మొన ♦ వాలువాఁడు
తెలిమలఁ గలవాడు ♦ కలుగుకొనుపురవ, ఱమ్మువాడ అమేనఁ ♦ గొమ్మవాడు
నింగికొమ్ముడివాడు ♦ బంగారుగుబ్బలి, సింగాణిచేతం జై ♦ లంగువాడు
కేలఁ జింకగలాడు ♦ గిత్తతత్తడివాడు, కరివేల్పు నేస్తంబు ♦ గలుగువాడు
పురవిదారియు వేలంగి ♦ పురవిహారి, యీశ్వరుండును శ్రీభవా ♦ నీశ్వరుండు
కరుణతోడుత నాసాను ♦ కలను నాకు, దొరాగివలెఁ దోఁచి యనెనను ♦ రాగ మొదవ.

ఉ. నీవిటు చింతనొందవలె • నే రఘురాముని గాథఁ జెప్ప సీ
తావిభుఁ డేను నీకు వర • దాతలమై యిరువ్రక్కలందు సం
భావితవర్తనంబుననుఁ • బాల్పడి యుండియు శబ్దజాల మెం
తేవడిఁ దోషఁ జేయఁగను • దీని నొనర్పఁగ నీకు నభ్రమే. 54

తే. గీ. కానఁ దద్గాథఁ జెప్పి యా • జానకీశు, నట్టి గ్రంథంబుఁ భక్తినా • కర్పణంబు
జేసి నన్నును మోదింపఁ • జేయు మిట్లు, లిద్దరము సంతసిల్ల నీ • కేమికొదువ. 55

వ. అని పల్కి తిరోహితుండయ్యె నయ్యెడ మేల్కాంచి మేల్కాంచినరీతినొంది యాతఁడీశుండని యెంచి తారకమంత్రజపతత్పరుండనైన నాకుం గలలో సీతేశుండు గాన్పింపక భూతేశుండు గాన్పించుటకు వారలయందు నాకుం గల యభేదభక్తియే కారణంబు గదాయని సంతసించి ప్రబంధోపక్రమయోగ్యంబైన యొక శుభముహూర్తంబున శుచినై స్వేష్టదేవతాగురుకవిపితృజనవందనంబులు జేసి యారంభించితిని. 56

షష్ఠ్యంతములు

ఉ. ఈశున కద్రిరాజతను • జేశునకున్ సితదేహభాస్వదు
ద్దేశవరాభియాయి కమ • రేణ్ముఖదేవసుపూజితాంఘ్రికిన్
నాశితమారదేహునకు • నాథశరణ్యున కావిపాంసురో
క్లేశయభూషణాళికి ఖ • కేశికి సారదయాంబురాశికిన్. 57

ఉ. మిత్రికిమిత్రియా దణికి • మేలుగొనంబులు గల్గువానికిన్
ముత్తి నొసంగు వానికిని • మున్మొనవాలును నల్వపునఱయుం
బిత్తరిజింకఁ బాల్పరికి • వెండిమలన్ జెలువొందువానికిం
బత్తులవేల్పుగిడ్డికనిఁ • బాముల మేపరిరొతుతండ్రికిన్. 58

ఉ. బాలశశాంకధారికిని • భావక సేతురిన కసరిపాటవీ
జాలదవాగ్నికిన్ ద్విరద • చర్మయుతాంగున కుజ్జ్వలత్ప్రభా
కీలితభాస్వరాంగునకుఁ • [illegible]హాచలత్తరంగగం
గాలలితోత్తమాంగునకుఁ • గా[illegible]వనపర్వతచాపపాణికిన్. 59

ఉ. నల్లనియబ్జువానికిని ♦ నల్లను! జాల్త్రిమువారి గొంగయూ
నల్లనివేల్పునెచ్చెలికి! ♦ నాతినిఁ దా నలు మేనఁ దాల్చి దా
జిల్లెడు వానికిన్ సిరులఁ ♦ జెందగఁ జేయఁగఁ జాలువానికిం
దెల్లని మేనిడాలుగల ♦ దేవరకుం బులితోలువానికిన్. 60

ఉ. పాండురభూతిసక్తబహు ♦ పాండుశరీరసముజ్జ్వలత్ప్రభా
మండలనిర్జితాబ్జసఖ ♦ మండలికిన్ ధవళాభమండలీ
టుక్కుండలి కంధకారికినిఁ ♦ గ్రూరగసురారిపుత్రిశమిప్రసమా
ర్తాండవరప్రచారునకుఁ ♦ దాండవరాజితనీరజాంఘ్రికిన్ 61

ఉ. మిక్కిలిరొక్కపుంగనుల ♦ మేటికి నెచ్చెలియైనవానికిన్
మిక్కిలి చొక్కపుంగనుల ♦ మేటికి నిచ్చలు నైనవానికిన్
గొక్కుపటానిజోదుఁ గని ♦ కూరిమిఁ బెందోడఁ జేర్చి నిచ్చలుం
జెక్కిలి నొక్కి ముద్దుఁ గొని ♦ చెన్నగు ముచ్చటలాడువారికిన్. 62

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన శ్రీరామచంద్రవిలాసంబను మహాప్రబంధంబు
నకుఁ గథాక్రమం బెట్టి దనిన. 63

కథారంభము.

సీ. రాజాధిరాజనీ ♦ రేజాప్తకులజస్థి, రాజానిపాలనా ♦ రాజితంబు
రాకానిశాకామి ♦ నీకామరుగ్భాస్వ, రాకారసౌధశో ♦ భాకరంబు
నీలాదిబహుమణీ ♦ మాలాధికప్రభా, జాలాలసత్సాల ♦ జాలకంబు
నానాజనానంద ♦ దానతుమారుట్ప్ర, సూనాళిగేహోప ♦ కాననంబు
శ్రీపురంధ్రికి నేపురి ♦ కాపురంబో, గోపురంబును లసదల ♦ కాపురంబు
నేపురోపమితంబులై ♦ యేపుఁ, గాంచె నాపురంబొప్పెఁ భువినయో ♦ ధ్యాపురంబు.

ఉ. ఆపురిఁ గోపురాగ్రముల ♦ నంగన లెల్లరుఁ గూడి యాడుచున్
దాపున నుండి భాసిలెడి ♦ దైవధునీసరసీరుహాళిఁ దా
మేపుగఁ దీసి కేలఁ గది ♦ యించియు సొంపుగ వానిచేతఁ బ
ల్లాపముపోవ వీచుకొని ♦ తాల్మి వహింతురు వేడ్క నిచ్చలున్. 65

ఉ. అమ్మక చెల్ల నాకు సరి ♦ యౌదువె స్వఃపురలక్ష్మి నాదుడా
బిమ్ముగ నీకు రాదుసుమి ♦ యీ యనుమాన మికేలఁ జూడఁగా
రమ్మని యీపురీరమ క ♦ రమ్ములఁ బిల్చుచునుండె నాఁగ సాం
ద్రమ్ముగ సౌధజాలశిఖ ♦ రమ్ములఁ గేతనరాజి భాసిలెన్. 66

ఉ. గొప్పతరంగముల్ మణులు ♦ గూఢములౌ సుడులుం గభీరముం
బొప్పడెఁ గాని నావలెను ♦ శుద్ధజలంబులు లేమి నబ్ధి నా
కెప్పుడు సాటి కాదనుచు ♦ నీపురవప్రము రేఁబగళ్ళఁ దా
నప్పతిఁ జూచి నవ్వుఁ గుము ♦ దాబ్జవికాసమిషం జెలంగుచున్. 67

మ. సురనారుల్ పురసౌధశోభలఁ గనన్ ♦ శుద్ధాంతముం జేరి భా
స్వరకుడ్యంబుల నిల్చి చూచి యచటన్ ♦ స్వాంగప్రభ న్మించు సుం
దరులన్ రెప్పలఁ డింపకే కనియు నా ♦ నం జేష్టలుం దక్కి ని
ల్చిరి కుడ్యంబుల నాఁటము స్మరని త ♦ చ్చిత్రాకృతి న్నేటికిన్. 68

ఉ. చూడఁగ నేల మావలెనె ♦ సొంపగు సన్నని మధ్యముండు నీ
మేడలలోని కాంతలకు ♦ మీకిఁక సందియ మేలయుంచు నా
జాడలఁ బోవువారలకు ♦ సాటుచుఁ జెప్పఁగ నుండెనో యనం
జూడఁ దువారపుంగడలఁ ♦ శోభిలుఁ జిత్రపు సింగము ల్పురిన్. 69

శా. చంద్రాశ్మాకరనిర్మితంబులగుచుం ♦ జంద్రాతపచ్ఛాయలై
చంద్రాస్యప్రముదాప్రచారితములై ♦ చాల న్ప్రకాశింప ని
స్తంద్రుండై విధి చూచి వీనికిడెనో ♦ తచ్చంద్రశాలాఖ్య నా
సాంద్రాభోచ్చశిరోగృహంబులు పురిన్ ♦ శస్తంబులై భాసిలెన్. 70

ఉ. సోముఁడు పోవుమార్గమున ♦ శోభిలు తత్పురసౌధనిద్రిత
స్త్రీముఖకాంతివిశేషము హ ♦ రింపఁ గవాక్షముఁ దూరి లోఁ జనన్
రాములు పట్టి వ్రాలెను ను ♦ గంబున వ్రాసిరి కజ్జలంబుతో
సోముఁడు దొంగయంచు నది ♦ చూచి కళంక మటందు రీజనుల్. 71

చ. అరుణరథాశ్వము ల్పురగృ ♦ హాగ్రసువర్ణఘటాలికాంతులం
దరుణరథాశ్వకోటిఁ గని ♦ యాలము సేయఁగ వచ్చెనో యటం
చరయుఁగ నిచ్చి చూచి మన ♦ యాకృతిలీలలె యంచు వేగఁ దా
మరిగెడు నట్టునిల్చుట న ♦ హంబులు పద్ధలెఁ గొన్నివేళలన్. 72

వ. మఱియు వివిధప్రభాభాసమాన సౌధాట్టాలకాది నవరత్ననిర్మిత సోపాన మార్గం
బులును మార్గమదకర్దమ లేపనోపరిభాగ ముక్తాచూర్ణ పరికల్పిత విచిత్రరంగవ
ల్లీవిరాజితానేక ప్రాంగణంబులును గణనాధిక పరిమళమిళన్మల్లికాది సుమమాలి
కాజాల కోమలామ్రపల్లవోల్లసిత హరిద్రా కుంకుమాది చూర్ణవిలేపనాతి భా
సురబహుద్వారంబులును ద్వారోభయ పార్శ్వన్యస్త రంభాస్తంభావళీ సమీపమృదుల
పల్లవజలపూర్ణస్వర్ణకలశీసముదాయంబులును ముదాయత్తానేక శుకపికశారికాదిక
పోషితపంజరాంతర కలితపక్షికుల కలకలనాదా నవద్యపద్యగద్య సగసంగీత పునః
పునఃపఠనశ్రుతిజాతానంద పులకితాంగాంగనాసంచారితాంతఃపుర నికేతనంబులును
కేతనావళీకనకకల్పితకనన్నూత్నరత్న ప్రభాధగద్ధగితానేకాస్తగణ బహుకనకస్తం
భవిరాజితాస్థానమందిరసముదయంబును సముదయద్వైభవసామంత రాజాధిష్ఠితానే
కానేకపమదవారి సంసిక్తఘోటకఖరఖురపుటోద్ధూత రజఃపంకజంబాలీకృత రా
జగేహకవాట ప్రాంతప్రదేశంబులును దేశాంతరాగతాతిథిజనప్రీణనా ప్రవణావిచ్ఛి
న్నాన్నదానభాసురసత్రోదవ సితంబులును సితసౌధోపరితలచతుష్కోణ్యానవకాశ
క్లీలితా త్యున్నతనిర్మలముకురనికరప్రతిఫలితాన్యోన్యానేక స్వరూపదర్శనజన్యపరిహా
స ప్రవణాధిక సౌందర్యవన్మిథునసంచరణ భాసురకేళీసద్మంబులును సద్మాన్యజనస
మాచరితకాలత్రియ పూజోత్సవసమయసముద్భూత వేదనాదఘంటానాదాది బహు
విధనాద సంకలితానేక దేవాగారంబులును వాగారంభాధికమాధుర్యప్రదానగానక
ళాప్రవీణవీణావాదక జననివాసంబులును వాసనాద్రవ్యవాసిత పన్నగనీరాగ్ద్రిశ్రి
తరాజాపణంబులును పణఁతులు కురులుఁ బెలుఁగ మంచితావిగల పునుగు మున్నగు
వానిని నిప్పులనిడ నుప్పతిల్లుపొగ గంతలతెన్ను చొప్పున నుప్పరంబున గగసి కప్పి ప
లుమొగిళ్ళగతి నుండుటయును. వీఁటిలోఁ బలసియున్న నీటిజంత్రముల నెలువడు
నీరా మొయిళ్ళనుండి పడు జడి తెఱంగున నుండఁగని వానకారని యెంచి కేకలిడుచుం
బురివిప్పి యాడుచుండు నెమ్మిమొత్తమ్ములును తమ్ములుం గలువలుం గల్గి నీటిప్రలు
గులనులివులచేఁ జెన్నారి తామరపుప్పొడిదుమారంబుతోఁ గూడి కమ్మతావులు నెద
జల్లుచు నెల్లవారి యుల్లంబులు చల్లదనంబున నుల్లసిల్లం జేయు చల్లని నీరుగల్గి నల్ల
డల రతనంపుమెట్లచే నీడగల చెట్లచే నొప్పు కొలఁకులును కొలకునించి జేజేలచెట్ల
క్రీడై యెల్లప్పుడుఁ బువ్వులుఁ బండ్లు నిగుళ్ళు మొగ్గలుం గల్గి పలుపులుగులకూతల
తోఁ బూగుత్తులతేనియ లానవచ్చిన తుమ్మెదలరొదలు గలసి నాగవాసంపుపాటల

నాటంబుఁ దోపించు నలివులుఁగల పూఁదోటలును పూఁదోటలచెంతలకుఁ జల్లగాలికిఁ జేరు రాకొమరులు వేడుకకై విడువ మింటిదనుక నెగసి వెండియుం గుడుసుగాఁ దిరిగితిరిగి తమలోఁదామె కదానినొకటి మించుతలంపున వడిగలిగి పలునడలచేఁ బుడమిపై నడుగులు మోపియుఁ రాకుమారులు చేయు సన్నంపుఁబలుకులకు మారువలికి వారియుల్లంబులు సంతసిల్లంజేసి కాళ్ళకుఁగట్టిన! మువ్వలు ఘల్లుఘల్లుమని పెల్లుగా మ్రోయం దమకిల్లుగాఁ జెల్లు గూళ్ళలోఁ దూరు పావురంపుగుంపులును గుంపుగుంపులుగాఁ గొనవచ్చువారి కచ్చెరువు దోప నిచ్చలుఁ బెచ్చుపొ్రివులుగా నెచ్చటఁ జూచిన హెచ్చువెలగల పచ్చరాలుఁ దాలుగల పవడాలు మున్నగు నానామణులచే నిండియుండి కన్నులకుఁ బండుగఁజేయు నంగళ్లును గళ్ళకుఁ బండుగఁ జేయుఁజాలు రంగురంగులయొడళ్ళు గాలిఁ దెలగంటిగిద్దల మించి జాలఁ బాలిచ్చు నాలములు లుంగల్గి యీరేడుజగంబులలోఁ దన కీడులేక ముత్తినోసంగుపోల్కిళ్ళలో మొదలిఁటిదై తలంచినంత నెల్లనోసంగుల భోగభాగ్యంబులి పుడమికిఁ దొడవై యవ్వీడు రాజిల్లె మరియును. 73

చ. పలుకువెలంది భార్య ముఖ ◆ పద్మములందు వసించు నామె తా
నలుమొగముల్గలాడు సిరి ◆ నాతికి నందనుఁడైన నేమి ప్రా
బలుకుల నోటఁ జెందె విధి ◆ బాపురె మాకిఁక సాటియే? యటం
చలఘుకశాస్త్రతిజ్ఞులయి ◆ యబ్జజు నవ్వుదు రప్పురీద్విజుల్. 74

ఉ. ధన్యులు లోకమాన్యులు వ ◆ దాన్యు లగణ్యగుణజ్ఞితారిరా
జన్యులు సత్యమార్గరసు ◆ జన్యులు దుర్గుణశూన్యు లద్రిజే
న్మాన్యులు భోగరాజిశత ◆ మన్యులు మాన్యజనాళిసత్యసౌ
జన్యులు ధన్యసూర్యకుల ◆ జన్యులు నప్పురబాహుజన్యులున్. 75

చ. తనచెలి నెవ్వ మానుపని ◆ తన్నరవాహుని భాగ్య మేలకో
ధనదసమాఖ్య కాల్పనొకో ◆ తాను ధనేశుఁ డనంగఁ జాలుఁ బో
ధనదుల మేమటంచు ధన ◆ ధాన్యసమృద్ధిని మించియుండి యా
ధనపతిఁ గేళిసేయుదురు ◆ తత్పురమందలి వైశ్యరత్నముల్. 76

క. అద్రులు ధైర్యంబునఁ బల, భద్రులు హలరమ నదితిభ ◆ వద్రులు సిరిన్
రుద్రులు కోపంబునను స, ముద్రులు గాంభీర్యమునను ◆ పురిఁ గల శూద్రుల్. 77

క. బింకములు గలిగి తా మే, వంకకుఁ బోయినను నగ్గ • నగ్గములు [illegible]
తంకముగఁ గెలువఁజాలిన, లెంకలగుచు [illegible] • [illegible] పురిలోన్. 78

ఉ. దేవపతి న్వహించుటయుఁ ♦ [illegible] నికాయము నిండె [illegible]
రావణవారణక్షమబ • లాజ్ఞత రావణకృత్తదంత మై
రావణకోటివచ్చినఁ దు • రంబునఁ గెల్వఁగఁ జాలు మాకు నై
రావణవారణంబు సరి ♦ రాదను నీపురవారణావళుల్. 79

చ. పరువును మిక్కుటంబయిన • భారముఁ దాల్చెను మాకు సాటియే
వరమునిమంత్రశక్తిఁ గొని • బాలు దివాకరు తేజివాగ్వసుల్
పరువొకటేది వానికిఁకఁ • భారము మోయుట కేమియంచు నీ
పురిఁ గల కత్తిలానిగమి ♦ బొంగుచు హాస్యముఁ జేయు నెత్తరిన్. 80

సీ. బంగారుగతిని జె ♦ లంగు నెమ్మేనిపై, సింగారములు జాల ♦ రంగు లీన
రదతారకలు బైఁట ♦ రాజిల్ల నెమ్మోము, నెల లేతనవ్వు వె • న్నెలలుగాయ
మలలపై యిసుమంత ♦ మంచు గప్పినరీతి, పక్షిజములపైనఁ • బైఁట మెరయ
గుసుమంబులనుఁ గూర్చి ♦ గుమగుమాఁ జుట్టంగఁ, బడె చిల్వగతిని కే • శపాశ మలంగ
పథికమానసమృగములఁ • బట్టఁ దలఁచి, దర్పకుండను మృగయుఁడు ♦ దాగియుండి
వెలికి నెక్కొడి యుంచిన ♦ ములుకులనఁగ, వెలవెలందుల గమి వీట ♦ వెలయు నెపుడు

సీ. ఇంతి యీ పువులకెంత ♦ చెంతనైనవి యేమి, పూలబంతులు గావె ♦ పురుషవర్య
పైఁ జూడ నిడరాదె • బట్ట గప్పఁగ నేల, చేరమా పిటపఁ జూ • సింపఁ బనును
తేటుగా నుండునా? ♦ తేటు జెప్పఁగ నేల, నెదుటఁ బెట్టినఁ గన్ను • చెదిరిపోదె
ఒకదాని వెల యెంత ♦ యొక్కటీయము సామి, జోడు గావలసినఁ • జూడవచ్చు
పదివరాలిచ్చినన్ జేతఁ • బనును మీకుఁ, గరముచేఁ బట్ట విడువంగఁ ♦ గలరె మీర
లనుచుఁ గొనవచ్చు సరసుల ♦ నలరఁజేసి, పువ్వు లమ్మెదు రవ్వీటఁ ♦ బువ్వుబోండ్లు.

చ. హరిపదజాతనైన నక • టా భువి నీనది మించెనన్నిఁకన్
హరిపద మాశ్రయించి తప ♦ మైన నొనర్చియు నేను నీపురీ
సరయువుతోడ సాటికిని ♦ జాలక యుండునె యంచు గంగ తా
హరిపద మాశ్రయించి తప • మచ్చటఁ జేయుచు నుండె నేటికిన్. 83

చ. నలువ యొకప్పు డీపురిని ♦ నాకమునుం దుల నుంచి తూఁచఁగా
నిలువు నడంగె భారమున ♦ నీపురి నాకము మింటి కేగఁగా
నలువ యొఱంగి సత్యనళి ♦ నాకపురంబులఁ బైనఁ బెట్టినం
బొలుపుగ వేల్పుప్రోలు సరిఁ ♦ బొందక మింటనె యుండె నేటికిన్. 84

తే. గీ. ఆపురంబున కేలిక ♦ యైనవాఁడు, భాస్కరాన్వయవార్ధిజై ♦ వాతృకుండు
దశరథుఁడను పేరిట ♦ ధరణివిభుఁడు, ప్రబలె నాతఁడు భువిఁ జక్ర ♦ వర్తియగుచు.

మ. సుగుణాసాగరుఁ డద్రిధీరుఁడు యశః ♦ కాంతాఖిలాశుండుని
ర్జరనాథాధిక వైభవుండు రుతర ♦ ప్రత్యర్థిభూనాయకో
త్కరవన్యానలుఁ డర్థికల్పకము స ♦ త్యాలంక్రియాఢ్యుండు భా
స్కరబింబాధిక తేజుఁడై దశరథ ♦ క్ష్మానాయకుం డొప్పెడిన్. 86

సీ. ఫణిరాజు తల నిలా ♦ భారంబు తప్పఁగా, విష్ణుశయ్యాకుఁ బాల ♦ వెల్లిఁ జేరెఁ
బరువు లేకయు దిశే ♦ భాళికిఁ దగ మున్ను, రములుప్పఁ జాల రో ♦ మములు మొల్చెఁ
గూర్మంబు పని లేక ♦ కుతుకంబుతోఁ గూడి, యబ్ధిలోపల నీదు ♦ లాడఁ జొచ్చెఁ
బుడమి మోయుట తప్పి ♦ పోయె నంచుఁ గులాద్రు, లింపుతోడుత విశ్ర ♦ మింపఁ దొడఁగె
సార్వభౌముఁడౌ ద ♦ శరథావనీంద్రుండు బాహుబలిమి గలిగి ♦ ప్రకటితముగ
ప్రజల నెల్ల ధర్మ ♦ పరిపాలనముఁ జేయ, ధరణిభారమతఁడె ♦ తాల్చెఁగాన. 87

తే. గీ. జారచోరులు దుర్నయా ♦ చారపరులుఁ,
గ్రూరవృత్తులు దుష్కృత ♦ కారు లెచట
లేరు వెతకిన లేములు ♦ లేవు పఙ్క్తి రథుఁడు పరిపాలనముఁ జేయు ♦ రాజ్యమందు.

తే. గీ. వేదవేదాంగములు ధను ♦ ర్వేదమఖిల, శాస్త్రములు నేర్చి వానికి ♦ సార్థకత్వ
మహిమయునుఁ గూర్చి దశరథ ♦ క్ష్మాతలేశుఁ డలరె, జనులెల్ల నితఁడు ♦ నిస్తులుఁ డనంగ

ఉ. వల్ల్యుపమాన సన్మృగుల ♦ వైభవదేహ లరుంధతీరమా
హల్యలఁ బోలువారలు ప ♦ రాంబుజపాణులు పంకజద్విష
త్తుల్యశుభానన ల్విగత ♦ దోషచరిత్రము గల్గువారు కౌ
సల్య సుమిత్ర కైకయన ♦ క్ష్మాపతిభార్యలు ముగ్గురొప్పెడిన్. 90

క. ఆతనికి మంత్రు లెనమం, డ్రాశ్రితనయు లింగితజ్ఞు ♦ లధిపాభిమతా
జ్ఞాతంత్రైకధురీణు లు, మాతరుణీశాష్టమూర్తి ♦ మాన్యోపములున్. 91

వ. వారలు ధృష్టిజయంతవిజయసిద్ధార్థార్థసాధకాశోకమంత్రపాలసుమంత్రులను వారలు.

క. దుష్కరవేదార్థగణా, విష్కరులును సకలశాస్త్ర • విదులు నురుతప
శ్శ్రుపాంగులు భూతదయా, పుష్కరధు లశేషయోగ • బోధాప్రవణుల్. 93

క. పావనమఖముఖకార్యవి, ధావిదులై యుండ్రి నిర్గ • తాఘులునై యా
భూవరహితకారులు భూ, దేవతలు వసిష్ఠవామ • దేవాదిఘనుల్. 94

వ. వారిలోన.

శా. ఇష్టాపూర్తముఖక్రియాతతివిధా • నైకప్రవీణుండు సం
తుష్టాత్ముండు గరిష్ఠకీర్తి సుగుణ • స్తోమాభిరాముండునున్
శిష్టాచారుఁడు నవ్వసిష్ఠుఁడు తప • స్త్విజ్ఞుండు శాంతుండునై
సృష్టిప్రియమ్యానుఁ బొంది భాసిలె రఘు • క్ష్మానాయకాచార్యుఁడై 95

సీ. వందారుసామంత • బృందరత్నకిరీట, సిందూరితాంఘ్ర్యర • విందుఁ డగుచు
వైరివీరవతేభ • వారాసుహరణకం, ఠీరవోపమితప్ర • చారుఁ డగుచు
మానవీయవశది • జ్ఞానినీచేలాయ, మానాధికయశోవి • తానుఁ డగుచు
దీనాత్మసంతోష • దానామరద్రుసం, తానోపమానాగ్ర • దానుఁ డగుచుఁ
దనరి వర్ణాశ్రమాచార • ధర్మగతులఁ దప్పకుండఁగఁ బ్రజలనుఁ • దండ్రి వోలె
రక్షణముఁ జేయుచును బట్టి • రఘుఁడు రాజ్య మేలుచుండెను జనులెల్ల • మేలనంగ

వ. ఇట్లనల్పతేజోవిరాజితుఁడై స్వామ్యమాత్యాదిరాజ్యాంగంబుల నరయుచుఁ జారచక్షుండై వందిమాగధసందోహజేగీయమానాత్మీయాన్వయాగతశుభచరితుండై ధనదుండు గాకుండినను ధనదుండై కలానిధి గాకుండిననుఁ గళానిధియై సకలజనానందకరుండై పరిపాలనంబుఁ జేయుచు నొక్కనాఁడు తనకుం బుత్రప్రాప్తి లేమిం జేసి వగఁ జెంది మనంబున నిట్లని వితర్కించె. 97

చం. అనుపమరాజ్యభోగము ల • నల్పములౌ మణులు న్దుకూలముల్
ఘనమగు మంత్రివర్గమునుఁ • గాంచనసౌధము లాలమందలుం
గనకవిభూషణంబులునుఁ • గల్గెను గాని తలంప నా కహో
తనయులు లేరు గావున వృ • థా కద యీసిరు లెన్ని చూచినన్. 98

ఆ. వె. ఒక్కభార్యయందు • నొక్కసూనుండైనఁ గలుగఁడయ్యె నేమి • కర్మ మొక్కొ
రవికులంబులోని • రాజన్యు లనపత్యు, లెవరు లేరు నేటి • కేను దక్క. 99

చ. తనయులు వాజిమేధమునఁ ♦ దప్పక గల్గుదురంచు నెల్లస
న్మునులు వచింతురి సత్యమిది ♦ తొంటినృపుల్పలుమంది యాగతిం
దనయులఁ జెందియుండిరి క ♦ దా యికఁ దానిని నేను జేయఁగా
మనమున నేల యెంచ నని ♦ మాటికిమాటికి నూహఁ జేయుచున్. 100

వ. అప్పు డప్పుడమి యేలిక మంత్రివరుండైన సుమంత్రునిం బిలిచి వానితో నీవిప్పు డరదంబుతో వేగఁ జని మాకులగురుండును సకలమునిజనవరిష్ఠుండైన వసిష్ఠునిం దక్కిన వామదేవజాబాల్యాదులం దోడ్కొని రమ్మనినఁ దత్క్షణం బామంత్రియు నవ్వసిష్ఠునికడకేగి చేతులు మోడ్చి జోత లిడి సవినయంబుగా నిట్లనియె. 101

తే. గీ. మిమ్ముఁ దోడ్కొని రమ్మంచు ♦ మేదినీశుఁ డాజ్ఞ జేసియు నోతపః ♦ ప్రాజ్ఞ నీదు
దర్శనము వేని యున్నాఁడు ♦ దశరథుండు వేగ విచ్చేయు మార్యవి ♦ వేకధుర్య.

వ. ఇట్లు విన్నవించి తక్కినవారినిం బిల్చినంత. 103

సీ. శబ్దశాస్త్రంబునుఁ ♦ జదువుచుండెడివార, లార్థికశాస్త్రార్థు ♦ లైనవారు
కావ్యనాటకపాఠ ♦ కలనంబు గలవారు, కవితావిశేషముల్ ♦ గరచువారు
జ్యౌతిషగ్రంథముల్ ♦ జదువుచుండెడివార, లుపనిషత్పాఠంబు ♦ లొందువార
లామ్నాయభాగంబు ♦ లభ్యసించెడువారు, శ్రౌతమార్గంబులు ♦ జదువువార
లిట్టి వారలు శిష్యులై ♦ యేపుమీర, వారితోఁ గూడి యామంత్రి ♦ వరునివెంట
నావసిష్ఠపురస్సరు ♦ లగుచు మౌనివర్యులెల్లరు నడచిరి ♦ ప్రమదమునను. 104

ఉ. వారలు నంతఁ బుష్పఫల ♦ పాణులునై చని రాజమందిర
ద్వారము సేరఁగా విని నృ ♦ పాలుఁడు ముందుగఁ బేరఁ జెప్పుచున్
వారికి వందనంబు లిడి ♦ పాద్యముఖార్చ లొసంగి వారినిం
గూరిమితోడ వెంటఁ గొని ♦ గొబ్బునఁ దా సభ కేగి యంతటన్ 105

వ. వారల నుచితప్రదేశంబుల నుచితపీఠంబులందు సుఖాసీనులం జేసి తానును వారల యనుమతి వడసి రత్నసింహాసనంబునఁ గూర్చుండి సకలసామంతులు సేవింపఁ జాతుర్వర్ణ్యజనంబులుఁ బరివేష్టింప వందిమాగధజయజయధ్వానములు విలసిల్ల దాసదాసీజనంబులు దనకూడిగంబులు సేయ నింపుగొలువుండి గురువరునిఁ గని తక్కినవారును వినుచుండ సవినయంబుగా నిట్లనియె. 106

చ. గురువర నీకటాక్షమునఁ ♦ గొల్లలుగా ధనధాన్యసంపదల్
కరిహయసైన్యసంపదలు ♦ గణ్యవిలాససుధాగృహంబులున్
వరసుమనోవనంబులును ♦ భావనగూర్చి భూసురోత్తముల్
సురపతివైభవంబులనఁ ♦ జొప్పడె నాకు సమస్తసంపదల్. 107

చ. అరువదివేలవత్సరము ♦ లయ్యెను నాకు శరీర మంతటన్
జర ప్రబలించెఁ బాటవముఁ ♦ జాఱె మెయి న్వళు లొప్పె నెల్లెడం
గురులును వెల్లనాయెఁ దను ♦ కోమల మాఁగడివోయెఁ బుత్రుఁడో
కొఱుఁడును లేఁడటంచుఁ జొకయ ♦ ఖిన్నపడినారము గద్దె భూసురా. 108

సీ. బాహుబలంబున ధర్మ ♦ పథముచేఁ బ్రజలను ♦ మనుచుట మీరెఱుం ♦ గనిదికాదు
వైరివీరుల నాజి ♦ వధియించి జయలక్ష్మిఁ ♦ గొనుటయు మీరెఱుం ♦ గనిదికాదు
దారపరివృత్తులఁ ♦ జారాంబకుఁడ నయ్యు ♦ గాంచుట మీరెఱుం ♦ గనిది కాదు
న్యాయంబుగాఁ బన్ను ♦ నారాజ్యజనులచే, గొనుటయు మీరెఱుం ♦ గనిది కాదు.
అట్టి నాకునుఁ బట్టి లే ♦ నట్టి చింత గట్టిగా నాఁటి హృద్వ్యాధిఁ ♦ బుట్టఁ జేసి
తాప మొదవించుచుండె వి ♦ స్తారముగను మానికులవర్య శైలస ♦ మానధైర్య. 109

మ. ధనమార్జించితి భోగము ల్గుడిచితిన్ ♦ దానంబు సద్భక్తిచే
తను నాశక్తి కొలంది చేసితిని వి ♦ ద్యాజాలము న్మీకృపం
గని నే నేర్చితి దేశ మేలితిని ర ♦ క్షాశక్తులంజేసి యం
గనలం గూడి వినోదముల్ సలిపితిం ♦ గౌతూహలప్రక్రియన్. 110

ఉ. చేసిన గొప్పకార్యములఁ ♦ జెప్పఁగఁ గూడదు గాని మీకడన్
జేసిన వెల్లఁ జెప్పినను ♦ జెందదు దోసము నాకు నేమనన్
భూసురవర్య తండ్రికడఁ ♦ బుత్రులు నోజ్జలచెంత శిష్యులుం
భాసురరీతిఁ జెప్పినసుఁ ♦ బాపము లేదని యెంచి చెప్పితిన్. 111

క. చిలుకలపలుకులరీతినిఁ గులుకునుఁ బుట్టించు ముద్దు ♦ కొమరులు చెంతం
బలికెడి పలుకులు వినఁగల కలిమికి మఱి యెంతు సాటి ♦ కలదే చూడన్. 112

ఉ. పెంపొడఁ జేర్చి నందనులఁ ♦ బేరునఁ బిల్చుచుఁ జుంచు దువ్వుచుం
బొందుగ దేహము న్నివిరి ♦ ముద్దులఁ బెట్టుచు ముచ్చటాడుచుం
గందువ మాటలాడినఁ బ ♦ కాపక నవ్వుచు నుండువారి యా
నందము వంటిసౌఖ్యమును ♦ నాకము గేకము నీయ నేర్చునే, 113

వ. అదియునుగాక. 114

ఉ. తానములేని గానమును ♦ దానములేని గజంబుఁ బుష్పసం
తానములేని భూజమును ♦ గానములేని ధనాఢ్యువిత్తముం
దానములేని జప్యము వి ♦ తానములేని సుశయ్య పుత్రసం
తానములేని జన్మ వితథం ♦ బగుఁగాని ప్రకాశ మొందునే 115

చ. గతమగు జన్మమం దిల న ♦ గణ్యధనాదికసర్వసంపదా
గతికిని యోగ్యమై పరగు ♦ కర్మలఁ జేసితిఁ గాని వేడుకన్
సుతులను బెద్దయా కలిమి ♦ చొప్పున కర్మముఁ జేయలే దహా
మితమగు కర్మఁ జేయగ న ♦ మేయఫలంబులు గల్గ నేర్చునే. 116

తే. గీ. కాలుఁదమ్ములచే సౌధ ♦ పాళులందు లీలఁ జరియించుచును బాల ♦ కేళిఁ దేలి
జాలగా మోదమునుఁజేయుఁ ♦ జాలినట్టి బాలకులులేక ♦యీనేల నేల నేల. 117

తే. గీ. ఇనకులం బింతదనుకఁ దా♦నేప్రుఁ జెందె నట్టి కులమందు నీయల్పుఁ♦డవతరించె
నితనితోఁ దుదఁ జెందె నీ♦యినకులంబ టంచు నపకీర్తిఁ జెందఁగా♦నయ్యెనాకు.

మ. రవివంశంబను భూజ మింతవరకున్ ♦ రమ్యంబుగా మంచిప
ల్లవముల్ శాఖలుఁ బువ్వు లొందియు ఫలా ♦ లంకారమై భూమిలో
దివిషల్లోకమహీరుహంబనఁ బ్రసి ♦ ద్ధిం బొంది వర్ధిల్లె నా
నివరా యీపయి నేప్రుఁ జెంది మనునో ♦ నిర్బీజమై యుండునో. 119

తే. గీ. సుతులు లేకున్న వారికి♦సుగతి కలుగ, దని వినంబడెఁ బున్నామ ♦ మనునరకము
పుత్రకుఁడు లేక దాటఁగాఁ♦బోలదందు, రట్టిపుత్రుఁడు నాకబ్బ♦నాకె మునీంద్ర.

వ. అదియునుంగాక. 121

క. మనుజుండు ఋణచతుష్టయుఁ, జనియించును దేవమాను ♦ షర్షిపితృణా
ఖ్యను రాజిలు నీనాల్గును, మనుకొని తీర్పకయ ముక్తిఁ ♦ బొందదశంబే. 122

తే. గీ. సవనముఖకృత్యములచేతఁ ♦ ద్రివిధమైన
ఋణములను దీర్చితినిగాని ♦ ఋషిమృగాంక
పైతరుల ఋణంబుఁ గూడ ని ♦ గతినిఁ దీర్తు
నదియుఁ జూడఁగఁ బుత్రసా ♦ ధ్యంబు గాన. 123

తే. గీ. పుత్రకులు లేకముందటిభూమిపతులు, భూసురానుగ్రహమునఁ దాను ♦ పొందికాదె
నందనుల నంది మోదంబుఁ ♦ జెందినారు, కాన నావిగాద నీవనుగ్రహముఁ జెందు.

ఉ. కావున నశ్వమేధమునఁ ♦ గందువులం గన నానటించు భూ
దేవులు చెప్ప వింటి నికఁ ♦ దేవరవారి యనుగ్రహంబుచే
నీవరయజ్ఞము న్నడుప ♦ నెంచియు మిమ్ములఁ బిల్వఁ బంచితిన్
గావున నాకు నీమఖము ♦ కామ్య మొసంగునో లేదో! తెల్పుమా. 125

క. జరిగినది జరుగుచున్నది, జరిగెడిదన నొప్పు కార్య ♦ జాతంబును నీ
వెఱుఁగుదువు దివ్యదృష్టిని, గురువర్యా? మునుల కిల న ♦ గోచర మున్నే. 126

ఉ. నావిని సంతసించి ముని ♦ నాథుఁడు భూధవుఁ జూచి పల్కెనో
భూవర నీకు మేలుగను ♦ బుద్ధిజనించెను ప్రత్యయంబుగా
నీవరసప్తతంతువున ♦ హీనమతి న్నెరవేర్చినన్ సుతుల్
పావనమూర్తు లబ్బెదరు ♦ పఙ్క్తిరథా? యని మౌని వెండియున్. 127

ఉ. మంచిగుణంబువానికి స ♦ మంచితబుద్ధి జనించు నిప్పుడీ
వెంచినయూహ మంచిఫల ♦ మిచ్చును సందియ మేలఁ బుత్రులం
గాంచఁగ నిట్టిబుద్ధి పొడ ♦ కట్టెను నీకది నిక్కమేసుమా
యెంచఁగ భావిలాభమున ♦ కీడగుబుద్ధి జనించుఁ గాదొకో. 128

ఉ. ఈరవివంశవృక్షము మ ♦ హిం గ్రమవృద్ధిని బీజపాళిచే
నారవిచంద్రతారకము ♦ నై నెగడొందును గల్పతుల్యమై
భూరమణా విచారమునుఁ ♦ బొందకు మీగతివృద్ధి కెవ్వఁడో
కారణ ముండెఁ జెప్పెదను ♦ కారణముండని కార్య ముండునే. 129

మ. రవివంశస్థులు సత్యవాదులు దయా ♦ రత్నాకరుల్ దేవభూ
దివిజార్చాపరు లంబుజాక్షుపదభ ♦ క్త్యాఢ్యుల్వదాన్యుల్ గురూ
క్తవచోనిష్ఠులు ధర్మకార్యనిరతుల్ ♦ కల్యాణచారిత్రులున్
భువి నీయోజగలారు వృద్ధిఁ గనరే ♦ భూపాలకాగ్రేసరా. 130

తే. గీ. ఇట్టి మీకిల నేఁ బురో ♦ హితుఁడ నగుట చేత నేనునుఁ గీర్తినిఁ ♦ జెందినాఁడ
గాన మీసుగుణంబులే ♦ కారణములు రవికులం బేపుఁ జెంద నో ♦ రాజచంద్ర.

ఉ. మీరలు మంచివారనియొ ♦ మీకుఁ బురోహితకృత్యమందు నేఁ
జేరితిఁగాని కాక యిటు ♦ జేయట మానికి దేమిగొప్పగున్
కూరలు దుంపలు న్మెసగి ♦ కోనలనుండి తపంబుఁ జేయ నే?
సూరకులీను లాఢ్యగుణ ♦ శోభితు లంచునుఁగాదె చేరితిన్. 132

వ. ఇట్లు వసిష్ఠుండు తమ్ము నుద్దేశించి చేయునుతి యథార్థంబైనను సజ్జనుండు గావున ల
జ్జావనతుండై సవినయంబుగా నిట్లనియె. 133

చ. గురువర నీయనుగ్రహముఁ ♦ గోరెడువారము గానఁ గీర్తి యీ
కరణిఁ జనించె మాకు నది ♦ కల్లయు గాదు తలంచి చూచినం
బరముఁడు నోజ్జయై తమకుఁ ♦ బాల్పడియుండిన శిష్యకోటియుం
బరమయశంబుఁ బొందుటది ♦ భావ్యమెకాదె యరుంధతీపతీ. 134

తే. గీ. అట్టినీకును మావల్ల ♦ నబ్బెఁ గీర్తి
యనుటజూడఁగ నబ్బురం ♦ బయ్యెఁ బూలు
త్రాటికతమున నా? శిరో♦ ధార్యములగుఁ
బూలచేఁ బూజ్యతను త్రాడు ♦ పొందుఁగాని. 135

వ. అనిన గురుం డిట్లనియె. 136

తే. గీ. చెప్పునీతులు వినునట్టి♦శిష్యులున్న, గురులకు యశంబుఁ బొందఁగాఁ♦గూడుఁగాని
చెప్పుధర్మంబులను మాని ♦ చెడ్డచేయు, శిష్యులుండినఁ గురుకీర్తి ♦ చెడును గాదె.

చ. కవివచియించు నీతులను ♦ గైకొను నే ఖలుఁడైనవాఁడు ము
న్గవివచియించు నీతులను ♦ గైకొనిరే? ఖలులైన రక్కసుల్
వివిధపు నీతిఁ దెల్ప నవి ♦ వేకకి మూర్ఖత వృద్ధిఁ బొందదే
భువిపయిఁ బాలు పామునకుఁ ♦ బోసిన దుష్టవిషంబుఁ బెంచవే. 138

వ. కావున మంచివారల కుపదేశించు ధర్మంబులు సుక్షేత్రంబునఁ జల్లిన బీజంబులరీతి ఫలించు. మీరలట్టివారలే గాన నాచేయునుపదేశంబులు ఫలించుచున్న వదియట్లుండని మ్మిప్పుడు నీవాలోచించిన వాజిమేధంబున వంశంబున ముత్తెములగతి మీవంశంబునఁ గీర్తికాములగు పుత్రులు తప్పకఁ గలిగెదరు దీనికి నీవు సందేహింపక యజ్ఞసంభారంబులు దెప్పింప నియోగించి నీవును నీముప్పురుభార్యలుం గూడ దీక్షవహింపుఁ డనిన (సుతులఁ గనినయట్ల బ్రహ్మానందభరితుండై వసిష్ఠాదులు వినుచుండ సచివులం బిలచి వారలతో సత్వరంబుగా దశరథుం డిట్లనియె. 139

చ. సరయువుచెంతను త్రగ్గపుఁ ♦ జక్కని శాలలు వేయుఁ డింపుగన్
యరుఁగులు హోమకుండములు ♦ నల్పర ...... ♦ ......
తురగమునుం గ్రమాకలనఁ ♦ దోలుడి గస్తకు ......
గురువరునాజ్ఞచేఁ బసులు ♦ గొబ్బునఁ జేయుఁడి విమార లిందగుఁ. 140

క. శాంతులఁ జేయింపుఁడిలా, కాంతుల రప్పింపుఁ డఖిల ♦ కర్మజ్ఞుల ధీ
మంతుల ద్విజులను బిల్వుఁ డొ, కింతయు లోటుండకుండ ♦ నెల్లెడఁ గనుడీ. 141

వ. ఇట్లు మాత్యులకు నియోగించిన, వారలు మహాప్రసాదం బని పనివినినఁ బిమ్మట తేఁ
డొజ్జం జూచి యయ్యమాత్యులు భృత్యులు పరిజనంబులు నీవారలేగాన జ
న్నంపుఁజేతకు వలయుపనులు వారివారి కానఁజేసి సంభారంబులు సంపన్నంబులు
గాఁ జేయింపుము నాప్పసఖులతోఁ గూడ దీక్షవహింప నింక నంతిపురంబునకుఁ జన న
నునుజ్ఞ నిప్పింపుడని లేచి వారలకు వందనంబులిడిన వారు సుపుత్రావాప్తి యగుంగా
క యని యాశీర్వదించి రాజా! వేగంబ దీక్షవహింపుము మేము పోయివచ్చెద మ
ని రాజానుమతి వడసి వారలు తమతమనివాసంబుల కరిగిన రాజును తా నంతిపురం
బునకేగి ముప్పురసతుల రప్పించి వారలతో నధికానందంబుగా నిట్లనియె. 142

క. తనయులు వాజిమఖంబునఁ, గన నానికె దీక్షఁ గూరు ♦ గైకొను డనుచున్
మనకులగురుఁడు వసిష్ఠుం, డనెఁ గావున దీక్షనిప్పు ♦ డందఁగఁ గలయున్. 143

వ. అన నాముప్పురు పుప్పుబోండ్లునుఁ బతిక నతియొనర్చి యో ప్రాణేశ్వరా నీసత్కా
ర్యంబులకు మాచేయునోములకు నేటికి ఫలకాలం బాసన్నంబయ్యెఁ గాబోలునని
ముదంబుగనురఁ బతితో నివ్విధంబునఁ బుత్త్రావాప్తివిషయంబైన సమ్మదవాక్యంబు
లు ముచ్చటించి దీక్షఁ గైకొని సుఖంబున్నతరి సుమంత్రుండు మున్ను తాను విన్న
సనత్కుమారవాక్యంబులు తేనితోఁ జెప్పి సంతసిలఁజేయుతలంపున నంతిపురికేగి ద
శరథునితో నేకతంబుగా నిట్లనియె. 144

చ. మునిగణ మాలకింపఁగను ♦ మున్నొకనాడు సనత్కుమారుఁడ
న్మని వచియించె నబ్బురము ♦ పుట్టఁగ భావిఫలంబులుం భవ
త్తనయ వరాప్తిహేతువులు ♦ తథ్యములౌ వచనంబు లేనునున్
మనమలరంగ వింటి నవి ♦ మానుగఁ జెప్పెద విన్ము భూవరా. 145

సీ. ఇంక మీద నిల విభం ♦ డకుఁడను నొకమౌని, పరగు నాతని కొక్క ♦ పట్టిగలుగు
ఋంగహీనుఁడు ఋష్య ♦ శృంగుండు నావాడు, వేదవేదాంగసం ♦ వేది యగుచు

నాశ్రమంబును దాట ♦ కన్యంబుఁ జూడక, వీతిహోత్రునిసేవ ♦ విడువకుండు
భావశుద్ధినిఁ జెంది ♦ "బ్రహ్మాహమస్మి" య, ట్లబ్రహ్మైక్యభావంబు ♦ బరగియుండు
తండ్రిసేవయు నగ్నిహోత్రార్చనంబు, దపము జపమును వేదశా ♦ స్త్రకలనంబు
గాక తక్కినవేమియుఁ ♦ గాంక్ష సేయ, కుండు నెప్పుడు ఋష్యశృంగుండు మఱియు.

ఉ. అంతట నంగదేశమున ♦ నంతట రాజునవజ్ఞచేత నా
వంతయు వృష్టిలేమిఁ గని ♦ యార్తినిఁ జెంది నృపాలుఁ డాఋషిన్
వింతగ వారకాంతలను ♦ పెద్దవలం దగులించి తెచ్చి నా
శాంతునిరాకచేఁ గలుగు ♦ సౌఖ్యము దేశమునందు నంతటన్. 147

క. అతనికిఁ దాఁ దనదత్తత, సుతయును శాంతాఖ్యఁ బరగు ♦ సుదతి నొసగి యా
తతవేడ్కఁ బెండ్లి సేయును, సతితో ఋషి యుండు నతని ♦ సద్మములోనన్. 148

వ. అని చెప్పెఁ గాన నో దశరథా నీకా శాంతయా రసిగాన నాఋష్యశృంగుం డల్లుఁడై పరగియుండె నాతనిం దెచ్చితివేని నీవు పుత్రావాప్తి యగును జూమీ యని భావరా యిభావియంతయు నాసనత్కుమారుండు మున్ను వ్యాఖ్యాతృకాదినరీతిని నిదర్శనంబు గాన్పించుచున్న దదియునుంగాక మఱికొన్ని భావిఫలవ్యాహారంబులుగూడఁ జెప్పె వానినిఁగూడ జెప్పెద వినుమనవుఁడు రాజునునో మంత్రివరా విందుగానిఁయుండుగా జిదానందారవిందమరందేందిందిరమానసుండైన విభండకనందనుని వారసుందరు లెట్లుదోడ్కొనివచ్చిరిది మిగులఁ జోద్యంబుగానుండెఁ దీని విస్తరించి నుడువు మనవిని వినుమని సుమంత్రుం డిట్లనియె. 149

ఉ. అంగమహీశుఁ డొక్కతరి ♦ న్యాయముఁ దప్పిన వృష్టిదోష మా
యంగసమాఖ్యదేశమున ♦ నల్లుకొనంగను సర్వసస్యముల్
భంగమునొందె మానవులు ♦ బాధలఁ జెందఁగ రోమపాదుఁ డీ
సంగతి క్షేమిసేతునని ♦ చాలగఁ జింతిలి యొక్కనాఁడు తాన్. 150

చ. వరహితమంత్రివర్గములు ♦ బ్రాహ్మణులం బిలిపించి వారితో
సరసగుణాఢ్యులార కనఁ ♦ బాలుర లోకులబాధ యయ్యెనో
కురిమెను వాన కొంచెమును ♦ కూపతటాకసరిత్తులంబునన్
దరిగెను ప్రాణు లెట్టికను ♦ బాల్యము జీవము లేమి సేయుఁగన్. 151

మ. మిగు కష్టము లెప్పు నాదగు ♦ [illegible]
గాం[illegible] ముస్త్ర వేడెదఁ ♦ [illegible]

ఘోరదుఃఖముపోయి సౌఖ్యము ♦ గూడు నెట్టులో దీనికిం
పారగా నొకమంచిదైన యు ♦ పాయ ముండినఁ జెప్పరే. 152

చ. అనవిని వారు చెప్పిరిటు ♦ లంగమహీధవ ఋష్యశృంగుడ
న్మునిని విభండకాత్మజుని ♦ పూర్ణతపఃపరిపూతు శాంతునిం
పెనయగఁ దెచ్చితేని బహు ♦ వృష్టి జనించును దేశమంతటన్
ఘనతరసస్యసంపదలు ♦ గల్గును లోకులు సౌఖ్య మొందెడిన్. 153

క. ఎఱుఁగడు పుంస్త్రీభేదము, లెఱుఁగడు కామాదిగుణము ♦ లెఱుఁగడు భోగం
బెఱుఁగడు తపమువినా యొం, డెఱుఁగడు భూమీశ ఋష్య ♦ శృంగుడు పేర్మిన్.

తే. గీ. వాని నిట దెచ్చుటకు మన ♦ వశముగాదు, గాన గానాభినయచణ ♦ లైనవార
సుందరులు చెత్తు రాఋషి♦నందనునిట, వేయువిధములదమ నేర్పు ♦ వెలయునటుల.

వ. కావున వారవిలాసినుల వేగఁ బంపుట మంచిదనిన విని రాజును వెలపడంతుల రావించి మీరు శృంగారంబులు దాల్చి ఋష్యశృంగుండుండు నెలవుఁ జేరి మీమీచమత్కారంబు లుపయోగించి వానినిట కెట్లైనం దెచ్చితిరేని మీకెక్కుడు రొక్క మిప్పింతుననిన గణికలు తలిరం జూచి వందనంబులిడి సామీ! యట్లనే చేయుదుమని రాజానుమతి వడసి యచ్చోటు వెడలి యాతపసికన్నాకుమిన్నయున్న చక్కంబోవనిశ్చయిం చుకొని. 156

సీ. విరులఁ గూర్చియు జడ ♦ ల్వింతవింతగఁ జుట్టి, పూవుటెత్తులు కంఠ♦మునను దాల్చి
జవ్వాదితోఁ గూడ ♦ చందనం బలఁది నె, మ్మోముపం గస్తూరి ♦ బొట్టు పెట్టి
రతనాలఁ గుప్పించు ♦ రైక లొప్పుగఁ దాల్చి, కేలఁ దాంబూలంబుఁ ♦ గీలుకొల్పి
ముద్దులొలెక్కుకీతి ♦ ముచ్చటాడుచు నంచఁ, గతి మెల్లమెల్లనా ♦ గతి వహించి
పల్లవిభ్రంబుల సింగార ♦ ములు ధరించి, యెల్లవిటమానసంబులు ♦ ఝల్లుమనఁగ
నెంచ దివినుంచి పుడమికి ♦ దించియున్న, మించులనమించి రా వెల♦మించుఁబోండ్లు.

వ. మరియును. 158

సీ. బంగారురంగో మె ♦ యుంగో యనంగాఁ బ, సంగారు నంగంబు ♦ భంగి దనర
ముంగాలఁ గుచ్చెళ్ళ ♦ కొంగు జెలంగాఁ బ, యింగారుగాగరా ♦ రంగు మీనఁ
జెంగావిరంగారి ♦ యుం గాగరా పైనఁ, బొంగారు పైఠాణి ♦ చెంగలింప
ముంగేల సవరించి ♦ నం గాలికి న్మోము, నం గూలి ముంగురుల్ ♦ చెంగు మీడఁగ
రంగదఖిలాంగసౌభాగ్య ♦ ముం గనంగ, నంగజాస్త్రంబులో వీర ♦ నంగ మునిని
భంగ మొందింతుమనుచు వా ♦ రాంగన లటు, పొంగుచేగిరి ఋష్యశృం♦గుం గనంగ.

మ. చని మునివంద్యనాశ్రమము ♦ సన్నిధినుండి విభాండకుండు నిం
ధనములఁ దేరఁ బోవ నపుడు ♦ తాపసనూనుఁడు నొక్కఁడుండుటం
గనుఁగొని వింతఁజెంద ధన ♦ కాంతలు వానినిఁ జేరి మ్రొక్కుచున్
వినయముతోడ నిట్లనిరి ♦ విప్రుని డెందము సంతసిల్లఁగన్. 159

చ. ఏల చరించె దీవిచట ♦ నెవ్వరిపుత్రుఁడ వేమినామ మే
గ్రామమునందు నెచ్చటను ♦ గన్పడ వేమియొనర్తు చెప్పుమం
చాలికలాంగు లట్లనుగ ♦ నాఋషిచంద్రుఁడు నాత్మలోపలన్
జాలగ సంతసంబడర ♦ సాధులు వీరని యెంచి యిట్లనెన్. 160

ఉ. ఓమహనీయతాపసుల ♦ లోత్తములార? విభండకుండు నా
నామము గల్గు తాపసికి ♦ నందనుడ న్మరి ఋశ్యశృంగుడ
న్నామము నాది యీవనము ♦ నా వసియింపగ నగ్నిహోత్రుని
న్నిమముతోడఁ గొల్చుచును ♦ నేప్పుడు నేఁ బరమాత్మ నెంచెదన్. 161

వ. అని మరియు నతండు మనంబులో నిదివరకీ యాశ్రమంబునకు వచ్చుచుంబోవుచుండు తాపసులవంటివారు కారు వీరపూర్వతపఃపరిపూర్ణులైనమహానుభావులని యెంచి వీరికిం భక్తిపూర్వకంబుగా నర్ఘ్యపాద్యాదులిడి సేవింపకున్న జనకుం డేమికోపించునో యని పుంస్త్రీభేదజ్ఞానశూన్యుండుగాన సభక్తికంబుగా నాశ్రమంబునకుం గొంపోయి యవ్వెలవెలందుల కిట్లనియె. 162

క. ఇది పాద్యం బిది యర్ఘ్యం, బిది యాచమనార్ఘసలిల ♦ మిదె యాసనము సం
మదమునఁ గైకొను డీరలు, సదమలచారిత్రులార ♦ సంయములారా. 163

వ. అనిన వేశ్య లాసత్కారంబులు గైకొని తాము దెచ్చిన ఘృతశర్కరాగోధూమచూర్ణసంమిళితంబులైన భక్ష్యంబు లొసంగి యీమధురఫలంబు లనుభవింపుఁ డని యొసంగి. 164

సీ. సమదకోకిలమ్మాను♦ స్వనములో యన నొక్క, కంఠంబుగాఁ దాన♦ గతులు మెరయ
స్వరమూర్ఛనాగ్రామ♦సముదయంబునఁ బుట్టి, చెలువారు శృంగార♦మొలుకుచుండఁ
జక్షుశ్రవస్స్వాంబు♦ సాగ్రసంబగు గీతి, నాసక్తిగాఁ బాము ♦ లాలకింప
నెండ్రిపోయినమ్రాకు ♦ చిగురు లొత్తుచునుండఁ, గఠినంపు శిలలైనఁ ♦ గఱఁగుచుండ
నాటవెలఁదులు తేటగీ ♦ తాళి బాడ, నాటలాడుచుఁ గరతాళ ♦ మమరుచుండఁ
బొందుగా నాటకాంభోజి ♦ ముఖ్యరాగ, పద్యపదతానపల్లవు ♦ ల్పాడె మరియు.

సీ. కల్యాణి నీవింకఁ ♦ గల్యాణిఁ జాలించి, సహనాఁ బాడుము ♦ సన్నుతముగాఁగ
కీరవాణీ నీవు ♦ కీరవాణిని మాని, సురటిరాగముఁ బాడు ♦ సుఖముగాను
కామవర్ధని నీవు ♦ కామవర్ధని మాని ♦ కేదారఁ బాడు సం ♦ మోదముగను
రసికప్రియా నీవు ♦ రసికప్రియను మాని ♦ రక్తిగా నాటకు ♦ రంజి బాడు
మనుచు నాయకురాలుగా ♦ నతివ యొకతె, యానఁజేయఁగ హావభా ♦ వాదు లలరఁ
బాటఁ బాడిరి వేశ్యల ♦ బ్రబంబుగాఁగ, వారిలీలలఁ జెప్పఁగా ♦ వశమె యహహ.

వ. ఇట్లు నేకరీతులం గానంబులు బాడఁగా విని మునిసుతుండు విస్మయంబంది యిది సామగానవిశేషంబని యెంచి యిట్లుమధురస్వరసామం బెప్పుడు వినలేదు నేనును జనకానుగ్రహంబున రథంతరాదిసప్తసామవిశేషంబుల నశ్వమేధాంతంబుగాఁగల్గు సౌద్గాత్రవిశేషంబుల నెఱుంగుదునుగాని యీసామ నెఱుంగనని తనమనంబున మఱియును.

ఉ. ఎక్కడ నేర్చినారో గురు ♦ వెవ్వరొ దీనికి సామవేదమం
దెక్కడ నీగతిం జనకుఁ ♦ డెన్నఁడుఁ జెప్పఁగలేదశక్తుఁడా!
నిక్క మనంతముల్ శ్రుతులు ♦ నెమ్మి సమస్తముఁ జెల్ప శక్యమే
యిక్కరణి న్వచింపఁ బర ♦ మేశుఁడు చెంతకుఁ జేరి బ్రోవఁడే 168

వ. అనుచు బ్రహ్మానందపరవశుండై వారకామినులఁ జూచి యిట్లనియె. 169

ఆ. వె. కాంతలార యిట్టి ♦ సామగానము నేను, వీనులలరునట్లు ♦ వింటి నహహ.
జనకుచెంత నేను ♦ జదివిన సామంబు, రీతి వేరు దీని ♦ రీతి వేరు. 170

క. ఇది యేమునివరుసన్నిధిఁ, జదివితిరో మీర లహహ ♦ సంతస మాయెన్
ముదమొదవఁగ నీసామమె, జదువన్వలె నాకు నెచట ♦ సంభవ మగునో 171

తే. అనిన వారని రోముని ♦ తనయ యస్మ, దాశ్రమంబున మావంటి ♦ తపసిమిన్న
గలఁడు నీకతఁడిట్టు జెప్పఁ ♦ గలఁడు గాన, గోరెక్కయుండిన మాతోడఁ ♦ గూడిరమ్ము

వ. అనిన నతండు మఱియును వారి ముక్తాహారాద్యలంకారవిశేషంబులు జూచి మునిధార్యాలంకారంబులని భ్రమించి యిట్లనియె. 174

సీ. మీగళంబునఁ గ్రాలు ♦ మేలిరుద్రాక్షులు, గనఁగొన వింతగా ♦ గానుపించు
నరుణంబులై కొన్ని ♦ యసితంబులై కొన్ని, తెల్లనై మరికొన్ని ♦ తేజరిల్లు
మీరు గట్టిన నార ♦ చీర లేభువి నుండు, నీముంజమేఖల ♦ లెచట నుండు
మీరు దాల్చిన భస్మ ♦ సౌరభంబుగ నుండె, నీవేత్రిలిదర్భము ♦ లెచట దొఱకు

నిట్టి పరిమళ ప్రుష్పంబు ♦ లెచట నుండు, నహహ జూడంగ నబ్బురం ♦ బయ్యె నాకు
సుంరు నివియెల్ల దొరకునే ♦ మాన్యులార చెప్పుడొప్పుగ నోతప ♦ స్విద్ధులార. 174

క. మీరిచ్చిన యీఫలముల, స్వారస్యం బెన్నఁగలఁడె ♦ పరమేశుఁడు నే
తారవములో యివి మాకే, తీరునఁ బ్రాప్తంబులగునొ ♦ ధీయుతులారా. 175

క. మాసాధులవలె జనులును, మీసములుం గడ్డములును ♦ మీకుండవొకో
యోసాధుజనములారా, మీసములైనట్టివారు ♦ మేదినిఁగలరే. 176

వ. అనిన వారు కనుసన్నల నొకరినొకరుచూచుకొని యన్యాపదేశంబునఁ జిరునవ్వునవ్వుచు మునితనయుం జూచి యయ్యా! యీవల్కలాదులు మాయాశ్రమంబుననుండె మావారందరు మావంటిరూపువారలె మీవంటివార లశ్వమేధాంతంబుగా యాగంబులు సేయింతురుగాని మావారాశ్రయించినవారిచే మనుజమేధంబులనైనఁ జేయింతు రదియుఁగాక మీరెల్లప్పుడు భుజంగభూషణుదిగ్ధ్యానంబునకై శ్రమపడి తపంబు జేయుదురు. మేమప్పుడుగ్రతపస్విద్ధులముగాన మామాయావాసంబులలో ననేకరూపంబుల బహుభుజంగభూషణులు తమంతటఁదాము వచ్చేసి పడికాపులై యుందురు మీ తపంబు మాతపంబునకు సాటికాదు గాన మాయావాసంబుఁ జెందితివేని మాశక్తిచే నొక్కనాటికే నిన్నును భుజంగభూషణతుల్యుఁగాఁ జేసెదమనిన నతండలరి యిట్లనియె. 177

చ. మునివరులార యీదినము ♦ పుణ్యదినంబు భవత్సుసేవ నా
జనియుఁ బవిత్రమయ్యెఁ గద ♦ శంకరతుల్యుల మిమ్ముఁ జూచిన
న్మన మదియేమొకాని పరి ♦ మాణములేని సుఖంబుఁ జెందె మా
జనకుఁడు వచ్చునింక విడఁ ♦ జాలను మిమ్ములఁ బూజసేయుచున్. 178

వ. అంత వారసుందరులు మనంబున నింక సంధ్యాకాలం బాసన్నంబగుచున్నది విభాండకుండే తెంచుఁ గాన [illegible] నివసింపతిమేని యాతనిరీతిగా దాలిపని సేయఁడు గాక వ్యాసుఖజ్ఞానిగాన మనల [illegible] తపోనిష్ఠ [illegible] నెంచి [illegible] గాన నేటికిఁ బోవుటమంచిదని [illegible] సహస్రహాత్రక్రియాసమయ మాసన్నమగు [illegible] మునిసుతుండు నాశ్రమంబుఁ జేరి యన్యంబుపగ [illegible] నట్టివారినిఁ జేరి నిరంతరసేవఁజేయకున్న నీజన్మ [illegible] బోవుమార్గంబువంకఁ

జూచుచు నారేయిఁ గడపి మరునాఁ డావేళకే తనంతటఁ దాను మున్ను వారలం గని నతావున కేతెంచిన వారలుం జేరి యప్పటియట్ల గానంబుఁ బాడి మునిసుతుని మనంబు నీరగునట్లుఁ గాఁగలించుకొనుచుఁ దమమాయావాగురులం జిక్కుఁ జేసి యోమునిసుతా? యిక్కడకన్న మాయాశ్రమంబున నీతపం బభివృద్ధియై వేగిరంబె సిద్ధించుఁ గాన మాతో రమ్మని యొప్పఁజెప్పి వెంటఁగొని చనిరని చెప్పి సుమంత్రుం డాదశరథునితో నిట్లనియె. 179

తే. గీ. పిట్టకూతలు గూయుచు ♦ వేటకాఁడు, పిట్ట వంచించి వలఁ జెట్టి ♦ పట్టుకరణి
మునులమాటల నాడి వం♦చనముఁ జేసి, మాయ సురిఁ జేసి పట్టిరా ♦ మౌనిసుతుని.

ఆ. వె. ఎంతవారినైనఁ ♦ బంతింబుగా నవ్వ, చింత మున్చి వారిఁ ♦ జెంతఁ జేర్చి
మంతనంబు లాడి ♦ వంతలొందింతురు, వింతగానె వారఁ ♦ కాంత లకట. 181

తే. గీ. మాయలకు నెల్ల పుట్టిన ♦ మందిరములు, కపటవాక్యంబులకును మా ♦ గాణు లరయఁ
గ్రూరకృత్యంబులకును బి ♦ డారు లట్టి, వెలవెలందుల నమ్మంగ ♦ వీలుకాదు.

సీ. చిరునవ్వులను పెద్ద ♦ జిగురుఁగండెలతోడ, నోరజూపుల నెడి ♦ యురులతోడ
వివిధ గానంబుల ♦ న్వింటిబద్ధలతోడ, నాట్యంబులను మార్గ ♦ ణములతోడ
మహితభ్రూభంగమ ♦ న్మత్తుమందులతోడ, వరభూషణంబుల ♦ న్వలలతోడ
సంగడీకత్తెల ♦ న్జాగిలంబులతోడ, మధురవాక్యంబుల ♦ న్మాటలతోడ
గూడియుండియు నరమృగ ♦ కోటి నెల్ల, నూటిగాఁ జూచివింతలు ♦ కోటి జూపి
నీటిమూటలసాటిగా ♦ మాట లాడి, వేటలాడుదు రకట యి ♦ య్యాటఁబోండ్లు. 183

తే. భోగమెఱుఁగక మిగుల వి ♦ రాగియైన. శృంగముండిన మునిసుతుఁ ♦ జెనిచియుండి
రనఁగ ననురాగమునుఁ జెందు ♦ నట్టివారిఁ, జెరుపకుందురె యీవెల ♦ చెలులు భువిని. 184

తే. అమితవైరాగ్యధనుల గృ ♦ హస్థులుగను, ఆశ్రయించిన గృహుల స ♦ న్యాసులుగను
జేయఁ జాలుదు రీయాట ♦ చెలులు గాన, వారిమాయకు నడ్డమే ♦ వసుధలోన. 185

చ. ఇటు ముని నంగదేశమున ♦ కింతులు దెచ్చినయంతమాత్రనే
పటుతరనీలమేఘములు ♦ బర్వియు గర్జితము ల్జెలంగగా
ఘటములతోడఁ బోయుగతిఁ ♦ గారెను వర్షజలంబు లుర్విపై
వటువగు ఋశ్యశృంగుని ప్ర ♦ భావముఁ జెప్పవశంబె యేరికిన్. 186

వ. అనిన దశరథుండు మంత్రివరా; నిరంతరతపోనిష్ఠుండై యున్నప్పు డామునితనయుని

డఖండితపఃప్రభావయుక్తుండై యుండెఁగా స్త్రీవేశ్యానుగమనంబుచేతఁ దపోనిష్ఠవిడ చెఁ గదా; యట్టివానికిఁ బ్రభావంబు తరుఁగకుండుటఁ జూడ నబ్బురంబై తోఁచుచు న్నదనిన సుమంతుఁ డిట్లనియె. 187

ఉ. కాలవశంబున న్బుధని ♦ కాయ మొకప్పుడు నీచసంగతిం
దేలిన వారిదా సహజ ♦ దివ్యమహత్వము లోపమానె చం
డాలుఁడు దోలుకొంచుఁ జని ♦ న న్దనయింటను గట్టిన న్భశా
యాలమఁ గల్గు పావనత ♦ యల్పతఁ జెందదుకాదె భూవరా. 188

వ. అంత వారకామినులు తనయింటికిఁ దోడ్కొని వచ్చిన మునికుమారునకు సపరివారుం డై యెదురుచని ప్రహృష్టభావంబున నమస్కరించి పూజించి తోడ్కొని గృహంబున కుం జని యొకశుభముహూర్తంబున. 199

క. శాంతను గుణసంపన్నుని, శాంతెను స్వయశోవితాన ♦ సంయుక్తదశా
శాంతను సాధుస్వాంతెను, శాంతెను నాబుష్యశృంగ ♦ శాంతున కిచ్చెన్. 190

వ. ఇట్లిచ్చి వివాహంబుఁజేసి పుత్రికచే సార్థకత్వ మొందిన వసుమతిం జూచి రో మపాదుం డానందించె బుష్యశృంగుండును శాంతాకాంతతోఁగూడి సుఖంబుగా నారాజమందిరంబున వసించియుండె. దశరథా! శేషసానత్కుమారభాషితంబు సాం గంబుగా వినుమని సుమంత్రుం డిట్లనియె. 191

సీ. వసుధ నిక్ష్వాకుని ♦ వంశమంబునఁ బుట్టి, దశనాముఁడై యొక్క ♦ రాజు గలుగు
సంగడీడైనట్టి ♦ యంగాధిపతి కాత్మ, సుతయైన శాంతఁ ద ♦ త్రైత యొసంగు
నంతఁ దానునుఁ బుత్ర ♦ సంతానహీనుఁడై, బాలఁగుంది యమాత్య♦ సహితుఁడగుచు
నంగదేశాధినా ♦ యకుగాంచి ప్రార్థించి, శాంతాధవునిఁ దెచ్చి ♦ సంతసమున
నాజి యంతట హయమేధ ♦ యాజి యగును, దానఁ జేసియె సుగుణరత్నంబులమిత
విక్రములు సూర్యవంశంబు♦ వెలయఁజేయు, పుత్రులుదయింత్రునలువురా♦భూమిపతికి.

చ. అనుచు సనత్కుమారముని ♦ యాడెను మున్ను భవత్సుతార్థమై
మునివచనంబు సత్యమగు ♦ భూవర నీవిఁక నంగదేశముం
జనియు విభండకాత్మజునిఁ ♦ జయ్యనఁ దెచ్చితివేని పుత్రకుల్
ఘను లుదయింత్రు నిక్కమని ♦ కౌతుకమొప్పఁగ మంత్రి పల్కినన్. 193

మ. విని యాచార్యుని సంమతిం దశరథుఁ ♦ డీవాయుండు పెప్పుడే
చనఁగా నెంచియుఁ బైనమై సచివులున్ ♦ సర్వాంతఃపురదేవులున్

ఘనమై భాండకిసత్తపోమహిమచే ♦ కా[illegible]గోష్ఠరాఁ
జనెఁ దా నంగమహీశుపట్టణము సం ♦ జా[illegible]ముండై. 194

ఉ. వచ్చెను చుట్టమంచు రహిఁ ♦ బాద్యజలాదులఁ బూజఁ జేసి తా
మచ్చికతోడ స్వాగతపు ♦ మాటలనాడి గృహంబులోనికిం
దెచ్చియె రోమపాదుఁ డతి ♦ దివ్యసుఖాసన మిచ్చి భోజనం
బచ్చపుభక్తితోనిడి మ ♦ హాముదమందఁగఁ జేయుచుండగాన్. 195

శా. ఆసత్కారములన్ గ్రహించి మది న ♦ త్యానందసంయుక్తుఁడై
తా సప్తాష్టదినంబులచ్చటను శాం ♦ తాకాంతు సేవించి బ
హ్వాసక్తిం దదుదీరితంబులగు ప్ర ♦ [illegible]వాక్యంబులన్
దోసంబు ల్చెడ వించునుండెనజపు ♦ త్రుండంతఁ దాఁ బిమ్మటన్. 196

సీ. తగురీతి నాకనాడు ♦ తనమిత్రుఁడైనట్టి, రోమపాదునిఁ జూచి ♦ ప్రేమ చెనర
మిత్రమా! నేనశ్వ ♦ మేధంబుఁ జేయంగ, నెంచితిం బుత్రులఁ ♦ గాంచుటకును
గాన నాయుం దను ♦ గ్రహముంచి శాంతతోఁ, గూడ నీజడదారి ♦ కూన నంపు
జన్న మీమునిచేత ♦ సఫలత్వ మగు నాకు, ననుచు నాతఁడు వసి ♦ ష్ఠాదు లడుగ
నాలకించియు రోమపా ♦ దావనీశుఁ, డలరి యామునిఁ బోధించి ♦ యనుప నంత
శాంతతోఁగూడ దశరథ ♦ స్వాంత మలర, మానిసుతుఁ డేగెఁ బదితేర్ల ♦ రేనితోడ.

వ. ఇట్టుల నంపించి సఖుండైన దశరథుని నదీజలప్రాంతంబుదనుక సాగనంపి, రోమపా
దుండు మరలి నిజగృహంబుఁ జేరె నంత దశరథుండల్లునింగొమరెతను వెంటఁబెట్టుకొ
ని పోవుచు మున్నొకపరిచారకుని నిజపట్టణంబలంకరింపఁ జేయుంపుమని పంపిన వాడు
నట్లే గిప్రోలు సింగారింపఁజేయఁ ప్రవేశించి బహువిధమంగళవాద్యంబులతో భూపతి
నిజసౌధంబుఁ జేరెనంత శాంతయుఁ గౌసల్యాంతఃపురంబుఁ జేరి నిజమాతృలాలితయై సు
ఖంబుగా నుండె నిట్లు దశరథుండును [illegible]తంబున నింక జన్నంబు సిద్ధించు
నని యెంచి పుత్రోదయానందంబున కెదురుచూచుచు సుఖంబుగా నుండె నంత. 198


మాలిని. భవభయతతిభంగా ♦ భక్తచిత్తాబ్జభృంగా
దివిషదమలగంగా ♦ దీప్యమానోత్తమాంగా
ధవళవృషతురంగా ♦ దగ్ధమీనధ్వజాంగా
శివ జలధినిషంగా ♦ శ్రీభవానీశలింగా. 199

స్రగ్విణి. నాగసమ్భూషణా ♦ నాకభూపోషణా
భోగభాగ్యప్రదా ♦ ముక్తిసంపత్ప్రదా.
వాగధీడచ్యుతా ♦ స్వప్నరాడర్చితా
శ్రీగళాశంకరా ♦ శ్రీభవానీశ్వరా. 200

భుజంగప్రయాతము. విరాజత్త్రిశూలా ♦ విలోలాక్షమాలా
గిరీశా గరీశా ♦ గిరిక్ష్మాభృతీశా
ధరాభారరక్షా ♦ స్తమోరర్కప్రభావా
పరా శాంతభావా ♦ భవానీశదేవా. 201

ఆశ్వాసాంతగద్యము.

శ్రీసీతారామచంద్రకరుణాకటాక్షవీక్షణాసాదితకవితావిశేష శ్రీమద్గుంటు వంశ
పయోవారాశిరాకేశ రామస్వామిబుధేంద్రతనూజ సుబ్బమాంబాగర్భశుక్తి
ముక్తాఫలాశ్వలాయనసూత్రాంగిరస్సగోత్రోద్భవ లక్ష్మణాహ్వయ
విరచిత శ్రీరామచంద్రవిలాస మహాప్రబంధంబునఁ బ్ర
థమాశ్వాసము. సంపూర్ణము.
పరమేశ్వరార్పణమస్తు.
(శ్రీ)





శ్రీరస్తు.

శ్రీరామచంద్రవిలాసము.



ద్వితీయాశ్వాసము.

ఉ. అంగభవాంగభంగ ప్రద ◆ నాంగణవైరిభమౌళిపతంగ గో
పుంగవసత్తురంగ ముని ◆ పుంగవహృత్సరసీరుహభృంగ వా
మాంగధృతాద్రిజాంగ శుభ ◆ హస్తగతామలసత్కురంగ వే
ళంగిపురీవిహార ధవ ◆ ళాంగ మహేశ భవానిశంకరా. 1

క. అవధరింపు మనంతరమున. 2

మ. ఒకచైత్రంబున ఋశ్యశృంగయుతుఁడై ◆ యుర్వీశ్వరుం డాశ్వినా
ధికపుణ్యాధ్వరపూర్వభావివిధులం ◆ దీర్పంగ నూహించి యు
త్సుకతం జెంది వసిష్ఠముఖ్యమునులం ◆ దోడ్తెచ్చి సద్భక్తి వా
రికి సత్కారముఁ జేసి పల్కె వినయ ◆ శ్రీనిరార సానందుఁడై. 3

ఆ. ప్రాజ్ఞులార యీవి ◆ భాండకసుతుఁడీర, లేమి సేయుమంచు నిష్టదాక్ష
నాకొనర్తురో యది ◆ సాకల్యమగు క్రతుఁ జేయఁ దలఁచినాఁడ ◆ జెప్పరయ్య. 4

ఉ. నా విని వార లంత జన ◆ నాథుని జూచి వచించి రిట్టులో
భూవర నీవు వేగముగ ◆ మువ్వురుభార్యలతోడఁ గూడి దీ
క్షావిధిఁ జెందిరమ్మన న ◆ జాత్మజుఁ డట్లరుదేర వారలున్
భూవరుఁ దూర్పుగా నునిచి ◆ మున్నదువు ల్లగ నుచ్చరించుచున్. 5

వ. వారలా చిత్రాపౌర్ణమాసియం దా రాజన్యునిచేత నశ్వమేధయాగంబుఁ జేయంగలనని సంకల్పంబు జేయించిన పిదప నశ్వమేధాబ్దపూర్వభావియగు సాంగ్రహణేష్టిఁ జేయుచుఁ నవ్వసిష్ఠాదులయనుమతి నంత. 6

తే. గీ. నరవరుం డప్పుడావిభుం ◆ డకజుబ్రహ్మ, గా వసిష్ఠుని యధ్వర్యుఁ ◆ గా వరించి
పిదప నిద్దర వరియించెఁ ◆ బ్రీతితోడ, హోతగాగను మరియు నుద్గాతగాగ. 7

క. [illegible] భూమికి, ర్వాణుల నిద్దరనుఁ బిల్వఁగ ♦ బంచియె భూమిదా
[illegible] దవ్వారికేఁ, బ్రీణన మొనరించి తావ ♦ రించెను వేడ్కన్. 8

వ. మఱియు నెనమండ్రను ఋత్విగ్జనంబులుగా నింకను వలయువారల నెల్లనిట్లువిధ్యుక్త కాలంబుల వారివారిగృహంబులకుం జని ప్రార్థించి గజాశ్వాద్యారూఢులంజేసి స్వగృహంబునకుఁ దెచ్చి సగణంబుఁజేయఁ దత్పరదినంబున బ్రహ్మహోత్రధ్వర్యూద్గాతలు [illegible] పరివారజనంబులతోఁగూడి ద్వాదశారత్నిప్రమాణరజ్జువుచే నశ్వంబుఁగట్టి చతుర్విధోదకంబుల నశ్వంబునకు స్నానప్రోక్షణాదికంబులు నిర్వర్తించి విడచి యాయశ్వంబుతోఁ జనిరి. తక్కినవారుఁ బ్రత్యహంబును సావిత్రి [illegible] వత్సరంబుఁ బరిసమాప్తిఁ బొందించి రంత. 9

వసంతఋతువర్ణనము.

ఉ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ లాసుమాసంప్యాతిపాంథ [illegible]
యాసము కామినీజనవి ♦ హారవిలాసము చైత్రనామమా
మాసము తారసిల్లె సుష ♦ మాసముదాయదిశావికాసమై. 10

ఉ. [illegible] ♦ [illegible] వనమాల నలంకృతుండునై
యంతట [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] యుండియుఁ
వింతగఁ [illegible] ♦ [illegible] ముండసన్. 11

చ. [illegible] ♦ [illegible] చెప్ప [illegible]
[illegible] ♦ [illegible] ఘోర [illegible]
పమగఁగఁ [illegible] ♦ [illegible]
ర్యముఁ [illegible] ♦ [illegible]. 12

సీ. జననియూ [illegible] ♦ రాళియనఁగఁ
[illegible] ♦ [illegible] ♦ కశిపు లనఁగ
[illegible] ♦ [illegible] ♦ [illegible]ంబులనఁగ
[illegible] ♦ [illegible] ♦ శయ్యాలనఁగ

నెచటఁ జూచినఁ బ్రోవులై ♦ యేపుమీఱఁ, గుసుమగుచ్ఛాదిసుమజ ♦ వ్రాతమంతఁ
బండుటాకుల రాల్చి భూ ♦ భాగమంతు, దివ్యమగునట్లు మెఱయించు ♦ దినములందు.

తే. అలవసంతునిఁ బూజింప ♦ హస్తములను, భుజములను గాచిన రాల్చి ♦ కుంకుమమున
నరుణకాంతులఁ జెందుచు ♦ నమరియున్న, పల్లవంబులఁ జెందెను ♦ పాదపములు.

సీ. బహువర్ణతారకా ♦ గ్రహపాళితోఁ గూడి, ముద మొసంగెడి విష్ణు ♦ పద మనంగ
మాధవాగతిఁ గోరు ♦ మంజులవనరమ, పఱచియుంచిన పూల ♦ పాన్పులనఁగ
వనరాజియును మహా ♦ పణవర్గమధుపణి, క్రయ్యంబులో నున్న ♦ రాసు లనఁగ
నుదయద్వసంతాబ్జుఁ ♦ గదిసి సేవమొనర్ప, మునుచేయు రిక్కల ♦ ప్రోవులనఁగ
చూతపున్నాగవంజుళా ♦ శోకనీప, కురవకాదికభూజముల ♦ కొమ్మలెల్లఁ
బుష్పములఁ జెందె నారామ ♦ భూజములందు, ఘనవసంతాగమం బైన ♦ కాలమందు.

తే. పికములెల్లను మధుఁడను ♦ వెజ్జుఁ జేరి, కిసలయౌషధఘుటికల ♦ మెసవి తమకు
గలిగియుండిన మూకరో ♦ గంబుఁ బాసి, ధ్వనులఁ జెందెనుబంచమ ♦ స్వరముగాఁగ.

ఉ. భాసురమాధవుండ నెడి ♦ భర్తృసమాగమమంది సద్వన
శ్రీసతి యాత్మదేహమునఁ ♦ జెందిన తన్నఖరక్షతాళి నా
వాసిగ వకక్రికోణసుమ ♦ వర్గముఁ జెంపుగఁ దాల్చి యంతటన్
భాసిలెఁ గింశుకాళి నవ ♦ భానవబింబవిభాసమానమై. 17

సీ. చైత్రియాత్రికుఁ బోవు ♦ స్మరరాజసేనలోఁ, బ్రభవించు నిస్సాణ ♦ రవము లనఁగ
దతమధూక్ష్వీశు చెం ♦ త వసించి పలికెడి, వందిమాగధుల కై ♦ వార మనఁగ
దేవసన్నిధిని భూ ♦ దేవసాధుపఠి క్త, ఘనతరస్వస్తివా ♦ క్యంబు లనఁగ
ఘనతరంబైనట్టి ♦ వనలక్ష్మి ధరియించు, మణికంకణాదిని ♦ క్వణ మనంగ
భక్షితావనిరుట్పల్ల ♦ వంబులైన, సకలశుకపికశారికా ♦ దికములైన
పులుగుగుంపుల లలిత(పు) ♦ సులిపులులరెఁ గాంతమైయున్న వాసంత ♦ కాలమందు. 18

తే. మాధవాశ్రియమందిద్రు ♦ మంబులపుడు, వరఫలప్రాప్తిఁ జెందుచుఁ ♦ బ్రబలియుండె
మాధవాశ్రియమందిన ♦ మహితమతులు, వరఫలప్రాప్తిఁ జెందుచుఁ ♦ బ్రబలు టరుదె.

మ. మధుపవ్రాతము దుష్ప్రిలాసలముల ను ♦ న్మాదకక్రియం జెంది వి
శ్లథపాదక్రియ మొంది సర్వసుమన ♦ స్సంఘాశ్రియం బందిన
న్మధుపాయిత్వము వీడకుండె మధునా ♦ మంబైన యావేళలన్
మధుపాయిత్వము గల్గువారికిల స ♦ న్మార్గంబు సిద్ధించునే. 20

ఉ. [illegible] సహింపలేక ఖరక ♦ రప్రహతి న్మను నొంది యిట్లు హే
[illegible]సుఁ బూర్ణదేహమును ♦ జవ్వనమున్ హరియించెఁ గాన నీ
[illegible] హరింపఁ దొచ్చెదము ♦ రాజు నటంచల యబ్ధి కేగు నో
జ వననదు ల్గనుత్వమునఁ ♦ జాలఁ దపించుచు సాగె నత్తరిన్. 21

ఉ. మాధవమాసమందు ప్రాగ ♦ మండలి బచ్చిక మేసి పద్మినీ
[illegible] వేడి కోర్వక [illegible] ♦ నావనిరుట్టతిమూలవాసియై
[illegible]ఘముల [illegible] ♦ మోహ్వకనుంగవతో సుఖస్థితిన్
మాధవుఁ గోరు యోగిజన ♦ మాన్యులరీతిఁ జెలంగె నత్తరిన్. 22

సీ. భానవపరితాప ♦ పరిహ్యతికై రేయి,రేయెండలో విహ ♦ రించువారు.
సర్వ పాంథికసిపా ♦ సాయాసమును దీర్ప, విజలావనిం బ్రప ♦ త్వేయువారు.
విహరింప మెయివేడి ♦ మి హరింప పని కేగి, సరసుల మునుకలు ♦ సల్పువారు
చందనం [illegible] ♦ [illegible] చేతఁ, గోని [illegible] పీచు ♦ కొనెడివారు
[illegible] ♦ [illegible] సందరింపుదుఁ [illegible] ♦ [illegible]దువారు
[illegible] జనులెల్ల నావసం ♦ తాగమమున, నిట్టి మధుమాసవిలసనం ♦ బెన్నఁ దరహో.

వ. ఇట్లు వసంతకాల మేగుదెంచిన దశరథుండు వసిష్ఠునిం జూచి యిట్లనియె. 24

చ. గురువర యజ్ఞతంత్రి మిఁక ♦ గొబ్బున సర్వము శాస్త్రపద్ధతిం
[illegible] లేకయుండఁగ [illegible] ♦ [illegible] ధరామరాళితోఁ
[illegible] బూర్ణ[illegible] ♦ [illegible]
న్వరఫలమందఁ జేయుటకు ♦ భారము నీయది [illegible]. 25

క. గురువర యెల్ల విధంబులఁ ♦ [illegible] మాకుఁ, [illegible] గానన్
[illegible] నీవు, [illegible] ♦ తాపస వర్యా. 26

తే. [illegible] ♦ [illegible], నీయధీనంబులే ముని ♦ నీరజాక్షి
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible] మున్యా. 27

వ. అని [illegible] సాజ్ఞావిధంబు
న [illegible] అగుచురని
చెప్పి [illegible] 28

మ. [illegible]
[illegible] ♦ [illegible]

ముద మొప్పారఁగ వీరి కాజ్ఞనిడి సం ♦ పూర్ణంబుగా నేగుదెంచినన్,
మది సంతోషరసంబు జొబ్బిలఁగఁ జేరి ♦ మంటొప్పఁగాఁ జేయుమీ. 29

వ. అనవుడు దానైక్ష్వాకాభివృద్ధ్యభిలాషి గాన నెప్పుడు నట్టి సత్సహాయుఁ బ్రియంబున కర్హుండగు నిదియుంగాక శ్రీదాశరథ్యుఁ డైన కతంబున పెద్దరికంబు దనుకె నెల్లకృత్యంబుల నెరవేర్చు భారంబు తనయందుంచుట శాస్త్రీయంబు గాన నట్టి స్వాతంత్ర్యంబువహించి. 30

తే. గురుఁడు ముదమున మేదినీ ♦ వరునిఁ జూచి, పలికెభూమీశ నీమన ♦ మలరు నటుల
శాస్త్రసమ్మతమైనట్టి ♦ సరణి నెల్ల, పనులఁ జేయింతు నెచట లో ♦ పంబులేక 31

చ. అనుచు వసిష్ఠమౌని సక ♦ లాధ్వరకృత్యము నిర్వహింపఁగాఁ
ఘనకుల శిల్పితక్షకులఁ ♦ గర్మకరాళిని వెంటఁ గొంచుఁ దా
జని సరయూతటమ్మునను ♦ జయ్యన నిర్వదియొక్క యూపముల్
ఘనముగ నిష్టకాదుల మ ♦ ఖస్థలిఁ జేర్పఁగఁ జేసి వెండియున్ 32

క. కూపములఁ దవ్వుఁ డనుచున్, యూపంబులఁ జెక్కుఁ డనుచు ♦ నుపకార్యలబల్
రూపములఁ గట్టుఁడని యా, యాపనివారలకుఁ బనుల ♦ నాజ్ఞాపించెన్ 33

ఉ, మఱియు సుమంత్రునిం బిలిచి ♦ మంత్రివరా మణివస్తుభూషణాం
బరములఁ గానుకల్గా నొసఁగి ♦ ధాత్రిపతుల న్బహుమానయుక్తిన
ధ్వరమునుఁ జూడ రండనుచు ♦ వారిని బిల్చుచు వెంటఁ గొంచు స
త్వరముగ నీవు రమ్మనుచుఁ ♦ దాపసవర్యుఁడు చెప్పి వెండియున్. 34

సీ. సర్వజ్ఞుఁ డైనట్టి ♦ జనకుని మనరేఁ, చెలిమికాఁడైన కా ♦ శీపురీశు
నంగేశు రోమపా ♦ దావనీశుని రేని, మామయగు కేకయ ♦ క్ష్మాతలేశు
వీరిమాత్రము నీవు ♦ వినయంబుతో వెంటఁ, గొనిరమ్ము తక్కిన ♦ తతలపతులఁ
ప్రాచ్యయామ్యాపరో ♦ దీచ్యరాజుల సర్వ, పర్వంబువారలఁ ♦ దూర్ణముగను
బిల్వ నంపించు తగువారి ♦ వేగ మనినఁ, దత్క్షణం బటుసేయ నా ♦ ధరణిపతులు
బహుళోరతోపహారము ♦ లబ్బటిగొనుచు, మంత్రితోఁ గూడి వచ్చిరి ♦ మఖముఁ జూడ.

ఉ. వచ్చిన భూతలేశులకు ♦ భవ్యములౌ యుపకారికావళుల్
మచ్చికతోడఁ జూపి బహు ♦ మానముఁ జేసి సమస్తవస్తువుల్
పెచ్చుగ నిచ్చి లోప మొక ♦ వీసము గల్గకయుండునట్లు వా
రచ్చెరువంద గౌరవ మ ♦ నర్పతఁ జేసి వసిష్ఠుఁ డర్మిలిన్. 36

వ. తక్కిన చాతుర్వర్ణ్యజనంబులకుఁ దగిన విడుదులు నియమించి తత్తత్కులాచారపద్ధతుల నర్థ్యోవారికి భక్ష్యాన్నపానాదు లవారిగా నిచ్చుటకుఁ దగువారి నియోగించి యానియుక్తులఁ జూచి వసిష్ఠుం డిట్లనియె. 37

ఉ. ఈజనులెల్లఁ గోరుగతి • నెల్లపదార్థము లిచ్చుచుండుఁడ
వ్యాజతఁ దీనమానవుల • వాంఛలఁ బట్టి ధనాంబరాదులన్
రాజు ముదంబుఁ జెంద నను • రాగముతో నిడుచుండుఁ డన్నమే
రాజితొ నిల్లు మున్ను భళి • రా యనఁ జేయుఁడి యన్నదానముల్. 38

తే. అన్నవిత్తాదియాచకు • లరుగుదేర, వారలను దృప్తిఁ బొందిప • వలెను గాని
నింద సేయుచు నశ్రద్ధఁ • జెంది మీరు, లేదులేదను మాటన • రాదు సుండి. 39

వ. అని నియోగించి వసిష్ఠుండు వామదేవాదుల వెంటఁగొని వలయు వస్తుజాత మంతయు భృత్యులచేఁ దెప్పించి [illegible] శిల్పకారులచేఁ బత్నీశాలయు యూపశాలయు [illegible] యజ్ఞశాలానిర్మాణంబుఁ గావించి యాహవనీయాద్యగ్నులకు నుక్తప్రదేశంబులఁ గుండంబులు గట్టించి పూర్వానీతేష్టకాళిచేఁ బ్రసారితగరుద్గరుడాండజాకారంబుగా వేదిక నిర్మాణించి మఱియు స్రుక్స్రువాది యాజ్ఞీయవస్తువులఁ గూర్చి వలయు తక్కిన వెల్లను సంపన్నంబులుగా జేసి వచ్చి దశరథునితో నిట్లనియె. 40

ఉ. అంతయు సిద్ధ మయ్యె సక • లావనిభర్తలు వచ్చినారు లో
టెంతయు లేక వారల క • హీనసపర్యలఁ జేసినాఁడ నీ
కాంతలతోఁడ నీవిఁక మ • ఖస్థలికిన్ జను దెమ్మ నంగ భూ
కాంతుఁడు సంతసించి ముని • కాండముతోఁ జనె యజ్ఞశాలకున్. 41

తే. అఖిలమంగళరవములు • నలరుచుండ, వందులు నుతింప ద్విజవేద • వాక్కు లలర
నావిభండకపుత్రిస • హాయుఁ డగుచు, లీలదశరథుఁ డాయజ్ఞ • శాలఁ జేరె. 42

వ. ఇట్లు దశరథుం డేతేర వసిష్ఠాదులు ఋశ్యశృంగుని ముందిడుకొని తదనుమతిని విధ్యుక్తక్రమంబున నగ్నిప్రతిష్ఠాదికంబులు నిర్వర్తించి సుస్నిగ్ధాజ్యధారలచే బహుసమిజ్జాలంబుచేనగ్ని యుజ్జ్వరిల్లం జేసి పరిస్తర్యోపసదంబులుఁ బావనంబులైనపావనంబులుఁ దన్నిమిత్తేతరకృత్యంబులు నిర్వర్తించి మఱియును 43

చ. ఇరువది యొక్కటి యూపముల • నెల్లను గంధసువర్ణభూషణాం
బరము లలంకరించి విధి • మార్గము దప్పక యుండునట్లు భూ•
సురవరు లగ్నివేదికను • జుట్టును మంత్రము లుచ్చరించి భా•
సురగతిఁ బాతిపెట్టిరి వి • శోధితసచ్ఛ్రుతిసంప్రదాయులై. 44

క. చెన్నుగ నయ్యెఁ జేజే మిన్నలకని యూపములకు • మేధ్యంబులు నా
మున్నూరు పసులఁ దాపసి, కన్నాకులు గట్టిరా మ • ఖస్థలి వరుసన్. 45

క. సాధ్యముగఁ జేసి మఖఫల, సిద్ధ్యర్థముగాఁగ నావ • సిద్ధాదిమునుల్
మేధ్యపు శామిత్రాగ్నిని, విధ్యుక్తముగాఁ గట్టె • వేసియురుఁ బసున్ 46

సీ. కౌసల్యచేతికి • ఖడ్గత్రయం బిచ్చి, శామిత్రిసుత శాంత • సరణి దనర
నామెచే మేధ్యాశ్వ • హననంబుఁ జేయించి, విధివిధానంబుగా • విప్రు లంత
"నంబ" యంచును మఱి• "యంబాలి" యనిమఱి, "యంబికే" యనియామెఁ • ననఁగఁజేసి
వాహాంగగతమైన • వపఁ దీసి నేర్పుతో, పేశసశాఖపైఁ • బెట్టియర్హ

తే. దివిజతృప్తిగ శ్రీపపరి • తీకములను, ఖడ్గములచేత ఛేదము • ల్గాఁగఁ జేసి
శాస్త్రమార్గంబుగా ఋత్విజుల్ • జదివి కొనుచు, ప్రీతిహోమవహ్నిలోపల • వేల్చిరపుడు

క. బంధురగతి నధ్వర్యుఁడు, సైంధవపవ హుతముఁ జేయ • సరగున రాజా
గంధాఘ్రాణముఁ జేసి స, బాంధవుఁడగు జల్లపాప • పటలం బడఁగన్. 48

వ. మఱియుఁ దక్కినపశువుల విశసించి తత్తద్దేవతాతృప్తిగా నగ్నిలో వేల్చి ప్రథమద్వితీ
యతృతీయదినప్రయోజ్యంబులైన చతుష్టోమోక్థ్యాతిరాత్రంబులు నిర్వర్తించి జ్యో
తిష్టోమాయురభిజిద్విశ్వజిదప్తోర్యామాదికృత్యంబులతో నశ్వమేధంబు బ్రాయశ్చి
త్తాభావంబుగాఁ బరిసమాప్తిఁ జేసి రంత 49

చ. ఘృతచయము జ్వలింగ బుసి • సోములు నాజ్యలసత్సమిన్మఖా
హుతుల నొసంగఁగా శిఖలు • నుప్పర మంటెడురీతి మండుచున్
హుతవహుఁ డాదటం బ్రబలె • హర్షితజనంబులతోడఁ గూడి భూ
పతి యలరం దిద్భుతజన • పాపసమూహము లెల్లఁ బాయఁగన్ 50

తే. అమితమైనట్టి శ్రీవషా • ఖ్యాళి యలర, నున్నతంబుగ సౌగ్రాత్రి • మొప్పుచుండ
వల్లకీగాన మొకమూల • నుల్లసిలఁగ, లీలఁదనరారె నాయజ్ఞ • శాల మఱియు. 51

సీ. ఒకవంక వేదమం • త్రోక్త కలాపమంత్రార్థ, ముల నుచ్చరించుచు • మఱియువారు
సహితవచశ్శాస్త్రమం • దాభాష్యవేత్తలై, యిదమిద్ధ, మని నిశ్చ • యించువారు
నక్షపాదుని నోము • నటు జేయమే యంచు, మించి తర్కించుచు వా • దించువారు
శ్రౌతభాగములలో • సంప్రదాయముల నం, తేవాసితతికి బో • ధించువారు.

తే. నుపనిషద్వాక్యముల కర్థ • మూనువారు, చెలఁగుచును వేదములుస్వస్తి • జెప్పువారు
పరపురాణార్థము జెప్పు • వారునైరి, తన్నరాధిపముఖసభా • స్తారు లహహ. 52

వ. మఱియు నన్న విత్తాంబరాదులచేఁ దృప్తులైన జను లాడు ప్రశంసావాక్యంబుల నాద
శరథుండు శ్రోత్రసుఖంబుగా విని మనంబున ననుపమానానందంబుఁ జెంది యుం
డె మఱియును. 53

సీ. అంతటనశరథుం • డధ్వరసంపూర్ణ, దక్షిణ లీయంగఁ • దలఁచితూర్పు
కడ హోత కిచ్చెను • [illegible], [illegible]ఁ జేసిన • ధ్వర్యునకును
బశ్చిమాశ నొసంగె • బ్రహ్మ [illegible], [illegible] • [illegible]ఁ జూచి
భూము లేలఁగ మాకుఁ • బోసఁగునే తగురీతి, నర్థ మిప్పించి యీ • యవని నెల్ల
పాలనముఁ జేయు మీవె యో • పార్థివేంద్ర, యనినఁ దృప్తిగ వారల • కర్థమిచ్చి
తక్కిన సదస్యులకును బు • త్విక్కులకును, బూర్ణదక్షిణ లర్పించి • భూపుడలరె.

ఉ. అంతట ఋశ్యశృంగముని • [illegible] యో
శాంత మదీయమానసము • [illegible]
యింతువుగాక టన్న మది • [illegible] భూ
కాంతునితోడ నిట్లనె య • ఖండవచోవిభవంబు భాసిలన్. 55

తే. గీ. నీవు సం[illegible] • [illegible], యఖిలమానులు జూచి వాహ్వా యనంగ
బుత్రకామేష్టిఁ [illegible] • బూర్ణముగను, రమ్ము వేగంబటంచు నా • రొమ్ముతపసి.

వ. సకల[illegible] [illegible] గూడి వి
ధివిధానంబుగా [illegible] [illegible]భాగంబు లి
చ్చె [illegible] [illegible] దేవాహ్వాన
మంత్రంబు లుచ్చరించుచు [illegible]. 57

చ. [illegible] • [illegible]
[illegible] • [illegible]

పతిం బురస్కరించుకొని ♦ పార్థివయజ్ఞసదఃప్రదేశముం
చితగతిఁ జేరె నాన్నపుని ♦ చిత్తము మోదరసాబ్ధిఁ గ్రుంకఁగన్. 58

తే. వేల్పు లీరీతిఁ జేరి యు ♦ ర్వీశసభను వసుమఁ గూర్చుండి చెలగెడి నలువఁ జూచి
తమమఁ గల్గిన వెతలనుఁ దలఁచి తలఁచి, నీరజాసనుతోఁ దెల్ప ♦ నిశ్చయించి. 59

తే. ధాతఁ గనుఁగొని జేజేలు ♦ జోతల నిడి, యాతతాయిదశగ్రీవ ♦ నీతిశూన్య
రీతిఁ దెలుపంగ భారతీ ♦ నేతతోడఁ, బ్రీతి నిట్లని రాపుర ♦ హూతముఖులు. 60

క. తాతా నిర్జరసుఖసం, ధాతా భూతాళిసంధి ♦ ధాతా భాసా
నేతా సురదుఃఖాంబుధి, పోతా సితాంబరప్ర ♦ భూతా యనుచున్. 61

ఉ. నీవలన న్వరంబులను ♦ నేర్పునఁ దాను బరిగ్రహించుటం
గేవలదార్ప్య మొంది పరి ♦ కంపక క్రూరపరాక్రమంబుచేఁ
గావరమంది లోకములఁ ♦ గాఱియఁబెట్టుచు నుండె నక్కటా
రావణనామధేయుఁడగు ♦ రక్కసిఱేఁడు సరోజసంభవా. 62

క. నందనవనముఖవనాళులఁ, గొండల మందించి వేల్పు ♦ కోమలులు మహా
క్రందనముఁ జేసినను నా, మందాత్ముఁడు చెఱలుబట్టె ♦ మదమున నధిపా. 63

ఉ. కోపముతోడ మాకెపుడు ♦ గుండెలు ఝల్లుమనంగ సేనతో
నేపుగ విక్రమక్రమము ♦ హీనత నొప్పఁగఁ బెక్కుమారు లా
పాపినిశాచరేశ్వరుఁడు ♦ బాహుబలంబున మమ్ము గెల్చి సం
దీపితతేజుఁడై యకట ♦ దీనులఁ జేసె వచింప సిగ్గగున్. 64

సీ. చంద్రహాసముచేత ♦ ఝళిపించి మమువేఁచియు,తరి మేము పడెదము బా ♦ ధల దలంచి
చచ్చిన మేలౌను ♦ జావులేకుండంగ, నమృతాశనుల మేల ♦ యైతి మనుచు
దాయాదులౌ యాతు ♦ ధానుల కమృతంబు ♦ పాలీయకయె బసా ♦ పముటచేతఁ
దత్ఫలంబీరీతిఁ ♦ దారసిల్లెను గాక, యని విచారించితి ♦ మయ్య యపుడు.

తే. నదియుఁ గాక మనంబున ♦ నరసి చూడ, దాయభాగార్థమును వారి ♦ కీయకుండి
తారె భుజియింప దుఃఖమే ♦ తేర దొక్కొ, కాన నమృతంబు మాకునం ♦ గద నొనర్చె

సీ. గంధర్వుల నొబ్బరఁ ♦ గడతేరఁగాఁ జేసె, జక్కుల నక్కటా ♦ యుక్కడంచె
గుహ్యకులఁ బలుపురఁ ♦ బరిమార్చె నురగుల, బాధించె సిద్ధులఁ ♦ బట్టికట్టె

సిన్నరాళినిఁ బెడ ♦ కేలుగట్టి జయించె, విద్యాధరులఁ బట్టి ♦ బిలుకుమార్చె
గుహ్యకనాయకుఁ గొట్టి ♦ యతనిసొత్తైనట్టి, పుష్పకంబు హరించి ♦ పోయె మఱియు.
వాని నీరీతి బాధించి ♦ వారివారి, సతులఁ జెఱఁబట్టి లంక ని ♦ శ్శంకఁ జేరెఁ
దెల్ప నిబ్బితి గల్గెను ♦ దేవదేవ, నిలువలేమింక నెచ్చట ♦ నలువ మేము. 66

తే. సజ్జనాళికి బాధలు ♦ సల్పువారు, క్రతువితానంబులకు నాశ ♦ కరులు నగుచు
గుణ్యులైనట్టి రాక్షస ♦ స్తోమములకు, బుణ్యజనులంచు నామంబు ♦ బుట్టె సహహ.

వ. ఇట్లందరు విన్నవించినఁ బిదప నందరి నివారించి విరించితోనముచిసూదనుండిట్లనియె.

ఉ. ధాత సురారి యేయెడల ♦ దారుణుఁడై జనుదేరునో యటం
చాతురతం గనుంగొనెద ♦ నక్షిసహస్రముతోడ నెల్లెడం
గాతలముల్ ప విహారిణిఁ ♦ గౌతుక మందఁగఁ జేసి నిక్కమే
భాతిగ నెన్నఁటన్ సురవ ♦ హైగము మేలొడఁ గూర్చఁ గాంచనో. 69

ఉ. కాముగిర్పొప్పఁగ్గ్రామమును ♦ కిన్నరు తాపసి నెల్లఁ బంపుచున్
భూమబలాఢ్యుఁడై నృపుల ♦ పోడిమిఁ దూలిచి తా నజేయుఁడై
భూమికి బాధఁ జేయుచును ♦ బొంగుచు గర్వముఁ జెందినాఁడు నే
నేమని విన్నవింతు నజ ♦ యీదశకంఠుని కూరవృత్తులన్. 70

తే గీ. రాజకన్యలఁ బెక్కు, రంభఁ ♦ బ్రాబలుఁ డగుచు బలిమిఁ జెఱఁబట్టిలంకలో ♦ పలికిఁబోవు
నెవ్వరేనియు నడ్డుగా ♦ నేగరేని, బంధ్రపాశంబునను బాయఁ ♦ బాప నేయు. 71

సీ. వానిదాడికి నోడి ♦ భాస్కరుం డేపుగా, నెండఁగాయక రయి నీ ♦ రెండఁ జూపు
వానిదాడికి నోడి ♦ పవనుండు మెందుగా,(గాలివీవక మెల్ల ♦ గానె వీచు
వానిదాడికి నోడి ♦ పర్జన్యుఁ డవ్వాని,వనభుజహితముట్ల ♦ వారి నిడును
వానిదాడికి నోడి ♦ వైశ్వానరుఁడు వాని,చిత్తవృత్తిగ వంటఁ ♦ జేయుచుండు

తే. నయ్యెడగో నెప్పనేని నూ ♦ దగునవస్థ, దయింతసౌఖ్యంబు లక్షియుంచె ♦ నింతదనుక
నంత దుఃఖంబు నిర్జర ♦ నముల కీయ,ధాత వానికి నీవర ♦ దానమునను. 72

ఉ. ఎల్లజగంబులందు నేను ♦ గెల్చిన దేవ వారిని నేడు సం
ధిల్లఁగ మీరియుండె నిరిఁ ♦ గల్పితశేషు సమస్తలోకముల్
తెల్లడి మందుచుండెఁ గరి ♦ తామసుల నెంతఱ వేల్పు లక్కటా
కల్లలుగాను సానుమలు ♦ కాంచనసన్నిభ నాకవాసులు. 73

తే గీ. వీని వారించు మార్గంబు • వేగ నగని, వీనిఁ గడతేర్చి యోగ్యులౌ • నైన మమ్ముఁ
గావరుంపుట నీకు యు • క్తంబె చూడ, భారతీనేత హరినాభి • పద్మజాత 74

మ. అక్షమత్వముచేత మేమిటు • లార్తిఁ జెంది భవత్పదం
బీక్షణంబునఁ బట్టినాము ద • యేక్షణంబునఁ జూచి యా
రాక్షసుం బరిమార్చి మమ్మను • రాగమందుచు వాగ్వరా
రక్షణం బొనరింపు వేగమె • రాజహంసతురంగమా 75

వ. అని సురలు దీనులై చేతులు జోడించి మోములు వాంచి రావణుండు మదించితమ కనొన
రించినవంచనలువిన్నవించివిరమించినవారింగాంచి యాశ్వాసించి కరుణించి విరించి యిట్లనియె

చ. ఎఱుఁగుదు రావణుం డిటుల • నెల్లజగంబుల నేచు నంచు వా
డురుతరనిష్ఠతోడఁ దప • ముగ్రతఁ జేయఁగ మున్ను వానికి
న్వరముల నీయఁగాఁ జనిన • వాడు ననుం గని భక్తితో డుతం
గరములు మోడ్చి యిట్లనె న • ఖండవచోవిభవంబుభాసిలన్ 77

క. ధాతా నాజోతలఁ గొని, నాతపమున కీవు మెచ్చి • నాకు వరంబుల్
బ్రీతిఁ దయసేయ నెంచిన భాతిగ నేఁ గోరునట్టి • వరములు వినుమా 78

వ. నరవానరులుం దక్కఁ దక్కిన దేవదానవగంధర్వాదులచేఁ జావులేకుండ నాకు వరమి
ప్పించుమన నట్ల యగుంగాక యని యొసంగితి మఱియును. 79

క. నిరతము భక్ష్యములౌ వా, నరులు న్నరులుం దలంప • నాకెంతని వా
డురుగర్వమొంది విడచి యి,తరజీవావళి నవధ్య • తం గోరుకొనెన్ 80

సీ. అని వాఁడు గోరిన • నౌగాకయని యాత్మ, ముదమందియున్వాఁడు • బొలియుటకును
నరవానరులె కార • ణంబని విధియించి, యుంటిఁ గావున సుర • కంటకుండు
మనకు సాధ్యుఁడు గాడు • మనుజులచేఁ జచ్చుఁగాని యీమానవుల్ • క్షములుగారు
పుండరీకాక్షుండు • పుడమి మానవుఁడుగాఁ, బుట్టనేనియు వానిఁ • బొలియఁజేయ
తే. వలెనుగాక న్యులకు వాఁడు • వశుఁడు గాడు, గానమన మెల్ల నిప్పుడు • శ్రీనివాసు
బ్రార్థనముఁ జేయ విష్ణుండు • భక్తవరదుఁ, డైజనించును మనుజుఁడై • యవనియందు.

తే. గర్వముండిన నెంతటి • ఘనుఁడునైన, మానహానియు లేకున్నఁ • బ్రాణహానిఁ
జెందడే? మున్ను కనకక • శిపుఁడు తనకుఁ, జావులేదని గర్వించి • చావలేదె. 82

వ. అనుచు నింద్రాదులతో భారతీజాని వచియించుచున్న యవసరంబున దానును పాలి
ర్గంబున కాహూతుండై. 83

సీ. చిఱుతనవ్వులతోడ • శ్రీకారసాకార, కమనీయకర్ణయు • గ్మంబుతోడఁ
గనకచేలముతోడ • గరసరోజధృతారి, కాంతియుక్ఛంఖచ • క్రములతోడఁ
బెద్దకన్నులతోడ • నిద్దంపుటద్దంపు, సాటియౌ చెక్కుల • జోటితోడ
నిసుదచేతులతోడ • నీరజారివిభాతి, రసాకరిరమ్యవ • క్త్రంబుతోడ

తే. డంబుమీఱెడి కంబుకం • ఠంబుతోడ, లీలఁదనరారు శ్రీవన • మాలతోడ
ఘనతరంబైన తార్క్ష్యవా • హనముతోడఁ, జక్రహస్తుఁడు వేడ్క సా • క్షాత్కరించె

క. వచ్చిన శ్రీహరిఁ గని సుర, లచ్చెరువుగ హస్తయుగము • లౌదల నిడి తా
రచ్చగతి సంతసించుచు, నిచ్చ నుతు ల్సేయు వేడ్క • నిట్లని రపుడున్. 85

సీ. శ్రీవత్సవక్షాయ • శ్రితకల్పవృక్షాయ, భవనాశకాయతు • భ్యంనమోస్తు
స్మితవక్త్రచంద్రాయ • నుతిదయాసాంద్రాయ, భావమూరాయతు • భ్యంనమోస్తు
నయనారవిందాయ • నతదేవబృందాయ, భానుప్రభాయతు • భ్యంనమోస్తు

తే. పద్మపాదద్వయాయతు • భ్యంనమోస్తు, భార్గవీనాయకాయతు • భ్యంనమోస్తు
యనుచు సురలెల్ల భక్తితో • నబ్జనేత్రుఁ, బొగడిరాత్మలమోద ము • ప్పొంగుచుండ

వ. ఇట్లు బెకు దెలంగుల నా తెఱగంటిదొర లుద్దకేలుగల బొడ్డుతమ్మివానిం జద్దుత
నంబులేక కొనియాడి గొడ్డుపైన వేలనుతించు సేయుగొడ్డుకంబులు నుడివి జేజేలదొ
డ్డవాఁడగు తమ్మికంటిబొడ్డుబిడ్డఁడుమున్నుగువారగ లా వేల్పుమిన్నయగు వెన్నునితో
నిట్లు విన్నవించిరి 87

చ. సరసిజనాభ రావణుఁడు • సర్వజగంబుల నేచుచుండెఁ దా
వరముల గర్వ మంటుచు న • వారణ దారుణకర్మకారియై
సురగరుడోరగాదులను • జూచినఁ బైఁబడి కొట్టు నక్కటా
నిరతము వానిబాధలను • నిల్వఁగ లేమిఁక మమ్ముఁ గావుమీ. 88

క. గరువమున రేయిఁదిరిగ్వనృగ, నగ ... మనుజు • వానరుల నుగ
న్నిరసించి వారి విడనియుఁ, ... గాఁగ • ... వరంబుల్. 89

తే. కాన,వానిని మనుజులేఁ • ... , ... జేయు • నట్టివారె
నరులచేఁ జచ్చువాఁడైనఁ • ... , యీనరు ... జంపంగ • నెంతవాఁడు.

ఉ. కావున నార్తిఁ జెందు మముఁ ♦ గావఁగ ! రాత్రిచరేశుఁ డైన యా
రావణుఁ జంపఁగా భువి న ♦ రాకృతిఁ గైకొని యేజిగోష యీ
భూవరుపైఁ గటాక్షమునుఁ ♦ బొందుచు నీతనికిన్ సుతుండవై
యీవుదయించి లోకముల ♦ నెల్లను బ్రోవఁగదయ్య శ్రీపతీ. 91

తే. నీవుఁ దకరింగ నీరజ ♦ నీచరుండు, పరులచే నాజిఁ జంపంగ ♦ బడునె జూడ
నెన్నివరములుఁ బొందిన ♦ నేమి నీకు, మాత్రిమాదైత్యుఁ డుతృణస ♦ మాను డగును.

సీ. శరణాగతత్రాణ ♦ బిరుదు సార్థకమాట, లోనెంచి మముఁ గావు ♦ లోకనాథ
మును హిరణ్యాక్షుండు ♦ మునుల మమ్ముల నేప, వానిఁ గిటిరూపుఁ ♦ బడయలేదె
ఖలుఁడైన కాంచన ♦ కశిపునిఁ బరిమార్ప, శ్రీనృసింహాకృతిఁ ♦ జెందలేదె
పాత్రిమినుదొంగయౌ ♦ సోమకాసురుఁ జంప, మీనావతారంబు ♦ నూనలేదె

తే. సాధులను బ్రోవ దుష్టుల ♦ సంహరింపఁ, జన్మ మొందుట నీకిది ♦ సత మెకాదె
యటులనే యిప్డు నరుఁడవై ♦ యవతరింపు, మండజతురంగవిపులప ♦ యాంతరంగ

శా. ఓకంజాతదళేక్షణా యిటుల నీ ♦ వుర్వి న్మనుష్యత్వమై
యిక్ష్వాకాఖ్యాన్వయమందుఁ జెందిసకల ♦ క్ష్మాభారముం దోలియున్
సాకల్యంబుగ ధర్మవైరులగు ర ♦ క్షస్సంఘము న్మాపి వే
వైకుంఠంబునుఁ జెందు సద్గుణమణీ ♦ భక్తైకచింతామణీ 94

చ. అనవుఁడు విష్ణుఁ డిట్లనియె ♦ నాదివిజుల్ మది సంతసింప దు
ర్జనుఁడగు రావణాసురుని ♦ సైన్యసమేతముగాఁగ నాజిలోఁ
జెనిచెద మీకు సంతసముఁ ♦ జేసెద సాధుల నెల్లఁ బ్రోచెద
న్మనుజుఁడనై జనించెదను ♦ మానసమందలి చింత వీడుఁడీ 95

సీ. అనుచు దేవావళి ♦ కభయ మిచ్చి రమేశుఁ, డాహావిర్భాగంబు ♦ నందిపిదపఁ
బుడమి మానవుఁడుగాఁ ♦ బుట్టంగ నూహించి, యాజిపుత్రార్థియై ♦ యాజి యగుటఁ
గని యాతనికిఁ దాను ♦ దనయచతుష్కంబు, గా జనింపఁగ నెంచి ♦ కరుణతోఁడ
దశరథోర్వీనాథుఁ ♦ దండ్రిగా మది నెంచి, భాస్కరాన్వయమునఁబా ♦ వనము సేయ

తే. వేగ జనియింపఁగా మహా ♦ విష్ణుఁ డంత, దేవతలు జూచుచుండంగ ♦ దివ్యమైన
తార్క్ష్యవాహాధిరూఢుఁడై ♦ తత్క్షణంబె, వెడలి యంతర్హితుండయ్యె ♦ వింత దోఁప

క. పరమేష్ఠియు నంతట సుర, వరులం గని యిట్టులనియె ♦ వరదుండై శ్రీ
హరి యింకఁ బుడమిఁ బుట్టును, స్థిరుఁడై మనకార్య మెల్లఁ ♦ జేయును సుండీ 97

ఉ. ఆ నరుడై జనించు నళి ♦ నాక్షున కాజి సహాయులౌటకు
న్వానరయోనులందు బల ♦ వత్తరులై భవదంశలన్ భువి
న్వానరులై జనించి సుర ♦ వైరులఁ బీచ మడంచి సౌఖ్యసం
ధానము లోకమంతటికిఁ ♦ దప్పక చేయుఁడి మీరు దేవతల్ 98

తే. మున్ను నే నావులించిన ♦ ముఖమువలనఁ, జావులేవట్టి బలశాలి ♦ జాంబవంతుఁ
డనెడి ఋక్షేశుఁడొక్కరుం ♦ డవతరించె, నతఁడు మీకెల్లరకును స ♦ హాయుఁడగును

వ. అని విరించి నియమించిన వల్లెయని సంతసించి వానరులై యవతరింప నెంచి యాహ
విర్భాగంబుల నారగించి మించి రాయంచవజీరుండైన విరించిని ముందుంచుకొని త
మతమ నెలవులం బ్రవేశించి రంత 100

మ. సకలోర్వీసురయుక్తుఁడై ముదమునన్ ♦ స్వాహాదివా[illegible]దముల్
ప్రకటంబై చెలఁగన్సురాళికి హవి ♦ ర్భాగంబు లర్పింపఁ బ్రా
వరుఁడభ్రంలిహసచ్ఛిఖావలయుఁడై ♦ వర్ధిల్లఁ గానావిభాం
డకజుండిష్టి సమాప్తిఁ జేసి యలరె ♦ న్నానాజను ల్మెచ్చఁగన్ 101

వ. అంతనచ్చటి జనంబు లచ్చెరువంది చూచుచుండ. 102

సీ. అరుణాంబరముతోడ ♦ నాసాంద్రహరిశిరో, జాక్ష్మాశ్మ[illegible] ♦ [illegible]ములతోడ
భయదధ్వనులతోడఁ ♦ బాలితరంబుజమిత్ర, బింబోపమానాన ♦ నంబుతోడ
వివిధభూషలతోడ ♦ వీతిహోత్రవిభాస, మానాత్మదేహభా ♦ మాలతోడఁ
గంబుకంఠముతోడఁ ♦ గగయుగాంతరసక్త, పరమాన్నయుత హేమ ♦ పాత్రతోడ
నాజ్వలజ్జ్వాలమైయున్న ♦ యగ్నికుండ, మధ్యమున దివ్యదేహుఁడై ♦ మాననీయ
తేజుఁడై హస్త మెత్తుచు ♦ దివ్యపురుషుఁ, డొక్కరుఁడు దోచె దశరథు ♦ నుల్లమలర

తే.గీ. పుట్టియున్నట్టి దేవతా ♦ పురుషుఁ జూచి, కేలు జోడించి [illegible] ♦ గేలుకొల్పి
జోత లెన్నో యొనర్చి యా ♦ భూతలేశుఁ, డామహాత్ము నిఁజూఁచుచు ♦ నలరుచుండె

ఉ. అప్పురుషుండు రాజుఁ గని ♦ యాదర మొప్పఁగఁ బల్కె నిట్టులో
భూపతి నేను దైవతపు ♦ పూరుషుఁడన్ భవదాత్మజప్రియం

శ్రీపరమాన్నము గొనుచు ♦ నింతులకుం దన నిచ్చెనని యా
శ్రీపతితుల్యులౌ సుతులఁ ♦ జెందఁగలండను సుమ్ము నమ్ముమా. 105

తే. గీ. అనుచుఁ బరమాన్నపాత్రిమా ♦ యవనిపతికి, వేగ నందిచ్చి ... ♦ గ్రీవ్వశుచేత
బూజితుండయ్యెఁ జను లెల్ల ♦ ముదము జెంద, హుతవహాంతరమునఁ దిరో ♦ హితత జెందె.

శా. అయ్యారే ; నృపుఁ డెంతధన్యతముఁడో ♦ యజ్ఞంబు బూర్తింగనె
న్నెయ్యంబొప్పఁగ దేవపూరుషుఁడు వ ♦ హ్నిం బుట్టి క్షీరోదనం
బయ్యా? భార్యల కిమ్ము పుత్రిదము సు ♦ మ్మాయంచు నిచ్చెంగదా
వెయ్యేలా యిది ఋశ్యశృంగమహిమం ♦ బేఁ గాక వేరున్నదే. 107

చ. అనుచు జనంబులాయెడల ♦ నచ్చెరువందుచు గుంపుగుంపులై
యనుకొను వాక్యము ల్విని జ ♦ నాధిపుఁ డెంతయు సంతసించి యా
మునులకు నగ్రహారములు ♦ భూషణము ల్మణులు న్దుకూలముల్
ఘనముగ నిచ్చి పూజ లిడి ♦ కౌతుక మందఁగఁ జేసె నత్తరిన్. 108

క. పృష్యత్ప్రభుఁడౌ దివిజ, ప్రేష్యుఁడు పరమాన్నపాత్రఁ ♦ బ్రేమ నొసంగెన్
ఋష్యగ్రణిమహిమంబని, హృష్యద్గతి రాజు ఋశ్య ♦ శృంగు నుతించెన్. 109

తే. గీ. అంతలనుతియించియవభృథ ♦ మాచరించి, మంగళారావములును జె ♦ లంగుచుండ
బాయసప్రఁ బాత్రిఁగొనుచుస ♦ భార్యుఁడగుచు, మునులతోడుతభూపతి ♦ పురముఁ జేరి

సీ. పరమాన్నమున నర్ధ ♦ భాగంబు ముందుగాఁ, గౌసల్య కొసఁగెను ♦ కౌతుకమున
మిగిలిన దానిలో ♦ సగముఁ దీసి సుమిత్ర, కొసఁగె నారాజు సం ♦ తసముతోడ
నాశిష్టమౌ పాయ ♦ సాన్న మర్ధముఁ జేసి, యొకపాలు దీసి కై ♦ కకు నొసంగె
శేషమైయున్నట్టి ♦ క్షీరాన్నమంతయు, నూహించియు సుమిత్ర ♦ కొసఁగి రాజు
వారిఁ గనుఁగొని యుట్టునె ♦ ..., యనుభవింపుఁడను మీరటంచు ♦ చాజ్ఞ సేయ
బుత్రవాంఛలఁ జెలఁగుచుఁ ♦ బువ్వుఁబోండ్లు, పాయసాన్నంబుఁ గొనిబసా ♦ పడిరి వేడ్క.

ఉ. కాంతలు మువ్వురిట్లు దిని ♦ కౌతుక మందుచునుండి వల్లభ
స్వాంత మనంతసమ్మదని ♦ శాంతము నై చెలువొంద దేవతా
కాంతలనంగ భాసిలుచు ♦ గర్భిణులై రిఁక వారి దైవయా
సంతసమింతయంత యని ♦ సాటఁగ హాటకగర్భుఁ డోపునే 112

క. గర్భములందున సతులు చ, తుర్భుజతేజంబుఁ దాల్చి ♦ తులలేని ప్రభా
విర్భావ మొంది రగ్నిని, గర్భంబునఁ దాల్చు జమ్మి ♦ కైవడి నప్పుడున్. 113

ఉ. చింపరవందర ల్గలిగి ♦ చిట్టును లేఁపగు నోకరింతలు
న్మందపవక్రమంబులును ♦ మాంద్యము నిద్దురవోవు వాంఛలం
జెందుచు రుచ్యవస్తువులఁ ♦ జేరఁగనీయక గర్భచిహ్న మి
చందము నొంది రాన్నృపుని ♦ జాయలు మువ్వురునుం గ్రమంబుగన్. 114

మ. ధరణీతత్త్వము వారిగర్భగతుఁడౌ ♦ దైత్యారి సేవింపఁగాఁ
ద్వరతో వచ్చియు లోనఁ దూరఁ దలఁచెం ♦ దథ్యంబుగా నున్న నా
తరుణుల్ రుచ్యసదార్థము ల్విడచి య ♦ త్యంతానురాగంబుతో
నరుచిత్వంబును గల్గు మట్టిఁ దినఁగా ♦ యత్నింతురే చూడఁగన్. 115

మ. జలమత్తత్త్వము వారిగర్భగతమై ♦ చక్రి[illegible]తేజంబునుం
గొలువంగాఁ జిరిఁ బ్రేవుకట్టులను తే ♦ న్నుం బట్టి లోఁ జేరె నీ
పలుకు ల్సత్యములంచుఁ జెప్పవలెనే ♦ భామాంగనాడీతతుల్
జలయుక్తంబులుగా నొడల్జలముతో ♦ సంయుక్తతం గాన్పడున్. 116

మ. హుతభుక్తత్త్వము విష్ణుతేజముఁ గరం ♦ బుత్సాహతం గొల్వ నా
గతమై కాంతలగర్భముం జనెనొకో ♦ గాకున్న నుచ్ఛ్వాస మా
గతమైనప్పుడు నుష్ణమేమి యువతీ ♦ కాయంబుల [illegible] బాం
డుతఁ జెందం బనియేమి తాపమునఁ [illegible] ♦ [illegible]. 117

తే. వాయుతత్త్వంబు సతులగ ♦ ర్భస్థచక్రి, తేజమును సేవఁ జేయ నే ♦ తెంచిలోన
వాస మొందెను గాకున్న ♦ వనితలకును, బహుళమైనట్టి యూర్పు లుచ్ఛ్వాసములగునె

ఉ. ఎన్నఁడు వీరిమధ్యము జ ♦ యించుట గల్గునటంచుఁ జూచుచు
న్మిన్నను తత్త్వ మీసతుల ♦ మేలగు గర్భగవిష్ణుతేజము
న్మన్నన సేయ సిద్ధియగు ♦ మధ్యజయంబని యెంచి లోఁజన
న్సన్నని మధ్యము ల్బలసి ♦ శబ్దగుణంబున కోడె నత్తరిన్. 119

సీ. పూలగుత్తులపయిఁ ♦ బుష్పలిట్తతి సాఁగఁ, బాలిండ్లతుద ♦ నల్లు బరిఢవిల్లెఁ
దాంబూలపరివర్ధి ♦ తారుణాధరములుఁ, దెల్లనిచాయ చేఁ ♦ దేజరిల్లె

విరులతోఁ దోటలకేఁగి ♦ విహరించు గతిమాలి, యట్టి నెలఁతలకెల్ల నొకటి ♦ యామడయ్యె
గర్భస్థహరిరాకఁ ♦ గాంక్షింపఁగను నేఁడు, షడ్రిందాకాంతి నాఁగ ♦ బలిత మయ్యె
మున్ను కోమరుల లేమిచేఁ ♦ బుట్టినమున్న. నింతనిరుగాఁడి పాపంబుఁ ♦ జెంపనయ్యెఁ
గంజనేత్రుని దయచేతఁ ♦ గాంచునట్లు, గర్భములు దాల్చి రాజిల్లు ♦ కాలమునను.

చ. బలములు లేనివారలఁట ♦ పల్లవకోమలదేహలంట భూ
వలయము నేలు రాజునకుఁ ♦ బుట్టఁపుదేవులు నంట మోహమ
గ్గలముగ లేక లేకిపుడు ♦ గర్భములంధరియుంచిరంట వే
విధులఁట వారిలీలలిఁక ♦ వేయిముఖంబులవాఁడుఁ జెప్పనే. 121

వ. ఇట్లా కాంతలు గర్భంబులు దాల్చి దేదీప్యమానదేహలై మితేచ్ఛాహారంబుల ననుభవిం చుచుండఁ దద్గర్భస్థానూనజగదీశ్వరతేజంబు క్రమముగావృద్ధిఁ జెందుతరినాఁటివమాసం బు ప్రవర్తిల్లునెడ. 122

తే గీ, పుణ్యమైనట్టిదినమునఁ ♦ బురుషులగ్న, మందు సతులకు నారాజు ♦ నధికనియతిఁ
జెంది పుంసవనంబుల ♦ జేసిమదినిఁ, బుత్రజన్మంబుగోరుచు ♦ ముదముఁ జెందె. 123

క. సీమంతినులను నాతరి, శ్రీమంతులునైన సుతులఁ ♦ జెందుటను మదిం
గామించి శుభదినంబునఁ సీమంతముఁ జేసె రాజ ♦ శేఖరుఁ డంతన్. 124

వ. ఇట్లు పుంసవనసీమంతోన్నయనకృత్యంబులు నెరవేర్చి రఘువంశకళాధరుండైన యా తఁడు గుమారసంభవంబుఁ గోరుచున్నంత నాదేవేరులకుఁ గ్రమక్రమముగా నెలలు గతించి ద్వాదశమాసం బేతెంచిన. 125

చ. ప్రవిమలచైత్రమాసనిత ♦ పక్షమున న్నవమీతిథి న్నిశా
ధవుఁ డురుదేవుఁడై యదితి ♦ తారనుఁ గూడి చరించుచుండఁగా
నవిరళకాంతితోఁ డగగ ♦ నార్ధమునన్ లసదంశుపాళితో
రవి చరియింపఁ గర్కటపు ♦ రాశియు సంభవమైనయత్తరిన్. 126

క. రవిగురుశుక్రాంగారక, రవిజులు స్వోచ్చస్థులగుచుఁ ♦ బ్రాభవ మొప్పన్
భువనేశత యనుసత్ఫల, మవిరళముగ నిచ్చువార ♦ లై యుండంగన్. 127

సీ. దిశలు నిర్మలకాంతిఁ దేజరిల్లుచునుండ, సాధుమానసములు ♦ సంతసింప
హోమానలంబులు ♦ ధూమంబులై ప్రవ, క్షీణశిఖావృతములై ♦ చెల్వువీర

నిర్మలోదకములై ♦ నిమ్నగాములు చాల, వికసితాంబుజసరః ♦ ప్రకరమమర
దగసీజభవరజ ♦ స్సంమిళన్మరుదాళి, శీతలస్పర్శచేఁ ♦ జెలఁగుచుండ
నెల్లలోకంబులును సంత ♦ సిల్లుచుండ, నెల్లఖలమానసంబులుఁ ♦ దల్లడిల్ల
శుకలశుకపికశారికా ♦ దికము లపుడు, మంగళారావములతోఁ జె ♦ లంగుచుండ. 128

సీ. నీలాభకాదంబి ♦ నీలిమ హసియింపఁ, జాలు దేహంబుచేఁ ♦ గ్రాలువాని
నీలాలకాశ్యాళి ♦ లోలాతినిర్నిద్ర, కీలాలజాస్యంబుఁ ♦ గ్రాలువాని
మేలైన వెలిదమ్మి ♦ పూలో యనంగా వి, శాలాక్షియుగముతోఁ ♦ గ్రాలువాని
బాలారుణప్రభా ♦ జాలంబు నిరసింపఁ, జాలు నెఱ్ఱని యడు ♦ గేలువాని
మేలుసోముగమున మఱఁ ♦ బోలువాని, మేలిరేఖలఁ గ్రాలు కెం ♦ గేలవానిఁ
బాలమున్నీటఁ గల నెఱఁ ♦ బోలువాని, లీలఁ గౌసల్య యొకముద్దు ♦ బాలుఁగనియె.

క. మఱునాఁడు పుష్యభంబున, సరసీరుహవైరి నిల్చి ♦ సంపూర్ణకళా
ధరుఁడై భాసిలుచుండఁగ, వరగుణులగ్నంబు శేరి ♦ భాసిలుచుండన్. 130

ఉ. లోకవిలోకనోపముఁడు ♦ లోచనపద్మయుగంబువాఁడు లో
కైకశుభాంగసుందరుఁ డ ♦ నంగుఁడ నంగనుఁ జాలువాఁడు నా
కైకనివాసితుల్యుఁ డనఁ ♦ గాఁ దగి ముద్దుబుమాటఁగట్టుచుం
గైకకు నొకబాలకుఁడు ♦ గల్గెను రెండవచందురుం డనన్. 131

ఉ. సార్వభగామినుల్గ్ని శశిప్ర ♦ సన్నత నుండఁ గుళీరరాశిలోఁ
దర్పకయుగ్మ మిట్లొడలఁ ♦ దాల్చి జనించెనొ లేక భాస్వరా
హర్పతికైరవప్రియులొ ♦ యశ్వినులో యనమించి మోదముం
జేర్ప సుమిత్ర కత్తరినిఁ ♦ జిన్నికుమారులు గల్గి రిద్దఱున్. 132

శా. ఈరీతిన్ శిశుసప్తనిరుతులు [illegible] ♦ యుగ్రాదులౌ దేవతల్
సారంబౌ సుమవర్ష మంతటను వి ♦ స్తారంబుగాఁ జింపఁ ద
ద్భేరీదుందుభినాద మాకసమున ♦ న్వీతేరె నాయూరిలో
వారెల్ల న్వాని సంతసంపు [illegible] ♦ [illegible] 133

ఉ. అంత వసిష్ఠముఖ్యులు స ♦ [illegible] నెల్లవా
ర్యాంతికు లాత్మసూదృతని ♦ [illegible]
తాంతెరకీర్తి లగ్నములు ♦ [illegible]
[illegible] ♦ [illegible] 134

ఉ. ఓనరనాథ నీకు సుతు ♦ లుద్భవ మందిరి నల్వు రాఢ్యులౌ
భానుకులాబ్ధిచంద్రులన ♦ భాసిలుచుందురు వీర లెప్పుడు
న్మానవనాథవంద్యులును ♦ మాన్యులు నౌదురు నిశ్చయంబుగా
మానవనాథ నమ్ము మను ♦ మానము మానుము మానసమ్మునన్. 135

చ. కవలునుఁ బెద్దపట్టియునుఁ ♦ గర్కటలగ్నమునందుఁ బుట్టిరా
రవిగురుశుక్రభానుజధ ♦ రాసుతు లుచ్చగులైరి గావున
న్భువనపతిత్వ మిచ్చెదరు ♦ బూర్ణముగా నదిగాకయు న్నిశా
ధవుఁడు స్వగేహచారియయి ♦ తద్గురుసంగతిఁ గూడె భూవరా. 136

క. ఓనరపతి నీరెండవ, సూనునకునుఁ బుష్యభంబు ♦ శుభలగ్నంబా
మీనంబయ్యెఁ బదంపడి, జానుగ నితరగ్రహాళి ♦ సమమే సుమ్మీ. 137

తే. అనుచు శుభవర్తమాన మా ♦ యవనిసురలు జెప్పఁగా విని సంతోషచిత్తుఁడగుచు
వారలకు నెల్ల భూపతి ♦ వరుసతోఁడ మణిసువర్ణాదులను బహు ♦ మాన మిచ్చె.

ఉ. అంతట రాజుఁ గౌతుకర ♦ సాంతరుఁడయ్యె వసిష్ఠుతోఁడఁ దా
నంతిపురంబువేజనిని ♦ జార్భకవక్త్రసమీతుఁ జేసి సు
స్వాంతతఁ జెంది స్నాతుఁడయి ♦ సర్వమునీప్రభృతినాదయుక్తుఁడై
సంతస మందుచున్ సభకుఁ ♦ జయ్యనఁ జేరి వసిష్ఠునాజ్ఞచేన్. 139

తే. ఉత్సుకంబున రాజు బు ♦ త్రోత్సవంబుఁ, జేయ నెంచియుఁ గోవులఁ ♦ జిత్రవస్త్ర
మణిసువర్ణాదులనుఁ దన ♦ మంత్రివరుల, చేతఁ దెప్పించి సభలోనఁ ♦ జేర్చెనప్డు.

శా. అంత స్నానులు నక్షతల్గొని నృపుం ♦ డానందముం జెంద "వ
ర్ధంతాం తే శిశవ శ్చిరేణ" యనుచు ♦ న్దైవోక్తుల న్దీవనల్
శాంతాత్మ ల్నుడువం దదర్పితములౌ ♦ సారంబులౌ సేసల
త్యంతానందముతోఁడ మూర్ధముపయిం ♦ దాల్చెన్ శుభాభ్యర్థియై. 141

ఉ. ధేనుసహస్ర మొక్కనికి ♦ దివ్యమణు ల్మరికొంతమందికిం
గానకభూష లొక్కనికిఁ ♦ గాశ్యపిఁ గొందరికిన్ హయంబుల
స్థానగజాళిఁ గొందరికి ♦ నవ్యపటాళులఁ గొంతమందికిన్
దానముఁ జేసి విప్రులకుఁ ♦ దత్తనుజోత్సవవేళ నాజి దాన్. 142

వ. ఇట్లువనీసురల కెల్లఁ గోరుగతి మహాదానంబులొసంగి యరుంధతీజాని కనేకకనకమ
ణిదుకూలంబు లిచ్చి సంతసింపఁజేసి మఱియు మంత్రులకు వలయువస్తువుల నిచ్చి
దాసదాసీజనంబులకు యథాభిలషితంబుగా విత్తంబు లొసంగి దీనానాథాంధబధిర
పంగ్వాదిజనంబులను వస్త్రాన్నపానదానంబుచేఁ దృప్తిఁ బొందించి యమాత్యులం
జూచి మీరపరిమితమణిసువర్ణదుకూలాదులు గైకొని పురంబునంగల్గు నెల్లగృహస్థులకు
నొసంగి మఱియు ననల్పంబగు శర్కరఁ దెప్పించి రాజమార్గయాయులకు రచ్చలని
వసించువారికిని బాఠశాలాబాలకులకుఁ బాలికలకుఁ బంచిపెట్టింపు డిదియునుంగాక
మనరాజ్యంబునంగల్గు నెల్లపురంబులలో నిట్లుత్సవంబుఁ జరుపవలయునని శాసనపత్రి
కాపూర్వకంబుగా వలయు విత్తంబులు బంపుడనిన వారలు వల్లెయని వెడలి సర్వం
బు నిర్వర్తించి రిట్లా రాజన్యుండ ఖిలజనంబుల నానందింపఁజేసి యలరుచుండె నంత.

క. దశమియగు తనకు నిటులఁద్రి, దశతుల్యులు సుతులు నవమిదశమినిఁ గల్గన్
దశదానంబుల నొసగియు, దశరాత్రింబులు గతింప • దశరథుఁడంతన్ 44

తే. మంగళారావములును వా • రాంగనాళి, నర్తనంబులు శ్రుతివాక్య • నాదములును
వెలుఁగుచుండఁగ గురునాజ్ఞ • శిశువ్రులకును, జాతకర్మంబులనుఁజేసెఁ • బ్రీతితోడ 45

సీ. అంత వసిష్ఠుండు • నాబాలురకు నామ, కరణంబుఁ జేయించెఁ • గ్రమముగాను
కౌసల్యయను సతి • గన్నవానికి రాముఁ, డనియును గైకేయి • గనినయట్టి
వరకుమారునకును • భరతుండటంచు సు, మిత్రాంగనకును జ • న్మించినట్టి
కవలోనఁ బెద్దల • క్ష్మణుఁడంచు రెండవ, యతఁడు శత్రుఘ్నుఁడం • చాఖ్యల నిడి

తే. మంత్రిపూతాక్షతలు వారిమస్తకములఁ,దల్లులునుఁదండ్రియును ముని • తల్లజులును
జల్లి "జీవత దీర్ఘాయు • షా" యటంచుఁ బలికి రెల్లరు దీవన • ప్రమదమునను.

వ. ఇట్లు జాతకర్మాదిక్రియలు నిర్వర్తించి భూపతి యపరిమితానందంబుఁ జెందుచుండెఁ
గౌసల్యాదికాంతలు తమముద్దుకొమరులం జూచుకొనుచు నేటికి మానోముల కీరితిఫ
లంబు సిద్ధించెనని యానందరససిక్తహృదయలై యుండిరి మఱియును. 147

తే. ప్రత్యహంబును సుతులకుఁ • బ్రమదమునను
బోరుకాడించి నొసలను • భూతితోడఁ
బొట్టుఁ బెట్టియు హరి మిమ్ముఁ • బ్రోచుఁ గాఁత
యనుచుఁ బెనుచుచు నుండిరా • యతివలెపుడు. 148

చ. ప్రతిదిన మిట్లు గాంత లను ♦ రాగముతోఁ బెనుపంగ బాలుల
ద్యుతతరకాంతిసంపదభి ♦ పూర్ణతఁ జెంది క్రమక్రమంబుగా
వితతకళాక్రమాప్తి నర ♦ విందవిరోధినిఁ బోలియుండి సం
తతమునుఁ దల్లిదండ్రులకు ♦ దారమదాప్రదులైరి వేమఱన్. 149

వ. అంతఁ గ్రమంబుగా బాలకులకు నాఱవమాసం జేతెంచునెడ దశరథుండు సాచార్యుండై విధిక్రమంబున. 150

క. అన్నలువురకును బంగరు, గిన్నెలఁ బరమాన్న మంచి ♦ క్షితిసురయుతుఁడై
జిన్నికుమారుల కర్తరి, నన్నప్రాశనలు జేసె ♦ నానృపుఁ డెలమిన్. 151

వ. అంత నంతఃపురకాంతలు గురూపదిష్టముహూర్తంబున బాలకులకుఁ డోలారోహణక్రియ నిర్వర్తింప నుత్సుకత్వంబుఁ జెంది కౌసల్యాదికాంత లూరంగల నెల్లపుణ్యస్త్రీల రావించి వారల ననేకచందనతాంబూలాదుల నానందింపఁజేసి యరుంధతీపురస్సరంబుగా సుతుల ననేకాంగుళీయకకరకంకణాదులచే నలంకరించి నుదుటఁ గస్తూరీతిలకంబులమర్చి యామముద్దులొలెకెడు బాలుర నాకాంతలెత్తి తనివిదీరునటుల ముద్దాడుచు బంగరు దూగుటుయ్యేలల నిడి యూచి సంతసించిరి మఱియునుఁ గౌసల్యాంతఃపురంబునఁ గొందరు కాంత లానందంబున. 152

క. బంగారుతూఁగుటూయల, లం గాంతలు రాము నునిచి ♦ లాలన మెసఁగన్
బంగారుపళ్లెరంబులఁ, బొంగుచు నారతులఁ బట్టి ♦ ముచ్చట దీరన్. 153

క. జోజో శ్రీరఘురామా, జోజో మార్తాండధామ ♦ సుందరకామా
జోజో మేచకగాత్రా, జోజో శతపత్రనేత్ర ♦ జోజో యనుచున్. 154

తే. లాలి మాముద్దులయ్యకు ♦ లాలిలాలి, లాలి మానల్లనయ్యకు ♦ లాలిలాలి
లాలి మాకన్నతండ్రికి ♦ లాలిలాలి, లాలి మారామమూర్తికి ♦ లాలిలాలి. 155

వ. ఇట్లు కాంత లారతులిచ్చి దీవించి సంతసించి తమగృహంబులకుఁ జని తమమనంబున రామచంద్రసుందరం బెన్నుచు సంతసిల్లి రంతఁ గౌసల్యాది మాతలు. 156

క. మెఱుగ సుతులకుఁ బెబ్బులి, గోరులు బంగారుచేతఁ ♦ గుప్పించి శిశు
క్రూరగ్రహభయ మేఁగఁగ, వారిగళంబులనుఁ గట్టి ♦ వైచిరి ప్రేమన్. 157

వ. అంతటఁ గౌసల్య యతిముదంబునఁ దనపుత్రు నుద్దేశించి. 158

క. రారా నోములపంటా, రారా బంగారుమూట ♦ రారా కూనా
రారా మేఘశ్యామా, రారా నాముద్దులయ్య ♦ రారా రామా. 159

క. ఎన్నఁడు సుతుఁగను సిరియం, చెన్నుచు నుండంగ నేటి ♦ కీగతి రామా
మిన్నయగు సంతసంబునఁ, గన్నులపండువుగ నిన్నుఁ ♦ గాంచఁగ నయ్యెన్. 160

తే. అనుచు శ్రీరామచంద్రుని ♦ యంకమందుఁ, జేర్చి ముద్దిడి కౌసల్య ♦ చెలఁగుచుండి
పాలనిచ్చుచు బాలుకెం ♦ గేలులందుఁ, గంబురేఖను జక్రరే ♦ ఖఁ బొడగాంచి. 161

సీ. శంఖచక్రముల హ ♦ స్తయుగంబునను దాల్చి, వాఁడ వైతివి సుమ్ము ♦ వత్స నీవు
పుండరీకయుగంబుఁ ♦ బోలుకన్గవఁ దాల్చి, వాఁడ వైతివి సుమ్ము ♦ వత్సనీవు
కాలనీలాబ్దసం ♦ కాశదేహముఁ దాల్చి, వాఁడ వైతివి సుమ్ము ♦ వత్స నీవు
పురుషోత్తముఁ డటంచు ♦ బుధజనస్తుతిఁ గాంచు, వాఁడ వైతివి సుమ్ము ♦ వత్స నీవు

తే. అనుచుఁ గౌసల్యయను సుతు ♦ లాలకించి, నిక్కి-మనుటకు నూఁకొట్టె ♦ నొక్కి-యనఁగ
నాఁకటనుఁ బాలుఁ ద్రావుచు ♦ నతిగయమున, నూటినూటికి నూఁకొట్టు ♦ మంతెయలర.

చ. మునుపటిదైన పుట్టువునఁ ♦ బుణ్యము దెంత యొనర్చెనో కదా
ఘనుఁడగు రామునిన్ సుతునిఁ ♦ గాఁ గనెఁ గోసలరాట్తనూజ యీ
యినకులదీపకుండె యితఁ ♦ డెవ్వరికెట్టికుమారుఁ డబ్బునం
చనుకొని సంతసంపడును ♦ యావత మెప్పును నప్పురంబులోన్. 163

వ. అంత శ్రీరామచంద్రుండు నాలుగైదేండ్లవాఁడై కలభాషణంబుల జననీజనకులకు నా
నందంబుఁ జేయుచుండె నంత నొక్క-నాఁడు కౌసల్య యమూల్యపల్యంకంబున న
మ్ముద్దుబాలునిఁ జెంత నిడుకొని జోకొట్టుచు నిట్లనియె. 164

తే. నిదురఁ జెందుము శ్రీరామ ♦ నీలధామ' రవికులాంబుధిహిమధామ ♦ రమ్యనామ
భూమసుందరజితకామ ♦ పుణ్యసీమ, సుగుణకల్పద్రుమారామ ♦ సూర్యధామ. 165

తే. అనిన రాముఁడు దల్లిప ♦ లుకు-లాలకించి, యమ్మ నిదురన నెట్లుండు ♦ నమ్మ నాకు
నెఱుక లేదమ్మ దాని నా ♦ కిచ్చితేని, చెందఁ గలనమ్మ యెట్లుండు ♦ జెప్పుమమ్మ.

తే. అనినఁ గౌసల్య నవ్వుచు ♦ నాకుమారుఁ, జూచికనుమూసి సుతునకుఁ ♦ జూపికనులు
వెండియును విప్పి రామ యి ♦ ట్లుండు నిద్ర, యనిన నిద్దురఁ జెందెద ♦ జననిచూడు.

చ. అనుచును రామచంద్రుఁ డపు ♦ డక్షియుగం బటుమూసి యప్పుడే
గనుఁగవవిప్పి యాజననిఁ ♦ గాంచుచు నవ్వుచు ముద్దుమాటలన్

జననిరో నిద్రఁ జెందితిని ♦ చక్కఁగఁ జూచితివమ్మ నీవటం
చనఁగను దల్లి నవ్వుకొనె ♦ నంతట వెండియు రాముఁ డిట్లనెన్. 169

తే. అమ్మ చిత్రంబు వింటివే ♦ యహహ నేను, కనుల మూసిన నేమియుఁ ♦ గానఁబడదు
కనులు దెఱచిన నంతయుఁ గానఁబడును, నిక్క మేసుమ్మ నమ్మ హ హ ♦ టక్కుఁగాదు

సీ. బైరాగి యేతెంచు ♦ వాని కిచ్చెద నిన్ను, నిదురఁ జెందక యున్న ♦ నీలగాత్రి
సౌమిత్రితో నన్ను ♦ జతఁగూర్చి యిడినచో, బైరాగిచే నాకు ♦ భయము లేదు
బూఁచి వచ్చును నిద్ర ♦ బొమ్మ శ్రీరఘురామ, యాబూఁచియెట్లుండు ♦ నమ్మ చెప్పుము
బూఁచికిఁ బదిముఖం ♦ బులు నుండురా రామ, హస్తంబు లిరువది ♦ యమరియుండు

తే. నమ్మ సౌమిత్రితోఁ గూడి ♦ యరిగి వెదకి, కోలచేతను బూఁచినిఁ ♦ గూల నేసి
ననిన నెంతటివాఁడవో ♦ యఖిలజనులు, నిద్రఁ గొన నీవుమాత్రము ♦ నిద్రవోవు

వ. అనినఁ గలభాషలాడుచుఁ గొంతవడికి నిద్రఁ దెలతెంపారుతరినిఁ గౌసల్య యాచి
న్నికుమారుదరిఁ జేరి యిట్లనియె. 171

సీ. సౌమిత్రి నీతోడఁ ♦ జతఁగూడ నేతెంచె, మేలుకో శ్రీరామ ♦ మేలుకొనుము
ఆఁటలాడఁగ వచ్చె ♦ శత్రుఘ్నుఁ నీతోడ మేలుకో శ్రీరామ ♦ మేలుకొనుము
ఆచార్యుఁ డేతెంచు ♦ నభివందనముఁ సేయ, మేలుకో శ్రీరామ ♦ మేలుకొనుము
ఉదయించుఁ దపనుండు ♦ నిదురఁ జెందఁగ రాదు, మేలుకో శ్రీరామ ♦ మేలుకొనుము

తే. నీలఘనదేహ శ్రీరామ ♦ మేలుకొనుము, మేలుగుణములుగలవాఁడ ♦ మేలుకొనుము
పాలుఁబువ్వయుఁ బెట్టెద ♦ మేలుకొనుము, రవిమహస్సాంద్ర మేలుకో ♦ రామచంద్ర

వ. అని లేపి జలకంబు లాడించినుదుటఁ గస్తూరితిలకంబమర్చి బంగారుగిన్నెలో నన్నంబు
భుజింపఁజేసి యాడుకో నేగుమనుచు నిట్లుఁ బ్రత్యహంబును లాలించుచుండ రామ
చంద్రుండును. 173

సీ. ఒకమాటు దాదుల ♦ యొద్ద నుండి చెలంగు, నొక్కమాటుయ్యేల ♦ నూగుచుండు
నొకమాటు కౌసల్య ♦ యొద్ద బువ్వ భుజించు, నొకమాటు జనకుని ♦ యొద్దఁ జెలఁగు
నొకమాటు భూషణ ♦ ప్రకరంబు లనుఁదాల్చు, నొక్కమాటాఁటల ♦ నొప్పుచుండు
నొకమాటురథమెక్కి ♦ యుపవనంబులకేఁగు, నొకమాటు మేడలం ♦ దుండియాఁడు

తే. శుకపికంబుల కొకమాటు ♦ సూక్తు లుడువు, పావురంబుల నొకమాటు ♦ పట్టి విడచు
రాజసుతుఁడైన యారఘు ♦ రాముఁ డహహ, వానివైభవ మెన్నంగ ♦ వశముగాదు

ఉ. పుట్టుక లేకయుండుటయె ♦ ముఖ్యము ముందుగ నెంచిచూచినం
బుట్టక తప్పకుండునెడ ♦ భూతలపాలక రాజపుత్రుఁడై
పుట్టుట మేలు లేనియెడఁ ♦ బొల్పగు కోన మృగేశపుత్రుఁడై
పుట్టుటయే సుఖంబు ♦. పెరపుట్టువులన్నిసౌఖ్య మబ్బునే. 175

తే. అటులఁ గౌసల్య శ్రీరాము ♦ ననుదినంబు లాలనముఁ జేసి పెనుపఁగా ♦ బాలుఁడంత
దివ్యతేజంబుతోఁ దనరఁ ♦ దేజరిల్లి, క్రమముగా నెన్మిదేండ్లప్రా ♦ యమునుఁ బొందె

క. భూమగుణుం డాగర్భ, శ్రీమంతుఁడు నెల్లవారి ♦ చిత్తంబుల కెం
తో మోద మొదవఁజేయుచు, రాముఁడు నెగడొందుచుండె రాజోపముఁడై. 177

వ. అంత రామచంద్రుండు లక్ష్మణునితో మైత్రి నెరపుచుండె భరతుండు శత్రు
ఘ్నునితోఁ గలసి వర్తించుచుండె నిట్లు రామలక్ష్మణులిద్దరును భోజనశయనవిహారక్రి
యాదులందు శబ్దార్థంబులట్లు యవినాభావంబుఁ బొంది యుండిరంత సవయస్కులగు
బాలకులతోఁ గూడి రాముండు బాలక్రీడావినోదంబు లొందుచుండె మఱియును. 178

సీ. బాలురఁతోఁ గూడి ♦ బంతులాడుచునుండి తనయాట గెలువ సంతసము, పొందుఁ,
గురువు నేనఁట విద్యఁ ♦ గొనుడంచు బాలుర, కేదియో యొకమాట ♦ నూదుచుండు
రాజుగా నేనఁట ♦ రైతులు మీరఁట, యని రాజభావంబు ♦ లాచరించు,
జపముఁ జేయుచునుండు ♦ జతగాండ్రతోఁ, గూడి మునిరీతిఁ గనులును ♦ ముకుళమూయు

తే. గీ. దేవుఁ బూజింతుఁ బువ్వులు ♦ దెండటంచు సమ్మదంబున మట్టిచే ♦ బొమ్మఁ జేసి
పూలఁ బూజించు నొకమాటు ♦ లీల నిటుల నర్భకులఁ గూడి శ్రీరాముఁ డాఁటలందు. 79

సీ. మఱియు బాలురు గూడ ♦ మణియను నాఁటలో, శ్రీరామచంద్రుఁడో ♦ సీటను మణిని
ఁజేర్చి వాలుకఁ బోసి ♦ చేతులతో రాముకను దోయి గట్టిగాఁ గప్పి దవ్వ
గొనిపోయి మణి నట ♦ నునిచి వచ్చియు దానిఁ దెమ్మంచు రామునిఁ ♦ ద్రిప్పి విడువ
గనుమూసినపుడె త ♦ త్తఱయుగాధిక నేత్రి, ములవాఁడగుటఁ జేసి ♦ మున్నె మణిని.

తే. గీ. జూఁచి యుండెను గాన న ♦ చ్చోటుఁ జేరి
వేగ మణిఁ దెచ్చుటను జూచి ♦ పిల్లలెల్ల
రామ నీ నేత్రములు మూయ ♦ లేము పెద్ద
లగుట నీయాట నీతోఁడ ♦ నాడలేము. 180

ఉ. దాసురుమూత లామతరి ♦ వద్రిఘ్నురామపదాంకితంబులౌ
భూగతరేఖలం గనియుఁ ♦ బొంగుచుఁ దత్పదమార్గయాయులై
రాగవుఁ డింకఁ బట్టుమను ♦ రా; యని బాలురు జూడ రాముఁడుఙ్
బాగుగమీద గెల్పనుచు ♦ బాలురతో నది మానెఁ దానునుఙ్ 181

వ. ఇట్లు బాలురతోఁ బ్రత్యహంబునుఁ గ్రీడావినోదంబులు జెందుచుఁ గ్రమక్రమము
గా నవయవంబు లేపుఁజెంది నవయౌవనం బేతెంచి యున్నెడ. 182

శ్రీరామసౌందర్యవర్ణనము.

ఉ. కాయజుఁ డిట్లు రూపమునుఁ ♦ గైకొని జన్మముఁ జెంజెనో కొఱ బ
ల్తోయదపాళి మానిసిగఁ ♦ దోయజసంభవుఁ డిట్లుఁ జేసెనో
సోయగ మిట్లుఁ బ్రోవగుచు ♦ శోభిలుచున్నదియో యనంగ శో
భాయుతుఁడైన రామవిభు ♦ వక్షవిలాసము జూడఁగాఁ దగెఙ్. 183

ఉ. బాలను గొల్వఁగాఁ దగుచుఁ ♦ బార్ష్ణితలంబుల నంటుచుండి పా
కారివినీలసన్మణివి ♦ కాసతళత్త్రికాంతియుక్తమై
సారససారహారివర ♦ షట్పదబృంద మనంగ నల్లనై
శ్రీరఘురాము కైశ్య మత ♦ సీసమరాశి యనఁగ భాసిలెఙ్. 184

ఉ. శ్రీరఘురాము మోముఁ గని ♦ శీతకరుం డని మ్రింగ రాహు వే
తేరఁగఁ దద్రిధాంగకర ♦ తీవ్రిహతింజడరీతి సంహృతా
కారత వెన్కఁ గట్టఁబడి ♦ కైశ్యమిషంబున రాహు వుండె వి
స్తారబలాఢ్యవైరమున ♦ సౌఖ్యము లబ్బునె యెంతవారికిఙ్ 185

ఉ. ఆతని వక్త్రకుల్యతకు ♦ నబ్జము వేడ్క వికాస మొందఁగా
శీతకరుండు నేను తులఁ ♦ జెందఁ దలంచినదాని కీసరో
జాతము వేడ్క నేసె నని ♦ సంకుచితత్వముఁ జెందఁజేసె నీ
క్ష్మాతలమందు నేకఘల ♦ కాముల వైరము లిట్టివే కదా. 186

చ. ఉడుపతి మాసమధ్యమున ♦ నొక్క దినంబునఁ బూర్ణుఁడై మదిం
గడుముద మంది రాముని ము ♦ ఖంబునకు న్సరి యౌదు నంచు రే
గడచిన క్షీణుఁడై సమము ♦ గాక కృశించెఁ గ్రమక్రమంబుగా
నడుమను గల్గు సంపదల ♦ నమ్మిన మోసముగాదె యేరికిన్. 187

చ. పవలును రాత్రి నొక్కగతిఁ ♦ బద్మము లుండిన నిత్యపూర్ణుఁడై
సువలయమిత్రు డుండు నెడఁ ♦ గోసలభూవరపుత్రికాత్మజా
ననవనసామ్య మొందు నటుఁ ♦ దక్కిన సాటియె సాటి యన్న చోఁ [illegible]
గవులకుఁ గల్గు సాహసమె ♦ కాక నిజంబని చెప్పవచ్చునే. 188

ఉ. సోమునికాంతి కంజముల ♦ సోయగముం దుల కాదటన్న నిం
[illegible] కాంతి [illegible] నంహ ప్రతియే యని యెంచి నల్వ యా
[illegible] చెప్పగా నిటుల ♦ లీల లిఖించిన బొట్టనంగ శ్రీ
రాముని మోమునందు నల ♦ రారెను కస్తురిబొట్టు కాంతిచేజ. 189

ఉ. [illegible] రాము మోమను మ్వా ♦ గాంకుని చెంతఁ దదక్షియుగ్మము
[illegible] ♦ [illegible] నదిరా
[illegible] ♦ [illegible] నా
[illegible] ♦ [illegible] లయ్యా [illegible]. 190

ఉ. చక్కని రామచంద్రివిక ♦ [illegible] సత్సరసీరుహంబునం
దొక్కొక భృంగముంగల ప ♦ యోజదళద్వికమో యనంగఁ గెం
పెక్కిన యగ్రిము [illegible] ♦ [illegible] నల్లని పాపజంటతో
[illegible] ♦ [illegible]. 191

తే. రాముబొమలను కామశ ♦ రాసనములను, [illegible] ♦ మాళి దనర
లస్తకంబుగ రామల ♦ లాట మొప్పఁ, [illegible] గుంకుమ ♦ బొట్టు దనరె.

ఉ. బింబము విద్రుమంబు [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] విద్రుమంబు సం
ద్రంబున [illegible] ♦ [illegible]
బింబము [illegible] ♦ [illegible]. 193

చ. కలితసుధారసంబు [illegible] ♦ [illegible]
చెలువుగ నాలకించి [illegible] ♦ [illegible] గాఁ
[illegible] సాటి [illegible] ♦ [illegible] గా
[illegible] ని ♦ [illegible]. 194

ఉ. అందములో వళిత్రయము ♦ నందుటచేతను ముత్తియంబులం
జెందుటచేత నెల్లకవి ♦ సింహులు దత్సమవస్తు వంటచే
సందములేని పలుకుఁగల ♦ దైనం దదన్యపుసాటి లేమిచేఁ
జిందము సాటిం జెందునని ♦ చెప్పక తీరదు రామునభ్యుతోశా. 195

సీ. దానవహస్తమె కాని ♦ దానహస్తంబేని. గజతుండ మీరాము ♦ భుజసమంబె
శివభూషణమె కాని ♦ శివభూషణంబేని, భుజగేంద్ర మీరాము ♦ భుజసమంబె
ధృతనీరజమె కాని ♦ ధృతనీరజంబేని, కజనాళ మీరాము ♦ భుజసమంబె
చైత్రభూషయె కాని ♦ చైత్రభూషణ మేని, కుజశాఖ యీరాము ♦ భుజసమంబె
యనఁగఁబ్రిధ్వంసనాభాన ♦ మైనయుపమ, గలిగియాజానుగతములై ♦ ఘనతఁగాంచి
తమకు దాముపమానమై ♦ తనరి రామ, విభుని బాహులు రెండును ♦ వెలయుచుండె

క. పంచాస్యాహియుగంబే, పంచాంగుళులైన రామ ♦ భవ్యకరంబుల్
పంచాంగుళీయకములా, పంచాస్యాహ్యుత్తమాంగ ♦ భాస్వన్మణులే. 197

తే. నమమునన్నంబుఁజేయున ♦ ప్పూను నజుండు, నొకకరమునసుదరంబు ♦ నొకిఁపట్టి
తరినిఁ బుట్టిన నిమ్నోన్న ♦ తంబు లనఁగ. రామునుదరంబునను వళి ♦ త్రియముదనరె

క. తమ్ములె పదములు వానికిఁ, దమ్ములె కేల్దోయు వారి ♦ దమ్ములె మేనిం
దమ్ములె శుత్రితు లలచుకఁం, దమ్ములె నఖరము లిరంమ ♦ దమ్ములె భూషల్ 199

వ. ఇట్టు దివ్యసౌందర్యవిశేషంబుఁ జెందియున్న రామచంద్రుని వర్ణింపఁజతుర్ముఖపంచముఖషణ్ముఖసహస్రముఖులకైనం దరంబు గాదనిన నేకముఖుల కసాధ్యంబని చెప్ప నేల యట్టి శ్రీరామచంద్రునకుఁ బదునొకండవ వత్సరంబే తేర నతనికిం దక్కినసుతులకును దశరథుండు వేదచోదితక్రమంబున నుపనయనాదిసంస్కారంబులు నిర్వర్తించి నలువురసుతుల నరుంధతీజానికడ విద్యాభ్యాసంబున కప్పగించిన వారును గురువరు సేవించుచు వేదవేదాంగధనుర్వేదాదివిద్యల నభ్యసించుచుండుతరి రామచంద్రుండును. 200

ఉ. ఒకొకనాటి కొకకళ ♦ యొజ్జ వచింపఁగ నర్థయుక్తిగాఁ
జక్కఁగ నెల్లవిద్యలను ♦ సాంగముగాఁ గొనె రామచంద్రుఁడ
ప్పకఁ తదీయబుద్ధిఁ గొని ♦ యాడఁ దరంబగునే తలంపఁగా
నెక్కుడు బుద్ధియున్న లభి ♦ యింపని దుండదుగాదె యేరికిన్. 121

సీ. కవిబుధసంసర్గఁ ♦ గల్గియుండెను గాన, ఘనమార్గచారియై ♦ గాంచె యశము
శ్రీసుస్థిరగాఁ గళాప్రాప్తిఁ జెందెనుగానఁ, బొల్పుగా సత్కళా ♦ పూర్ణుఁడయ్యె
నెల్లభూతంబుల ♦ కుల్లాసముఁడు గాన, జైవాతృకుం డయ్యె ♦ సంతసించెఁ
గువలయానందంబుఁ గూర్చుచుండెను గానఁ, జల్లనిదౌర యంచుఁ ♦ జదువఁ బడియె
దివిజతృప్తినిఁ జేయుచుఁ ♦ దేజరిల్లె, రవికులాంబుధిలోన సం ♦ భవముఁ జెంది
పండితోత్తములమ్మతమ ♦ యుండనంగ, సాంద్రశుభమూర్తియై రామ ♦ చంద్రుఁ డొప్పె.

సీ. తమ్ములపగవాఁడ ♦ తం డెంచిచూడంగఁ దమ్ములకాప్తుం డి ♦ తం డటంచు
బగలు రా భయమంది ♦ పడినిద్రిలు నతండు, పగలు రా నిర్నిద్ర ♦ భావుఁడితఁడు
కలకాలమును మిత్రుఁ ♦ గలసియుండఁ డతండు, కలకాలమునుమిత్రుఁ ♦ గలయునితఁడు
హితచక్రరాగసం ♦ గతిహరుం డాతండు, హితచక్రరాగసం ♦ గతికరుండు
ఈతఁ డీతని కాయుసు ♦ నేతసరియె, చంద్రుఁడనరామచంద్రుఁడే ♦ చంద్రుఁడనుచు
మనములోపల బహుళసం ♦ మదముతోడ, నెల్లవారన శ్రీరాముఁ ♦ డేపుఁ జెందె.

వ. ఇట్లు తర్కవ్యాకరణమీమాంసాదిశాస్త్రంబులం దనుపమానజ్ఞానసంపూర్ణులై ధనుర్వేదంబు సాంగంబుగా నభ్యసించి నిత్యాభ్యాసతత్పరులై రథకరితురగాధిరూఢులై చేయుయుద్ధంబులు నేర్చి నియుద్ధంబు లభ్యసించి మించియున్న నలువురుకొమరులతోఁ గూడి వినోదంబులు జెందుచు నిత్యసుఖంబుతో నుండి దశరథుండు పరిణయానుకూలవయోవిశిష్టులగు నాసూనులకు వైవాహికశుభమహోత్సవంబులు సేయ నాలోచించుచు సుఖంబుగా నుండె నంత. 204

పంచచామరము. పరాత్పరా భుజంగహార ♦ బాలచంద్రశేఖరా
గిరీట్కుమారికావరా ఖ ♦ గేశ నీలకంధరా
మురారిముఖ్యదేవతాళి ♦ పూజితాంఘ్రిభాస్వరా
స్థిరా పురాచగాధికార ♦ శ్రీభవానిశంకరా. 205

మదనదర్పణము. పావనచరితా నతస్తుతా ♦ ప్రభూతభాయుతా
పావకనయనా పరాయణా ♦ భవాధినాశనా
గోవృషగమనా త్రిలోచనా ♦ కుభృచ్ఛరాసనా
భావభవహరా శివంకరా ♦ భవానిశంకరా. 206

మంజుభాషిణి. కరుణాకరా భయద • కాలసంహరా
వరరాజతాద్రికృత • వాసభాసురా
పురసంహరా శుభవి • భూతిభాస్వరా
వరభక్తకల్పక భ • వానిశంకరా. 207

గద్య.

ఇది శ్రీసీతారామచంద్రకరుణాకటాక్షవీక్షణావాప్తకవితావిశేషశ్రీమ
ద్గుంటువంశపయోవారాశితారేశరామస్వామిబుధేంద్రసూనుసు
బ్బమాంబాగర్భశుక్తిముక్తాఫలాశ్వలాయనసూత్రాగస్త్య
గోత్రోద్భవలక్ష్మణాహ్వయవిరచితశ్రీరామచం
ద్రవిలాసమహాప్రబంధంబునందుద్వితీయా
శ్వాసము సంపూర్ణము.

శ్రీపరమేశ్వరార్పణమస్తు.



శ్రీరస్తు.

శ్రీరామచంద్రవిలాసము.

తృతీయాశ్వాసము.

ఉ. రంగదరంగమంగళత • రంగవిహంగమకంజసంగస
ద్భృంగరవాభిషంగసుర • దివ్యధునీసహితోత్తమాంగ మా
తంగవరాజినాంగ ఖల • దానవభంగ కృపాంతరంగ వే
ళంగిపురీవిహార ధవ • శార్ంగ మహేశ భవానిశంకరా. 1

వ. అవధరింపుమనంతరంబున.

సీ. భస్మత్రిపుండ్రాఢ్య • ఫాలభాగముతోడఁ, బింగళజటా • భరముతోడ
నాలసద్గళగరు • డాక్షమాలలతోడ, మంజులస్ఫటికాక్ష • మాలతోడ
బూత నైర్మల్యవాః పూర్ణకుండికతోడ, భాస్వరాషాఢయు • క్పాణితోడ
నాసంవృతామల • వ్యాఘ్రాజినముతోడ, భాసురపాదుకా • ద్వయముతోడ
దనరి యొకనాఁడు కౌశికుం • డనెడితపసి, యజ్ఞ మొకటి పూర్తి సేయంగ నెంచి
రాముఁ గొనిపోవఁగా దశ • రథునిఁగోర, వచ్చె నొకసారి [illegible]ముతోడ.

మ. ఇటు లేతెంచిన గాధిసూనుఁ గని యెం • [illegible]
భటు లాలోనికిఁ బోయి రాజుఁ గని దే • వా! [illegible]? పరా
కిటు మావిన్నప మాలకింపు మునిలో • కైకాధ్యుం[illegible]
డిట కేతెంచియు వాకిట న్నిలచె ని • [illegible]. 4

ఉ. భూవరుఁ డప్డు లేచి గురు • ముఖ్యులతో నెదురేఁగి [illegible]
ప్పావముతోడఁ గౌశికప • దద్వయి కెంపుగ సాగి మొక్కి పూ
జావిధులెల్లఁ దీర్చి మది • సంతసమందుచు గాధిసూను సం
భావనతోడ వెంటఁగొని • భవ్యసభాభవనంబుఁ జేరియుం. 5

ఉ. మానుల కగ్గమైతనరి • మంగళమాబృసితోడఁ గూడు స
త్కాంచనకసింహపీఠమునఁ • గౌశిక నుంచి తదాజ్ఞఁ జెందుచుం

దా నవముహూర్త సెల్లర యు ♦ ధ్యానసువర్గమశేష్యరాసనా
సీమలఁ జేసి తానుశోక ♦ సింగపుపీట నెసించి నేమకత్తోఁడా. 6

తే. గీ. శీలు జోడించి జడదారి ♦ మేలుబంతి,
తైన కౌశికుఁ గనుఁగొని ♦ యాబిభక్తి
వినయ వినమితదేహుఁడై ♦ యనియె నిట్లు
భావ మలరంగ మృదుశార్ధ ♦ భాషణముల. 7

చ. కుశికకులాబ్ధిశీతకర ♦ క్షోణిసురేశ్వర గాధిసంభవా
కుశలమె నీకు శిష్యజన ♦ కోటికి నీదగునాశ్రమావనిం
గుశకుమిదంబుమూలములు ♦ గోరినయట్లు లభించుచుండునే
నిశిచరబాధ లేమికద ♦ నిత్యతపంబులు సాగుచుండునే. 8

చ. నివ్వరి పండుచుండుగద ♦ నీదగునాశ్రమసీమలోపలం
బువ్వులచెట్లు శీఘ్రగతి ♦ పుష్కరబాధలఁ జెందకుండునే
చివ్వలు లేక మీయెడను ♦ శిష్యులు భక్తిని సేవఁ జేతురే
యెవ్వగ లేమిలేవుగద ♦ నీదగు నాశ్రమమందుఁ గౌశికా. 9

చ. అతిథులు తృప్తిఁ జెందుదురె ♦ యగ్నులు బూర్ణహుతంబులేక దా
సతతము వేదశాస్త్రముల ♦ ఛాత్రులు నధ్యయనంబుఁ జేతురే
వెతికిన నీతిబాధ ప్రభ ♦ వింపక యుండునె యాశ్రమంబులో
సతతచరత్కురంగములు ♦ సౌఖ్యముఁ జెందునె గాధిసంభవా. 10

చ. మునికులసార్వభౌమ వరి ♦ పూతభవచ్చరణాబ్జధూళిచే
ననుపమమేధ్యతం బరగె ♦ నస్మదగారము నీదురాక నా
జనియుఁ బవిత్రమయ్యెఁ గృత ♦ సత్క్రియ లెల్ల ఫలించె ధన్యతం
గనియెను నాదువంగడము ♦ గౌతుకమందె మనంబుఁ గౌశికా. 11

ఉ. శాంతు లనీహులైన ఋషి ♦ చంద్రులయాగతి గేహివర్గము,
ర్ధ్వాంతనిరంతరాఘవన ♦ రాజినిఁ గాల్పనె గాక వారి కా
వంతయు స్వార్థతత్పరత ♦ నంగుటకా; యిటురాక గాన నే
నెంతటిధన్యశాలినో భ ♦ ళీ భవదాగతిచేత గాధిజా. 12

ఉ. అమ్మలమైన తీర్థములు ♦ నశ్రముఖాకృతులైన వేల్పుల
న్నొమ్మకులు సేవఁజేసిదనుఁ ♦ బూర్ణకృతార్థత నీయవేర్పరే

యుమ్మహి మిమ్ముఁబోలు ఘను • లీక్షితుఁడైనను జాలు దాన స
త్యమ్ముగ భూజనాళికిఁ గృ • తార్థత గల్గును గాదె భూసురా. 13

క. విశ్వమున కెల్ల మిత్రత, విశ్వామిత్రాఖ్యచేత • వెలసితి వహహా
శశ్వత్కీర్తివి నీకీ, విశ్వంబున సాటికలదె • వెతకిన నెచటన్. 14

సీ. బ్రహ్మసృష్టికి నీవు • బ్రతిసృష్టి యొనరించి, యలత్రిశంకుని దివి • కంపినావు
శ్రీవసిష్ఠునితోడఁ • నెదిరించి తపముఁ గా, వించి బ్రహ్మర్షివై • మించినావు
యాపబద్ధుని శున • శ్శేఫునిఁ గని యార్తుఁ, డంచు వానిని విడి • పించినావు
బొంకించుమిషచేఁ దిరి • శంకునందనసత్య, శీలంబు వెల్లడి • జేసినావు.
తే. భళిర నీశక్తి వర్ణింప • బ్రహ్మకైన, వశముగాదన్న నూబోటి • వారిదరమె
యట్టి నినుఁ జూడఁ బూనుఁడ • నౌట యిది యె, ఘనవిచిత్రచరిత్రయో • గాధిపుత్ర.

ఉ. ఈత్రిజగంబుల న్వనుల • కేమి యలభ్యము లేదుగాని స
త్పాత్రిపుణ్య పూర్వసుకృ • తంబునఁ గాని లభించునయ్య మా
గోత్రమువార లేమిసమ • కూర్చిరొ పుణ్యము దాన నాకు స
త్పాత్రమవైన నీవిటకు • దర్శనమిచ్చితి, వెంత పుణ్యమో. 16

మ. వినుమా కౌశిక నీకు భృత్యుఁడఁ జుమా • వేశ్మాదులు న్సర్వగో
ధనమాణిక్యములెల్ల నీయవియె సుమ్మా • [illegible]
ననుమానింపకు మేమి కావలయునో • [illegible] నా
మన మానందముఁ జెందఁజేసి చనుమా • మౌనీంద్రసచ్చంద్రమా. 17

క. "ఇదమర్ఘ్యం" బనియును మఱి, "యిదమర్ఘ్యము" గాదటంచు • నిటు సందియమున్
మదినుంచక కోరిన నె, య్యదిగోరిన నొసంగువాడ • నైయుంటిఁ జుమా. 18

తే. గీ. నాఁగ జడదారి రాయక • న్నాకుమిన్న, రాజమణియైన దశరథ • రాజచంద్రు
పలుకులాలించి మదిలోనఁ • బ్రమద మంది, యర్ఘ్యభావంబు గదురఁ దా • ననియెనిట్లు.

ఉ. ఉపనిషదాళివేద్యుఁడును • యోగిహృదంబుజవాసి నిత్యుఁడుం
దపనసహస్రతేజుఁడు న • తామరభూజము లోకనాయకుం
డపగతమాయుఁ డచ్యుతుఁ డ • నంతుఁడునౌ కమలామనోహరుం
డెప్రశమన నీకుఁ బుత్రులరు • [illegible] శుభంబుల నిచ్చి బ్రోవుతన్. 20

క. రాజేంద్ర నీభుజద్వయ, భాజనియై సర్వసూన ♦ సప్రీతిపనై
రాజచ్ఛుభాలయంబై, రాజన్వతి యయ్యె నీధ ♦ రాస్థలి యెల్లన్. 21

చ. దశరథ యట్టినీవు విభు ♦ తం గొని భూజనరక్షణక్రియా
కుశలమతి న్వసింప జన ♦ కోటికి నెల్లెడ నెంచిచూచినం
గుశలమె గాక లోటొకటి ♦ గూడునె కుంభినిలోనఁ గావునం
గుశలమె మాకు శిష్యజన ♦ కోటికి నంతటఁ గోసలేశ్వరా 22

మ. విమలంబై దశదిక్సతీసుతనుసం ♦ వృత్తాంబరంబై సదా
కమనీయోడ్వధినాధమండలవిభా ♦ కారాన్యమై చక్రవా
ళమహీధ్రాగ్రపరభూమహాతిమిరజా ♦ లధ్వంసనాశక్తమై
క్షమపై భాసిలెఁ బాలవెల్లిగతి యు ♦ ష్మత్కీర్తి రాజోత్తమా. 23

ఉ. నీకిపు డిష్టమైనయది ♦ నెమ్మి నొసంగెదఁ గోరుమంటి వో
హో కులశీలధర్మముల ♦ నొప్పి చరించుటఁ జూడ భూవరా
నీకె తగు న్భళీ? నృపమ ♦ ణీ? యిటులాడుట దాతృధర్మమే
గాక వసిష్ఠశిష్యుఁడవు ♦ గావున నీకిఁక సాటి యున్నదే. 24

ఉ. కోరిన నిచ్చు దాత లిలఁ ♦ గొల్లుగ నుందురు గాని భూవరా
వారక మీకభీష్టముగు ♦ వస్తువు లెయ్యవియైన నిచ్చెదం
గోరు డటంచు వాని సమ ♦ కూర్చెడు దాతలు మీరెగాదె యీ
ధారుణిలోన నీగతిని ♦ దానముఁ జేసెడి దాత లుందురే. 25

ఉ. మిత్రకులప్రసూతులగు ♦ మీకిది నైజమె మున్దధీచి తా
గాత్రము నూడ్చి యస్థి పవి ♦ గాగ శచీపతికిచ్చెఁ గాదె యా
గోత్రవిభేదికే తనువుఁ ♦ గోసి యొసంగె శిబిక్షితీశుఁడుం
జిత్రము గాదు మీరిటులఁ ♦ జేయుట దాత కదేయ ముందునే. 26

మ. రిపుల న్గన్గొని వెన్నుఁ జూపక రణో ♦ ర్విం బోరుట ల్సత్యవా
క్యపరాకాష్ఠయు యాచకాభిలషిత ♦ త్యాగంబు ధర్మక్రియా
విపులాసక్తియు దేవభూసురవచో ♦ విశ్వాసము న్దీనులం
గృపఁ గన్గొంట వసిష్ఠశిష్యులగు మీ ♦ కే చెల్లు భూమీశ్వరా. 27

క. పోయెనుసుమా కులధర్మము, లేదనుసుమా సాటిమీకు ♦ లేదనుమా కే
లేగనుసుమా ముఖసంస్తుతి, గాదుసుమా నామమాట ♦ క్ష్మాతలనాథా. 28

గీ. ప్రాణ మూడిన రాజ్యంబు ♦ బాసి చనిన, నేది యెట్టులైనఁ గానియో ♦ యినకులేంద్ర
యాడి తప్పరు మీయయ్య ♦ యంబువారు, నే నెఱుంగనె మిమ్ము క్షో ♦ ణీతలేశ. 29

గీ. కరము సజ్జను లీరలు ♦ గాన నేను, వరము మిమ్ములఁ గోరిన ♦ వర మటంచుఁ
గరము సాచఁగ వచ్చితిఁ ♦ గాని యిటులఁ, గరము సాచునె యొరులకుఁ ♦ గౌశికుండు.

ఉ. ధారుణిలోన యాచకసు ♦ ధాకరులం గన లోభులైన య
వ్వారిముఖంబు వారిరుహ ♦ వైఖరిఁ గాంచును గాని దేవతా
భూరుహముల్ [illegible] మిముఁ ♦ బోలుమహాత్ముల యాస్య మైన చోఁ
గైరవ [illegible] ♦ గాదె తలంపఁగ మానవాధిపా. 31

ఉ. [illegible] ♦ [illegible] వ్రతసా
[illegible] ♦ [illegible] బోలుసుమా
[illegible] ♦ [illegible] బ్రహ్మ చాలఁడిం
కన్యులమైన మాకు బహు ♦ శ్లాఘముగా నుతిసేయ శక్యమే. 32

వ. కావున

ఉ. కోరఁగ వచ్చి [illegible] ♦ [illegible] మున్ననం
గోరుట [illegible] ♦ [illegible]
స్తారవివేక సత్యమును ♦ దప్పక యుండు [illegible]
న్నారకదుఃఖ మబ్బుఁ [illegible] ♦ [illegible]. 33

గీ. జన్మ [illegible] ♦ [illegible] సముదూర్చి ♦ బహుళనియతి
దీక్ష [illegible] ♦ [illegible], యజ్ఞతంత్రంబు జేసెడి ♦ యావసరమున

ఉ. ఎల్ల [illegible] ♦ [illegible]
నల్లమునందు [illegible] ♦ [illegible]
యుల్లము [illegible] ♦ [illegible]
నెల్ల ఘృతాదిపాత్రలఁ [illegible] ♦ [illegible] 35

ఉ. మంజీసు నగ్నికుండమున ♦ [illegible]
న్నాంగ [illegible] డించి యూర్చి [illegible] ♦ [illegible]

దండన మాచరించి బల ♦ దర్పితులై మఖమిట్లు భ్రష్టిగా
ఖండనఁ జేతు రెప్పుడది ♦ యొప్పఁగ నేనొనరింప నెంచినన్. 36

క. వారెవ్వారన సుబాహుఁడు, మారీచుండనఁగఁ బరగు ♦ మనుజాశనులు
ర్వీరమణ కామరూపులు, క్రూరులు మాయావు లధిక ♦ కోపులు వారల్. 37

వ. మఱియు నా సప్తతంత్వంతరాయకారకులైన యద్దురాత్ముల నఖండతపఃప్రభావ సంపన్నులైన మీరేల శపింపకూరకుంటి రనియంటివేని కారణం బాలింపు మేనీక్రతువున దశరాత్రదీక్షనొంది మౌనంబుధరించి యుండుటకతంబునను జిరకాలాధిక దేహపరిశ్రమార్జితతపం బల్పంబగునను హేతువుచే నాతతాయులగు యాతుధానుల శపింపకుంటి నదిగావున. 38

ఉ. ఓమహిశాఖినాథ సుగు ♦ ణోన్నతుఁడు న్నవదాత్మజుండు ని
ర్ధూమకృశానుతేజుఁడు స ♦ రోజదళాక్షుఁడు నీలనీరద
శ్యాముఁడు కాకపక్షధరుఁ ♦ డై యలరారుచున్న యట్టి శ్రీ
రాముని బంపు నా మఖము ♦ రక్షణసేయఁగఁ గోసలేశ్వరా. 39

ఉ. ఈరఘురాముఁ డద్దనుజు ♦ లిద్దరినిం బరిమార్చి జన్న మిం
పారఁగఁ బూర్తిగానొనరుఁ ♦ బాలనఁ జేయును యజ్ఞసిద్ధి నా
కారయఁగల్గు రామునిమ ♦ హత్వ మెఱుంగుదుఁ గాన వానినేఁ
గోరఁగ వచ్చియుంటిఁ జెర ♦ కోరిక లెయ్యవి లేవు భూపతీ. 40

గీ. వీని నాతోడ నంపితి ♦ వేని నాకు, యజ్ఞపూర్తి లభించునీ ♦ యాత్మజునకు
సకలశుభములు గల్గుని ♦ స్సంశయముగ, నాడితప్పనివాఁడనై ♦ యలరె దీవు 41

ఉ. సూనుఁడు పిన్నవాఁ డధిక ♦ శూరులు రక్కసు లట్టివారితోఁ
బూని యెదిర్ప నేమగునో ♦ పుత్రవకం చనఁబోకు కౌశికా
ధీనుని కార్తిసేయఁగను ♦ దివ్యులశక్యమె; నాదువాక్యమో
మానవనాథ నమ్ము మను ♦ మానము మానుము మానసమ్మునన్ 42

వ. మఱియు రామునిమహత్వంబు మీకులగురుండైన వసిష్ఠుం డెఱుంగుఁ గాన వాని యనుమతి వడసియే నాకొసంగు మనవిని దశరథుండు దుఃఖితుండై తనమనంబున నిట్లని చింతింపఁ దొడంగె. 43

మ. అకటా! రామునిఁ బంపుమంచడిగె ము ♦ న్యగ్రేసరుం డట్టియీ
ప్రకటక్రోధునకేమనంగలను నా ♦ ప్రారబ్ధ మెట్లున్నదో

సకలార్యు ల్విన నిష్టమిత్తు ననుచుం ♦ జాటించితి న్మందుఁడీ
నికి నీనన్ను శపించి యేగు నితఁడు ♦ న్నికరంబుగా దైవమా. 44

మ. ధనమే కోరునో ధాన్యమే యడుగునో ♦ ధాత్రీసురుండౌట భో
జనమే కోరునో భూమిఁగోరకొనునో ♦ శాటీలనే కోరునో
యని సేసెంచియుఁ గోరుమంటి నితఁడ ♦ య్యేవస్తువు ల్మాని నా
తనయుం బ్రాణసమానుఁ గోరెనిఁకఁ బ ♦ త్రిత్యాగ మేనోర్తు నే. 45

ఉ. ఎంతటి వెఱ్ఱిసైతి నితఁ ♦ డెయ్యదిగోరునో యాలకించి నా
స్వాంతహితంబె యేని యది ♦ వానికొసంగెద నన్న మేలు నా
కెంతయు నిష్టముండనిది ♦ యేని యొసంగ నటన్న వీలె యీ
చింతయు లేక యిత్తునని ♦ చెప్పితి ముందిది యాత్మదోషమే 46

ఉ. దానము యాచకాళికి [illegible] ♦ [illegible] వరంబని యెంచి చెప్పితిం
గాని యితండు నాయను ♦ కన్నఁ బ్రియంబుగ నున్నయట్టి యీ
సూనునిఁ దాను గోరునను ♦ చొప్పు నెఱుంగుదునే తలంప నీ
మానికి కేమి చెప్పుదును ♦ మార్వ్యలుకంగ నసత్యమాగదా. 47

ఉ. ఎంతటి దాతయైనఁ భువి ♦ నీగతి యాచకుఁజూచి ముందుగా
నెంతటిదాతయో యనుచు ♦ నెల్లరుఁ బల్కెదురంచు గొప్పకై
యెంతటిదైనఁ గోరుఁడని ♦ [illegible]
ఖాంతముఁజేసి కొమ్మ్మెదుద ♦ [illegible]. 48

గీ. ఏమిసేయుదు దిక్కేది ♦ యింక నాకు, [illegible] ♦ బ్రతుకఁగలనె
యీమునీశుని బోధింప ♦ నేరితరము, [illegible] శ్రీరాము ♦ నీయలేను. 49

వ. అనుచుఁ [illegible] విచారించి యీయననుట ని
శ్చయించుకొని [illegible]. 50

క. కడిదియగుగక [illegible] ♦ [illegible]
యెడపక బాలకు [illegible] ♦ [illegible]. 51

గీ. బాలుఁడకృతాస్త్రుఁ [illegible] ♦ [illegible] మగలు
వారిఁ జెండాడ రాముని ♦ [illegible] ♦ గాధిపుత్ర. 52

చ. మునివరి యజ్ఞరక్షణమొ ♦ [illegible]
వనుమతి నిచ్చితేని చతు ♦ [illegible]

వనమది సల్పుదాక సుర ♦ వైరులతో నురమే నొనర్చు రా
మునియెడ నీవనుగ్రహము ♦ బొందియు నన్గొని పొమ్ము కౌశికా. 53

వ. అదియునుగాక రక్కసులెవ్వనిచేఁ బంపఁబడినవారో యెవ్వనిపుత్త్రులో సాధ్యులగుదురో కారో తెలుపుమనఁ గౌశికుం డిట్లనియె 54

ఉ. భూవలయంబునం గలుగు ♦ పుణ్యులఁ గట్టివధించి బల్మిచే
యావత మర్ధిఁబట్టి బహు ♦ యజ్ఞముల న్జెడగొట్టి మానులన్
దోర్బలఁ గొట్టి ధాత్రివర ♦ దుష్టమదంబున నుంచునట్టి యా
రావణనామధేయుఁడగు ♦ రక్కసి కోనిని నీవెఱుంగవే. 55

క. వానికిఁ జారులు వీరలు, మానితపోనాశకరులు ♦ మాయారణవి
జ్ఞానులు ఘోరాకారులు, సూనులు సుందోపసుందు ♦ సురవైరులకున్. 59

ఉ. కామితరూపు లార్యజన, కాండవిరోధులు సర్వదుర్గుణ
స్తోమనికాయ్యు లుర్వరఁ ♦ దోరపుఁ బ్రేగొనరించువారు సు
త్రామునినైన నాలమున ♦ రాయిడిఁ బెట్టఁగఁ జాలు వీరలన్
రాముఁడుగాక యన్యులు దు ♦ రంబునఁ జంపఁగ లేరజాత్మజా. 57

మ. బాలుఁ డీతఁ డశస్త్రుఁ డంచును ♦ భ్రాంతిఁ జెందెదు భూపతీ
బాలుఁడైనను వీనిదైవప్ర ♦ భావ మేను నెఱింగియే
చాలునంచును గోరవచ్చితిఁ ♦ జాలకుండినఁ గోరఁగా
వేలనే యిఁక రాజులీపృథి ♦ వీతలంబున లేరొకో. 58

వ. అదియునుంగాక చతురంగబలసహితుఁడనై నేనువచ్చెదనంటివి నీవలన నాకుఁగార్యసిద్ధిగానేరదు గాననిన్నుఁగోరక రామునిఁగోరితిని నీవలనఁగావననేల త్రిలోకంబులవారలేకీభవించినను గార్యసిద్ధిగానేరదు వేయునేల రామునకేభయంబును లేకుండఁగఁ జేసిసకలశుభయుక్తునిఁగా నీపుత్త్రునినీకు సమర్పింతునుగాన మారుత్రోవంజనక సత్యంబునెదనెంచి నాకోర్కెఁ జెల్లింపుమనిన దశరథుండు దోధూయమానమానసుండై యిట్లనియె. 59

సీ. అక్కటా రావణుం ♦ డంపఁగా వచ్చిన, వారలా ? వీరు దు ♦ ర్వారబలులు
దశకంఠుఁ డన దేవ ♦ తావళి భీతిల్లు, నవ్వాని భటులజెం ♦ డాడఁ దరమె
చతురంగబలముతోఁ ♦ జనుదెంచినను నేనె, యోపలేనీ రాముఁ ♦ డోపఁ గలఁడె

యిరువదివేలేండ్ల ♦ కబ్బిన నాపుత్రుఁ, బులివాతకందిచ్చు ♦ పోలెఁ గాఁగ
రక్కసులఁ గొట్టఁగాఁబోయి ♦ రమ్మటంచు, బాలునంపించి నేనెట్లు ♦ బ్రతుకఁగలను
గాన నన్నును రామునిఁ ♦ గరుణఁజూడు, మిదిగొ! మ్రొక్కెద శ్రీరామ ♦ నీయలేను.

ఉ. ఎక్కడ రావణానుచరు ♦ లెక్కడ రాముఁడు వారితో దురం
బెక్కడ వారలం జెనకు ♦ టెక్కడ నక్కట యజ్ఞరక్షణం
బెక్కడ వారిఁ గాంచ బ్రతు ♦ కెక్కడ నిక్కము నెంచి చూడ దో
మెక్కడ హస్తిరాజమది ♦ యెక్కడ యెక్కడిమాట కౌశికా. 61

చ. దడదడలాడు నాయెదయె ♦ తత్పరవైరుల పేరుఁ జెప్పినం
గొడుకు నికెట్లు బంపుదును ♦ గొప్పకుఁ బంపినఁ బ్రాణయుక్తతం
గడియయు నిల్వలేనటుల ♦ గావున నద్దయఁ జూచి కౌశికా
విడువుము! రామచంద్రునిటు ♦ వేయుసికేల యొసంగలేనుసూ. 62

వ. అనినఁ గౌశికుండు తనసహజక్రోధాగ్ని రాజప్రోక్తనాస్తివాక్యాజ్యంబుచేఁ బ్రజ్వలితంబై హృదయకుండంబుననుండి యూర్ధ్వంబుగాఁబయలుదేర నద్దాననరుణానాక్షియుగ్మంబై తద్రక్తాక్షియుగ్మవాతాయనపద్ధతిప్రసరత్ప్రౌఢవీక్షణాగ్నిజ్వాలలనాజితూలరాజిదహించుటకుంబలె జూచుచున్న నతనింజూడవెఱచి నిమీలితనేత్రులై నిర్విణ్ణులై సకలసభ్యులుజిత్రంబులట్లు జూచుచుండనంభోధిసంభవసమయసంభూతాంభోధిగంభీరభీషణఘోషణభాషణంబులఁ దలపంకించుచు రాజేంద్రునితో గాధేయుం డిట్లనియె. 63

ఉ. కోరుము నీకభీష్టమగు ♦ కోరికనిచ్చెదనంచుఁ బల్కి నేఁ
గోరిన నీయలేననుచుఁ ♦ గూసెద వెక్కడ నేర్చుకొంటి వో
హో రవివంశభూపతి స ♦ ముజ్జ్వలకీర్తి హరింప నేటికిన్
సారవివేకహీనుఁడవు ♦ సంభవమైతివి నీవు దుర్మతీ. 64

క. ఏవిధినైనను సత్యముఁ, గావం దగుఁగాక తాము ♦ కల్లల నాడన్
భూవలయంబున వారలు, దేవానాంప్రియులు గాక ♦ దేవప్రియులే. 65

శా. ఔరా? రాజకులాధమా? తొలుత న ♦ న్నర్థింపుమంటేల నేఁ
గోరన్ లేదనుటేల నేనె మొదటం ♦ గోరంగ నాలించియున్
భారంబే నది యీయలేననిన నిర్బంధింతు నేనిన్ను నీ
యేరీతిం జననంబుఁ జెందితివొ నీ ♦ వీసూర్యవంశంబునన్. 66

తే. గీ. సారసాప్తునివంశసం ♦ జాతుఁడైన, యవనిభర్తలఁ బ్రోచుదు ♦ వనుచుఖ్యాతిఁ
జెందితివి; గాని యవ్వారి ♦ చంద మేమి, తలప నీయందు లేదని ♦ తెలిసె నిపుడు.

మ. కలలోనైన వసిష్ఠశిష్యు లిటు బ ♦ ల్కరెం జూతురే కల్లలం
బలుపాట్లుం బడెఁగాని నావలన నె ♦ బ్బంగిన్ హరిశ్చంద్రుఁడుం
బలుకన్ లేదనృతంబు వాని వంశముం ♦ బాడొందఁగాఁజేయ నీ
విలపైఁ బుట్టితి వీకులంబునను ఛీ ♦ ఛీ నీదియుం జన్మమే ? 68

ఉ. గొప్పకు నన్నుఁ గోరుమని ♦ కూసి యనంతర మేను గోరఁగా
నిప్పనిగాదు నావలన ♦ నీయఁగ లేనని నీవె యీసభం
జప్పనిమాట లాడితివి ♦ చాలును నీయనృతంబుఁ జూచినన్
జెప్పెడిదేమి నీవిఁక వ ♦ సిష్ఠుని శిష్యుఁడవౌట కల్లయే. 69

మ. అనృతం బాడినవానిఁ గాలుఁడుమహో ♦ యాసంబు నొందించుచున్
ఘనపాశంబునఁ గట్టియీడ్చి యలుకం ♦ గాటించి యవ్వానినా
ల్కను వేలాఁగఁగఁ జేసి కింకరుల కా ♦ జ్ఞం జేయఁగా వారలున్
ఘనహేతి న్మొదలంటఁ గోయుదురు నా ♦ ల్కన్ యామ్యలోకంబునన్. 70

చ. ప్రథమునిఁ గామితార్థియగు ♦ భూసురునిం గని తా సమర్థుఁడై
యడిగిన దిచ్చెదం గొనుమఁ ♦ టంచు ననంతర మీయ నేను నీ
వడుగుట కేమిపొమ్మనుచు ♦ నాడియుఁ దప్పిన దుష్టమానవుం
డడుగులతోఁడ వీథిఁ దిరు ♦ గాఁడుచునుండు! శవంబె కాఁడొకో. 71

ఉ. ఆ దినరాట్కులీనుఁడగు ♦ నాజియె దాతఁట పాత్రభూతుఁడౌ
గాధిసుతుండె యర్థియఁట ♦ కాంక్షిత మిచ్చెదనంచు ముందుగా
నూఁదియుఁ బుత్త్రదానమున ♦ కోర్వక యిమ్మటఁ గోసలేంద్రుఁడే
లేదనెనంట లోకులు భ ♦ లీ యిది విన్న నవ్వకుందురే 72

మ. కలమాన్నంబు ఘృతంబు పాలు దధి ప ♦ క్వంబైన మాంసంబునుం
గళపూర్తిం దిని మత్తులై తమకు భా ♦ గ్యంబున్నదం చుద్ధతిన్
ఖలులై మన్నను మిన్నుఁ గానక మహా ♦ గర్వోక్తులం బ్రేలు భూ
తలనాథాధము లర్థిమానవులఁ బా ♦ త్రాపాత్రము ల్జూతురే 73

సీ. పలికి బొంకినవాఁడు ♦ బహుయజ్ఞనాశన, పాపంబుఁ జెందడే? వసుధయందు
వానిమోమును జూచు ♦ వానికి నఘ మబ్బు, మునువాఁడు చేసిన ♦ పుణ్యచయము
నాశ మొందును గాన ♦ నరనాయకాధమా, యట్టివాడవె నీవు ♦ నైతివహహ
తావకాస్యం బింక ♦ దర్శింపఁగా రాదు, బాపురే నీవింత ♦ వాఁడవౌకొ

తే. కావరంబున నాముందె ♦ కల్లలాడి, తార నీవింకఁ బుత్రిని ♦ త్రాళితోఁడ
గూడి శుభములు కనులారఁ ♦ జూచుమేను, నిప్పుడే పోదునిటనిల్వ ♦ జాల నాకు

ఆ. దాచఁబెట్టినట్టి ♦ ద్రవ్యంబు లేదన్నఁ, గోపగించు నటులఁ ♦ గుశికసుతుఁడు
పార్థివేంద్రు నిట్లు ♦ బహునింద యొనరించె, నకట సులభకోపు ♦ లౌర మునులు 75

వ. ఇట్లాతపసిరేడు కనలి పార్శ్వవిన్యస్తంబులైనదండకమండలంబులు గైకొని వ్యాఘ్రాజినం బంసభాగంబునఁ దాల్చి పాదుకలు దొడిగి యేగుటకుద్యమించుసమయంబున నరుంధతీజాని ససంభ్రముండై యవ్యాయోగంబుగా నేఁగుచున్నవాఁ డితండతికోపివిఫలుండై యేగుట నిజం బేని తప్పక శపించు నీతనిశాపం బమోఘంబుగాన మనమిప్పు డూరకుండినవరేనికిఁ బ్రియోదంబున యుంచి కుశికసుతునిఁ జూచి యయ్యా! కొంచెము శాంతింపుమని దశరథునితో నిట్లనియె 76

చ. ఇనకులమందుఁ బుట్టిన మ ♦ హీపతు లెల్లరు నీజగంబులో
ననుపమసత్యశీలురని ♦ యిట్లు కొనెంగద కీర్తి యట్టియా
ఘనకులమందుఁ బుట్టియును ♦ కల్లలనాడఁగ నీకు బాడియే
మనుజవరేణ్య కూడదుసు ♦ మా! యిటు లెన్నఁడు నాడితప్పుటల్. 77

తే. ఆడితప్పుట మీవంశ ♦ మందె లేదు, నీవు తప్పిన యశమెల్ల ♦ నీటఁ గలయు
యశము పోయినఁ బోనిమ్ము ♦ కుశికసుతుఁడు, శాప మిచ్చిన సర్వంబు ♦ సమసిపోవు

తే. మనుజరూపంబుగలుగు ధ ♦ ర్మంబె యితఁడు, జగము వేరుగఁ గల్పింపఁ ♦ జాలువాఁడు
ఘనతపోరాశి సత్కీర్తి ♦ కలితుఁ డితఁడు, కౌశికుని శక్తి మనమెఱుం ♦ గనిది కాదు

వ. అదియునుం గాక మున్నితండు రాజర్షియై యున్నప్పుడు భృశాశ్వతనయులు నూర్వురు దివ్యాస్త్రస్వరూపంబుతో నీతనినిఁ జెందిరి వానిప్రయోగోపసంహారంబులఁ జక్కఁగా నెఱుంగు నితరాస్త్రంబులఁ గూడఁ గల్పింపఁజాలుఁ గావున. 80

సీ. అట్టికౌశికుచెట్ట ♦ బట్టిన నీపట్టి, నెట్టిజెట్టిలైన ♦ పుట్టఁ గలరె
సింగంబుచేతిలోఁ ♦ జిక్కిన రత్నముం, గోమాయుగణము గై ♦ కొనునె గాన

నర్భకుండైనఁ దా ♦ నకృత్తాస్మి యనఁ శ్రీ, రాము సర్వగుణ మెూ ♦ రాఘవేంద్ర
మర్పించి విసత్యవా ♦ క్యార్తి యున్నవాఁ డవు, నిల మల్లగత్వమున రాముడు నేను
గాధిజాతుని సంతోష ♦ కలిగు నీవు, రామచంద్రుని దేవమ్మ ♦ రాన నీవు
డెందమందిక సందియం ♦ బందవలదు, గమ్యగుణసాంద్ర దశరథ ♦ రాజచంద్ర
వ. అని మఱియు నిట్లనియె. 82
చ. కుశికసుతుండు నీగృహము ♦ నుం జనుదెంచిన యాచకుం డహో
దశరథ దాతవీవు మఖ ♦ తంత్ర మునిష్కృతగణీయ మా
నిశిచరకోటిఁ ద్రుంచుటకు ♦ నీసుతు రాముని బంపు టద్దిరా
యశము లభించుఁగా దె యిటు ♦ లర్పణ సేయఁగ సందియంబొకో. 83
తే. అడియుగాశోకకృపతమార్ధ ♦ మాలకింపు, మసురులహరింపఁ దాఁజాలు ♦ నైన గాని
సకలశుభములు శ్రీరామచంద్రునకిడ, నర్థినై వచ్చి నేను గా ♦ ధ్యాత్మజుండను.
వ. అని తనకులగురుం డుపదేశింప దశస్యందనుండు చింతవిడనాడి కౌశికునకు రాముని
యనెంచి మిత్రుఁడైన సౌమిత్రితోఁ గూడ శ్రీరామచంద్రునిఁ బిలిపింప నారామలక్ష్మ
ణులిద్దఱు నలంకృతులై మాతృజనాశీర్వాదంబులఁ బొంది సభకేతెంచి రేఁడునుంబునుద్రిలఁ
గాగలించుకొని లాలించి వారితోఁ గౌశికునకుఁ జేతులెత్తి నమస్కరించి సానుజుం
డౌ రామచంద్రుని నగ్గాధేయున కర్పించె నంత. 85
తే. దేవదుందుభినాదంబు ♦ దివిని నిండె; సురలు గుణిపించి రవనిపై ♦ విపులవాన
చల్లనై వీచెఁ దెమ్మెర ♦ సిల్లవాడు, కౌసలేయుని మునికిచ్చు ♦ కాలమునను 86
వ. ఇట్లొసంగిన సంతసించి కోపంబుడిపికొని కౌశికుండు దశరథునుం జూచి రాజేంద్రా?
శుభపరంపరఁ జూచెదవు గాకయని యాశీర్వచించి తేచి రామలక్ష్మణుల వెంటఁగొని
సభాగృహంబు వెడలి సకలసభాస్తారులచేఁ గొంతదవ్వు సాగనంపఁబడి వారలకు మ
రలిచన ననుజ్ఞనిడి పోవుచున్నంత. 87
సీ. కంబుకంఠములను ♦ క్తాహారములు దాల్చి, డంబైన మణికిరీ ♦ టంబుఁ దాల్చి
పరజనాభేద్యమై ♦ బరగు కంకట మూని, దోర్మూలముల దుగ ♦ తొనలు దాల్చి
కాసెకోక బిగించి ♦ గండపెండారంబు, డాకాలఁ గీలించి ♦ రాకుమారు
లంగంబు దాల్చిన ♦ నంగుళ్ళ చంద్రదప, తంగుళ్ళ వీరల ♦ నంగఁ దనరి
పరిచర్యుం జేమియును లేని ♦ బాలురైన, సందియంబేది మోదంబె ♦ బొంది గాధి
పుత్రుతోఁ గూడి రామసౌ ♦ మిత్రు లహహ, యరుగుచుండిరి పెండ్లికై ♦ యరుగురీతి.

తే. మున్ను పరిచయ మేమియుఁ ♦ బొందకున్న శుద్ధులైరేని సాంగత్య ♦ సిద్ధి గలుగు
బాలు నీరము నేకమై ♦ బరగుఁగాదె, కాన సౌమ్యత్వ మన్యోన్య ♦ కారణంబు. 89

చ. ఘనసమతేజులౌ దశర ♦ థేశతనూజులతోడఁ గూడి య
శ్వనులను గూడి యేగు సర ♦ సీరుహజాతునిచాడ్పునం గజా
ననగుహయుక్తుఁడై చను పి ♦ నాకివిధంబుననిందువేడ్కతో
ఘనుఁడగు గాధిసంభవుఁడు ♦ కౌతుకమందుచు నేగెనత్తరిన్ 90

వ. ఇట్లు రామలక్ష్మణులనుగూడి గవ్యూతిత్రియమాత్రదూరంబుననున్న సరయూదక్షి
ణకూలంబుఁ జేరి రామచంద్రునితో మునిచంద్రుం డిట్లనియె. 91

తే. సుందరేందీవరశ్యామ ♦ సూర్యధామ, స్వపదగత్రాణ లోకర ♦ క్షాధురీణ
పఙ్క్తిరథపుత్ర సచ్చరిత్ర ♦ పత్రనేత్ర, రమ్యగుణసాంద్ర శ్రీరఘు ♦ రామచంద్ర. 92

క. బలయును నతిబలయును వి, ద్యలు రెండును నీకొసంగె ♦ ద న్గొనుమీ వి
ద్యల నల్ల నృపతినందన దహో, బలయును నేఁ జెందినావు ♦ భార్గవపుత్రా 93

సీ. ఇట్టి యీ రెండు వి ♦ ద్యల నీవు గైకొన్న, శ్రమము లేకుండుమా ♦ ర్గములలోన,
క్షుత్పిపాసలు లేక ♦ సుఖవృత్తిఁ గైకొందు, వఖిలరాక్షసమాయ ♦ నడఁగఁ జేతు
వరులఁ జెండాడంగ ♦ నతిశక్తి లభియించు, సకలదిగ్విజయంబు ♦ సంభవించు
ఘోరాంతాదిబాధ ని ♦ న్నొందకుండును రేయి, నిద్రించునప్పుడు ని ♦ న్నిద్రతేజ
[illegible] ♦ [illegible] ♦ లలితహృదయ
తగినవాడవు నీవు వి ♦ ద్యలను బొంద, ననుచు [illegible] ♦ మునసుఁ దపసి.

వ. ఇట్లు రాముండు విద్యలఁ జెంది ముదితహృదయుండై కౌశికానుమతిని లక్ష్మణునకు
నీవిద్యాద్వయంబు నుపదేశించి [illegible] నాజడధారియుడుగుల
ను [illegible] కౌశికునితోడఁ గుశాస్తరణంబుల
[illegible] పయన
మై [illegible] ప్రాశ్రమం
బుఁగని [illegible]. 95

సీ. రామచంద్రా మున్ను ♦ [illegible] ♦ కరుగుదెంచి
తపమ్ముఁ జేయుచునున్న ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]

గా మాశ్రమంబిది ♦ కలుషహారియుఁ గాన, నీరేయి నిట నుండి ♦ యెల్లి మనము
గంగ దాటుద మని చెప్పి ♦ కౌశికుండు, నచటి మునులచేఁ బూజ ♦ లందిరేయి
గడపి కల్యంబుననె లేచి ♦ కాల్యవిధులఁ దీర్చి గంగానదిని దాటు ♦ తీరమొంది

వ. ఒకకొలంబెక్కి ముప్వురుం జనుచుండఁ దన్నదీయుగసంగమంబుఁ గని రామచం
ద్రుం డయ్యా యిక్కడ నింతధ్వని కేమికతంబని యడుగ మునియనియె రామచం
ద్రా; కైలాసంబున ధాతృమానసభవంబైన మానసంబను సరోవరంబుగలదు దానిజ
లంబు నదీరూపంబుగాఁ బ్రవహించి యీగంగానదితోఁ గలసెఁ దత్సరోవరోదకప్ర
వాహజన్యంబైన నదిగాన నీయది సరయూనదియనంబరగె నిట్లుభయనదీతరంగ సంఘ
ట్టనభవంబై యీరవంబు గలిగె నీగంగాసరయూసంగమస్థలంబు పుణ్యప్రదంబుగాన
నమస్కరింపుఁడన నక్కుఱణి నమస్కరించి దానిదక్షిణతీరంబుఁ జేరిరంత. 97

తే. నరవరుం డటఁగల్గు వ ♦ నంబుఁ గాంచి గాధిసంభవ యీఘోర ♦ గహనమందు
నెవ్వరుండరు నరులుండ ♦ రే తలంప బహుళభీతిద మీమహా ♦ వనము మఱియు.

సీ. సకలైకదృష్టిశా ♦ బకమాంసభక్షణా, ర్ధకచరద్బహుళకా ♦ కయుతంబు
శ్వాపదలీకృతచిత్త ♦ సాకల్యవివృతాస్య, ఫీకరారావశ ♦ వాకరంబు
వక్రితస్వీయాస ♦ దకక్రిమూకాక్రాంతభూ, జనోక్రిశవిశసనము ♦ చక్రకిరియుతము
నాకాలయానీక ♦ ఘీకారణాంభోద, సాకారపుణ్యాజ ♦ నాకరంబు
కూక్రిరసైరిభసూకర ♦ భైరవంబు, శరభశార్దూలముఖమృగ ♦ సంకులంబు
సాలతాలతమాలహిం ♦ తాలవిటపి, ఘటితగాఢాంధకార మి ♦ య్యటవిదనరె.

వ. అట్టి యివ్వని యెవ్వనిదని యడుగ రామచంద్రునితోఁ గుశికసూనుం డిట్లనియె 100

తే. జనపదంబులై యీరెండు ♦ జనవరేణ్య, మలదకారూశము లటంచు ♦ వెలయుచుండు
దాటకాఖ్యను దనుజని ♦ శాటివలన, భయదమృగగణావనములౌ ♦ వనములయ్యె.

వ. తద్వృత్తాంతంబంతయు నుడివెద సావధానుండవై యాలకింపుము. 102

మ. హరి వృత్రాసురుఁ జంప హత్యతనరుం ♦ బ్రాపింపఁగా మానుల
న్సురలుం దన్నభిషిక్తుఁ జేయ నఘమి ♦ చ్చోఁ బ్రిడించి శుద్ధాంగుడౌ
తఱిఁ దద్దేహమలప్రసూతముల నే ♦ తద్దేశముల్ జూచి పే
ర్కొ రచించె న్మలదం బటంచు మఱియుం ♦ గారూశ మంచాఖ్యలన్. 103

తే. పుడమి నీదేశములు వేల్పు ♦ ప్రోలుఁ బోలి, బహుళధనధాన్యసంపదా ♦ వాప్తి దనరి
యెల్లసుఖములచేత రం ♦ జిల్లుగాక, యని వరం బిచ్చి యింద్రుం ♦ డనియె దివికి

వ. విను సుందునిభార్య యగు తాటకయను యక్షాంగన తనసూనుండైన మారీచునితోఁ గూడ తానబలయైనను సహస్రమతంగసంతానబలయై ఘటోద్భవశాపంబున రక్కసియై యీదేశంబులఁ బాడుచేసి సకలజనంబుల హింసించి వనంబులుగాఁ జేసెనన విని రామచంద్రుం డిట్లనియె. 105

ఆ. యక్షు లల్పబలు ల • టంచు వింటిని దీని, కింతశక్తి గలుగు • టేమికతము
ఘటజుఁ డేల తాను • గనలి దీని శపించె నానతిమ్మ నంగ • మౌని యనియె. 106

సీ. మును సుకేతుఁ డనంగ • ఘనుఁడు యక్షుం డసం, తానార్థియై తాను • దపముఁ జేయ
నజుఁ డేగుదెంచి స • హస్రేభబలయైన, కూఁతు నొందెద వోను • కేశ యనియె
నటులఁ బుట్టెను తాట • కాఖ్యచే నా వాతి, సుందునిభార్యయై • సుతునిఁ గనియె
వాఁడె మారీచుఁ డ • వ్వానితోఁ గూడి తా, భర్త జచ్చిన వెనుక • ఘూర్త యగుచు.

తే. నట్టి ప్రోలుల రెంటిని • యడవిఁ జేసి సహనుఁడై పోవు ఘటజుఁ జం • పంగ నెంచి
యట్టహాసంబుఁ జేయఁగాఁ • [illegible] నిట్లు గసరి - సిరిగిమ్ము కుంభజుం డుగ్రు • రాలయనుచు,

వ. మారీచునిం గూడ [illegible] గా శపించి చనియె నట్లగస్త్యశాపప్రాప్తరాక్షసాకారయై సర్వప్రాంతప్రాణజగత్ప్రాణహరణప్రవణాహ్యాంగనయై యిటకధ్యర్ధయోజనదూరంబున నుండునుగాన మనమచ్చటికేగవలయు నట్లేగి నీవద్దురాత్మురాలిని సంహరించి యీదేశములు నిష్కంటకంబులుగాఁ జేయు మందు దానినిఁ జంపఁజనునే యని సందియంబందెద వేనిఁ [illegible] విశ్వామిత్రుం డిట్లనియె

ఉ. భూపకుమార లోకమునఁ • [illegible]
యేఁపుగఁ జేసి జీవులను • హింస [illegible] లోకసం
తాపము [illegible] • [illegible] క్రూరతం
[illegible] • [illegible] రాఘవా. 109

చ. [illegible] • [illegible]
ఘనత [illegible] • [illegible]
మున [illegible] • [illegible]
వనితలఁ [illegible] • [illegible]. 110

ఉ. [illegible] • [illegible]
[illegible] • [illegible]

యుంతియటంచు వీడిన న ♦ డెందరి నో కడతేర్చుఁగాన నా
వంతయు సత్కృపంగానక ♦ యట్టిపడంతినిఁ జంపఁ బుణ్యమే. 111

మ. భృగుమౌనీంద్రునిభార్య రక్కసులు ద ♦ న్నేడంగ నవ్వారినిం
దగుకీర్తిన్భువనత్రయాధిపులుగాఁ ♦ దాఁ జేయ నవ్వారికిం
బగవారై సురలం గ్రమంబునను జం ♦ పంబూన నాకామినిన్
భగవంతుండు సుదర్శనంబునను జం ♦ పం లేదొకో రాఘవా. 112

తే. గీ. జనని నేజంపెనున్నల ♦ జామదగ్ని, మంథరను జంపెనునశత ♦ మఖుఁడుగాన
దప్పులేకున్నఁ జంపంగ ♦ దగదుగాని దుష్టురాలినిఁ జంపిన ♦ దోష మేమి. 113

చ. అనవుడు రాముఁ డిట్లను మ ♦ హామునివర్య యఘంబు లేదటం
చును దమరానతిచ్చినది ♦ సూరిజనప్రియమౌను గాక మా
జనకునియాజ్ఞ గుర్వులును ♦ సాధులునౌ తమయాజ్ఞ సేయక
న్నను మరిపుణ్యకార్యము గ ♦ నంగలదే భువిలోనఁ గౌశికా. 114

వ. అని సమాధానంబుఁ జెంది సానుజుండై కౌశికుతోడఁ దాటకావనంబుదరి కేగి వా
మకరంబునఁ గోదండంబుఁ దాల్చి దక్షిణకరంబుచే నల్లెత్రాడెక్కిడి యాశనిధనుః
పాండిత్యం బనిర్వాచ్యం బీకోదండరేఖుజగంబుల నేలంజాలువాడనియుదాత్తకంఠధ్వ
నులై దిక్పాలురీతనినుతించు వాగ్విజృంభణంబో యన నన్నికడలఁ బ్రతిధ్వను లుప్పతి
లునటుల వికటరాత్ర్యాటశ్రవణపుటభేదనపటుచటులగుణధ్వానంబుఁ జేసిన విని క్రోధా
విష్టచిత్తయై తద్గుణరవాభిముఖియై వచ్చుచున్న. 115

ఉ. హాటక గర్భదత్తమద ♦ హస్తిసహస్రబలం గుమార్గశ్రం
గాటక సర్వపాంథజన ♦ కాండహృతిప్రకటోగ్రముష్క్రియా
వాటకసూత్రధారిణిని ♦ నవ్యపలాశనకానుసంచర
త్ఖేటకఁ గూటక న్విజిత ♦ ఖేటకఁ దాటకఁ గాంచె రాముఁడున్. 116

వ. అటులఁ గాంచి ప్రత్యాలీఢచరణుండై యాకర్ణాకృష్టగుణశరధిసంయోజితాంబకుండై
లక్ష్మణుంజూచి రామచంద్రుం డిట్లనియె. 117

ఉ. తమ్ముడ చూచితే? జరఠ ♦ దానవి తానిటు దీవ్రదృష్టిచే
హుమ్మనిహుంకరించుచు మ ♦ హోగ్రత వచ్చుచునుండె దీనిరూ
పిమ్మహి నల్పసారనరు ♦ లీక్షణఁ జేసినఁ జావకుందురే
యమ్మకచెల్ల తా జరఠ ♦ యైనను బ్రాణులఁ జంప నెంచెడిన్. 118

ఉ. వినుముఁ జేతులాడ విక ♦ నంగనఁ జంపఁగ గానఁ గోలచేఁ
బ్రాణియు దీనికర్ణములు ♦ ముక్కునుఁ గోసెద నంచనంగ నా
దానవి నోరు విప్పుచును ♦ దాశరథిం దిగమ్రింగ నెంచి వై
శ్వానరుఁ బోనఁ జేయు శిల ♦ భంబనఁ దార్కొనె రామచంద్రుపైన్. 119

వ. అంతటఁ గౌశికుండు హుంకారంబు చేసి తాటకోద్ధత్యంబుఁ గొంతయడచి భూసురులు మంత్రసాధనులుగాని యంత్రసాధనులుగారు గావున రక్షోఘ్నంబులైన మంత్రంబుల నుడివి రామజయంబుఁ గోరుచున్నంతఁ దాటకయు రామలక్ష్మణులపై రజఃపటలంబుఁ గురిపించి శిలావర్షంబు డించిన; రాముఁ డాశుగంబుల రాళ్ళజడి మాయించి రెండు నారాచమ్ముల దానిబాహువులు ఖండించిన మరల కాదుష్టురాలు గర్జించి యెదుటకు రాఁ గని సౌమిత్రియు దివ్యశరంబులఁ దత్కర్ణనాసికాచ్ఛేదనంబుఁ జేసిన. 120

తే. పెక్కుమాయల లీనరూపు ♦ యుక్కుమీరి, యున్న తాటక నడఁగింప ♦ నుద్యమించి
దానిమాయలఁ దగినయ ♦ స్త్రములనడఁప, నుదుకరక్కసియఱుచుచు ♦ నెదుటఁబడియె.

వ. అంతఁ గాధిజుండు రాఘవా? నీదయాగుణం బీనాతియెడల విడువుము దుర్జనులయెడల బుజాభావంబు గూడదే కాన దీనిం దయమాలి వేగం బెసఁ జహరింపుమనవిని రాముండును గనలి యొకదివ్యసాయకంబు [illegible] గ్రుచ్చి [illegible]నునటులఁ బ్రయోగించి. 122

ఉ. కూటకరాళదంతముఖ ♦ కోటర [illegible] క
ర్కోటక ఘోటకాదిమ్యాగ ♦ [illegible]లన్
ఘోటకతుల్యవేగఁ [illegible] ♦ [illegible]కోటపేటికం
దాటక నంతఁ [illegible] ♦ దాటకఁ జంపెను రాముఁ [illegible]. 123

తే. రక్కసిని జంపియున్న [illegible] ♦ రామచంద్రుఁ, [illegible] ♦ కౌశికుండు
రామ దీనినిఁ [illegible] ♦ [illegible], భగము [illegible] ♦ [illegible]జేసె.

సీ. అంత్య నిద్రాద్రిదులా ♦ [illegible], [illegible] రాము ♦ నభినుతించి
మునిఁజూచి వారలి ♦ [illegible] ♦ వ్యాస్త్రతతిని
రామచంద్రున కిమ్మ ♦ [illegible], [illegible]ములతోడ ♦ సదయహృదయ

అస్త్రంబులను బొంద • నతిసమర్థుఁ డితండు, దాశరథి ప్రియ సుమిత్రా • సూనివర్య
అనుజుడు వచియించియుండాప్రియు • లరుగగనవట, రాత్రిగడపిరయు మఱునాఁడు • రామునకును
దండచక్రాదికములౌశ • తాస్త్రములుపదేశమొనరించెఁ గ్రమముగాఁ • గౌశికుండు.

తే. గీ. అటుల నుపదేశమొంది తా • ననుజునకును, జెప్పి రాముఁడు మునికిటే • జేలనిడుచు
గొంతదవ్వేగియెదుటను • గాంతమైన, యాశ్రమముఁ జూచి శ్రీరాము • డనియె మునికి

చ. మునివర యీతపోవనము • మోద మొసంగుచునుండె దీనిలో
ఘను లెవరుండురో యదియుఁ గాక భవత్ప్రియవిఘ్నకారులౌ
చెనటులు జేరుతా వెచట • జెప్పు మునీశ్వరచంద్ర యీతపో
వనమున కేమినామమొ భ • వద్వన మెచ్చటనో వచింపుమా. 127

సీ. అనినఁ గౌశికుఁ డిట్లు • లను రామ మునువిష్ణుఁ, డింపుగాఁ దపమున • కిట వసింప
నాకాలమున బలి • పాకారిని జయించి, లోకాళిఁ దానె యే • లుకొనుచుండ
వేల్పు లాయఁగద • విష్ణునితోఁ జెప్ప, నతఁడు వారల కభ • యం బొసంగె
నత్తరిఁ గాశ్యపుం • డదితిఁగూడి రమేశుఁ, జిత్తంబుననునిల్పి • చేసెఁ దపము
తపమునకు మెచ్చి హరియుఁ బ్ర • త్యక్షమయ్యు, నిష్టవరములఁ గోరు మేనిత్తుననిన
నట్టి హరిఁజూచి కాశ్యపుం • డలరి భక్తి, నబ్జముఁడగు పుట్టుల నెరమా • నాథుతోడ.

మ. బలిదైత్యేంద్రుఁడు నాకుమారుఁడగు దే • వాధీశు నిర్జించితా
బలియై ముజ్జగమాక్రమించె సురలం • బాధించె నాయింద్రునిం
దొలిరీతి న్జగదీశుఁ జేయ బలిఁ బోఁ • దోలంగ నూహించి నే
నలర న్నాకు సుతుండవై పొడమమా • యచ్యుతా బ్జపత్రేక్షణా. 129

తే. గీ. అదియుఁగా కిట నేఁ దప • మాచరించి సిద్ధిఁ జెందితిఁ గాన నో • యిద్ధచరిత
మహితమై యిది సిద్ధాశ్ర • మం బనంగ, దేజరిల్లఁగఁ జేయుము • దేవదేవ. 130

చ. అనవిని యట్లకాకయని • యచ్యుతుఁ డింద్రునిఁ బ్రోవనెంచి వా
మనుఁడయి వారికచ్చుటఁ గు • మారుఁడుగా జనియించి తద్విరో
చనసుతునిం బదత్రయర • సాస్థలిఁ గోరియు దాన ముజ్జగం
బునుగొని వజ్రికిచ్చి యహి • భూమికిఁ ద్రోచె బలీంద్రు నత్తరిన్. 131

వ. ఆ వామనుండు జన్మించుటచే వామనాశ్రమంబనియును కశ్యపుండు తపస్సిద్ధిఁ జెంది యుత్తావునఁ దపంబులు సిద్ధించుటకు వరంబు జెందెనుగాన సిద్ధాశ్రమంబనంబరగు న

ట్టినిమనుటనే నిక్కపు జన్మంబుఁ జేయనెంచితి నాగకన్యకలంతరాయకారకులై యి టునెగుదెంచిరు వారలనిచటనే నీవు వధింపవలెనని చెప్పి రామలక్ష్మణులతోఁ గా శినుండు స్వాశ్రమాంతికంబునకుం జనఁ దదాగమనంబువిని తచ్ఛిష్యులైన మును లె దురేగుదెంచి కౌశికపూర్వకంబుగా నారాజన్యకుమారులం బూజించి వారిఁదోడ్కొ ని లోనికిం బోవునెడ రాముండు తత్తపోవనవిశేషంబులుజూచి యబ్బురంబందు చు సౌమిత్రితో నిట్లనియె. 132

మ. అనుజా చూచితె యీతపోవనములో ♦ నాశ్చర్య మాసింగ మా
ఘనహస్తీంద్రమునితోడఁ జెల్మిఁ గొనె వ్యా ♦ ఘ్రంబాపులం గోకెడిన్
జనువౌనట్లుల మూషకంబులను మా ♦ ర్జారాళి ముద్దాడెడిఁ
దనకంఠంబున నీలకంఠ [illegible] ♦ నాగ్స్వన్ బ్రసగాకారతన్. 13

మ. సకలర్షి [illegible] ♦ [illegible]
న్నికట [illegible] ♦ [illegible]
జకరా [illegible] ♦ [illegible]
బ్రకటంబైనవి సైకతంబులు నదీ ♦ ప్రాంతంబునం జూచితే. 13

శా. వానప్రస్థులు దానమాడి చనుచో ♦ వస్త్రప్రసిద్ధ్వారిధా
రానైకత్వము [illegible] ♦ [illegible] శ్రేణికా
నానాత్వంబును [illegible] ♦ [illegible]
ధానంబై యతివీర్య [illegible] ♦ [illegible]. 135

సీ. ఫలకాంక్ష మధురాజుఁ ♦ [illegible], [illegible] ♦ పత్రిక లన
నీరుజాళికి సాటి ♦ [illegible] ♦ బిరుదు లనఁగ
మునిం [illegible] ♦ [illegible], నాగరు లట్లు జెం ♦ డాలనంగ
పరమునీ [illegible] ♦ [illegible], [illegible] ♦ వ్యజనము లన

తే. దనరి [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible] లగుచు
డంబుమీరఁగ [illegible] ♦ [illegible], [illegible] ♦ సుందరంబు. 136

చ. తనువున భస్మ [illegible] ♦ [illegible]
కనఁబడు నీమునీశ్వరు [illegible] ♦ [illegible]
ఘనులగు [illegible] ♦ [illegible]

గనఁబడ దేమియు న్నిపుడు • గప్పిన నిప్పులరీతి లక్ష్మణా. 137

ఉ. పావనపావనాహుతులఁ • బ్రజ్వలితంబయి పూతనూనుశా
ప్రావరణంబుఁ జెంది హుత • హవ్యసుగంధహృతాఖిలాఘమై
యీవని హోమవహ్నితతి • యేగతి నుండెనో చూడు లక్ష్మణా
యీవనవహ్నులం గనుట • కెంతటి పుణ్యముఁ జేసినారమో. 138

శా. మున్యాళ్యర్చితులయ్యు నీగతిని స • మ్యగ్వేదంబునుం జెంది త
ద్వన్యాశేషవిశేషము ల్బాగనుచుం • ధాత్రీశపుత్రు ల్గ్రహో
ధన్యంబైన వనంబుఁ జూచుచుఁ గృతా • ర్థంబన్యమానాత్ములై
మున్యగేంద్రసుతోడ నేగి కని ర • ప్పుణ్యాశ్రమస్థానమున్. 139

వ. ఇట్టుల మునిమండలితోఁ గూడి లోనికిం జని యుచితస్థలంబుల సుఖాసీనులై యున్నతరి రాముండు కౌశికుం జూచి మునిచంద్రా నేడే మఖదీక్షవహింపు మన వల్లె యని విధ్యుక్తప్రకారంబుగాఁ గౌశికుండు దీక్షఁ గైకొని మౌనిశబ్దవాచ్యుండయ్యె నంత సంధ్యాకాలవిధులఁ దీర్చి యారేయి గడపి కల్యంబున లేచి దాశరథులు కృతాగ్నిహోత్రులైన కౌశికునకు నమఃపూర్వకంబుగా నిట్లనిరి. 140

క. ఎప్పుడు మఖ్యుల రక్కసు లెప్పుడు విఘ్నంబుఁ జేయు • రేయీవేళం
దప్పఁగఁ గాచెదము గాపునఁ జెప్పు డన న్వారితో వ • చించిరి మౌనుల్. 141

వ. రామచంద్రా కౌశికుండు మాటలాడుటకు వలనుపడ దేము వచింతు మాలింపు మీనాఁడు మొదలు ఆఱహోరాత్రంబులు మీరిక్రతురాజంబుఁ గాపాడవలయు నన మహాప్రసాదంబని యాభూపకుమారులు నిబద్ధకవచతూణీరులై కోదండంబులు దాల్చి జాగరూకులై కాచియుండి రంత మునులును శ్రుతివాక్యంబులలర విధ్యుక్తక్రమంబున యజ్ఞం బుపక్రమించి రంత నాఱవదివసంబు చేతెంచు నెడ. 142

ఉ. మేచకనీరదాకృతులు • మృత్యుభయంకరు లంబరస్థులు
నీచులు దుర్మదాంధరజ • నీచరసంఘముతోడఁ గూడి మా
రీచసుబాహులు లబ్ధముల • రీతిఁ గఠోరరవాభియుక్తులై
దోఁచి మునీంద్రమఖంబునకుఁ • దోరపువిఘ్న మొనర్ప నెంచినన్. 143

వ. ఇట్లు రక్తవర్షాదికంబుచే నంతరాయోద్యములై యంతకతుల్యాకారులై తమపైఁ బడను ద్యమించు నాపాపాత్ములం గనుంగొని. 144

ఉ. మానవనాయకుండు గుణ ♦ మండనుఁ డారఘురాముఁ డత్తరి
న్మానవనామకాస్త్రము స ♦ మంత్రికమాగతి వింటఁ గూర్చి స
న్మానముతోడ సాధుజన ♦ మాన్యునిఁ దమ్మునిఁ జూచి పల్కె నీ
మానవనామకాస్త్రమున ♦ మాపెద వీరలఁ జూడు లక్ష్మణా. 145

తే. అనుచు మారీచునురము ల ♦ క్ష్యంబుఁ జేసి దాని విడువంగ నది తూల ♦ తతినివాయు
వటుల వానిని గొంటుచు ♦ నరిగి నూఱు యోజనంబుల నున్నట్టి ♦ యుదధి వైచె.

ఉ. అంతట రామచంద్రుఁ డన ♦ లాస్త్రముఁ బూని సుబాహుపీనవ
క్షోంతరమందు గ్రుచ్చిన సు ♦ రారి భయంపడి బొబ్బవెట్టి తా
నంతముఁ జెంది భూమిపయి ♦ నప్పుడె కూలెను వజ్రివజ్రదు
ర్దాంతహతిం ధరంబను ధ ♦ రాధరమో యన నల్లఁ గ్రక్కుచున్. 147

వ. మఱియుం దక్కిన రేద్రిమ్మరులఁ దైవ్యాస్త్రమ్మునం గూల్చి జన్నంబున కేలోటు లేకుండఁ గాపాడినంగని జడదారు లాతనిం బొగడి రంత విశ్వామిత్రుండు సంతసించి శ్రీరామచంద్రా; నాజన్నంబుఁ గాపాడితివి సిద్ధాశ్రమాహ్వయంబు యథార్థంబుఁ జేసితివి గురుకార్యంబు నెరవేర్చితి వని యాతనిం బలు తెఱంగులఁ బొగడి పరిపూర్ణానందంబుఁ జెంది నిర్వర్తితసకలమఖక్రియాకలాపుండై రాకుమారులం గూడి సుఖంబుగా నుండె నంత. 148

—●● ◆ సూర్యాస్తమయ[illegible]వర్ణనము. ◆ ●●—

ఉ. అంతములేని తెన్నుది య ♦ హ[illegible]యిటు [illegible]
శ్రాంతిఖగుండునై నడచి ♦ చాల గఁ డస్సితిఁ [illegible]నితి వి
శ్రాంతినిఁ జెందు[illegible] ♦ [illegible] వదనించి యావిప
[illegible] ♦ పశ్చిమభూధర మెక్కెఁ [illegible]న్. 149

చ. ముదమునఁ [illegible] ♦ [illegible] మున్ను [illegible]
నదియునుఁ [illegible] ♦ [illegible]
తుది [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]దే? 150

చ. [illegible]లమునఁ ♦ [illegible]
[illegible] ♦ [illegible]

తిరినిఁ దలంచుచున్ రవి గ ♦ తించిన మేలనుచుండెనో యన
న్విరళము గాక దీర్ఘమయి ♦ వృక్షపుఁజాయలు నిండె భూమిపైన్. 151

శా. పూర్వాబ్జాక్షి సుదూరముం జనెను నా ♦ పొందల్లకే కాదె త
ద్గర్వం బేనడగింతు నంచు మదిలోఁ ♦ గార్పణ్యముం జెంది స
ప్తార్చ్యం డంతట దానిరోసి యపరా ♦ బ్జాక్షీయుతుం డయ్యెఁబో
యుర్వి న్ద స్సతి వీడ నన్యఁ గొనుటే ♦ యుక్తంబగు న్మానికిన్. 152

సీ. గమనఖేదం బేగఁ ♦ గాఁ దలంచియు నీట, మునుకలు సల్పఁగా ♦ బోయె ననఁగ
నరుణాశ్వము లివేల ♦ వరుణాశ్వములఁ గొందు, నని జలేశుని బ్రోలి ♦ కరిగె ననఁగ
మందేహకృతబాధఁ ♦ జెందలేనిక నీట, దాగియుండెద నంచు ♦ నేగె ననఁగ
బశ్చిమదిక్సతిం ♦ బరిణయంబందుట, కభ్యంగనముఁ జేయ ♦ నరిగె ననఁగ.
హయఖురోద్ధూతవిపులాప ♦ రాద్రిధాతు, రాగసంసక్తకారణా ♦ రక్తదేహ
ధారియై తేరితోఁజేర ♦ నీరుఁ గోరి, యస్తగిరి మీరి తుహినారి ♦ యబ్ధి దూరె.

సీ. ధరణీసురార్ఘ్యశ్రీ ♦ కరహతమందేహ, దానవదేహర ♦ క్తంబనంగఁ
బశ్చిమాంగన జీర్ణ ♦ వస్త్రంబువిడనాడి, ధరియించు రక్తవ ♦ స్త్రంబనంగ
బశ్చిమదిక్సతి ♦ భాస్కరుతోఁగూడి, జల్లులాడిన యావ ♦ సంత మనఁగ
భానుతేజము నేను ♦ భరియింపఁగాఁ జాల, నని పైకి వెడలు నా ♦ ర్యాగ్ని యనఁగ
వరుణదేవుని ప్రోలిదు ♦ వారమందుఁ, గట్టియుంచిన దీపపుఁ ♦ గాంతి యనఁగ
సాంధ్యరాగంబు దనరె ర వి ♦ స్తారముగను, సవితృఁ డపరాబ్ధిఁ గ్రుంకిన ♦ సమయమందు

మ. ద్విజరాజైనను లేక లోకము తమో ♦ న్వీతత్వ మొందె స్మృదు
ద్విజసంఘంబున కిట్టిలోకమున స ♦ ద్వృత్తంబు సిద్ధించునే
ప్రిజలారా ? యిఁక నండు పోదమనునా ♦ హ్వానం బన న్గూయుచుం
గుజనీడంబులఁ జేరె నెల్లెడలఁ బ ♦ క్షుల్సంజయకా నత్తరిన్. 155

మ. తపనుం జూడఁగలేక పర్వతగుహాం ♦ తర్వర్తియై యుండి యా
తపనుం డేగుటఁ గాంచి గాఢమగుచుం ♦ ద్రైలోక్య మానీలవ
స్త్రపిధానంబునుఁ జెందియుండెనొ యన ♦ న్ధర్మోపదేశంబులే
ని పశుప్రాయుల కబ్బు నజ్ఞతవలె ♦ న్నిండెం దమం బంతటన్. 156

సీ. కోకంబు లెల్లను ♦ శోకంబులనుఁ జెందె, ఘూకంపుగమి కెల్లఁ ♦ గూక లెసఁగె
లోకంబు లతితమో ♦ లోకంబులై మించె, భీకరంబుగఁ దోఁచె ♦ లోక మెల్ల

గానాదికాండజా ♦ నీకంబు నిద్రించె, మూకత్వమునుఁ జెందె ♦ లోకమెల్ల
బాకాశ మసితాబ్ద ♦ నీకాశమై యొప్పెఁ, బైకొనె నిద్ర భూ ♦ లోకజనులఁ
గాకిగమి ఘూకములచే వి ♦ తాకుఁ జెందె, రాకపోకలు జనులకు ♦ లేకయుండె
సోకుమూకల కంతట ♦ రాక గలిగె, భీకరంబైన యాపెను ♦ చీకటితరి. 157

సీ. శయ్యాంబరముపై ని ♦ శాకాంత పతిఁగూడఁ, గేలఁ జల్లిన మల్లె ♦ పూలనంగ
హరిపదంబౌట న ♦ త్యాసారితామరో, త్కరకరకిరపుహ ♦ కాంతు లనంగ
నంబరం బౌట ను ♦ ద్వ్యాప్తాంబుసంఘట్ట, నాధస్స్రివచ్ఛీక ♦ రాళి యనంగ
నంబరంబను పళ్ళె ♦ రంబులో నిటాక్రాంత, దండకైయుంచు ము ♦ త్యంబులనఁగ
దిక్సతులు రాజునడచెడి ♦ తెరువటంచు, ముత్తియపుఁ జూర్ణమునఁ బెట్టు ♦ ముగ్గులనఁగ
దివ్యతేజంబుతోఁ గూడి ♦ తేజరిల్లు, తారకావళి యంబర ♦ స్థలినిఁ దోచె. 158

చ. కమలవిరోధి గర్భమునఁ ♦ గల్గుటచే ధవళత్వ మొందెనో
యమితతమంబుఁ జూచి భయ ♦ మందియు వెల్వెలఁబాఱెనో విలా
సమున హసింపఁ దద్రిదల ♦ సద్యుతి యీగతిఁ బుట్టెనో యన
న్నమచివిరోధిదిక్సతి ఘ ♦ నంబగు పాండుతఁ దాల్చె నత్తరిన్ 159

సీ. దవ్వైన లోకవ్యా ♦ త్తముఁజూడ నిదురింపఁ, బట్టిన యంత్రిద ♦ ర్పణ మనంగఁ
బ్రాక్పశ్చిమాంగన ♦ ల్బ్రిమదంబుతో నాడఁ, బట్టిన వెలిపూల ♦ బంతియనఁగ
జేజేలు రకక్రాసుల్ ♦ శ్రీరంగ్ని మగ్నియుంప, మున్నుబుట్టిన వెన్న ♦ ముద్ద యనఁగ
నంధకారశ్యామ ♦ లాహిపుంజ మడంగ, మఖునంతుఁ దెత్తిన ♦ మణి యనంగ
దనరి జీవాళి కానంద ♦ దాయి యగుచుఁ, బ్రాక్సతీమణిసత్తపః ♦ ఫల మనంగ
నతిశుభాకారుఁడైయుద ♦ యాద్రియందుఁ, జంద్రుఁడుదయించె సతక్రశా ♦ సాంద్రుడగుచు

చ. సరసుల మధ్యనుండినను ♦ సాగరజాస్థితి గల్గియుండినం
బరుఁడగు రాజునొక్కని వి ♦ భావరిఁ జెంతను జూచుచుండియు
న్వరుఁ డపరాశఁ బోయినను ♦ వానినె కోరుచుఁ బద్మిను ల్విభా
వరిఁ దమవక్త్రము ల్ముడిచెఁ ♦ బద్మిని కీగుణ మర్హమే కదా. 161

ఉ. ఆరవిబాధ కోర్చుచును ♦ బాణిముఁ దాల్చుటచేత నిప్పుడీ
తీరున సౌఖ్యమబ్బె మన ♦ దేవునిఁ జూడఁగఁగల్గె నంచు వి
స్తారముదంబుఁ జెంది విక ♦ సత్వముతో నలరారుచుండె నా
కైరవసంఘ మత్తరినిఁ ♦ గష్టము లోర్చిన సౌఖ్యమౌ కదా. 162

చ. పుడమికి రంజనుండు హరి • పూర్ణకళానిధి సత్ప్రిచాగుఁడౌ
కొడుకు జనింపఁగా నలుఁ • గుంపతివేలముగాఁ జెలంగఁ బా
ల్కడలి కుమారుఁ జూచి మదిఁ • గౌతుకమందుచుఁ బొంగుచుండె నీ
పుడమిఁ గళాఢ్యుఁడౌ సుతుఁడు • బుట్టినఁ బొంగరె తల్లిదండ్రులున్. 163

సీ. నిటాలాంత శశిసుధా • నిలయభాండము వంపఁ,గా ధరంబను సుధా • కాండ మనఁగ
నంతంత మోర్వ్యాళి • నడఁగింప శశికర, కరవాలతళతళ • కాంతి యనఁగ
క్షీరాబ్ధి కొమరు నీ • క్షించు చెల్లజగంబుఁ,దనరూపుగాఁ జేసి • తనరె ననఁగ
వికసత్వమిషచేత • విధుఁజూచి నవ్వెడు, కైరవావళిహాస • కాంతి యనఁగ

తే. జారచోరకువృత్త్యగ్ని • నీర మనఁగ, సజ్జనప్రాప్తసద్యశ • స్సంఘ మనఁగ
దనరి శేషాహిశాయివి • ధంబుగాగ నిండురేయెండ ధరలోన • నిండియుండె 164

ఉ. అంతట భృంగరూపమిష • నాత్మసుతాళినిఁ దెచ్చి తామె ప
ద్మాంతర మందు నుంచి తన • యాళినిఁ బ్రోవుడు తమ్ములార యా
కాంతముఁ జేరఁబోదు మిఁక • నబ్జునిచెంత వసింపమంచెదం
జెంతిరి కందరాంతరముఁ • జేరెను గాఢతమంబు లత్తరిన్. 165

చ. భ్రమరము లబ్జకోశమున • రంచ మహంబునఁ గ్రొవ్విరి రేయి నా
కమలము లెల్ల నీరసముఁ • గాంచిన వానిఁజేర కంతటం
గుముదవనంబుఁజేరె నళి • కోటి కికేగుట దేమి తప్పు వి
త్తముఁగల చోటి కేగుదురు • తద్రహితస్థలిఁ జేర రెవ్వరున్. 166

ఉ. తమ్ములవైరి యంతఁ గుము • దమ్ముల కేపొనరించుచుం జకో
రమ్ముల నాత్మశీతలక • రమ్ములఁ బెంచుచుఁ జక్రవాకబృం
దమ్ముల డెంద మందరివి • ధమ్మున దుఃఖమొనర్చి సత్ప్రచా
రమ్మున నంబరమ్మున వి • రాజితుఁడై వెడలెం గ్రమమ్ముగాన్. 167

క. పల్లవులకు దొంగలకును ఫుల్లాబ్జాళికిని మాత్ర • మున్ రిపు వాయెం
జల్లనిరాజైనను శశి యెల్లరకు న్మిత్రుఁ డౌనె • యేరాజైనన్. 168

చ. అమృతనిధానుఁడైన సక • లౌషధినాయకుఁడైన సత్కళా
సముదయధారియు న్నతభి • షగ్యుతుఁడైననుఁ జంద్రుఁ డంతఁ బ
శ్చిమగ్గతుఁడయ్యె నస్తమునుఁ • జెందెను శబ్దగుణంబుమాని యీ
తమపయి నెంతవారికిని • గాలము చెల్లిన నిల్వ శక్యమే. 169

ఉ. శీతకరుండు వోవుటకుఁ ♦ జింతిల్లి భర్తృవియోగ వోర్వకే
రాతిరియ న్సతీమణి వ ♦ రానుగతిం జన బోవుగాక నా
కేతనువేల జీవనమ ♦ దేల యటంచటుఁ బోయెనో యనం
బ్రాతరనే హదోపఁ దను ♦ భావముఁ జెందెను రేయి యంతటన్. 170

ఉ. చుక్కలరాజు వోయె నిఁక ♦ సూర్యుఁడు బుట్టెడు నర్ఘ్యదాన మా
జక్కవవిందు కిచ్చుటకు ♦ స్నానముఁజేయఁగ నేటికేగుఁడీ
చక్కఁగ విప్రులార యని ♦ పాటుచు లేపుచునుండెనో యనం
"గొక్కొరొక్కో" యటం చఫుడు ♦ కుక్కుటముల్ రొదజేసి నుచ్చగాన్. 171

తే. గీ. పుత్రుఁగని మున్నుకడలియు ♦ పొంగుతరిఁ దరంగసంఘట్టనజమయ్యె ♦ నింగినంటు
కొనిన చిరివెన్నముద్దయో ♦ యనఁగవేగు, చుక్క పొడిచెనుజంభారి ♦ దిక్కునందు.

ఉ. ఆరవి బుట్టునింకమన ♦ యాటలు సాగవె యస్మదీశుఁడు
వారుణి లేదుగాన మిను ♦ దాటి చనం జనునంచు భూమిబ్బం
దారకవిత్త హార్యభిజ ♦ నప్రకటాంకురసంఘమట్ల నా
తారక లూడె నన్నియు హ ♦ తప్రభలయ్యుఁ గ్రమక్రమంబుగాన్. 173

సీ. భాస్కరోపాసక ♦ బాడబుల్బ్రతియించు, ఘనతరారుణసూక్త ♦ కాండ మనఁగ
దినరాజు ననుదినం ♦ బును మేలుకొనఁజేయు, వందిమాగధుల కై ♦ వార మనఁగ
హిమరిపువిజయార్థ ♦ మేగుదేరఁగ నెంచు, గవిసైన్యమునఁ బుట్టు ♦ రవ మనంగ
ద్విజరాజను టెకాని ♦ ద్విజవృత్తి హరుఁ డబ్జుఁ, డని నింద సేయు వా ♦ క్యంబు లనఁగ.

తే. జీవవృత్తి హరించెడు ♦ శీతరశ్మి, జనెను మనమిత్రుఁ డుదయించు ♦ జనములార
వేగ లెండని లేపెడు ♦ విధముదోప, బులుగుగుంపుల లలితంపు ♦ నులివు లలరె. 174

తరల. అమితనూనపరాగసంమిళి ♦ [illegible]గంధయుతంబులై
యమలశీతలవారిసంగతి ♦ నందివచ్చుటఁ జల్లనై
ద్రుమదళంబులనెల్ల మెల్లఁగ ♦ నూగునట్లుగఁ జేయుచుం
బ్రమద మిచ్చుచు వీవసాగెఁ బ్ర ♦ భాతమారుతిఁ దెమ్మెరల్. 175

చ. అరదముఁ దోలువారథపు ♦ [illegible]
చరుణరథంబునందు నరు ♦ [illegible]
యరుణుఁడు సూర్యరాక మని ♦ [illegible]
హరిహయదిక్కునం దరుణ ♦ [illegible]. 176

వ. తదనంతరమున.

సీ. ప్రాగ్దిశాంగన వస్త్ర ♦ వర్గంబు లిమ్ముటక్కై, రచియించు కనకక ♦ రండ మనఁగ
వరుణతేజోగ్నిలో ♦ నమరేశుఁడ స్స్వర్ణ ♦ కరుఁ డుంచు మద్ద బం ♦ గార మనఁగ
జీవలోకప్రబో ♦ ధావగాహనవారి, ఘటితసత్కాంచన ♦ ఘట మనంగ
నిద్రింపు దనరాజ్య ♦ మీక్షింపఁ జనుచో శ ♦ రంబున నిడు కిరీ ♦ టం బనంగ
తే. జగములోపలఁ జీకటి ♦ సమయఁ జేయ, నెఱుపుగలగాజుకుప్పెలో ♦ నిడియునింగి
వ్రేలఁ గట్టిన దీపంపు ♦ లీల యనఁగఁ, బూర్వగిరిఁ దోఁచెనంత నం ♦ బుజహితుండు

పంచచామరము. దురంతమై వసించు నాత్మ ♦ దుఃఖభార మత్తరిన్
ద్విరేఫకైతవంబుచేత ♦ వీడుచుం జెలంగుచుం
బరీతదివ్యగంధ మెల్ల ♦ వారికిన్ముదం బిడన్
ఖరాంశుఁ డుద్భవింపఁగా వి ♦ కాసమొందెఁ బద్మముల్. 178

చ. కమలదళంబు లర్కకర ♦ కాండము లెన్నియొ లెక్కసేయఁగా
ద్యుమణికరోద్భవక్రమము ♦ తో నవియుంజనియించుచుండియు
తక్రమమున నొక్కటొక్కటి వి ♦ కాసమిషంగొని చెన్నుమీరుటం
గమలములు న్సహస్రదళ ♦ గౌరవనామముఁ జెంద నయ్యెబో. 179

ఉ. తమ్ములకేపొనర్చు కుము ♦ దమ్ముల నిద్రిలఁ జేసిచక్రవా
కమ్ములజోళ్ల కెంతయు సు ♦ ఖమ్ము లభింపఁగఁ జేసియెల్లక
ర్మమ్ముల సాక్షియై ఖరక ♦ రమ్ములతోఁ జదలంటె లోకబృం
దమ్ములజోతలం గొనుచుఁ ♦ దమ్ములవిం దలరెం బ్రభాఢ్యుఁడై 180

వ. ఇట్లుసూర్యోదయకాలంబున మునివరులతోఁగూడి రామలక్ష్మణులుకాల్యంబులునిర్వర్తిం
చి తదాశ్రమంబుఁ జేరి ఋషిబృందంబులకును గాధేయునకును నమస్కరించి దీవనల
నందివారిచేఁగొనియాడంబడిరంత శ్రీరామచంద్రుఁడు గాధిసూనుంజూచిసవినయంబు
గానిట్లనియె.

చ. మునివర యుష్మదాజ్ఞఁ దల ♦ మోపి మఖారులఁజెండినాఁడ నీ
ఘనమఖ మర్థిఁ జూచితి న ♦ ఘంబులఁ దోలితి నింక నన్ను నే
పనుల్క నొనర్పుమం చనెదొ ♦ వానినిఁ జేతును నీకుఁ గింకరుం
డనుజుమి యానఁజేసి ముని ♦ నాయక నన్నుఁ గృతార్థుఁ జేయుమీ. 182

తే. అనిన శ్రీరామునితో ముని యనియె నిట్లు, మునిజనంబులు వినుచుండ ♦ మోదమగ్గదర
రామ; యిప్పటికేనునీ ♦ రాకచేత, యజ్ఞసంపూర్ణఫలసిద్ధి ♦ నందినాడ. 183

వ. కావున నింకొకవిశేషంబు నుడివెద నాలింపుము. 184

చ. ఇనకులసార్వభౌమ మిథి ♦ లేశుఁడునుం ఘనుఁడైనయట్టి యా
జనకుఁడు మున్ను నన్నుఁ దన ♦ జన్నముఁ జూడఁగఁ బిల్చియుండె నీ
మునులును నేనునుం గనఁగఁ ♦ బోదుము నీవును రమ్ము రాఘవా
ఘనమఖ మర్థిఁ జూడఁగ న ♦ ఘంబులు వోవును గాదె యేరికిన్ 185

చ. జనకుఁడు బిల్వ లేదనుచు ♦ సందియ మందకు పిల్వకుండిన
న్జననగుఁ జన్నముం గనఁగ ♦ సత్యము సుమ్మిది గాక యచ్చట
న్ఘనమగు చాప ముండెఁ గనఁ ♦ గాదగు శూరుడ వీవె దానిం
గనుటకు నెందరో నృపతి ♦ భామణు లేగుచునుందు రెప్పుడున్ 186

వ. రామచంద్రా; తద్ధనూరత్నంబీశ్వరునిచేఁ గొంతకాలంబు ధరింపఁబడి పిదప దేవద
త్తమై మైథిలాయత్తమై నేటిదనుకఁ బూజింపఁబడుచుండు నది దేవగంధర్వాదులకై
నఁ జాలనారోపణోద్ధరణశక్యంబు గాదన సామాన్యమనుజపతుల కసాధ్యంబన నేల
యట్టిచాపం బెక్కిడినవారి కాత్మసుత నిచ్చెదనని జనకుండు ప్రతిన వట్టియుండెఁ
దజ్జిజ్ఞాసులై జానకీసంగ్రహాభిలాషులై యఖిలనృపులేతెంచి యెత్తుటకైన నసాధ్యం
బగుట విముఖులై చని రయ్యది నాకుమాత్ర మెట్లు సాధ్యం బంటివేని సకలమానవనా
యకామరగంధర్వాద్యసాధ్యులైన రక్కసుల నుక్కడఁగించిన నీకసాధ్యం బీజగం
బున లేదుగాన నెక్కిడఁ దగినవాఁడ వనియెంచి రమ్మంటి నన నట్లయని సానుజుం
డై రాముఁడుఁ దోడరా సకలమునితల్లజులఁగూడి కౌశికుండు లేచి నేనీసిద్ధాశ్రమం
బునఁ దపస్సిద్ధుఁడ నైతి నింక నాకు హిమవంతంబున కరుగ ననుజ్ఞనిండని వనదేవత
ల నామంత్రణంబుజేసి బయలుదేరి మధ్యాహ్నమునకు శోణానదీతీరంబుఁజేరి విహిత
కృత్యంబులందీర్చి నాటిరేయి నచ్చటనిల్చి రామునిచే నడుగంబడి స్వవంశచరితంబు
మున్నుగాఁగల గాథలనుడివెనంత నారేయిఁగడపి మఱునాఁ డరుణావిర్భావకాలం
బునలేచి యెల్లరుం గృతకృత్యులై యుత్తరాభిముఖులై చని చని. 187

శా. రంగత్తుంగతరంగసంగత సుచ ♦ క్రాంగాటనాభాస్వర
స్వాఁగ న్పంకజ సంగభృంగరవస ♦ త్సంగీతయుక్త స్వను

త్తుంగక్ స్వాంబ్వభిషిక్తమానవగణో ♦ త్తుంగాఘసంఘాటవీ
భంగ న్గంగను ముంగిటం గని రఘూ ♦ పారాంగసంగన్ రహిన్. 188

వ. ఇట్లు గంగానదిం జూచి దానిలో మునుకలు గావించి కాల్యంబులు నిర్వర్తించి రంత రాముండును గౌశికుండు రామచంద్రునితోఁ గుమారోత్పత్తియు గంగావతరణంబును సాంగంబుగాఁ జెప్పి రామచంద్రా; యీభాగీరథీప్రభావం బెన్నఁదరంబు గాదుసుమా; దర్శనస్పర్శనాచమనాంబుపానంబులచే నఘంబులడంగి పుణ్యంబులు సిద్ధించుఁ గావున నమస్కరింపుమన సానుజుండై రాముండు కేలుజోడించి నమస్కరించి నుతింప నెంచి యిట్లనియె. 189

శా. తల్లీ; నిన్నొబడగన్నఁ బాపపటల ♦ ధ్వాంతం బడంగుంగదా
ముల్లోకంబులవారికిం బ్రమదముం ♦ బొందింపఁగా నెంచియే
ముల్లోకంబులలోన నిల్చితివి సం ♦ పూర్ణాకృతిం బ్రీతితో
భిల్ల స్నానతిఁ గొంచు సత్కృపను న ♦ న్నేప్రోవు భాగీరథీ. 190

మ. హరిపాదంబునఁ బుట్టి వేల్పుపురిలో ♦ వ్యాపించి సంప్రీతితో
సురలోకంబుననుండి శంకరజటా ♦ జూటంబులోఁ జేరి యీ
ధరపైఁ జొచ్చియుఁ దద్భగీరథగతా ♦ ధ్వం బాతి భాసిల్లు నీ
పరమాకారముఁ జూచువారిది కదా ♦ భాగ్యంబు భాగీరథీ. 191

మ. ధరలో నీశ్వరవాసమై పరఁగు తీ ♦ ర్థశ్రేణి లేదా; జనుల్
గరమర్థిం జనుచుండరా; మునుఁ గరా; కాశీపురి న్జేరిన
న్వరమోక్షంబని చేరు టేలకలిగె ♦ న్భావింప నీచెంత నా
పురముంటం గద తప్పరిగతులకు ♦ న్మోక్షంబు భాగీరథీ. 192

శా. సంసారాబ్ధిని మున్గుటేల యిఁక న ♦ స్మద్వారిలో మునికిడం
గంసార్యంఘ్రిజనాటు పీకిల మహా ♦ కల్యాణమూఁ బిమ్మటం
సంసారావసథంబు నొందెదరు వే ♦ గంబొప్ప రండంచు నీ
సంసార్లంగని పిల్చురీతిఁ దగె నీ ♦ శబ్దంబు భాగీరథీ 193

శా. శ్యైనద్వంద్వము భూసురాస్థిఁ గొని మాం ♦ సేచ్ఛ న్దివిం బోరుచో
నానాకస్థలినుండి తత్పతగసం ♦ త్యక్తాస్థి నీలోఁ బడన్
శ్రీనాథస్థలిఁ జేరెఁ దద్ద్విజుఁడన ♦ న్సేవించి నీనీటిలో
స్నానంబాడు జనుల్ కృతార్థులగుటా ♦ శ్చర్యంబె భాగీరథీ. 194

మ. [illegible]దుతరంగము ల్గణనసే ♦ యంగల్గు వా రున్నచో
ఘనపయ్యప్రతిభావిశేషములఁ జె ♦ ప్ప న్వారికేసాధ్యమా
ననసాహారకులేశ్వరాజులయిన ♦ న్వాఖ్యాపింపలేరన్న మా
నవులా? జాలెదువార లాజననిఁని ♦ న్వర్ణింప భాగీరథీ. 195

మ. మును నేనేమి తపంబుఁ జేసితినొ త ♦ త్పుణ్యాంబుచే నిప్పుడో
జననీ నిన్భొడగంటిఁ గన్గవను ను ♦ త్సాహంబు సంధిల్లఁగా
దనుపూతత్వముఁ జెందినాఁడ నఘవి ♦ ధ్వసంబుఁ గల్గె న్ననుం
గనుమా సత్కరుణావలోకనముచేఁ ♦ గావంగ భాగీరథీ. 196

మ. ఘననూ శ్రీహరిసచ్చరిత్రముగతిం ♦ గల్యాణి నీగాథయు
న్వినువాని న్వినుపింపుమన్న సరుని ♦ న్వర్ణింపు వానిం గృతా
ర్థునిఁ గాఁ జేయును గాన నీకు [illegible] ♦ [illegible] సాహ్యంబగుం
జననీ ? [illegible] ♦ [illegible] భాగీరథీ. 197

వ. ఇట్లు రాముండు భాగీరథిం గొనియాడినపిదపఁ గౌశికుండు వారలతోఁ గూడి గంగా
నది నుత్తరించి యుత్తరదిశాభిముఖుండై విశాలానగరప్రాంతంబుఁ జేరఁ దత్పురీశుఁ
డౌ సుమతి సుమతియై కౌశికునిరాక విని యెదురొత్తని యాత్మనామోచ్చారణపూర్వ
కంబుగా నతనికి నమస్కరించి గృహాంబునకుఁ దోడ్కొనిచని యుచితపీఠంబుల వా
రలనునిచి కుశలంబడిగి రామలక్ష్మణులం జూచుచు గాధిజున కిట్లనియె. 198

మ. వీర లెవ్వరో చెప్పు కౌశిక ♦ విశ్వమంగుఁ [illegible]
గోరి వచ్చిన సూర్యచంద్రులో ♦ [illegible]
మారయుగ్మ[illegible] ♦ [illegible]
యొాగ[illegible] ♦ [illegible]నేత్రులో. 199

మ. సకలో[illegible] ♦ [illegible]
ప్రకరా[illegible] ♦ [illegible]
సుకుమారాంగులు [illegible] ♦ [illegible]
త్రిదశులో తేజులు[illegible] ♦ [illegible]. 200

వ. అనవిని [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

జనియెద మైథిలాధ్వరపుఁ ♦ జక్కికి మీరును రండటన్న నా
జనకుని యింటఁ గల్గు హర ♦ చాపముఁ జూడఁగఁ బోవ్రునామునా. 201

వ. అనినవిని సుమతి సంతసించి రామలక్ష్మణుల నాదరించి రాజమర్యాదలందేర్చె నిట్లు వారెల్ల నాసుమతిచే సత్కరింపఁబడి యానాఁడా సుమతిగేహంబున సుఖంబుగా నుండి రంత. 202

సుగంధి. పావకాంబకా సురేశ ♦ భార్గవీకళత్రభా
పావరార్చితా నతాళి ♦ సన్నిధీ దయాంబుధీ
దేవదేవ కాలకాల ♦ దీనలోకపాలకా
శ్రీవృషధ్వజా పరేశ ♦ శ్రీభవానిశంకరా. 203

రథోద్ధత. సర్వసాధుజన ♦ సౌఖ్యదా హరా
శర్వ గర్వదను ♦ జాళిసంహరా
శర్వరీశశుభ ♦ సత్కశాధరా
పార్వతీశ్వర భ ♦ వానిశంకరా. 204

కవికంఠభూషణము. వినతావళీహృదర ♦ విందనికాయఖరాంశుభాస్కరా
ఘనకాలకూటవిష ♦ కాలవిభాయుతకంబుకంధరా
వనజాసనాద్యసుక ♦ పాలయుతామలపూతసత్కరా
కనకాచలాఢ్యశుభ ♦ కార్ముకహస్త భవానిశంకరా. 205

గద్య

ఇదిశ్రీసీతారామచంద్రకరుణాకటాక్షవీక్షణావాప్తకవితావిశేషశ్రీమద్గుండుపం
శపయోవారాశితారేశరామస్వామిబుధేంద్రసూనుసుబ్బమాంబాగర్భశు
క్తిముక్తాఫలాశ్వలాయనసూత్రాగస్త్యగోత్రోద్భవలక్ష్మణా
హ్వయవిరచితశ్రీరామచంద్రవిలాసమహాప్రబంధంబు
నందుఁదృతీయాశ్వాసము సంపూర్ణము.
శ్రీపరమేశ్వరార్పణమస్తు.



శ్రీరస్తు.

శ్రీరామచంద్రవిలాసము.

చతుర్థాశ్వాసము.

ఉ. భృంగిరిటాదివంద్యపద • పింగజటాధర సర్వమంగళా
సంగతవామభాగ పుర • సంగతదైత్యవిభంగ భక్తహృ
త్ప్రాంగణరంగదంఘ్రియుగ • భవ్యభుజంగవిభూషితాంగ వే
ళంగపురీవిహార ధవ • శాంగ మహేశ భవానిశంకరా. 1

తే. అపహరింప్రను చేసనే • యా మహాత్మ్య, రామలక్ష్మణుల రాముని • రాజుతోడ
సుమతిఁయుండెను [illegible] • [illegible], [illegible] • ప్రీతితోడ. 2

క. కల్యాణము నిట్లు చేసియుఁ, గల్యాణముల [illegible] • [illegible]ులు గా
సల్యాసుతలక్ష్మణులును, గాల్యంబులు దీర్చి చనిరి • కౌతుక మొప్పన్. 3

చ. జనకుని ప్రోలిదాపునను • జయ్యన నేగి మహోన్నతంబులౌ
[illegible] • [illegible]
[illegible] • [illegible]
జనకునిప్రోలుఁ గాంచి మది • సంతసమందిరి వారలందరున్. 4

తే. అటుల సంతోష మందుచు • నరుగుచుండఁ, బ్రోలిదాపునఁ గలయొక • పుణ్యవనముఁ
గాంచి శ్రీరామచంద్రుండు • గాధిసుతునిఁ, జూచి యిట్లనె మదిలోనఁ • జోద్యమంది.

చ. మునివర యీతపోవనము • మోద మొసంగుచునుండె దీనిలో
మనుజులు గానరారు మును • మౌనివరేణ్యులు నిల్చుతావుగాఁ
గనఁబడుఁగాని యెవ్వరును • గన్పడ రిప్పు డిదేమిహేతువో
కనుఁగొన నబ్బురం బెదకుఁ • గల్గెడి కౌశిక యేమిచిత్రమో. 6

సీ. ఎన్నంగ నెన్నియో • తెన్ను లున్నవిగాని, ఘనసాంద్ర[illegible] • [illegible]రాను
[illegible]ఫలరాజి • పడియుండుటేకాని, భుజియింప [illegible] • [illegible]
[illegible] కొనలచేఁ • గూడియుండెను గాని, [illegible] • [illegible]లేవు

పలుచోట్లఁ బచ్చికల్ ♦ ప్రబలియున్నవిగాని, మేయఁగా నొకటైన ♦ మృగములేదు
పూలు బూసియు నేలపై ♦ రాలుచుండెఁ, గనులఫలసస్యశాళము ♦ ల్గానరావు
భూర్జభూజంబు లధికలత్వ ♦ గూర్జితములై, పర్ణశుష్కేంధనంబులు ♦ ప్రబలియుండె.

ఉ. ఏమునులైన మున్నసురు ♦ లేపఁగ శాప మొసంగి పోయిరో?
తాము దపంబుఁ జేయుతరి ♦ దైవికవిఘ్నముగల్గ నేగిరో?
గోమహిషాదిదుష్టమృగ ♦ కోటిభయంబున నేగిరో? నృప
ల్పాపములఁ బట్టిరో? తమత ♦ పంబులు బండిన నేగియుండిరో? 9

తే. పూర్వ మివ్వన మెవ్వరి ♦ పుణ్యవనమొ, యిప్పు డీరీతి నుండుట ♦ కేమికతమొ
తెలియఁ జెప్పుము నాకు సం ♦ దియ మడంగ, నీవెఱుంగని కతలిల ♦ లేవుగాదె.

చ. అనవిని గాధిసూనుఁడు మ ♦ హాత్మ? రఘూత్తమ! రామచంద్ర! యీ
వన మిటు నిర్జనంబగుచు ♦ వర్తిలుచుండుటకున్న కారణం
బును వచియింతు నేనిపుడు ♦ పూర్ణముగాఁగను సావధానత
న్వినుమని యిట్లు బల్కెను న ♦ వీనసుధామధురోక్తు లొప్పఁగాన్. 10

శా. పీఠామ్నాయగణార్థసారుఁడు జగ ♦ ద్విఖ్యాతదిగ్భామినీ
జాతస్వాంగపిధానకృత్యచణవ ♦ స్త్రాకారసమ్యక్తపో
దూభ్రతాఖండయశోవితానుఁడు దయాం ♦ భోరాశి శాంతాత్ముఁడు
ద్ధూతాఘుండగు గౌతముండను ముని ♦ స్తోమేశ్వరుం డుండెడిన్. 11

ఉ. ఆతఁడు భార్యయైతగు న ♦ హల్యనుఁ గూడియు నివ్వని న్మనః
ప్రీతిగ సత్తపంబునఁ జ ♦ రించుచునుండఁగ మున్ను దేవతా
నేత స్వదేహసుందరవి ♦ నిర్జితయౌవతయై తనర్చు నా
గౌతమిఁ జూచి మారశిత ♦ కాండహతుండయి మోహ మందుచున్. 12

మ. చిరకాలంబుననుండి యాయువతిపైఁ ♦ జిత్తంబునుం జేర్చి త
త్సురనాథుండు విశేషయత్నమునఁ ద ♦ త్సౌందర్యభిప్రాప్తికిం
దరి నూహించుచునుండి వీలుపడకం ♦ త న్మాయచేనైన నీ
తరుణింగూడెదనంచు నెంచెనుజుమా ♦ తప్పెంతురే? కాముకుల్. 13

తే. మదనుఁ డెటలోననుదయించి, యదయుఁడగుచు, ముదమున నెగ్గొనుదుశ్శరములఁ, బదును జేసి
మదిని వికళింప నెంతటి ♦ విదితుఁడైన, మదనకదనేచ్ఛ సుదతినిఁ ♦ గదియునన్నె

వ. అనిన రామచంద్రుఁ డిందు మునివర్యా? శక్రుఁ డింత చిరకాలంబుననుండి తరివేచి యుండె
నంటి పతిని కన్యసతీసంగ మేచ్చ యేలకలిగెనని నేనడుగఁబోవు ప్రశ్న కుత్తరంబు
మున్నె వచించితి వదియట్లుండని మ్మతనికటు లిచ్ఛ గలిగిన సౌరైన యచ్చరలు లే
రా? రమ్మన్న రారా? యీతాపసాంగనఁ గలియవేడుటేలయనఁ గౌశికుండను రా
మచంద్రా? యీయహల్యనుఁ జిరకాలంబుననుండి కోరుకొనుచుండుటకుఁ గారణం
బు నుడివెద నాలింపుము. 15

చం. సరసిజసూతి చక్కనగు • చానలఁ దా సృజియించియుండి యీ
ధర నుపమానశూన్యయగు • తామరసాక్షి నొకర్తు యత్నత
న్నిరుపమరమ్యవస్తువుల • నేర్పునఁ గూర్చి సృజించినంగదా
వరసృజనక్రియామహిమ • వాటిలు నాకని యెంచి మున్ను దాన్. 16

చ. కనకరసం బిరంమదసు • కాంతినిఁ గూర్చి యొడల్ రచించియున్
ఘనములనిగ్గు నింద్రమణి • కాంతినిఁ గూర్చి సెరుల్ రచించి స
ద్వనజవిలాసమున్ శశి • భాతిఁ గూర్చి ముఖంబుఁ జేసి యా
మనసిజచాపమే బొమల • మాడ్కి ముఖంబున నుంచ నేర్పుతోన్. 17

చ. కలువలు శంఖయుగ్మమును • గొంచనపత్త్రయుగంబుఁ గుందకు
ట్మలములు విద్రుమద్వయము • మంజుసువర్ణఘటద్వయంబులే
చెలికనులున్ శ్రుతిద్వయము • జెక్కిలిదంతగదాళి యోష్ఠము
లక్కలితపయోధరద్వయము • గా రచియించె విధాత పండియున్. 18

సీ. ఉదయాబ్జయుగముఁ దా • నెదనెంచి యారీతిఁ, గరయుగ్మమంఘ్రులు • గ్రమంబొనర్చి
నుదయాబ్జదళముల • నుండెడు హిమకణ, ములరీతి నఖములు • పొందుపరచి
యూరిన యనఁటులే • యూరుద్వయిగఁ జేసి, యావర్తమును నాభి • యట్లమర్చి
సైకతంబులఁ గటి • స్థలయుగంబుగఁ జేసి, సర్వావయవములఁ • జక్కఁజేసి
ఎచ్చటను లోటులేకుండ • నింతిఁ జేసెఁ, గాని లోపంబు నడుమునఁ • గానుపించె
బ్రహ్మకైనను జేసెడి • పనులలోన, నించుకైనను లోటుండు • దే తలంప 19

చ. నలువ యభీష్టరీతి నిటు • నాతి నొనర్చి యహల్యయంచు నా
కలికికిఁ బేరొసంగి తన • కల్పన కెంతయు సంతసించుచుం
బలికిన దేవతానుతుల • భావమునం దలపోసి యాసతిం
బలుమరుజూచి యెవ్వనికి • భార్యగ నిచ్చెదనంచు నెంచఁగాన్. 20

ఉ. వేలుపుఱేఁడు వేల్పులును ♦ వేయువిధంబుల గాలిఁజూచి యా
బాలిక నిమ్ము మాకనుచుఁ ♦ బ్రార్థనఁజేసిన వారి కీయకే
బాల నొసంగఁ బాత్రుఁడగు ♦ నామునిగౌతముఁడే యటంచుఁ దా
నాలిఁదాంగి నాతనికె ♦ యర్పణఁజేసెను భాగ్యమంచు బొగిన్. 21

వ. ఇట్లీయకున్న నింద్రుండు మనంబున దివ్యసౌందర్యంబుగల యాయహల్యతోఁ గూడనిజన్మమేల యని యెంచుచుఁ దరవేచియుండె నట్లుండి తుదకొకనాటిరేయి ని య్యాత్రిమంబున కేతెంచి. 22

ఉ. కుక్కుటరూపమొంది యటఁ ♦ "కొక్కొరొ-కో" యని యూర్ధ్వ గౌతమున్
డక్కుట వేళవయ్యెనని ♦ యల్లనలేచియు నేటికేఁగ దాఁ
గుక్కుటరూపము న్విడచిఁ ♦ గొబ్బున గౌతమరూపుఁ దాల్చి యా
చక్కనిగౌతమిం గలియ ♦ సన్నిధిఁజేరి సురేంద్రుఁ డర్మిలిన్. 23

తే. జారచోరులు పగలు స ♦ జ్జనులమాడ్కి, బలుకునీతులువినఁ దేనె ♦ లొలుకుచుండు
నన్యకాంతాన్యవిత్తంబు ♦ లపహరింప ♦ మాయలెన్నియొ దాల్తురు ♦ రేయివారు. 24

వ. ఈగతిం దరిఁజేరి యాహల్యతో నింద్రుం డిట్లనియె. 25

మ. ప్రమదా మానసదారణక్షమునా ♦ పంచాంబకుఁ డేసినే
మదనుం డయ్యయొ యేమి తప్పఁగల న ♦ స్మన్మానసం బుద్ధతి
న్విదళింప న్నిలువంగలే కకట ని ♦ న్వేఁడంగ నేతెంచితిన్
సుదతీ? కౌఁగిటఁజేరి నన్ను మిగులం ♦ జొక్కింపవే క్రీడలన్. 26

చ. ఋతుమతియైన భార్యను సు ♦ తేచ్ఛజనించినవారు గూడఁగా
హితమగు శాస్త్ర మేనెఱుఁగ ♦ నే? యిఁక మారుఁడు బాధఁజేయుచో
ఋతుమతి గాదటంచు మది ♦ నెంచరు నేహను మారబాధచే
ఋతుమతివీవు గావనుట ♦ యెల్ల నెఱింగియుఁ గోరవచ్చితిన్. 27

ఉ. మారుఁడు నామనంబుఁ దన ♦ మార్గణముల్లోని కాల్చుచుండెఁ ద
ద్దారుణవహ్ని యేపుఁగొని ♦ తాప మొనర్చుచు దేహమంతట
న్సారసనేత్ర నీయధర ♦ సత్సుధారసధారఁ గ్రోలఁగా
నారును మారవహ్ని చెలి ♦ యా? నను గ్రోలఁగనిమ్ము వాతెరన్. 28

ఉ. దొంగమరుండు నామదిని ♦ దూరియు నాదగు ధైర్యవిత్తము
న్బొంగుచు దొంగిలించి యెటు ♦ బోక వసించెను గాన వానికి

స్సంగ మొనర్చ నాయొడలు • బాహుయుగంబున నొక్కిపట్టి యా
లింగన మొనరంబునఁ జె • లీ? యడఁగింపుము వాని నియ్యెడన్. 29

ఉ. ఇట్టితపస్వినైన నను • నింతిరో మన్మథుఁ డోడఁ జేసెఁ దా
నెట్టిబలాఢ్యుఁడో యకట • యీశుఁడు దన్ను దహింపకున్న నిం
కెట్టుల బాధఁ జేయునో భ! • లీ? యజితేంద్రియులైనవారలం
బట్టి హరించి యాత్మశర • వహ్ని నవంగులుగా నొనర్పఁడే. 30

వ. అనినఁ గుహనాయునియైన సునాసీరునింగని మున్ను దనపతియే యని భ్రాంతిఁ జెంది పిదప నింద్రుండుగ దాయని యెఱింగియుఁ దత్సంగమాభిలాషిణియై యుండుకత న నంగీకరించెనని చెప్పి కౌశికుండిట్లనియె. 31

చ. తనపతి గొప్పవాఁడయినఁ • దాపసియైన ధనాఢ్యుఁడైన వా
నిని విడనాడి వేరొకని • నీమనికైనను [illegible] గాఁగా
మనమున నెంచిరేని యును • మానము లేక [illegible] సంగతిం
గనెదరు చంచలాత్మలగు • [illegible] దం. 32

వ. అని మఱియును.

మ. విటుఁడే తానయ్యె తానుగోరుసతినే • వీక్షింపఁగా నాసతీ
విటు లన్యోన్యము జెందియుండియుటనో • [illegible] నా మో
హ్మిటి [illegible] • [illegible]
మ్మట నేనూనో వచింపఁగా వలయు నే • [illegible]. 33

వ. ఇటుల నింద్రుండు సఫలీకృతాత్మాభిలాషుఁడై [illegible] పడచి మునిశాపభీతిచేనా తనికంటెఁ బడమంద వేగ [illegible] వెడలి రెండుమూడడుగు లిడునంత గౌతముండు [illegible] స్వవేషధారియు దోషకారి యునైన పాకవైరిం జూచి తత్కృతాపచారంబాత్మజాయాకృతాపచారంబును దివ్యదృష్టి నీక్షించి కోపించి కన్నవను నిప్పులు రాల్చుచుండెనని చెప్పి మందహాసంబుగదుర గాధిజుండిట్లనియె. 34

ఉ. సంగమకాంక్షచే విటుఁడు • సాధ్విని గేహము దూరి మాయచే
తం గఱగించి లోఁబరచి • దర్పకకేళి యొనర్చి భీతిచే
నాఁగవలె నసంగ నడి • క్రోధము దత్పతి దన్నుఁ జూచి నే
ఘంగిఁ దర్చునో యతని • ప్రాణము జెప్పఁగనౌనె రాఘవా. 35

వ. ఇట్లింద్రుండును సకోపుండైన గౌతముం జూచి సాధ్వసగ్రస్తమానసుండై శీతకాలశీతలతూపోదకప్రాంతరభిషిక్తుల దేహంబువలెఁ దనయొడలు గడగడవడంక నడుములు నుడుపక బయంగువడి నిలువంబడు నాపురుహూతునింగని గౌతముం డిట్లనియె. 36

శా. ఔరా; బాలిశ దుర్మదాంధతను నా • యాకారముం దాల్చియీ
ఘోరం బిట్లొనరించియు బ్రతుక నీ • కు న్వాంఛయుం గల్గెనే
దూరం బేగఁగఁ జేసి నన్నునిటు నీ • దుష్టత్వముం జూపితే;
జారత్వంబున సాధ్వినిం జెనిచి నీ • చా; యేడకుం బోయెదో.; 37

శా. రాజీవాక్షునకై తపించుచు మహా • రణ్యంబుల న్నిల్చి యే
వ్యాజంబైనను లేక మానమలర • న్వన్యాశలౌ తాపసాం
భోజాక్షీవ్రతభంగకారి వగుసం • పూర్ణుండవౌ నీకహో
జేజేరాజను పేరదేల తులువా • ఛీ; ఛీ; నినుం గాల్పనే. 38

ఉ. కాక త్రిలోకరాజ్యపద • గర్వము లోఁగొని కన్నుఁగానకే
నాకౌక యడ్డమా; యని మ • నంబున నెంచియు నీవు దుర్మతీ
నాకపకార మెంచితివి • నాదగు శక్తినిఁ జూతుగాని భూ
లోకసురేశవాక్పవికి • లొంగని దుష్టసగోత్ర ముండునే. 39

వ. అనుచు నీవు విఫలుండవై దుర్యోనిసహస్రగతశరీరుండ వగుమని శపించె రామచంద్రా; తా మెంతవారైనను భూసురక్షేత్రమానభంగకారులైన దురాత్ములు నిష్ఫలజన్ములై బహుదుర్యోనిగతశరీరులుఁ గాకుందురే; యిట్లు శపించి తత్ప్రార్థితుండై పిదపఁ గౌతముండు నాశాపం బమోఘంబుగాన సహస్రాక్షుండ వగుదువని యనుగ్రహింప విని ప్రాణంబు దక్కెనింతేచాలునని సంతసించి బలారి చనె నాటనుండియు నింద్రుండు సహస్రాక్షుండయ్యెఁ బిమ్మట నహల్యనుం జూచి గౌతముం డిట్లనియె. 40

ఆ. వె. సతులధర్మ మెల్ల • సమయింపఁగాఁ జేసి, యాఁటవెలఁది వైతి • వా? మదించి
కావరంబుచేతఁ • గడతేరఁగా నెంచి, యిట్లు జేసినావు • హీనురాల. 41

ఆ. వె. నిన్ను ముట్టఁగలఁడె • నీచే ననాశ్రుతం, బైన దుష్టురాల • యమరవిభుఁడు
కోరవచ్చునపుడు • కోపించి వలదన్న, నంటఁగలఁడె భస్మ • మానుగాక. 42

ఆ. వె. సుందరంబుగలుగు • సుదతి యిల్లాలైన, భర్త కాపడంతి • పరమశత్రు
వనెడుమాట దుష్ట•రాల నీయెడ నిక్క, మయ్యె నిన్నుఁ జూడ• నఘమువోడుము.

శా. దేవా యమ్మునుఁడు గౌతముం డిటుల నెం ♦ తేరోషసంయుక్తుఁడై
యావామాక్షిని నిందజేసి యను వా ♦ య్వాహారవై క్రుంకుచు
న్నీవీజీవనికాయశూన్యమగుచు ♦ న్నిందర్యంబునా యివ్వనిం
గ్రావాకారము జెంది యుండుమనుచుం ♦ గాంతకుఁ శపించెంజుమా. 44

చ. తనకు లభించు భర్త విన ♦ తా సుతవాహనుఁడంచు నెంచి పూ
జనములు సేయ కాతనివ ♦ శంబున నుండక వానిరోసి చుం
తనమున జారునిం గలసి ♦ ధర్మముఁ బోకడఁ బెట్టినట్టి యా
వనితను బట్టి యగ్నిఁ బడ ♦ వైచినఁ బాపము లేదు రాఘవా. 45

వ. అట్లు శపించిన నహల్య భీతచిత్తయగుచు నమస్కరించి మహాత్మా ; యపరా
ధము ; చేసితిఁ గాన శాపార్హనైతిఁ గాని నేనింత దీర్ఘశాపాగ్ని నోర్వనే నీశాపం
బు [illegible] తప్పదేని నన్ను ననుగ్రహించి వేగముగా శాప [illegible]
[illegible] భవత్పాదకమలం [illegible]
సెలవిండు [illegible] గౌతముం డిట్లనియె. 46

మ. చిరకాలంబు గతింప నాయెడలఁ దాఁ ♦ జేజేలు ప్రార్థింప నీ
ధరణీభార మడంగఁ జేయుటకునై ♦ దామోదరుం డార్యభా
స్కరవంశంబున రాముఁడన్ గుమరుఁడై సా ♦ క్షాద్బ్రహ్మమే యీధర
న్నరుఁడై పుట్టఁగ [illegible] ♦ [illegible]. 47

ఉ. రాముఁడు ఘోరదానవవి ♦ రాముఁడు [illegible]
రాముఁడు సాధుహృత్కుముద ♦ [illegible]
శ్రీరాముఁడు [illegible] ♦ [illegible]
శ్యాముఁడు [illegible] ♦ [illegible] సరోజలోచనా. 48

తే. అట్టి శ్రీరామ[illegible] ♦ [illegible] ♦ [illegible]
బూతవై [illegible] ♦ [illegible] శ్రీరా[illegible].

వ. ఇట్లు శాపాంతంబు [illegible] నియ్యా
శ్రమంబునకు [illegible] గౌతముండును
[illegible]

డియుండె. రామచంద్రా? బహువత్సరసహస్రంబులనుండి నీరాకకెదురుజూచుచు
న్నది గావున నీపాదధూళిచే నాయహల్యనుఁ గృతార్థురాలినిఁ జేసి గౌతమునకిచ్చి
పుణ్యంబుఁ గట్టుకొనుమనవిని రామచంద్రుం డిట్లనియె. 50

సీ. రక్షించెఁ గౌశిక ♦ క్రతువు రాముఁడటందు, ఘనకీర్తి నాకీయఁ ♦ గాఁదలంచి
అతిసమర్థుఁడవు నీ ♦ వయ్యు దానవుల నా, చేతఁ జంపిన ♦ రీతిగాఁ గ
శ్రీరామచంద్రు నీ ♦ క్షించునప్పుడు బూని, వాదంచు గౌతముం ♦ డనుట యెల్ల
నాకుసత్కీర్తి యిగా ♦ లోకమందుంచుట, కైచబించెను గాక ♦ గాధిపుత్ర
బాలకుఁడనైన నేనెంత ♦ వాఁడ మీకు, దయకుఁ బాత్రుఁడనౌటచేఁ ♦ దాపసేంద్ర
వన్ను నడ్డంబుగా నుంచి ♦ నారుగాక, యింతమహిమంబు నాకుండు ♦ నే? తలంప.

వ. ఐన నో గాధిజా? నీయాజ్ఞ శిరంబున వహించి చేసినరీతి నాగౌతముండును నడిపిన ను
డువులెల్ల నాజ్ఞలని తలంచి చేయుట శ్రేయస్కరంబుగాన నట్లనే యాశ్రమప్రవే
శంబుఁ జెందెదనని యందరంగూడి తదాశ్రమంబున శిలారూపయైయున్న యహ
ల్యను సమీపించునంతఁ దద్రామచంద్రపాదకమలరజఃపటలసంసర్గనిర్ధూతాఘయై ప
రిత్యక్తశిలారూపయై యంగీకృతపూర్వదివ్యస్వరూపయై మేఘమధ్యంబున బయల్వె
డలు నిలుకడగల తొలకరిమెరుపన నాయహల్య లేచి నిలువంబడె నంత. 52

ఉ. రాముని జూడకుండినను ♦ రాముని నామమహత్వ మెంతయో
తాము గ్రహింపకుండినను ♦ ధారుణిలోపల నెల్లమానవుల్
"రామ" యటన్న వారియఘ ♦ రాశి నశించునటన్న బ్రోల నా
రాముని జూచి తత్పదప ♦ రాగముఁ దాల్ప నఘంబు నిల్చునే. 53

వ. ఇట్లు నిలువంబడిన యహల్యను రామచంద్రుండు నమస్కరించిన రామా; నీనమ
స్కారంబు లోకవిడంబనార్థమే గాక యోగిజనబృందైకవంద్యపాదారవిందుండవగు
నీవారలకు నమస్కరింపులేల యని యహల్య మున్ను తనభర్తచే శ్రీరామనామపర
బ్రహ్మమాహాత్మ్యంబు విన్నయదిగాన నారామచంద్రుని నారాయణునిఁగా నెంచి
తద్దర్శనజన్యాధికానందపులకాంకురశరీరయై గళదానందబాష్పాంబుసంసిక్తకపోలత
టయై నిటలతటఘటితాంజలిపుటయై నుతింప నెంచి యిట్లనియె. 54

సీ. జోహారు భక్తాఘ ♦ నీహారహారి నీకు, జోహారు పన్నతో ♦ త్సాహ నీకు
వందనం బరవింద ♦ సుందరేక్షణ నీకు, వందనం బార్యాభి ♦ వంద్య నీకు

జగన్నాథ ♦ యాజేయవర నీకు, జేజే సుదృగ్జితాం ♦ భోజ నీకు
ఖండంబు తాటకా ♦ ఖండనచణ నీకు, దండంబు జితదైత్య ♦ కాండ నీకు.

గీ. మునిమనోవాస సాష్టాంగ ♦ నతులు నీకు, ప్రణతిశతములు కోదండ ♦ పాణి నీకు
సగుణావాస సాకేత ♦ పురనివాస, రవిసమానమహస్సాంద్ర ♦ రామచంద్ర. 55

క. రామా రఘుకులనీరధి సోమా నీలాబ్దధామ ♦ శుభగుణసీమా
భూమిసుతానందద నామా శ్రీమాన్యమనోభిరామ ♦ శ్రీరఘురామా. 56

మ. తొలిజన్మంబున నాదునోముఫల మెం ♦ తో గాక నీపాదప
ద్మజలజాతంబుల దర్శనంబగునె యీ ♦ జన్మంబున న్నాకహో.
కలితామ్నాయశిఖావిదితను ♦ ల్గావా; భవత్పాదముల్
జలజాతా; రఘునందనా; భువనర ♦ క్షా; భక్తచింతామణీ. 57

మ. భవదీయాంఘ్రిసరోజరేణుకణమే ♦ పాపాటవీకోటికిం
దవమై యహల్యను సు ♦ స్త్యంబైన సౌఖ్యంబు రా
ఘవ; నేనెఱుంగుదుమా భవత్పదరజః ♦ కల్యాణమహాత్మ్య మీ
యవని న్నెవ్వఁడు జెప్పఁగాఁ గలఁడె రా ♦ మా; భక్తచింతామణీ. 58

మ. అసని నాకు నిను బ్రో ♦ యుష్టిస్తుప్తివటం
బు విభూషించియు నాకుభక్తుబుద్ధిని ♦ సూర్యాన్వయాంబుదు రా
ఘవుఁడై శ్రీహరి బుట్టుఁ దత్పదరజః ♦ ఖండంబుచేఁ బూతవై
దు వటంచు న్వచియించె నీమహిమ మెం ♦ తో; భక్తచింతామణీ. 59

మ. "రా" యన్న న్నుహలుపాతకవ్రజము ని ♦ ర్యాతంబగు న్వెండియు
"మా" యన్న న్దురితప్రవేశభయము ♦ న్మాయించు ప్రోద్ధారత
పాలియుంచౌనట నీదునామ మహహా ♦ వాక్రుచ్చినం జాలదే;
మాయామానుషరూపవిష్ణుఁడవు రా ♦ మా; భక్తచింతామణీ. 60

మ. వరదా; నీదగు తారకాహ్వయము నె ♦ వ్వారైన సద్భక్తితోఁ
గరమర్థిం బలుకంగ వారలు భళీ ♦ కైవల్యకాంతామణీ
సరులౌ చిత్రమె తారకామృతరస ♦ స్వాదుత్వ మేనాటికిన్
న్నరయవన్ రాదిల నీదుభక్తులకు రా ♦ మా; భక్తచింతామణీ. 61

మ. క్షమపై రామవిభుండు బుట్టె నెపుడో ♦ సంతోషమ మొప్పంగ రా
మసుఖం బేగను చెప్పుడో యతని స ♦ న్మాన్యాంఘ్రిసేవాప్తి యే
క్రమతం గల్గునో యంచెదం దలఁప నీ ♦ కంజాంఘ్రుల న్గాంచితి
న్విమలంబయ్యె మనంబు నేను సుదినం ♦ బే? భక్తచింతామణీ. 62

మ. అరులంజంపఁగ రాజు లెవ్వరును లే ♦ రా? యింక నీగాధిజుం
డరయ న్నీకొఱ కర్థియై స్వమఖర ♦ క్షాపేక్షతో నిన్నె దె
చ్చె రహిన్ మానవరూపుగాని యితఁడా ♦ శ్రీకామినీనాథుఁడో
యరవిందోదరుఁడే యటంచెఱిఁగి రా ♦ మా? భక్తచింతామణీ. 63

మ. కరుణాసాగర తారహారవిలస ♦ త్కంఠా? జగద్రక్షణా
స్వరధీశాంబుజజాతముఖ్యదివిష ♦ ద్బృందారుసన్మౌకుట
స్ఫురదారక్తమణీఘృణీకలనతా ♦ శోణాయమానాంఘ్రియు
గ్మ రఘూత్తంస సుపీవరాంసయుగ రా ♦ మా? భక్తచింతామణీ. 64

సీసము—ముక్తపదగ్రస్తము.

శ్రీరామ మునిమాన ♦ సారామసంవాస, వాసవసమవైభ ♦ వా ముకుంద
కుందసుస్మితకాంత ♦ బృందారకనిగేయ, కవిగేయనామ ♦ మేఘాభకాయ
కాయజాధికరూప ♦ కరగతవరచాప, చాపల్యరహిత కం ♦ జాతచరణ
రణవైరిజనవిభీ ♦ షణలసన్ముఖబింబ, బింబాధరోష్ఠ స ♦ త్పీవరభుజ
భుజగభూషణసన్మిత్ర ♦ పూతగోత్ర, గోత్రసమధీర శ్రీరఘు ♦ కులకుమార
మారమణలోకరక్షాక ♦ మావతార, తారకబ్రహ్మనామకో ♦ దండరామ. 65

సీ. సంసారమను పెద్ద ♦ సాగరంబున మున్గ, మోహమ న్గ్రాహంబు ♦ మొసలి గఱవ
మహ దాంధులను నీచ ♦ మత్స్యము ల్బాధింప, రోషంబనెడు పెద్ద ♦ రొయ్య బీఁక
డాపంబు లనియెడు ♦ తాఁబేళ్ళు బాధింప, వ్యసనాహులెల్ల దే ♦ హమును గఱవ
బహుదరిద్రంబను ♦ బాడబం బెదఁగాల్ప, దరిఁజేరుశక్తి యొం ♦ డయును లేక
బాధ నొందెడినన్ను నో ♦ భక్తవరద, వేగఁ దరిఁజేర్చి బ్రోవుమా ♦ వేదవేద్య
వినుతగుణశీల వార్ధిక ♦ ఘనవినీల, జితసురారాతి భక్తరా ♦ జీవతాతి. 66

తే. అనుచు నతియించి రామపా ♦ దారవింద, ములకు నతులిడి తత్పాద ♦ జలజములను
సీతఁ గడిగియుఁ గడిగిన ♦ నీరుఁ దలను, దాల్చి నారాయణుం డంచుఁ ♦ దలచి వేడ్క—.

చ. అలరుచు నాయహల్య కుసు ♦ మావళిచేతనుఁ బూజఁజేసి యం
జలి ఘటియించి జోతలిడి ♦ సాదర మొప్పఁగ రామచంద్రునిన్
ఫలములఁ గందమూలముల ♦ బాగుగఁ దృప్తి గనంగఁజేసి తా
నెలమిఁ గృతార్థురాల నని ♦ యెంచుచునుండె మనంబులోఁపలన్. 68

ఉ. అంతట రామచంద్రమునుఁ డ ♦ హల్యనుఁ బూతనుగా నొనర్చెనం
చింతయు యోగదృష్టిని ని ♦ రీక్షణఁజేసె హిమావనీధర
ప్రాంతమునుండి రాముఁగను ♦ వాంఛను గౌతమమౌని నెమ్మది
న్నంతసమంగు చత్తరిని ♦ స్వాశ్రమసీమకు వచ్చెఁ జెచ్చెరన్. 69

ఉ. వచ్చిన తాపసేంద్రుఁ గని ♦ పఙ్క్తిరథాత్మజుఁడైన రాఘవుం
డచ్చపుభక్తితో దశర ♦ థాత్మజుఁడ న్నతిజేయుచుంటి నో
సచ్చరితా యటంచతని ♦ సన్నిధిఁ జేరి నమస్కరించి తా
మచ్చికతోడ స్వాగతపు ♦ మాటలు వాడి నుతించి సమ్మటన్. 70

క. కల్యాణప్రదుఁడును గౌ, సల్యాసుతుఁడైన రాము ♦ చంద్రుఁడు వేధ
స్తుల్యుండగు గౌతమున క, హల్యాసతి నప్పగించి ♦ యానందించెన్. 71

తే. అటులనర్పించి యట్టి జా ♦ యాపతులకు, వందనంబిడి దీవనఁ ♦ జెంది వారి
యనుమతినిఁ జెందిరాముఁడ ♦ వ్వనము వెడలి, మఱినిగడియించెఁ గుదతేని ♦ ముదమునప్రసు

వ. ఇట్లు వెడలి కౌశికాదిమునిజనులేగుచునుండఁగ సానుజుండై రాముఁడమ్మునివెంటనం
టి బయలువెడలి పోవుచున్నతరిఁ గౌశికుండు రామచంద్రునితో నిట్లనియె. 73

మ. కనుగొంటే రఘురామచంద్ర జనక ♦ క్ష్మాపాలకాంక్షాశ్రమా
వనశాలన్ హుతహవ్యగంధయుతది ♦ గ్వ్యాప్తాతిధూమోత్కరన్
ఘనమానీంద్రవితానసుస్వరమహా ♦ మ్నాయాతారవాభాసుర
న్మనసాయజ్ఞముఁ జూచుభాగ్య మలరె ♦ న్మార్తాండవంశ్యాగ్రణీ. 74

వ. అనుచు సమీపంబుజేరి మునినివాసంబుల కేర్పరచిన విశాలశాలలం బసలుజేసి రామల
క్ష్మణుల వెంటఁబెట్టుకొని చని, 75

ఉ. హాటకగర్భతుల్యబహు ♦ యాజకభూసురసత్కవాట ను
చ్చాటితదోషకూటము వి ♦ శాలమునీశ్వరబృందనైకస
ద్ఘాటము బ్రహ్మరాష్ట్రతవి ♦ తానహవిర్వహసమ్యగాహవీ
కోటిముఁ దప్పదే హానృప ♦ కుంజరపావనయజ్ఞవాటమున్. 76

వ. చేరి కౌశికుండు రామలక్ష్మణులతో నొక్కెడ విశ్రమించి యున్నతరి జనకుండు కౌశి
కాగమనంబువిని ధృతబహుళతానందుండై పురస్కృతశతానందుండై యుపమితశతా
నందుండైన కుశికనందనుని కడకేతెంచి విధ్యుక్తార్ఘ్యముల నొసంగి "జనకోహమభివాద
యే" యంచు నమస్కరించి నిటలతటవిన్యస్తాంజలియై యిట్లనియె. 77

తే. సేమమే నీకు నీదగు ♦ శిష్యతతికిఁ, దపము సాగునె నిర్విఘ్న ♦ తనువహించి
యీతిబాధలు లేకుండు ♦ నే తలంపఁ, గలితదివ్యచరిత్ర యో ♦ గాధిపుత్ర. 78

క. విశ్వమున మిమ్ముఁ బోలెడి, శశ్వద్యశులైన ముని ♦ చంద్రులరాకల్
శాశ్వతమోక్షప్రదములు, విశ్వగృహస్థులకు నెల్ల ♦ విశ్వామిత్రా. 79

మ. అట్టి నిన్నొడఁగంటి నేను కృ ♦ తార్థ మయ్యె మదన్వయం
బెట్టిపుణ్యము జేసినాడ నొ ♦ యెంతధన్యుఁడనో మునీ
ట్పట్టభద్రుఁడవైన నీపద ♦ పద్మధూళిని నౌదలం
బెట్టినంతనె పోయె నాయఘ ♦ బృంద మెల్లను గాధిజా. 80

వ. నాజన్మంబును జన్మంబును సాఫల్యతం జెందె నేను దేవతలు హవిర్భాగంబులం గొన
నేనుదెంతుఁ జూచెదవుగాక వారికంటె ముందు మఖఫలాగతియనందగు నీవు వి
చ్చేసితివి నాడెందం బానందంబుఁ జెందెనని చెప్పి యత్తపసిరాయని చెంతనున్న
రామలక్ష్మణులఁ జూచి వారెవ్వరో తెలిసికొనందలంచి కుశికసూనునితో నిట్లనియె.

క. వీరెవ్వరు గాధేయా, సారసదళనేత్రు లధిక ♦ సారులు మారా
కారులు ముఖనిర్జితసర, సీరుహవైరులును నిపుద ♦ చేతులవారల్. 82

శా. మారద్వంద్వమొ యశ్వినీదివిజులో ♦ మార్తాండశుభ్రాంశులో
స్వారాడంబుజనేత్రులో యనఁ గడు ♦ న్భాసిల్లు వీరెంచఁగాఁ
బారావారపరీతభూవలయధూ ♦ ర్వాహక్షమప్రాభవు
ల్గా రాజిల్లుదు రేనృపాలసుతులో ♦ గాధ్యాత్మజా తెల్పుమా. 83

చ. తొనలును గంకటంబులునుఁ ♦ దోరపువిండ్లును సత్కిరీటముల్
ఘనతరతారహారములుఁ ♦ గాంచనభూషలు నంగదంబులు
న్దనువునఁ దాల్చు వీరలవి ♦ ధంబు మనంబున నెంచిచూడ నొ
క్కని గొకరీఁడుగాని యిలఁ ♦ గానము వీరికి సాటి యెయ్యెడన్. 84

చ. అరదము నారువంబు బలు ♦ హజ్జమెకంబునుగాని లేక యీ
ష్వరసును మారదేహులిటు ♦ బచ్చరులై పరివారహీనులై
శరముఖసాగ్రకంటకదృ ♦ షద్గణదుర్గమమార్గభాజులై
పరమమునీంద్ర వీరలిటు ♦ వచ్చుట కేమికతంబొ గాధిజా. 85

సీ. ఏదేశ మివ్వీరి ♦ పాదసంగతిచేత, నిత్యంబుఁ బూతమై ♦ నెగడుచుండె
నేపురం బివ్వీరు ♦ కాపురం బుంటచే, శ్రీపురప్రాయమై ♦ చేపుఁగాంచె
నేవంగడము వీరి ♦ యావిర్భవముచేత, ఁబరమపావనమొందె ♦ భాతిఁగాంచె
నేయతురశ్రేణి ♦ యివ్వీరిపేరుగాఁ, దనరి పావనమునై ♦ ఘనతఁగాంచె.

తే. నేకృతార్థపుదంపతు ♦ లిట్టిసుతులఁ, గనుటచే మోదజలధిని ♦ మునిగినారొ
తెలియఁ జెప్పుము వినుకేడ్కి ♦ గలిగె నాకుఁ, గలితదివ్యచరిత్ర యో ♦ గాధిపుత్ర.

వ. అనిన విని శ్రీరామచంద్రుని చరిత్ర గంగాజలంబుననిడి పక్షి [illegible] కజనంబు
లను కృతార్థులనుగాఁ [illegible] చెప్పఁదలచి [illegible] బరమార్థంబు చే
కొనుచుకలదే [illegible] గాధినందనుం డిట్లనియె. 87

క. జనకాండమనోముత్సంజనకా సదృగమర్ష ♦ జనకా సీతా
జనకా యోగీశ్వరరం జనకారణ రణజితారి ♦ జనకా జనకా. 88

మ. విను మార్తాండకులీనుఁడౌ దశరథో ♦ ర్వీనాయకుం డత్తరిం
దనయార్థంబుగ నశ్వమేధమను స ♦ ద్యాగంబుఁ బూర్ణంబుగా
ఘనవైభాండకియుక్తుఁడై సలిపెఁ దత్కల్యాణయజ్ఞంబునం
గనఁగా నీవును వచ్చినావె యెఱుఁగవే ♦ క్ష్మానాథచంద్రోత్తమా. 89

తే. అట్టి యాజికి సుతులు నీ ♦ రవనినాథ, రామలక్ష్మణులనుపేరఁ ♦ బ్రాలువార
లధిప కోసలమను దేశ ♦ మునకు నీశ, కాపురంబుపురం బయో ♦ ధ్యాపురంబు. 90

క. కోసలరాజులనుబలు, తాసుతుఁ డితండు సుమిత్ర ♦ ధరణీశ సుమి
త్రాసుతుఁ డితఁ [illegible], దేసురలును సాటిరారు ♦ దృఢదోశ్శక్తిన్ 91

తే. అట్టి వీరినిఁ బేర్మి నా ♦ [illegible] సునను, విఘ్నమొనరించు ఖలులను ♦ దీచ మణచి
మఖముఁ బాలింప దశరథు ♦ [illegible] లంద్రుఁ, గోరి తెచ్చితి నాశ్రమలోకఁ ♦ గుతుక మెసఁగ.

ఉ. వీరినిఁ గూడి వచ్చునెడ ♦ నిచ్చట యుంకరరూపఁ దాటకన్
శ్రీరఘురామచంద్రుఁడు హ ♦ రించెను దానిని నొకకోలచే

సారయ నీరఘూత్తమమ ♦ హాద్భుతశక్తిని వర్ణింపఁగా
నేర నహీనదేవగురు ♦ నీరజసంభవులైన భూవరా.

శా. ఈరాముండు మఖాశ్రమంబునకుఁ దా ♦ నేతెంచి నేదీక్షలోఁ
జేర న్గాదుచునా సుబాహుని వేసం♦ జెండాడి మారీచునిం
బారావారముఁ జేరఁగా నెగసిపో ♦ వంగొట్టె బాణంబుచే
సారంబౌ పెనుగాలి దూదినిఁబలెన్ ♦ క్ష్మానాయకాగ్రేసరా. 94

తే. అతుల నారకక్రూసులను జెం♦ డాడి నాను, క్రతువుఁ బూర్ణంబుగాఁగర♦క్షణముజేసి
నాకు సంతోష మొనరించె ♦ రాకుమారుఁ, డైన యీరాముఁడో మిథి♦లాధినాథ.

వ. పిదప నేను నీజన్నంబుఁజూడ నేతెంచునపు డీరామచంద్రునిం జూచి యయ్యా జనకునియజ్ఞంబుఁ దర్శనీయంబైన హరశరాసనంబునుఁ జూచెదవుగాక నావెంట రమ్మనిన వల్లెయని తద్ధనుర్దిదృక్షాపరుండై సానుజుండై నాతోడ బయలుదేరివచ్చెనెడ.

ఉ. ఆతరి నిద్రఁగూడిన య ♦ హల్యను జూచి సరోషచిత్తుఁడై
గౌతముఁ డాసతీమణిని ♦ గ్రావముగాఁగను దిట్టెఁగాదె యా
గౌతమునాశ్రమంబుఁ జని ♦ కంజపదద్వయసూళిచేత నా
రాతిని నాతిఁ జేసి గ్రమ ♦ రాముఁడు తత్పతి కిచ్చె నాసతిన్. 97

తే. ఇట్టి గౌతముచే నుతి ♦ యింపఁబడియు, బహువిధంబులఁ బూజల ♦ బడసి రాముఁ
డధిప నీజన్నమును నీగ్ర♦ హస్తనమునుఁ, గాంచ నాతోడఁగూడి యే ♦ తెంచె నిటకు.

వ. మున్యాశ్రమంబులకును యజ్ఞశాలలకును సభాస్థలంబులకును దేవాగారంబులకునుఁ బాదచారుఁడై పోవుట న్యాయంబని సాధుజనమర్యాదల నెఱింగి గౌరవించుతలంపుగల మహాత్ముఁ డగుటవలన రథాదికంబులను రావీలంతటను లేనికతంబునను బాదచారియై వచ్చెననవిని సంతసించి రామలక్ష్మణుల యథోచితంబుగఁ బూజించె నంత. 99

క. డెందం బలరఁగను శతా, నందుం డంతటను ... ♦ నందనుఁగని యా
చందమునఁ బలికెఁ బట్టి, స్యందననందనులు వినుచు ♦ నానందింపన్. 100

ఉ. యీతనిచేత నాజనని ♦ కెల్ల దొసంగులు బాసిపోయెనే
పూతత జెందెనే? యితనిఁ ♦ బూజయొనర్చెనె? పూర్వవైఖరిన్
గౌతముఁ గూడెనే; యతఁడు ♦ గౌరవ మిచ్చెనె; రాముఁ గాంచుచున్
ఖ్యాతిగ మంచివార్త వినఁ ♦ బొల్పడె నీయహ మెంతధన్యమో. 101

ఉ. [illegible]ఘుఁ గావనం బొక మి ♦ ష ర్రఘురాముని వెంటఁగొంచు నా
తెన్నున నున్న తాటక వ ♦ ధింపఁగఁజేసియు దుష్టమార్గసం
పన్నుల దైత్యులం బిలుకు ♦ మార్పఁగఁజేసి మదీయమాత క
ట్యున్నతిఁ గూర్పఁబంపుట య ♦ హో యిది నీదయసుమ్ము కౌశికా. 102

వ. అని యిట్లు సంతసించి శతానందుం డారామచంద్రునిం గౌరవించి కౌశికప్రభావం బు నుమవందలంచి సానుజుం డైన రామచంద్రునితో నిట్లనియె. 103

తే. మనుజరూపంబుగలుగు ధ ♦ ర్మం బెయితఁడు,సత్త్వపోరాశివిస్మయ ♦ చరితుఁడితఁడు
గానఁ గౌశికు నుతియింపఁ ♦ గాదు సుమ్మి,రాజదళనేత్ర దశరథ ♦ రాజపుత్ర. 104

ఉ. రాజయి యుండునప్పుడు వి ♦ రాజితసైన్యముతోడఁ గోనకుం
డాఁ జని వేటచే నలసి ♦ నం గని మీఁగురువౌ వసిష్ఠుఁ డ
వ్యాజతఁ [illegible]జేసి [illegible] ♦ [illegible]ముతోడ భుజింపఁజేయఁద
[illegible] ♦ [illegible] కామధేనువున్. 105

సీ. [illegible] ♦ కామధేనువు నన్న, [illegible] ♦ నీయ ననుచు
మునిరాజులకు నిట్టి ♦ మొదవేల ధరలోన, బహుపోషకుల కుండ ♦ వలెను గాక
లేమన్న నీకు న ♦ నేకగోవులఁ గాని, బంగారుగాని య ♦ శ్వములఁగాని
యిచ్చి[illegible] ♦ [illegible] ♦ గాననీయ.
తే. [illegible] ♦ [illegible] ♦ పలుకుచుండ
మాని కోపించితసతపో ♦ మహిమచేత, [illegible] ♦ మ్మొదవువలన

ఉ. వారలచేతఁ గౌశికుఁ ♦ డారలు [illegible]
వారనియాల[illegible] ♦ [illegible]
దాటు[illegible] ♦ [illegible] వారింప జేల్యమొ
సారములేక [illegible] ♦ [illegible] 107

క. ఈరాజత్వ [illegible] ♦ [illegible]
ఘోరాస్త్ర[illegible] ♦ [illegible] 108

వ. అని నిశ్చయించి [illegible] విహానంశ బాహుండైన [illegible] వాంచే జ [illegible] నిష్పుడుం కే

యింపలే దదియసాధ్యంబగుటఁ దత్ప్రవర్తనము లేదనినవినితత్సుతులచెంతకేగియడిగిన వారలునట్లేయనఁ గోపించి! నాయిష్టముండీర్పని, మీరేలా? యన్యునిం జూడుకొందున నిపురోహితపరిభావం బెఱుంగని మూఢునిచందంబున నిందించిన నవ్వాసిష్ఠులు శపింప జండాలుండైనతిశంకు నొక్కనాఁడు కౌశికుండు జూచియార్త శరణ్యుండు గావుననువసిష్ఠునియందైన పూర్వవైరంబుచేతను దయజెంది యిట్లనియె. 109

తే. అకటనిన్నిట్లు జేసెనే • యాగురుండు, చేతగానట్టి గురువులఁ • జేరికొల్వ
నాపదలురావెకానిమ్ము • భూపతీంద్ర, నీకు నేనిచ్చెదనుమాడు • నాకపదవి 110

సీ. అనియొక్క జన్నంబు • నాత్మానుసరులా ము, నీశులఁగూడి చే • యించిదివికి
నలత్రిశంకునిఁ బంప • నమరేశుఁ డీక్షించి, యిటనుండఁ దగవందు • నిలకుఁద్రోయ
ఁబడుచుండికౌశికా • "పాహిమా" మనియార్వ, నటునుండుముండుమం • చంతరాళ
మందెయాతని నిల్పి • యమరేంద్రుపై కోప, వశతనింకొక్కసు • స్వర్గమేను
జేతునింకను బ్రహ్మసృ • ష్టికిని వేఱు, సృష్టియొనరింతునంచు నా • నృపతియున్న
చోట స్వర్గంబుగల్పించి • చోద్యముగను, కుశికసుతుఁ డన్యసృష్టినిఁ • గొంతజేయ.

తే. కాంచిజేజేలతోడ వి • రించివచ్చి, మంచిమాటల నెంచిదీ • వించి తా వ
చించెనీసృష్టినింకఁజా • లించియుండు, మం చునుతియించికౌశికుఁ • గాంచిమతియు.

వ. నీవుమహాతపోమహిమగలవాడవు నీవుదలంచిన నంతయుం గల్పింపఁగలవాడవేగాని నీవే సృష్టిజేసిన మామాగోప్పదనంబులు కొఱతపడుఁగాన మాయందట్టి గౌరవంబుంచుమనవిని కౌశికుండారాయంచవజీరునితో నిట్లను నీత్రిశంకుస్వర్గంబు శాశ్వతైశ్వర్యములచే నుండునటులఁ జేసితివేని సృష్టికార్యంబు మానెదనన నట్లేయని యటులఁజేసి బ్రహ్మాదులుజని రట్లు త్రిశంకునిం గాచిన మహాత్ముండుజుమా యీకౌశికుండని మఱియును. 113

సీ. మున్నంబరీషుఁడ • న్నృపతి వరుణుని, సంతుష్టికై యొక్క • జన్నమెలమిఁ
జేయుచుండంగఁ జే • జేలఱేఁ డశ్వంబుఁ, గొంపోవ జన్నంపు • కొఱతఁ జూచి
మనుజునిఁ గొనిపోయి • మఖపూర్తి యొనరించు, కొనువేడ్కఁ దిరిగెనీ • క్షితలమెల్ల
నొకచోట భూసుర • నొక్కనిఁగని నీసు, తత్రయంబున నొక్క • తనయునిమ్ము
సవనమునవానిఁ బశువుగా • సంహరింప, విత్తమిచ్చెదఁ గోరిన • విధముగాగ
ననుచునడుగనృపతుఁడి • ట్లనియెనపుడు, వినుము శ్రీరామచంద్రయీ • వింతయొకటి

తే. పెద్దవాఁ డెంతయో నాకు ♦ ముద్దువాఁడు, వాని నేనీయఁ జాల నో ♦ వసుమతీశ
యనఁగఁ దావిని కడమవా ♦ డైనపుత్త్రు, నీయఁ జాలనటంచుఁ ద ♦ జ్జాయ పలికె.

వ. అనినఁ దలిదండ్రులయభిప్రాయంబునుఁ దనయందు వారికిం బ్రేమలేమియుం గని నెఱింగి మధ్యముండైన శునశ్శేఫుం డంబరీషునితో నిట్లనియె. 116

క. ఇష్టగు సుతులే వారికి, నష్టుఁడ నేనఁట మధ్యముఁడ నైన ♦ పుత్త్రుఁడ నౌట
నిష్టగు వాఁడను గానఁట, యుష్టరి నిల్వంగ నేల ♦ యే వత్తు నృపా. 117

వ. అనినఁ దజ్జననీజనకులకుఁ గ్రయధనంబిచ్చి రాజు శునశ్శేఫు వరదంబున నిడుకొని పోవుచుండ "నయోధ్యా" యనిదియైన నవఁజాలక పశుఘ్నులచందంబున విత్తంబుఁగొని యమ్మకుండిరిసుమా యని మఱియును. 118

చ. కొమరులలోనఁ బ్రేమమునఁ ♦ గొందరిఁ జూతురు దక్కువారిని
న్నమమునఁ జూతు [illegible] ♦ [illegible] తలిదండ్రు లీనరం
గ్రమమున [illegible] ♦ గాఁ ... గాన నా
కుమతుల పీడిన న్నెతుల ♦ కున్సుఖ మబ్బునుగాదె రాఘవా. 119

వ. ఇట్లు దశాకులోదయత్యాహాసంబున యజ్ఞమరణంబున కియ్యకొని శునశ్శేఫుం డేగుచుఁ బ్రాగ్వంశ్యుఁడై మధ్యమపుత్త్రంబునఁ దపంబుఁ జేయుచున్న తనమాతులుం డగు నీకాశినునిఁ జూచి శరణంబుఁ జొచ్చి యంబరీషుండు యజ్ఞపశ్వర్థమై యాచించుట మున్నగాఁగల విశేషంబులు నుడువుచు నిట్లనియె. 120

శా. అన్న నీవ్వడ నటుండుఁ దండ్రియనఁ జొ ♦ న్నాతండు నకేఁ ప్రియుండం
బు నన్నాతల్లి పసింప గోపమున రా ♦ జుం జూచి పశ్వర్థమై
నన్నుం గోలి హరించ మ్మటంచితని దం ♦ డంగూడి యే తెంచితి
న్నన్నా పన్నునిఁ బ్రేమతోడఁ గని ప్రా ♦ ణంబిచ్చి పాలింపుమా. 121

వ. అట నుండుటకన్నఁ జావుట లెస్సయని క్రోధవశంబున వచ్చితినిఁ గాని బలవన్మరణంబు కష్టంబని తోఁచె మనంబాకులంబయ్యె నింక నాకెవ్వరును లేరు తల్లియైనఁ దండ్రియైనఁ బ్రాణదాతవైన నీవేసుమా? తలిదండ్రులున్నను నస్పృశ్యప్రాయులైరి పితృజన నిరసితునికి మాతులపదాశ్రయంబు శ్రేయంబుగాదే నీపదనంబులు శరణంబులని నమ్మితిని నాయార్తింబోఁదోలుమని వేఁడెనని చెప్పి శతానందుం డిట్లనియె. 122

తే. ఎంతవేదాంతికైనను ♦ వృశ్చికంబు, గుట్టియుండిన దుఃఖంబు ♦ బుట్టకున్నె
యెంతసాహసవంతుల ♦ కేని బలిమి, చావులన్నను దుఃఖము ♦ గ్రావె రామ. 123

వ. ఇట్లు వేడిన శునశ్శేపునకు మంత్రంబుపదేశించి జపించుచున్న మరణంబు దప్పుననిన నతండట్టుల ధైర్యంబంది రాజుతో నేగి యూపబద్ధుండై తన్మంత్రజపపరాయణుండై యుండఁ దత్ప్రభావంబున నింద్రాదులు జనుదెంచి రాజా? నీజన్నంబునకుం బూర్ణఫలంబిచ్చితిమి మేము దృప్తిం జెందితిమి భూసురకుమారుని విడువుమని విడిపించి జేజేలేగి రట్లు ప్రాణసంశయగతుండైన శునశ్శేపునిం గాపాడి ప్రాణంబిచ్చిన దాతసుమా యీగాధిజుండట్టుల నార్తశరణ్యుండై నలుదిక్కులం గాఢతపంబు జేసి బహువిఘ్నంబులం దాటితుదకుఁ జతుర్ముఖవసిష్ఠులు బ్రహ్మర్షివైతివన నప్పుడు దపంబుఁ జాలించెనిట్లు తపస్సంపాదితబ్రాహ్మణత్వధురంధరుండైన యీకౌశికపుత్రుని ప్రభావం బెన్నఁదరంబుగాదుసుమా యని శతానందుండు మఱియు నిట్లనియె. 124

తే. అట్టి యీతనిసహవాస ♦ మందు నీకు, సకలశుభములు భాసింప ♦ సందియంబె
యిట్టినీతోడఁ గూడిన ♦ యితనియశము, నిరూపమానంబుగాదె ని ♦ ర్నిద్రతేజ.

చ. వనజదళాక్ష మీరలిటు ♦ వచ్చుటచే మఖకార్యమైన నా
జనకుఁడు మేమును న్నృపుల ♦ సంతసమందితి మీమఖంబుఁ బా
వనతనుఁగాంచె మీరిటకు ♦ వచ్చుటజూడ నిజంబుగా భళీ
వనరుహనాభశంకరులె ♦ వచ్చుట యియ్యదిసుమ్ము రాఘవా. 126

వ. అనినఁ బిదప జనకుండు కౌశికా నేను శేషమఖక్రియాచరణంబున కనుజ్ఞనిచ్చితివేని పోయి తద్విధానంబుల నెరవేర్చి రేపటియుదయంబున వెండియు మిమ్ముల దర్శింతునని వాగలవీడ్కొని జనకుండు జనెఁ గౌశికుండును దాశరథులతో నాటికిం దనబసలోనికిం జేరియుండె నంత. 127

ఉ. ఆమరునాఁడు లేచి విధు ♦ లన్నియుఁ దీర్చి విదేహరాజు శ్రీ
రామునితోడఁ గౌశికుని ♦ రమ్మని జీరఁగఁ బంచి తాపస
స్తోమముతో సభాస్థలినిఁ ♦ దోరపువేడ్క వసింప సద్గుణో
ద్దాముఁడునైన గాధిజుఁడు ♦ దాశరథుల్ జనుదెంచి రయ్యెడన్. 128.

ఆ. జనకుఁ డంతగాధి ♦ సంభవుఁ గని యెల్ల, వారు నాలకింపఁ ♦ బలికె నిట్లు
లేమి సేయుమంచు ♦ నిక్కడానఁ జేతువో, చేయ నుంటిఁ దానిఁ ♦ జెప్పు మార్య

క. నాఘనుఁడు కౌశికుండును జన ♦ నాయకునింగని పల్కె నిట్టులో
భూవర నీగృహంబునను ♦ బూజితమై యలరారు నమ్మహా
దేవశరాసనం బిటకుఁ ♦ దేరఁగఁబంపుము రామచంద్రుఁ డ
ప్పావనకార్ముకంబుఁ గన ♦ వచ్చెనుగావునఁ జూపు చెచ్చెరన్. 130

ఉ. రాజదశాత్ముఁడైన రఘు ♦ రాముఁడు లోకములోనఁ గల్గు నా
రాజులరీతి గాదు సుర ♦ రాజముఖాప్తులసన్మహౌకరు
భ్రాజవరాళ్యసాధ్యపటు ♦ బాహుబలంబున మించినాఁడు వి
భ్రాజితతేజుఁ డంచెదఁ ది ♦ రమ్ముగ నమ్ముము నీవు భూపతీ. 131

చ. అనవిని రాఘవుల్వినఁగ ♦ నాకుశికాత్మజుఁ జూచి వేడ్కతో
జనకనృపాలుఁ డిట్లనియె ♦ సంయమిచంద్ర త్వదాజ్ఞచేత నా
ధనువునుఁ జూపువాఁడ నిఁక ♦ దానిచరిత్రముఁ గొంతఁ జెప్పెద
న్వీను మదివిన్నపమ్మటను ♦ వేగమె దెమ్మని యాజ్ఞఁజేసెదన్. 132

ఉ. మున్నొకమారు వేల్పులు ప్ర ♦ మోదముతోఁ ద్రిపురాసురద్విష
త్పన్నగశాయులం దధిక ♦ బాహుబలాఢ్యుఁడు పార్వతీశుఁడో
వెన్నుఁడొ చూతమంచపుడు ♦ విండ్లను రెంటిని విశ్వకర్మచేఁ
గన్నుల కబ్బురంబొదవఁ ♦ గాఁ గని[illegible] 133

సీ. ఒకటి యీశున కిచ్చి ♦ యొకటి వెన్నున కిచ్చి, [illegible] ♦ ద్దరుపువినఁగ
నుడివిన వారలు ♦ గడుప్రమోదం బంది, [illegible] ♦ కములిచ్చి
వారిద్ద రవ్వింఁడ్ల ♦ చేరణంబొనరించి, గ [illegible] ♦ న్యోన్యసమత
నంతట నీశ్వరుం ♦ డల్పసారుం [illegible] చి బ్రహ్మాదుల ♦ చోఁటు కేఁగి
పోరుమానిపి వారికిఁ ♦ బొందుఁజేసి, వెన్నుఁడే మిన్నయంచును ♦ సన్నుతులిడి
చాపములు వారికిచ్చి వా ♦ చంయమీంద్ర, మింటికే బోయిరా [illegible] ♦ [illegible]

వ. ఆ యపూర్వచాపంబులు హరిహరశక్తిసంపన్నంబులౌటఁ [illegible] దామే ధరించిరందు నీశుఁడొకపరి తన్నవమానించి పిల్వక దక్షుండు [illegible]ంబుసేయ హవిస్సంగ్రహార్థం బమరులేతేర రుద్రుండు వీరభద్రుండై [illegible] బాణుఁ జేసి తచ్చాపంబున నమరులఁ జెండాడెదనన శరణమందిన సురలఁ [illegible] సంతసించి [illegible] డు తనశరాసనం బావేల్పుగమి కొసంగిచనె వారలు [illegible] [illegible]

కిచ్చినఁ బూజించుచుండురని జేజేలొకప్పుడు మఖము, నీనుండుసు నిమికా అవతరంబు వా
డైన దేవరాతున కిచ్చి రతండును. 135

తే. దాని నొకపెట్టెఁ బెట్టి ని ♦ త్యంబుఁ బూజఁ, జేసఁ బిమ్మట మానాగు ♦ చిత్త మలర
జేసి రర్చల నేను ♦ భూసురేంద్ర, పూజఁ జేయుచునుంటి న ♦ వ్యాజభక్తి. 136

చ. ఇల నొకచో మఖంబు రచి ♦ యించెడు వేడ్కను జాతరూపలాం
గలమున దున్నుచో నచటఁ ♦ గాంచనపేటిక సంభవింపఁగా
నలరుచు దానిమూత రయ ♦ మారఁగఁ దీసిన దానిలోపలన్
సలలితమూర్తితోఁ బరగు ♦ చక్రనిబాలికఁ గాంచి యేనునున్. 137

క. సంతతిలేని కతంబున నెంతో వేడుకను జెంది ♦ యీక్షించి రమా
కాంతుం డిచ్చినసుతయని సంతసమున నెత్తికొనుచు ♦ సదనంబునకున్. 138

తే. చనియు నాభార్యకఁ దిచ్చి ♦ వనజనాభుఁ, డిచ్చినయపత్యమిదియంచు ♦ నెంచిమాకు
గర్భమునఁ బుట్టుబాలిక ♦ కన్నమిగుల, ముద్దుగాఁ బెంచుచుంటిమో ♦ మునివరేణ్య.

క. ఈతీరునఁ బెంచుచు నా, సీతాసంభూతయగుట ♦ చే బాలికకున్
సీతానామముఁ బెట్టితి, మోతాపసవర్య మిగుల ♦ నుత్సాహముతోన్. 140

వ. అంతఁ గొంతకాలంబునకు మాకొకపుత్రుఁ డుదయించె నౌరసిగా నూర్మిళయను కన్యక
యుంగూడఁ గల్గె నాసుతాద్వయంబును బెంచుచుండ శుక్లపక్షశీతాంశునిగతి సీతా
సతి నెగడుచుండ నెవ్వండీసీతకనురూపవరుండని యెంచితి నేమన. 141

ఉ. సీత పయోధిజాతయనఁ ♦ జెల్లును లక్షణములనుంగొన
న్నాతనుజాతయంచిటు ఘ ♦ నంబుగఁ జెప్పుటకాదుసుమ్ము కం
జాతదళాక్షతుల్యుఁడగు ♦ క్షత్రియమానుఁడు భర్తయైనచో
నీతలిరాఁకుఁబోణి కతఁ ♦ డీడగునంచుఁ దలంచి యత్తరిన్. 142

తే. ఇట్టి వాఁడెవ్వఁడో మన ♦ కేమి తెలియు, వానిఁ గనుఁగొనఁగా మన ♦ వశమెయనుచు
మదినిఁ దలపోసి తుదకు ని ♦ మ్మాడ్కి నొక్క, యూహ జెందితి నదిపిను ♦ మోమునీశ

చ. మనహరచాప మచ్యుతస ♦ మానుఁడుగాని కదల్చి నారినిం
గొనయముఁ జేర్పలేడుకద ♦ గొప్పయుపాయము దోఁచె నట్లుజే
ర్చినఘనుఁ డీడుగాదె మన ♦ సీతకటంచుఁ దలంచి నెమ్మదిన్
ఘనముద మంది యుంకువుగఁ ♦ గల్పనఁ జేసితిఁ దచ్ఛరాసమున్. 144

ఉ. ఎవ్వఁడు మధ్యహస్తధను ♦ వెక్కుడు వట్టినృపాలసూతికే
నివ్వనితామతల్లిఁ దగ ♦ నిచ్చి వివాహముఁ జేతునంచు నే
నివ్వసుధ న్ధరాధిపతు ♦ లెల్లవినంగను జాటఁబంపఁగా
నువ్విళులూఱ రాజులు బ ♦ లోద్ధతు లెల్లరు వచ్చి రిమ్ముగన్. 145

ఉ. వచ్చి ధనుర్వరంబుఁగని ♦ బాహుబలం బుపయోగ మొందఁగా
ముచ్చటకైన నెత్తఁగల ♦ భూపతియేఁ గలవయ్యె నంతఁ దా
రచ్చెరువంది పోయిరి మ ♦ హాత్ములు గొందరు గొంద రీసునం
గుచ్చితులైనవారు ననుఁ ♦ గొట్టి ధరాజ హరింప నెంచియున్. 146

ఉ. సైన్యముతోడఁ బట్టణము ♦ సర్వమునిండి మదీయసేనతో
జన్యముసేయ నేమఁగని ♦ సాహసమంది దురంబుసేయ నా
సైన్యము నాయుధంబులు భు ♦ జాబలముం బొలివోవఁగా మదిం
దైన్యముఁ జెంది పెద్దల నె ♦ దండలపోసి భజించితిం జుమా. 147

ఉ. అంతట పెద్దలెల్లఁ బరు ♦ గంగబలంబుల నీయ వానిచేఁ
బంతముతో నృపాలకులఁ ♦ బట్టి వధించితిఁ గొందరన్ రణ
ప్రాంతమునందు నుండినను ♦ ప్రాణము లూడునటంచు భీతిచేఁ
జింతిలు చేగిగంత హాత ♦ శేషనృపాలకులెల్ల గాధిజా. 148

తే. సీత నిమ్మంచు ధనువిత్తుఁ ♦ [illegible], [illegible] నాతోడఁ ♦ బోరుసల్పి
విజితులై పోయి రెల్లరే ♦ వింతగాను, [illegible] జరిగిన ♦ వింతవినుము. 149

శా. సాంకాశ్యాధిపుఁడౌ సుధన్వుఁడు మహా ♦ సైన్యంబుతో వచ్చి ని
శ్శంక న్మా పురిఁ జుట్టువారియును ద ♦ చ్చాపంబును సీతయు
న్పంకేజాక్షినిఁ గూడ నిమ్మనుచుఁ దాఁ ♦ బల్కంగ నే నీనవం
బింకంబు ల్వదరుచుం [illegible] చాలమునకు ♦ న్వేవచ్చి నన్డీకొనెన్. 150

ఉ. మానివరేణ్య యిట్టు లస ♦ మానబలంబులఁగూడి వచ్చి యీ
శానశరాస మెత్తుటకుఁ ♦ జాలక యాలముసేయ నేనును
న్వానినిఁ జంపి యానృపతి ♦ పట్టణమందు మదీయసోదరున్
మేనిగఁ జేసి నిల్పితిని ♦ ప్రీతిఁగనంగఁ గుశధ్వజాఖ్యునిన్. 151

తే. అట్టిబలశాలులౌ భువ ♦ నాధిపతుల, కైన నెక్కుడ నెత్తఁగా ♦ నైన వశము
గాని బహుసారయుతమైన ♦ కార్ముకంబు, గాని వేరొండు గాదుసూ ♦ గాధిపుత్ర.

ఉ. భూపతు లెల్లరీగతిని ♦ భూసుతఁ బెండిలిఁగావు నేమి, తో
చాపముఁ జూపుమంచనఁగఁ ♦ జాపముఁజూపుచునున్న నెవ్వఁగా
నోపక దీనులై జనుదు ♦ రొప్పఁగ నేఁబలుసారు లీగతిం.
జాపముఁజూపి వేసరితి ♦ సంయమిచంద్ర వచింప నేటికిన్.

తే. ఐన భవదాజ్ఞ నాదలఁ ♦ బూనిసేయ, సకలశుభములుసమకూరు ♦ సంయమీంద్ర
గాన రాముని కాశుభ ♦ కార్ముకంబు, వేగఁదెప్పించి చూపింతు ♦ వేడ్కతోడ

తే. ఇటులఁ జూపించుటేగాక ♦ యెక్కువెట్ట, రామునకు సీతనిచ్చియుఁ ♦ బ్రేమమీరఁ
బెండ్లిరొనరించి యింటికిం ♦ పెదనునాను, నట్టిభాగ్యంబు గలిగిన ♦ నతిముదంబె

వ. అనుచు జనకుండు తచ్చాపంబుంచిన యష్టచక్రాయసపేటికానయనంబునకతిబలులఁ
బంచసహస్రసంఖ్యగల భటుల నంపిన వారు నతిప్రయాసంబున సభాస్థలంబునకు గొంటు
కొనివచ్చిన జనకుండు కుశికసూనునితో నిట్లనియె. 157

తే. వేల్పు లెక్కిడలేనట్టి ♦ విల్లు దీని, మనుజు లెక్కిడువారలా ♦ మునివరేణ్య
ఐనఁ దెప్పించితిని రాముఁ ♦ డఖిలజనులు,జూచియలరంగ నెక్కిడఁ ♦ జూచుఁగాక

చ. అనవిని నూని సాహసగ ♦ ఘూర్ణిల్లినఁగని రామచంద్రు; యీ
ధనువును జూపుమంచనఁగఁ ♦ దత్క్షణ మాతఁడు మూతదీసి త
ద్ఘనతరకార్ముకంబుఁ గని ♦ కాంచితిఁ గౌశిక దీని నెక్కిడ
న్మనమున వాంఛగల్గె నీఁక ♦ నాకటుజేయఁగ నాజ్ఞ నిమ్మనన్ 158

తే, అతనిభక్తికి మదిలోన ♦ నలరి గాధి, సంభవుండంత శ్రీరామ ♦ చంద్రుతోడ
నిట్టులనె రామ తచ్చాప ♦ మెక్కువెట్టు, మఖిలజనములు జూచి వ ♦ హ్వాయనంగ

వ. అనిన రామచంద్రుండును

మ. హస్తి హస్తముతో విలాసగ ♦ నజ్ఞనాళేము నట్లుగా
హస్తి హస్త♦సమానమౌ నిజ ♦ హస్త మొక్కటి సాచి త
ద్ల స్తకంబునఁ బట్టియెత్తె వి ♦ లాసగా రఘురాముడుం
బ్రిస్తుతించుచు నెల్లవారలు ♦ బాపురే యని చూడఁగాన్ 160

క. వామకరంబున నిటులా, రాముడు ధనువెత్తి యల్లె ♦ తాఁడొక కేలన్
భూమబలాఢ్యత నెక్కిడె, నామిథిలేశాదిసభ్యు ♦ లబ్బుర మందన్. 161

వ. ఇట్టుల నెక్కిడి గుణధ్వనిసేయ నాకర్షించు నెడఁ దద్రామచంద్రప్రచండబాహు దండాఖండసారాకృష్టతేజంబై తత్కుండలిమండనకోదండంబు దండిసెడి రెండు ఖండంబు లయ్యె నయ్యెడ.

చ. ధరణి చలించె గహ్వరవి ♦ తానములం బ్రతిరావ మొప్పె ది
క్కరులును మ్రొగ్గెఁ బద్మభవ ♦ కర్ణముల న్బధిరత్వ మేర్పడెన్
శరనిధు లేడునుం గలఁగె ♦ సారసమిత్రుఁడు త్రోవఁదప్పె దా
శరథికరప్రభగ్నహర ♦ చాపమహాధ్వనిచేత నత్తరిన్. 163

చ. దశరథసూను లిద్దరును ♦ దాపసలోకశశాంకుఁడైన యా
కుశికతనూభవుండు జన ♦ కుండునుఁ దప్పఁ దదన్యులౌ జనూ
ల్వశమునుఁదప్పి మూర్ఛిలిరి ♦ పఙ్క్తిరథాత్మజఖండితాలస
చ్ఛశిమకుటాంబకాసనగ ♦ సంభవచాపముచేత నత్తరిన్. 164

వ. తదనంతరంబ జనకుం డానందపరవశుండై రామదోర్బలం బెన్నుచుఁ గుశికసూనునితో నిట్లనియె. 165

క. ఆహా కౌశిక రాఘవ, బాహాబల మెన్నవశమె ♦ బాపురె బలవ
ద్బాహాభవదివిషత్స్నం, దోహాసాధ్యంబు దీనిఁ ♦ ద్రుంచెం గడిమిన్. 166

క. రామున కిభువి సామ్యము, రాముఁడె గాకొరుఁడు సాటి ♦ రాడు భళీ యీ
భూమిని నేనీగతి ను, ద్దామబలుం గానలేదు ♦ తాపసవర్యా. 167

వ. కావున నీయనుగ్రహంబున నేటికి దుర్ఘటప్రతిజ్ఞాంబోధిపారంగతుండనైతిఁ గావున సీతనిచ్చి రామునకు వివాహంబుజేయుదును మఱియు నాకౌరసియగా నూర్మిళను లక్ష్మణునకిచ్చెదనని మునియనుమతిని దశరథునిఁ బిల్చుటకుఁ దగువారి నయోధ్యకంపి తనసహోదరుండౌ కుశధ్వజుని రప్పించి దశరథాగమనంబు నిరీక్షించుచుండ శతానందుం డమితానందుండై రామచంద్రునితో నిట్లనియె. 168

ఉ. అంచితబాహుసారమున ♦ వార్ధ్యశరాశముఁ గేలఁబట్టి ఖం
డించితి వెల్లవారు గన ♦ నేఁడు విదేహుని సంతసాబ్ధిలో
ముంచితి వద్దిరా జనకు ♦ ముద్దులకూతుని గెల్చినావు ని
న్నెంచఁగ నంచరౌతునకు ♦ నేని వశంబె తలంప రాఘవా. 169

తే. ఎట్టివాఁడబ్బునో నేల ♦ పట్టి కనుచు, నేము నెన్నుచునుండంగ ♦ రామచంద్ర
తగినవాడవు దొరకితి ♦ ధారుణీజ, కౌ సతీమణికైన పు ♦ ణ్యం బదంట. 170

క. భూపుత్రి నీకెతగినది, భూపుత్రిక్కి నీవె ... గా
యీపగిది జంటఁగూర్చిన యాపరమేష్ఠిని నుతింప • ... 171

వ. అని మఱియు శతానందుం డిట్లను రామా సీతారామా ... నేరికిం
దరంబుగాదైన నాకుందోచురీతిఁ దత్సహజసౌందర్యవిశేషంబు ... ంపుము
ని యిట్లనియె. 172

సీతాసౌందర్యవర్ణనము.

చ. జలరుహమిత్రవంశనిధి • చంద్ర రఘూత్తమ రామచంద్ర యూ
నలువ పడఁతినిన్నయసు • నాతి నొకర్తు రచింతునంచు చెదం
దలఁచియెసృష్టినైపుణిని • ధాత ధరాసుతఁ జేసి సృష్టిలోఁ
...లఁ గృతినైతొనిప్పుడని • బల్కురు తా ముదమొందు నాత్మలోన్. 173

ఉ. బంగరుముద్దకే యవయ • వంబులుఁగూర్చియు జీవ ముంచెనో
రంగదిరంపదాళికిఁ ది • రమ్ముగ నిల్కడనిచ్చి నేడకా నీ
యంగనఁగా నొనర్చెనొ భ • శాయనఁగాఁ దగి ... సీ
తాంగన ... • ... 174

క. పదములలో ... • ...
ప్రదములలో దుగ్ధాబ్ధిసుతా పదములలో యన సీతకలరెఁ • బదములు రెండున్. 175

తే. శ్రీనివాసంబులౌటను • జెలఁగుచున్న, హంసకప్రాప్తిఁ జెందుట • నరుణరుచిని
జెంది రాజిల్లుటయుఁ జూడ • సీతయడుగు, లంబుజంబులెయైన సందె • యంబులేదు.

క. సారరసాస్థలిఁ బుట్టియు నూరియు నీనాతిశోడల • ... గనకే
బాఱి వనంబున మొదటికె శ్రీరామా నలుకఁబడియెఁ • జంతిలి యనటుల్. 177

చ. సరసిజనాతి నెన్నడుము • సన్నగఁజేసెనువేళ మేలిబం
గరుయొడలౌటఁ గర్షితసు • కాంచనసైకతమే పిరుందకం
దలుచుగఁ బోసిపోవుటను • నాతిపిరుందులు గొప్పలై వకో
పరపతఁజెంది తిన్నెలకు • సాటియనం దగియుండె రెండునున్.

చ. ఉమపథ మింతిమధ్యమున • కుద్దిగొనం జనుదెంచిచూచి యా 178
ననమున కోడె నోడుట జ • నాళికిఁ దెల్పఁగ మేఖలాకృతి
న్నడుమున నిల్చి కింకిణుల • నాదమిష న్బలి నెల్లవారిలో
నుకృవృనుండుటం గలిగె • నో యలశమ్యునకాఖ్య మింటకిన్. 179

క. [illegible] బల్లవోష్ఠులు చూడ్కో [illegible] బాలిక విరుకా
[illegible] చూడ్కో యున నారోలంబాలకఁ గటు • లా రమణారుచ్. 180

చ. బుజునఖరారుణాంగుళిప • రీతకరద్వయయుక్త దివ్యగం
ధజాషవిరాజితావనిసు • తాశుభబాహుయుగంబు కెంచఁగా
సజలకనాలరక్తదళ • సజ్జలజాతయుతంబులై మహా
రజతసుగంధబంధురవి • రాజితనాళయుగం బనం దగెన్. 181

చ. లలితపవిత్రయంబును వి • లాసముఁ జెందియు సంకు భూమిజా
గళమున కోడి సిబ్బితినిఁ • గాంచియు వెల్వలబాతి సాటికై
జలధి మునింగియే దపము • సల్పియుఁ బిమ్మట నీశుఁ జేరి వం
దులగతి భాంకృతిస్తుతుల • తో భజియించుచునుండె నేటికిన్. 182

తే. ద్విజకులావనశీలత • [illegible] ప్వాగులమాధుర్యతను జెంది • మించె నేనిఁ
బవడ మాజన్మ[illegible] • [illegible], సాటియునఁ [illegible]సుతో • ష్ఠంబుతోడ.

తే. ద్వి[illegible] • [illegible], ప్వాగుల[illegible] జెంది • మించియున్న
బింబ మాజన్మ[illegible] • [illegible]యుకునికి, సాటి యెటులౌను భూసుతో • ష్ఠంబుతోడ.

క. ఘాలకౌ యుత నెలయొకొ- క, పోలములో వన్నెగల్గు • పుష్పశిరోజా
లైసుమంచో [illegible] • [illegible] సతికిన్. 185

మ. [illegible] • [illegible]
జలధింజేరి సుధారసం బచట ని • [illegible]
జ్జలధిన్వీడి సురాళిఁగొల్వఁగ సుదల్ • సంతుష్టి దానినిం
గళోత్ప్రాప్తిం దిన దాని శేషము దివిం • [illegible]. 189

ఉ. [illegible] ప్రసతిసు • [illegible] వల్లకీగుణ
ప్రోల్లసితక్వణంబు సరిఁ • బొందదు గాని యమూశ్ఖరాద్రి వేఁ
దల్లడమంది పుట్టినను • దారుణపావక తాప మొందినం
బల్లవపాణివాగ్రుచికిఁ • బానక మూనకపోదు సాటికిన్. 187

తే. ఆననేందుఁడు సంపూర్ణుఁ • డై వెలుంగ, హాసచంద్రిక [illegible] • [illegible]
దలఁపఁగా నిది యొక వింత • [illegible], [illegible] • [illegible]. 188

చ. [illegible]తోఁ గలసి • [illegible]
యులఁగులలేదుగాని యెట • [illegible]

కలువలరేకుజంటగల ♦ కాంతిమదద్భుతకంజ మున్న దాఁ
దులయునఁ జెల్లుఁ గేవలఁపు ♦ దోయజ మీడను టెల్లఁ గల్గ రే. 189

చ. తలఁపఁ గళానిధిత్వమును ♦ దాల్చిన మోమును గల్గియుండుటం
గలికి ఖదర్పణం బెపుడు ♦ గాంచుచునుండునో యప్పు డందు నా
కలికిమొగంబె బింబముగఁ ♦ గన్పడుచుండెడు నట్టిబింబ మీ
జలరుహనేత్ర మోమునకు ♦ సాటియనంగ విశేష మెద్దియో. 190

ఉ. ఈరమణీముఖంబు బుడుగ ♦ నీశ్వరశోభనుఁ బద్మశోభనుం
జారఁగొనెంగదా యనుచుఁ ♦ జూచి విరించియె ప్రత్యయంబుగా
నీరహి మోముచెంత లిఖి ♦ యించు జయప్రదచిహ్నమైన శ్రీ
కారయుగం బనంగఁ జెలి ♦ కర్ణయుగం బలరెం బ్రభాఢ్యమై. 191

సీ. ఈవిదకన్గవ కున్న ♦ యొకగుణంబునకోడి, యటవిలోఁ దిరుగాడు ♦ హరిణసంఘ
మువిదకన్గవకున్న ♦ యొకగుణంబునకోడి, వాల్మీనుగమి వార్ధి ♦ వారిఁదూరె
నువిదకన్గవకున్న ♦ యొకగుణంబునకోడి, సొమ్మసిల్లెను రేలఁ ♦ దమ్మి లెల్ల
నువిదకన్గవకున్న ♦ యొకగుణంబునకోడి, పగ లాతపార్తిచేఁ ♦ బొగిలెఁ దొగలు.
తే. యువిదకన్గవగానముల ♦ నొకట నోడి, చిలుకరాతుని ములుకులు ♦ జెట్లకెక్కె
నిన్నిగుణముల నలరారు ♦ నన్న వేరె, కన్నుగవసాటియగం బెన్నఁ ♦ గాఁ బనేమి.

మ. తనమధ్యంబున నీలపిప్లువును స ♦ త్పక్ష్మాగ్రరోమాళియుం
దనర న్భాసిలు నాతికన్బొమలజం ♦ టం జూడ నీలోత్పలం
బను తూఁపుంచిన లస్తకం బమరఁగా ♦ నాకృష్టరోలంబస
ఘనమౌర్వీయుతమారచాపమని ని ♦ క్కంబొప్పఁగాఁ దోఁచెడిన్. 193

క. ఈమానిని కెజగముల లేమలు నుపమాన మంద ♦ లేరనుటకు బో
ట్టీమాడ్కి నల్వ యిడెనన మోమునఁ గస్తూరిబొట్టు ♦ పొలతికిఁ దనరున్. 194

మ. అళులెల్లన్సతిమోముఁదమ్మిఁగని స్నే ♦ హంబంది తేనె ల్గ్రోనం
జలనంబందక మున్ను దేనెఁగొని య ♦ భ్రాంతంబునం బొంచికుం
తలరూపంబున నిల్చి గంతులిడుచుం ♦ దత్స్నేహము న్వీడి కౌ
టిలభావంబును జెందియుండు ఖలులి ♦ ట్లే నైజముం డింతురే. 195

ఉ. సారసనేత్రవక్త్రశశి ♦ సన్నిధి నుండఁగలేక భీతిచే
ధారుణిలోనఁ దూఱుట కె ♦ దందలపోసియుఁ దొట్రుపాటుచేఁ
బారకుమించు ధైర్యమును ♦ వక్రతఁ జెందియు వెన్కఁజాటుగాఁ
జేరెను నంధకార మన ♦ భాసిలు నల్లనికైశ్య మింతికిన్. 196

ఉ. పల్లవపాణి మోముఁ గని ♦ పంకజవైరి యటంచు మిర్రింగ ను
ల్లల్లఘనాఢ్యుఁడై చను వి ♦ ధుంతుదుఁ జూచి విధాత కోపియై
మెల్లగ వానిఁగట్టి చెలి ♦ మేన్వేను చక్రికిఁ ద్రోచెనో యన
న్నల్లని వాతివేణి జఘ ♦ నంబుల దనర్చును వ్రేలుచుండెనున్. 197

క. ఈనాతిసొగసుఁ బూర్తిగ నేనా; వర్ణించువాడ ♦ నిజముగ నహిరా
జైననుఁ దా వేయేండ్లకు నైనను వర్ణింపఁ బూర్తి ♦ యగు టరిదియనన్. 198

వ. అనుచు శతానందుండునుడివిన సీతాసౌందర్యంబువిని రామచంద్రుండు మనంబున
నమందానందంబుఁ జెంది వారలయనుమతింగొని సానుజుండై కౌశికుంగూడి నిజోప
కార్యంజేరి జనకాగమనంబును జనకాహ్వానంబునుఁ గోరుచున్నంత విదేహప్రేషితస
చివులు కతిపయదినంబుల కయోధ్యాపురంబుఁ జేరిరంత. 199

పంచచామరము. పరాత్పరా భుజంగహార ♦ బాలచంద్రశేఖరా
గిరీటుర్మారికాపరాఖ ♦ శేశ నీలకంధరా
మురారిముఖ్యదేవతాళి ♦ పూజితాంఘ్రిభాస్వరా
స్థిరాచరాచరాధికార ♦ శ్రీభవానిశంకరా. 201

సుగంధి. పావకాంబకా సురేశ ♦ భార్గవీకళత్రభా
పావరార్చితానతాళి ♦ సన్నిధీ దయాంబుధీ
దేవదేవ [illegible] ♦ [illegible]
శ్రీవృషధ్వజా పరేశ ♦ శ్రీభవానిశంకరా. 202

రథోద్ధత. సర్వసాధుజన ♦ సౌఖ్యదా హరా, శర్వ గర్వదమ ♦ వాలిసంహరా
శర్వరీశముఖ ♦ సత్కృపాకరా, పార్వతీశ్వర భ ♦ వానిశంకరా. 420

గద్య

ఇది శ్రీసీతారామచంద్రకరుణాకటాక్షవీక్షణావాప్తకవితావిశేషశ్రీమద్గుండువరం
శపయోవారాశితారేశరామస్వామిబుధేంద్రసూనుసుబ్బమాంబాగర్భశు
క్తిముక్తాఫలాశ్వలాయనసూత్రగస్వగోత్రోద్భవలక్ష్మణా
హ్వాయవిరచితశ్రీరామచంద్రవిలాసమహాప్రబంధంబు
నందుఁజతుర్థాశ్వాసము సంపూర్ణము.

శ్రీపరమేశ్వరార్పణమస్తు.



శ్రీ రస్తు.

శ్రీరామచంద్రవిలాసము

పంచమాశ్వాసము.

ఉ. రంగదపారవార్ధిజగ • ద్రపకరప్రతిసక్తనీలతా
సంగతకంబుకంఠరుచి • జాతవినిర్జితపూర్వదిగ్వరా
భంగమణీమదావితత • వారినిధీడ్యలసన్నిషంగ వే
శంగిపురీవిహార ధవ • శాంగ మహేశ భవానిశంకరా. 1

తే. అవధరింపు మనంతర • మావిదేహ, భూపసచివులు నట్లయో • ధ్యాపురంబుఁ
జేరి నృపమందిరద్వార • సీమ కేగి, దశరథాజ్ఞనుగొని సభా • స్థలికిఁ జేరి. 2

ఉ. వారలు సంతసంబున నృ • పాలునిఁ జూచి నమించి రిట్లులో
భూరమణా? విదేహనృప • పుంగవుఁ డంపఁగ వచ్చినార మా
ధారుణిభర్త వీరు శుభ • దంబగు వార్తను జెప్పి మిమ్ములం
దేరగఁ బంపినాఁడు విను • తేర్పద మానగనాయకాగ్రణీ. 3

శా. ధన్యంబౌ తనయుంటఁగల్గు హరకో • దండంబు సారించు రా
జన్యుం డుండిన నట్టివానికే మహో • త్సాహంబున న్మాసుతం
గన్యాదానము జేతునం చొకపరిం • జ్ఞంజేసె మారాజు స
న్మాన్యా? యీకత నీవెఱుంగుదువుగా • దా? కోసలక్ష్మాపతీ. 4

ఉ. రాజవరేణ్యా నీసుతుఁడు • రాముఁడు సానుజుఁడై మునీశుతోఁ
దాఁజను దెంచుచో నమమఁ • దాటకఁ జంపి మునీన్ద్రఖారుల
న్మాజముల న్మహానిలము • పోల్కి హరించి మఖంబుఁ గాచివి
భ్రాజితపాదరేణువున • రాతిని నాతిగఁ జేసిసిమ్మటన్. 5

తే. కుశికసూనునితోఁగూడి • దశరథేంద్ర, రామచంద్రుఁడు మాటీని • క్రతువుజూడ
మిథిల కేతెంచియటఁగల్గు • మృడునిధనువుఁ, బద్మనాళంబుఁగరియట్లు • పట్టివిఱచె.

చ. అనుపమమైన రాముబల • మప్పుడు గాంచి ముదంబు జెందుచు
న్మనుజులు వినంగ రామునకు • భూసుత నారసియైన యూర్మిళ

స్థానుఁడగు లక్ష్మణాఖ్యునకుఁ • గౌతుక మొప్పఁగ నిచ్చి పెండ్లి యిం

పెసయుఁగఁ జేతునంచు వచి • యించెను మాయొడయుండు భూవరా. 7

తే. బాహుబలమునఁ జాపంబు • భంగపరచి, ఘనుఁడు రాముఁడు వీర్యశు • ల్కముగ సీత

గెలిచియుండెను కౌశికుం • డలరు చుండ, రమ్యగుణసాంద్ర దశరథ • రాజచంద్ర. 8

ఉ. కావునఁ దచ్ఛుభంబునకుఁ • గౌతుక మొప్పఁగ నెల్లవారితో

నీవును నీకుమారులును • నేఁడు రయంబున మమ్ముఁ గూడి మా

భూవరు ప్రోలికిం దరలి • పోఁ బయనంబిడఁ గమ్ము లెమ్ము ర

మ్యోవరభాసురాన్వయమ • హోదధిపూర్ణశశాంక రాఘవా. 9

తే. అనఁగ విని యాజియానంద • మనుపయోధి, నోలలాడెను సుతవివా • హోత్సవంపు

వార్తలే యాలకింప నీ • వసుధలోన, జనకుఁ డానంద మొందుటా • శ్చర్య మేమి

వ. ఇటు లానందంబునఁ బులకాంకితగాత్రుండై సుతశుభప్రదానకారకుండైన కౌశికు నె

న్నను వసిష్ఠాదులచే నీతుఁ గొనియెం బురస్సరంబైన వింతోపకృతులఁ బంపి జనకసచివుల బ

హువిధంబులఁ గారవించి మృష్టాన్నంబులఁ దృప్తులఁ జేసి పారితోషికం బొసంగి సం

తసింపఁ జేసి వసిష్ఠానుమతిని శుభప్రయాణాభిలాషియై తన్మాంగళికద్రవ్యసంగ్రహ

ణాదికృత్యంబులు సేనేర్ప నేర్పరుల కానఁ జేసి సర్వంబు సంపన్నంబైనతరి. 11

సీ. హితులతోడను పురో • హితులతో సుతులతో, సఖులతో మంత్రి • పతులతోడఁ

గరులతో నసమాన • హరులతో మరి పంపుఁ, దరులతో నారాసుం • దరులతోడ

బుధులతో వందిమా • గధులతోఁ బటుమహా, రథులతో నిపుణసా • రథులతోడ.

సకులతోఁ బ్రాహ్మవాం • శకులతోడను సూర, జనులతోడను విదూ • షకులతోడ

గవులతోడను మంత్రిపుం • గవులతోడ, ఋషులతోడను బుణ్యాపు • రుషులతోడ

భటులతోడను మంగళా • ర్భటులతోడఁ, గూడి వెడలెను బదితేర్ల • తేఁడు మఱియు.

వ. సకలసామంతరాజాధిష్ఠితజాతరూపమయఘంటికాద్యలంకారకలితాపయావమదద్విపం

బులు సానందఘీంకారంబులలర హస్తిపకానుమతంబున నమ్మనసామఁ బీదహరాశ్రము

రు లలంకరించుకొని యొకరొకరు దమపై నెక్కిన హేషారవంబు లలర బకెరల

చే నలంకరింపఁబడి రింఖాదంతురతధరణ్యంబైన కఠినఖురసంఘంబు నడువ నానేకవ

ర్ణానేకపదంతచిత్రితంబులును బహుముఖ్యబారాలంకృతంబులునైన యుగదంబులును

పౌరజానపదమిత్రాప్తనియమిత భద్రదశాకారంబులును గలిగ్రాసి విచిత్రపాలవస్తుసంఘటి

తళకటంబులును శుభప్రయాణోచితమంగళసూక్తపఠనభాసురభూసురనికాయంబును బహుమణిదీపచిత్రపటరచితకేతనహస్తులైన వైతనికులు నిటునటు సంచరించుచు తేనిచిత్తవృత్తి ననుసరించి తత్తరంబునఁ బుత్తళిబెత్తములం దాల్చి బరాబరులు సేయు భటులును దాసదాసీ నివహంబును బయలుదేర నడుమ సుమంత్రాధిష్ఠితంబైన యమూల్యకనకరథంబున దశరథుండును దనచిన్నికుమారులగు భరతశత్రుఘ్నులును వసిష్ఠుండునుఁ గూర్చుండి వెడలి పురవీథులందు మహోత్సవంబుతో దిరిగి తాత్పూరగృహస్థుల మా రామలక్ష్మణులవివాహమునకు విచ్చేయుడని బిల్చుచు స్వపురం బతిక్రమించి కతిపయదినంబులకు మిథిలాపురోపవనంబు జేరి మంగళకాహళముఖవాద్యపూర్వకంబుగా విడిసియున్నంత జనకసచివులు బురికేగి తేనితో దశరథాగమనంబు నుడివిన. 13

మ. జనకుం డంతట సానుజుండయి మహో ♦ త్సాహంబునుం జెంది చం
దనతాంబూలసుగంధము ల్గొనుచు వెం ♦ టన్ భృత్యులే తేర శో
భనవాద్యంబులతోడ మంత్రిగురువి ♦ ద్వద్రాజితోఁ గూడి యా
యినవంశోత్తమునిఁ డైన యాజి కెదురై ♦ యేగెన్ శుభానందుఁడై. 14

మ. జనకుం డీగతి నేగ యాజి గని యు ♦ త్సాహంబుతోఁ బల్కె నో
యినవంశోత్తమ నేఁ గృతార్థుఁడను సు ♦ వ్మ్మా నీవు రాక న్భళా
ఘనులీర ల్భవదీయబాంధవము ని ♦ గ్గా ధేయమునుద్యత్కృపం
గొనవయ్యేం బరిపూతమై యొసఁగె నా ♦ గోత్రంబు భూమీశ్వరా. 15

వ. అని కుశలంబడిగి రాజమర్యాదలరీతి నెఱింగి శతానందాది భూసురులచే వసిష్ఠాదులకుఁ జందనాదు లిప్పించి తాను దశరథరామలక్ష్మణభరతశత్రుఘ్నాదులకుఁ జందనాదులిచ్చి యందరినిం గౌరవించి పరిహాసంబున కొండొరు లొండొరులపై హరిద్రాక్షతసుగంధసుకుమంబులు జల్లుకొని మంగళరవంబులతో పురికిం దోడ్కొనిచని వారలనుపకార్యలం బ్రవేశింపఁజేసి తదనుమతిని నాటి కాత్మసదనంబుఁ జేరి జనకుండు సుఖంబుగా నుండె. 16

ఉ. ఆమరునాడు కౌల్యముల ♦ నన్నియుఁ దీర్చి విదేహభర్త రొం
తో ముదమంది తా ననుజు ♦ తో గురుబంధుజనంబుతో సభ
న్ప్రేమవసించి యాజి నిటు ♦ వేఁగొనిరమ్మని మంత్రి నంపఁగాఁ
దా మునిరాజులం గలసి ♦ తత్క్షణ మాజియు వచ్చెఁ జెచ్చెరన్. 7

క. సన్నిధి దశరథుఁ గనితా నుచ్చగతిం బూజజేసి • యుచితాసనము
న్సన్నిధి నొసఁగి విదేహుం డచ్చెరియం బొప్ప మోవ • మందుచుఁ బలికెన్. 18

తే. [illegible] నేను నీకును • బంధమునను, జన్మము దరించె నాకు ని • స్సంశయముగ
న్నాప్రతిజ్ఞయు నెరవేరె • నరవరేణ్య, గాధిసూనుని సద్దయా • కలనచేత. 19

ఉ. నీసుమహాశ్వాధ్వరము • దుజ్జ్వలపుణ్యవిశేష మెంతయో
యేమని చెప్పవాడ నృపు • లెవ్వరు నాకిఁక సాటిరా రనం
గా సుమహోన్నతి నేమన న • ఖండబలుండు రమేశతుల్యుఁడౌ
రాముఁడు దుష్టదానవవి • రాముఁడు మాకిపు డల్లుఁడౌటచేన్. 20

వ. అనిన విని దశరథుం డపరిమితానందంబుఁ జెంది మిథిలాధినాథునితో నిట్లనియె. 21

ఉ. [illegible] బగను • తాముగు లాకుట నాయ మేమన
[illegible] • [illegible] నెంచకే
[illegible] • నాటగ నెప్పుఁగ గొప్పజేసియుం
[illegible] • [illegible] భూవరా. 22

వ. కావున [illegible] సిద్ధించె నని మేము
[illegible] నీకు విందులమైతి మేమన. 23

చ. ధరఁ దనయాళిఁ [illegible] • దానము సేయఁ దలంచి యర్థికిం
[illegible] • [illegible]
[illegible] • [illegible]
స్వరమపదార్థము ల్గొనినఁ • బావనమా సుఖమా సుభోజ్యమా. 24

వ. కావున శాస్త్రసిద్ధిం బట్టి పరిణయాదిని యుభయవంశకీర్తనా [illegible] ప్రచారణం బవశ్యకర్తవ్య మాట నస్మద్వంశకీర్తనాధికవేత్తయు నాచార్యుండైన యీవసిష్ఠుండు నుడివెడు సావధానుండవై వినుము. 25

సీ. అనినఁ గౌశికసూని • యనుమతిఁ గొని జన, కావనీశునితోడ • నావసిష్ఠుఁ
డీగతిఁ బల్కె నా • భాగపరిపాత్రిలు, నజరాజపౌత్రులి • [illegible]
లౌ రామలక్ష్మణా • హ్వాయవరద్వయమున, కవనీశ నీసుత • [illegible]
జాతోర్మిళలు నేను • జేతోముదం బొప్ప, [illegible] • వసుమతీశ.

తే. దాన మెప్పుడు భువిలోన • దాత్రువశము, గానవేగ [illegible] • [illegible]
[illegible] • జనక యనుదు, [illegible] • [illegible]

వ. దశరథా మాయన్వయక్రమంబు ననువ శతానందుం డసమగ్రనేత్త్రయగుట నేనే వచించెద వినుమని యిట్లను స్వర్ణరోమునకు హ్రస్వరోముం డతనికి మేమిరువురము నూనుల మందు నాకు సీతాలబ్ధయైన సీతాకన్యను రామునకును నాయూరసియైన యూర్మిళను లక్ష్మణునకుం ద్రికరణశుద్ధిగా నొసంగెద ననినం బిదపం గౌశికవసిష్ఠు లన్యోన్యాలోచనంబులు జేసి దశరథానుమతినిం గౌశికుం డాజనకునితో నిట్లనియె. 27

క. జనకా నీవిటు లొసఁగుట, జనకాండంబునకె గాక • స్వర్వాసిగణం
బునకును మోదమె యయ్యె, న్నేను మొకట్టిటి నిన్నుఁ గోర • వేడుక!బుట్టెన్. 28

తే. అనినఁ గౌశికుఁ జూచి యి • ట్లనియె జనకుఁ, "డయ్య మీయానఁ జేయుట • కన్న నాకు
భాగ్య మింకేమి యీశుభ • ప్రాప్తి కెల్లఁ, గారణము నీకృపగాదె • గాధిపుత్త్ర

తే. కాన నీయాన నౌదల • నూని నేను, మానుగాఁ జేతు ననుమాన • మూన కెప్పు
డేను నీభృత్యుఁడను గానె • మౌనివర్య, కాన నెద్దియొ దానినా • కానతిమ్ము. 30

సీ. అనఁ గౌశికుం డిట్టు • లనె నోజనేశ నీ, తమ్ముఁడౌ నీకుశ • ధ్వజునిసుతలు
మాండవీశ్రుతకీర్తి • మాన్యాఖ్యలను దాశ, రథు లగ్రజోపముల్ • ప్రకటయశులు
భరతశత్రుఘ్నుల • న్బార్థివసూనుల, కిమ్మటంచును వరి • యించుచుంటి
మటులఁ జేసిన మాకు • నతిముదం బగుగానఁ, జేయు మెంచుము నీవు • చిత్తమునను
విద్యయును గయ్యమును సమ • విభవమున్న, వారికే మేల టంచును • వార్త వినమె
వారు మీరును సములైన • వారుగాన, నిరుపమానంబె మీదుచు • ట్టరిక మగును.

తే. అనిన జనకుండు వల్లెయం • చనియె నాజిఁ, గాంచి యిట్లనె దశరథ • క్ష్మాతలేంద్ర
యింతకన్నను మేలు న • న్నదే? తలంప, భరతశత్రుఘ్నులకుఁ జేతు • బరిణయంబు

వ. ఇట్లు వసిష్ఠకౌశికు లేకమతిం గొని జనకుని సమ్మతింపఁ జేసి జనకునిరీతిఁ గుశధ్వజుండును రామలక్ష్మణులట్లు భరతశత్రుఘ్నులును సమానానందరససిక్తచిత్తులగునట్లు జేయుటయును దశరథునకు శుభపరంపరావాప్తి నొసంగుటయు నేమియాశ్చర్యంబుగాదేమన

ఉ. ఆకుశికాత్మజుండె తగు • నన్నిటఁ గూర్పఁగ నట్టివానితోఁ
బ్రాకటశక్తియుక్తుఁడయి • భాసిలుచున్న వసిష్ఠమౌనియే
యేకమతి న్వహించుతరి • నేమియసాధ్యము వారికీభువిన్
లోకులు వారిఁ జేరనెడ • లోపమె సర్వశుభాళిఁ జెందఁగాన్. 34

వ. అదియుంగాక.

చ. తలఁపఁగ జన్మకట్టుల మ ♦ తంబులు వేరుగఁగాక యేకతం
గలుగుట దుష్కరం బగును ♦ గాని పరస్పర మెల్ల భూసురుల్
బలుకఁ జెంది యుండుటయు ♦ గల్గిన వారి కసాధ్యకార్య మీ
యిలఁ గలదా? విరించి యొక ♦ టీఁడగునా? యిఁక నట్టివారితోన్. 35

వ. పిదప జనకుం డాజితో నిట్లను నీవింక విడిదలకుం బోయి మునులతోఁ గూడి సుతుల కుం బరిణయపూర్వభావియైన కర్మకలాపం బాచరించుకొనుము నేఁడు మఖానక్షత్రం బుత్తరాత్రయంబు పరిణయంబునకు శుభప్రదం బనియున్నది గాన నుత్తరఫల్గునీతార యందు వివాహములు జేయింతము గాక యనిన నజపుత్త్రుండును సపరివారంబుగా విడిదలకుంజని మరునాఁడు రామాదిసుతులకుచితరీతి స్నాతకగోదానిక సమావర్తనంబులు నెరవేర్చి యొక్కొక్కకుమారునిచే భూసురులకయుతసంఖ్యాగోదానంబులు జేయించి సుఖంబుగా నుండునంత. 36

క. ఆత్తరి భరతునిమాతులుఁ, డాత్మప్రమదాత్ముఁడగుచు ♦ నాజినిఁ గనఁగాఁ
దత్తరమున వచ్చె యుధా, జిత్తను పేఁడ చటివారి ♦ చిత్తం బలరన్. 37

ఉ. వచ్చిన స్యాలకుం గనియుఁ ♦ బఙ్క్తిరథుం డతిభక్తితోడఁ దా
మెచ్చికఁ జెంది స్వాగతంపు ♦ మాటలనాడి సగౌరవంబుగా
నుచ్చతరాసనంబుపయి ♦ నుంచి ముదంబున సస్మితాస్యుఁడై
యచ్చపుఁ బ్రేమతోఁ గుశల ♦ మంతటఁ బ్రశ్న మొనర్చి వెండియున్. 38

క. బావా నీవిటువచ్చుట, చే వాటిలె సంతసంబు ♦ చిత్తమునకు నీ
కీవార్త నంపమికి నీ, భావంబున నెంచఁబోకు ♦ పార్థివముఖ్యా. 39

తే. పరిణయంబు హఠాత్తుగాఁ బ్రాప్తమయ్యెఁ, గాన దూరస్థబంధువ ♦ ర్గములఁ బిల్వ
వలనుపడ కేనుమాత్రమె వచ్చినాము, దేవుఁ డీగతి నిన్నుఁ దో ♦ డ్తెచ్చె భళిర. 40

వ. అనిన యుధాజిత్తను మాయయ్యయైన కేకయరాజు తన దౌహిత్త్రుండైన యీభరతునిఁ జూడఁ దలంచి నన్నుఁ బయనంబు జేసి యిట్లనియె. 40

క. మనుమని దీవన జేసితి, మనుమని నిను జూచువేడ్క ♦ యయ్యెను గాన
న్మనుమని యిచటికి వేగ, మ్మనుమని పంపించె నన్ను ♦ నా[illegible]. 41

తే. అట్టుల నంపఁగ నంత నే ♦ నతిరయమున, భగణుఁగొని [illegible] సాకేత ♦ పురము జేర
ననటఁ గల్యాణవార్త నే ♦ నాలకించి, [illegible] ♦ [illegible]

వ. అనుచు వారిరువు రానందభాషణంబుల సంతసించుచుండి రంత గిరిరాజకన్యకలు లయ్యాధా
జిత్తునకు వందనంబిడ నతండు దీవించి వారలం గౌఁగిలించుకొని సంతసించి యానం
దపులకాంకురితశరీరుండై యుండెనంత. 44

సీ. మణిమౌక్తికప్రభా ♦ మహితమైన తురాయి, మణికిరీటముపైన ♦ మర్చి తలను
గీలించి జాళువా ♦ డాలుగల్గిన పట్టు, పుట్టంబు సొగసుగాఁ ♦ గట్టి మేలి
రంగారు బంగారు ♦ చెంగుడాల్ మ్పొంగారు, జాళైన నిల్వుటం ♦ గీనిఁ దొడగి
నిల్వుటంగీమీద ♦ నిగనిగల్గిన రారు, పట్టుశాలువ నడి ♦ కట్టు గట్టి. 45

తే. ఉంగరంబులు మణికంక ♦ ణాంగదములు, కుండలంబులు ముత్యాల ♦ దండ లితర
మండనంబులు బెట్టి సౌమ్మతిని రామ, భద్రు భూషించి రారాజ ♦ భటులు మఱియు.

సీ. ఒకనీలవేణి దా ♦ నొయ్యారముగ వచ్చి మోముపైఁ గస్తూరి ♦ బొట్టు బెట్టె
నొకయింతి కన్నుమూ ♦ యకు రామ యని పక, పకనవ్వ కంటఁ గా ♦ టుకనొసంగె
నొకయింతి రామ పెం ♦ డ్లికుమారులకు నిట్లె, యన బుగ్గలకు బొట్టు ♦ లునిచెనొకతె
యొకచాన రామ నీ ♦ వికఁ జూచుకొమ్మంచు, నకలంకముకురంబు ♦ నొకతె జూపె
తరుణియొకర్తె దివ్యగం ♦ ధంబుఁబూసెఁ, గలికియొకర్తె పాదుకల్ ♦ గాళ్ళఁదొడగె
సకలసౌభాగ్యముల రామ ♦ చంద్రుఁడిటుల, మహితుఁడై యప్పు పెండ్లికు ♦ మారుఁడయ్యె.

వ. మఱియు నీగతిం దక్కిన లక్ష్మణాదులను నలంకరించి దశరథునిచెంత రత్నసింహాస
నములం గూర్చుండఁ బెట్టి రత్నకీలితకోశంబులుగల కైజారులు చేతికిచ్చినంగొని దాస
జనంబులు వాలవ్యజనంబులచే విసరుచుఁ బరిచరింప సంగీతాది వినోదంబు లాలకిం
చుచున్న యాకుమార చతుష్టయంబుతో దశరథుండు పురుషార్థచతుష్టయయుక్తుం
డైన పురుషుంబోలి యానందించుచుండె నంత నక్కడ సీతాదికన్యకాంతఃపురంబున.

తే. మంగళస్నాన మొనరించి ♦ మాన్యమైన, సీత కతిసుందరంబైన చీర గట్టి
రత్నకాంతుల నీనెడి ♦ రైక దొడగి, పెండ్లికూతురుగా ♦ జేసి పీట నునిచి. 49

ఉ. సంపెగనూనెబూసి తలఁ ♦ జక్కగ దువ్వి మహాముదంబుతోఁ
జంపకగంధి యోర్తు సిత ♦ సర్వవిధంబునఁ గీలుగంటు బల్
సొంపుగఁ గూర్చి బంగరపు ♦ సొమ్ముల నాదలఁబెట్టి వేణిపై
నింపుగఁ గమ్మతావిపువు ♦ టెత్తులును న్నవరించి నేర్పుతోన్.

సీ. సారంబులౌ మణీ ♦ హారముల్గళమందు, గదియించి కేలఁ గం ♦ కణము లునిచి
కింకిణీశతమహా ♦ ఝుంకారలలితమౌ, కాంచనమేఖలఁ ♦ గటి నమర్చి

ఘనసారమిళితమౌ ♦ గందంబు మెయినిండఁ, జక్కఁగాఁ బూసియు ♦ శాస్త్రమమర
కామునం గస్తూరి ♦ బొట్టు సొంపుగఁ బెట్టి, చక్కఁగాఁ గంటఁ గా ♦ టుకముఁ బెట్టి

తే. పదయుగంబున నింపైన ♦ బసపుఁ బూసి, యంగరాగంపు రేఖల ♦ నమర దీర్చి
సతులు సంతోషమున భూమి ♦ సుతకునిట్లు, పలువిధంబులసింగార ♦ ములు నమర్చి.

క. ఆరామకుసుమసాయకుఁ ♦ డీరామారతినిఁ జేరు ♦ నిఁక యనుచు సతుల్
తా రాడుకొనఁగ విని సీ, తారామయు నానఁ జెంది ♦ తలవంచి నగెన్. 51

వ. ఇట్లుఁ దక్కిన కన్యకల నలంకరించి యున్నతరి జనకుండు సశతానందుండై సీతా దికన్యకలచేఁ గాత్యాయనికి మ్రొక్కించి వారలతోఁ గల్యాణమంటపాభ్యాశంబుఁ జేరి వస్త్రాభరణగంధమాల్యమధుపర్కాదికన్యాదానోచితవరార్చామంగళవస్తువులఁ జెంతనిడుకొని సోదకకనకకలశంబులతో నాల్గుబంగారుపళ్లెరంబులును వరోపవేశనా ర్థంబుగా ననర్ఘ్యమణిఘృణిజాలలలితంబులైన నాల్గుభద్రాసనంబులు దెప్పించి వరాగ తిం గోరుచున్నంత వసిష్ఠుం జేరంచి యిట్లనియె. 52

ఉ. దానము దాతృహీనమను ♦ ధర్మముచే భవదాజ్ఞయైనచో
దానునుఁ బుత్రి లిత్త్రము ♦ దంబున రానయి యుండి యాజి నీ
యానముఁ గోరుచుండె నన ♦ నాతఁడను న్మునివర్య మీరు నే
నాన యొసంగువాఁడనె భ ♦ ళా యిదియంతయు మీదికాదొకో. 53

వ. కావున నీశుభకార్యభారంబు నీవును గౌతమసుతుండును వహించి నాయెడ దయయుంచి నెరవేర్పవలయు నాగృహంబు మీగృహంబు గాదే? యనుమాన మేల భవదాజ్ఞ కె దురుజూచుచు నేనేయుంటిఁగాన వేగవిచ్చేయుఁడని దశరథునితో విన్నవింపుఁడన నేగి వసిష్ఠుండు రేనిం జూచి యట జనకుండు సపుత్రికుఁడై వెన నీరాకనిరీక్షించుచుం డె వేగంబుగాఁ జనవలయు ననిన సంతసించి బయలు వెడలుతరి. 54

సీ. మేరువుం గలఁగించి ♦ మిక్కుటంబుగ నగల్, జేసి యీరాకయుఁడై ♦ బాసినారో
సప్తవార్ధుల రత్న ♦ సంఘము న్మ్రత్తెము, దెచ్చి యీనగలఁ ♦ గూర్చినారో
యనఁగ నాల్గుగజంబు ♦ లను భూషితములుగాఁ, జేసి యారోహింప ♦ జెంత నిలుప
వాలవ్యజనపాణి ♦ భటులు సేవయొనర్ప, వందిమాగధులు [illegible] ♦ వాగ మొసఁగ

తే. భటులచేతుల నూతగాఁ ♦ బట్టికొనుచు, వేదనా [illegible] ♦ [illegible]
లలరుచుండఁగ భటులతో ♦ నలరి కదరి, [illegible] ♦ నతులు మెఱయ

శా. భేరీమర్దళశంఖకాహళలస ◆ ద్వేణ్వాదివాద్యధ్వను
ల్బారావారచలత్తరంగజనిత ◆ ధ్వానంబును న్మించి ది
గ్వారాంతాద్రిగుహాప్రతిధ్వనిజని ◆ ప్రాధాన్యహేతూక్తి కా
ధారంబై తగి యెల్లవారికి ముదా ◆ ధానంబులై భాసిలన్. 56

చ. శ్రుతులను మేళగించి బహు ◆ రుచ్యపదంబులు తాళయుక్తి నా
తతతతసంగతింగను వి ◆ ధంబునఁ బాడుచు వారకాంత లం
చితగతి దేశికాదిబహు ◆ నృత్యముఁ జేయుచు హస్తవైఖరీ
గతులను జూపు చొక్కి యెడఁ ◆ గౌతుక మందుచు మెల్లగాఁ జనన్. 57

సీ. ఒకచెంతఁ జాతురం ◆ గికసైనికులు బర్వ, యానందచిత్తులై ◆ యరుగుచుండ
నొకచెంత నాశ్విక ◆ ప్రకరంబు ప్రేరేపఁ, బటుహయంబులు హుటా ◆ హుటిగనడువ
నొకచెంత బంధురా ◆ జకదంబయుతములౌ, యరదంపు బారులు ◆ నరుగుచుండ
నొకచోట వందులు ◆ త్సుకతఁ జెందియనంత, సాహోనినాదముల్ ◆ సలుపుచుండ
మంగళద్రవ్యపరిపూర్ణ ◆ మహితకనక, పాత్రలను బూని మదిలోనఁ ◆ బ్రమదమంది
దాసదాసీజనంబు లం ◆ తటను జెలఁగ, బెండ్లికూరేగసాగి ర ◆ ప్పెండ్లివారు. 58

తే. రామచంద్రుని సేవింప ◆ గ్రహగణంబు, తారకావళి యీరీతిఁ ◆ జేరె ననఁగఁ
జెన్నుమీరుచుఁ బగలుగాఁ ◆ జేయుచుండి, భటకరోద్ధృతమణిదీప ◆ పఙ్క్తి దనరె 59

వ. ఇట్లనంతవైభవోపేతులై సకలజనంబులతోఁ గూడి రామాదులు గజారూఢులై రాజమార్గంబున బయలుదేర నెడ నెల్లపురంధ్రులు కవాటములకడ నిల్చి కర్పూరహారతులిచ్చిచూచి యానందించి రంతఁ గొందరు సుందరులు నిజసౌధాగ్రంబుల గుంపులుగాఁగూడి రామచంద్రునిఁ జూచి పుష్పంబులు జల్లి యొకరితో నొకరి ట్లనుకొనఁదొడంగి రెట్లన. 60

సీ. ఈతఁడా? తాటక ◆ నెదిరించి యొకకోలఁ. జావ నేసినయట్టి ◆ భూవరుండు
ఈతఁడా? సాహస ◆ మీరబాణముచేత, మారీచు గెంటిన ◆ సారభుజుఁడు
ఈతఁడా? యొకబాణ ◆ మేసియుల్లసుబాహుఁ, బొలియింపఁజేసిన ◆ పురుషవర్యు
డీతఁడా? యాతాప ◆ సేశ్వరుండగు గాధి, సుతుజన్న మేలిన ◆ శూరతముఁడు
యీతఁడా? పాదరేణువు. చేత నహహా, రాతి నాతిగఁ జేసిన ◆ రమ్యగుణుఁడు
వింతలుగనమ్మ యీరాము ◆ విభునిచర్య, లేమి చెప్పఁగవచ్చునో ◆ యింతులార. 61

చ. సకలమహీశులెత్తుటకుఁ • జాలకయున్న మహేశచాపమీ
ప్రకటబలాఢ్యుఁ డొక్కఁడగు • పాణినిఁ దా నెగయించి పట్టి వే
గొకటను నారి నెక్కిడి మ • హోగ్రతరంబుగ దీటి దానిమ
ధ్యకు విఱుగంగఁ జేసెనఁట • హా యితఁ డెంతటివాఁడో కోమలీ. 62

సీ. పూలు గ్రుచ్చుచు నేను • మూర్ఛ జెందితినమ్మ, తలద్రువ్వికొనుచు నే • నిలఁబడితిని
బట్ట గట్టుచు నేను • బరవశ నైతినా, యుయ్యాలలోఁ బండి • యులికిపడితి
నాభర్తతో నేను • నవ్వులాటల నుండి, పతిఁ గౌఁగలించితి • భయముఁ జెంది
వేల్పుఁ బూజించుచే • వేల్పెక్కిన విధంబు, నిశ్చలత్వముఁ జెంది • నిల్చియుంటి.
తే. చేతిపాత్రను విడచితిఁ • జెలియ నేను, బధిర మొడగాను సకియ యి • ప్పటికి నాథ
రాముఁ డానాఁడు విఱచిన • భీమచాప, పటపటాత్కారపూర్వశ • బ్దంబువలన. 63

ఉ. అమ్మక చెల్ల యీతనిమ • హత్త్వము లోనఁ దలంచి చూడఁగా
నిమ్మహి సాటిలే దలఁగ • మేనుఁడు సాటియనంగఁ జెల్లు స
త్యమ్ముగ సీతకుం దగిన • యీతఁడు మున్నగు పుట్టువందు సీ
తమ్మ యొనర్చినట్టి సుకృ • తమ్మది జెప్పనశమ్మె బమ్మకున్. 64

క. బంగారుపూలచేఁ బూజం గావించెను నిజంబు • సర్వేశ్వరు సీ
తాంగన గావున నేఁడీ, ట్లంగజసమరూపుఁ డబ్బె • నామెకు భళిరే. 65

ఉ. కన్నులు గాంచితే ధవళ • కంజముల న్నగణించునమ్మ యా
చెన్నగు మోముజూడు మల • శీతకరు న్మఱుపింపదే భళా
యున్నియు నేల నేలపయి • నీగతి రూపముఁ జెందినట్టి యా
వెన్నుఁడె యీతఁ డన్న నర • వేషమునైనను భేద మున్నదే. 66

సీ. సుందరి యీరాము • సుతునిఁగాఁ గనుటకుఁ, గౌసల్య యేనోముఁ • జేసెనొక్కొ
యీతనిముఖము మెప్ప • వీక్షింప సాకేత, సతు లేమిపుణ్యంబు • సల్పిరొక్కొ
యితని పాదాబ్జసం • గతిఁ జెందఁ గోసల, జనపదం బేనోము • సల్పెనొక్కొ
యితని నేఁడిక్కడ • వీక్షించుటకు మన, మేమిపుణ్యముఁ జేసి • నారొ మున్ను
కన్నులున్నందులకు వాని • కఱవు దీర, సీతకతమున శ్రీరామ • శీతకిరణుఁ
గాంచినామమ్మ శ్రీరాఘుఁ • గాంచినటుల, సఫలమయ్యెను జన్మంబు • సకియలార.
ఉ. ఈతనిఁ జూచినంత మన • కిట్టిముదంబు లభించెనన్న సీ
భూతలనాథపుత్రుఁ డిఁక • భూసుతఁ బెండ్లియైన [illegible]

సీతకుఁ గల్గు సంతసము ♦ జెప్పఁగ శక్యమె భారతీశుఁడౌ
ధాతకు నాసహస్రముఖు ♦ ధార్యమహీశకైనఁ దలంపఁ గోమలీ. 68

వ. నేను మనసీతమ్మ రాముశిరంబుపై సేస లెత్తితినో చూడ నేగెదను మనను నేటికి సీతాకల్యాణమహోత్సవంబుఁ జూడఁగల్గె ననుచు నొకరితో నొకరు దెల్పుకొనుచు సంతసించుచుండ రామాదివరులు, ముదరలిపోయి మంగళాలంకృతంబైన జనకరాజమందిరద్వారంబు చెంత నేనుంగులనుండి ఘటకరావలంబనులై డిగ్గి నిల్చునంత. 69

తే. దాసదాసీజనంబు లు ♦ త్సాహ మొంది, జనకునానతిఁ దమరొంది ♦ కనకపాత్ర
లందు నారతు లుంచి పా ♦ ద్యంబు చేత, గౌతమేయాదివరులకుఁ ♦ గాళ్లు గడిగి.

చ. అసమశరాంబకంబు లన ♦ నాఢ్యశరీరవిలాస మేర్పడ
న్మృదుసుమసిన్వు మోములను ♦ బొల్పెసలారఁగ దాసికాజను
ల్పసగలజాతిరూపమయ ♦ పాత్రలఁ బట్టి నివాళు లిచ్చినం
బసదన మాపడఁతుల క ♦ పారత నిచ్చి వరుల్ గ్రమంబుగాన్. 71

వ. కన్యాగృహప్రవేశసమయోచితమంత్రసూక్తంబు లుచ్చరించుచు వసిష్ఠాదులు ముందునడువ నిరుగెలంకుల భటులు వీచోపులిడ నాకల్యాణవేదికాప్రాంతప్రసారితధవళాంబరమార్గంబున మెల్ల మెల్లన నడుగులిడుచు రామాదివరచతుష్టయంబు హరిసాలోక్యాదిముక్తిచతుష్టయంబో యనఁ జనకరాజు చెంత కేగెడి విధంబునఁ జని బహుపటవితానభాసురంబును లలితమాతపల్లవాశితోరణాలంకృతంబును రంభాస్తంభాలంకృతంబును సుమమాలికాజాలకంబును సుగంధధవళధూపితంబును మణిదీపికావిరాజితంబును మంగళవాద్యనాదితంబును శ్రుతినాదసంకులంబును సర్వజనపరివృతంబు నైనకల్యాణవేదికఁ జేరి భద్రాసనంబులఁ బ్రాఙ్ముఖులై కూర్చుండి రంత. 72

సీతాకల్యాణము.

తే. జనకుఁ డానందమును జెంది ♦ సర్వబంధు, జనుల మునులను బూజించి ♦ మునులయాన
నలశతానందుతోఁ గూడి ♦ యపుడు దేశ, కాలముల నుచ్చరించి సం ♦ కల్పమొంది

ఉ. రాముని పాదపద్మములు ♦ రమ్యసువర్ణపుపాత్రి నుంచి యే
నీమముతోడ నాత్మసతి ♦ నీరము వోయ విధిప్రకారతం
దా గుద మందుచుం గడగి ♦ తత్పదతోయముఁ దాను భార్యయుం
బ్రేమ శిరంబుపైఁ గొనిరి ♦ విష్ణుపదీజలమంచు భక్తితోన్. 74

వ. ఇట్లు వచ్చిన వసిష్ఠాదిమునులకు మధుపర్కవస్త్రాభరణగంధమాల్యయజ్ఞోపవీతంబు లిచ్చి విధ్యుక్త ప్రకారంబునం బూజించి మఱియును. 75

ఉ. కన్యక [illegible] లాజ జేసి శ్రుతులం • బూర్ణంబుగాఁ బల్కె శ్రీ జన్యాధీశ్వరుఁడో విదేహుఁడు మహోత్సాహంబునం “ భూమిజా కన్యం [illegible] దామి రామ ” యనుచుం • గన్యాకరంబు [illegible] గన్యాదానము జేసె రాముని [illegible] • రాచంద్రదవక్త్ర్రి న్నుతెన్. 76

వ. మఱియుం దక్కిన లక్ష్మణభరతశత్రుఘ్నులకుఁ గ్రమంబుగానూర్మిళామాండవీశ్రుతకీర్తులను యథోచితంబుగ దానంబులుజేసి జనకుం డవ్వారలం జూచి యిట్లనియె. 77

క. రాముఁడ! లక్ష్మణ! భరతా!, [illegible] లింక • సతులకరంబుల్ [illegible] శ్రీయాని నేలుచున్న • శ్రీహరివోలెన్. 78

తే. మీరు ధర్మ[illegible] • [illegible], పితృమాత్రము [illegible] • మీరవు [illegible] మీరమంచ [illegible] • [illegible] లుచ్చ, తెరముగా బల్కె రాసభా • [illegible] లలర.

వ. అంతె జనకుండు భూసురుల కనేకదానంబులుజేసి తదాశీర్వచనంబులం బొంది తాను ను సభికుఁడై యుండె. 80

సీ. అంత వసిష్ఠుండు • నా దంపతుల మధ్య, గమనీయమా దిగ • సకరణి నుంచి సుముహూర్తకాలంబుఁ • జూచి గాధిజముఖ్యమునులగూనతిఁగొందు • ముదముగదుర మంగళసూక్తము • ల్మంజుధ్వనులఁ బల్కి, సగుడజీరకము లా • దంపతులకు నొసఁగి యన్యోన్యంబు • నుత్తమాంగముల్పై, ధరియింపఁగా జేయు • తరిని మాను.

తే. లకుతిలు [illegible] • [illegible] దీవించి రట్టిబా • యాపతులకు గురుఁడు [illegible] దీవన లాత్మలోఁ • బ్రమద మంది.

ఉ. అంతట రాముఁ [illegible] • [illegible] [illegible] • [illegible] [illegible] • [illegible] [illegible] • [illegible]. 82

ఉ. అంతన [illegible] • [illegible] [illegible] • [illegible]

మంత్రము నుచ్చరింపఁగ న ♦ మందముదంబునఁ జూచిచూచి య
త్యంతవిలాసముం గని భృ ♦ శాయని రాముఁడు మెచ్చె జానకిన్. 83

వ. ఇట్లు సీతారాము లన్యోన్యముఖావలోకనంబు జెందినను ప్రసన్నస్వాంతకుతూహలమానసులై యుండు నెడ గురుండు ముక్తాఫలమిళితంబులైన తలఁబ్రాలు వధూవరులదోసిటం బోసి తన్మంత్రంబు లుచ్చరించుచుఁ బరస్పరోత్తమాంగంబుల ముమ్మా రారోపణంబులు జేయించి పిదప యథేచ్ఛగా నన్యోన్యమస్తకంబుల నిడుకొన ననుజ్ఞనీయ రామచంద్రుండు భళిరే యీయక్షతారోపణం బతిసంతోషప్రదం బింతిని బహువారంబులఁ గననయ్యె నని తదీక్షాకుతూహలుండై యనేకవారంబుల కుంకుమతుల నక్షతలు దోసిట నల్పంబుగాఁ గొనుచుఁ దదారోపణమిషచే సీతావిలాసంబు జూచుచు ముదంబు జెందియుండె నంత. 84

చ. గురుఁ డుపవీతి ♦ హోత్రవిధి ♦ కోవిదుఁడై రఘురాముతోడ స
త్వరముగ హోమతంత్రము య ♦ థావిధి జేసి తదర్హమంత్రముల్
పరమముదంబునం బలుకఁ ♦ బార్థివసూనుఁడు నగ్ని నాహుతు
ల్వరుస నొసంగుచుండె గురు ♦ వర్యునియానతి దేవతృప్తిగాన్. 85

వ. ఇట్టుల రామచంద్రుం డగ్ని నాహుతు లిడుచు నొకమా రాహుతినిడి వెండియు నాహుతి నిడుటకు గురుండు మంత్రంబు నుడువుతరి సీతం గనుట కిదితరియని తదీక్షాకుతూహలియై హోమధూమవ్యాప్తికై తవంబునఁ దనమోము వామభాగంబునకేత్రిప్పుచు సఫలీకృతాత్మాభిలాషుండై యుండ భూజాతయు సమానానురాగయగుటఁ దానును దత్కైతవంబునఁ దనమోము దక్షిణంబునకుఁ ద్రిప్పి రామునిం జూచుచుండు నిట్లిరువురు నానందచిత్తులై యుండ గురుండు హోమవిధిం బరిసమాప్తినొందించి యగ్నికి వధూవరులచేఁ బ్రదక్షిణనమస్కారంబులుజేయించి వివాహవిధిం బూర్ణంబు గావించి దీక్షాదివసంబులుగడుప రామాదులు సగురుబంధుజనులతో జనకునిగృహంబున రసవదన్నంబు లనుభవించి సదారులై యయోధ్యాపురీజిగమిషులై సీతాదికాంతలకరంబులు పట్టికొని యుపకార్యలఁజేరి యారేయిఁ గడపిరంత మరునాడు. 86

తే. కుశికసూనుఁడు దశరథ ♦ క్షోణిభర్తఁ, గాంచి దీవించి యిట్లనె ♦ నంచితోక్తి
రాముఁ నాకీయవెఱచితి ♦ రాజచంద్ర, యిదిగో నీపుత్రులకులోప ♦ మేమి యయ్యె.

చ. రవికులసార్వభౌమ రఘు ♦ రామకటాక్షముచేత నాతపం
బవిరళసిద్ధిఁ జెందె నిఁక ♦ నాత్మజయుక్తముగా సుఖింపు మీ

నిపముగలట్టి గుబ్బలికి ♦ నేగెదనంచు విదేహభూపరా
ఘువులయనుజ్ఞఁ జెంది చనెఁ ♦ గౌశికుఁ డుత్తరి మోద మొందుచున్. 88

తే. ఆజి యంతట జనకుని ♦ యాజ్ఞఁ జెంది, యాత్మపురమున కేఁగఁ దలఁచి ♦ [illegible]
రథగజాశ్వాదిసహితుఁడై ♦ రఘుపగతిని, సకలపరివారములతోడ ♦ సాగుతెరిని. 89

వ. జనకుఁడు సుతలకును జామాతలకును మణిభూషణంబులు జిత్రచేలంబులు రథగజా
శ్వాదులు దాసదాసీజనంబు లసంఖ్యాకంబుగా నరణం బొసంగి జామాతలం గని యిట్లనియె

ఆ. వె. సుగుణులార నాదు ♦ సుతలు ముగ్ధలుసుండి, పనులయెడల లోటు ♦ వడసియున్న
గరుణఁజూచి వీరిఁ ♦ గావఁగవలెఁజుడీ, యంచు సుతల వారి ♦ కప్పగించె. 91

వ. అంత సీతాదికాంతలు జననీజనకులకు నమస్కరించిన దీవించి యంత జనకభార్య తక్కి
నసుతలు వినుచుండ సీతతో నిట్లనియె. 92

క. అమ్మా; ధవుని నిరంతర మమ్మాధవుఁ డంచుఁ దలఁచి ♦ యర్చింపవలెం
జుమ్మా కొమ్మల కిభువి, నిమ్మహిఁ జరింప సౌఖ్య ♦ మీ యనుఁజుమ్మా. 93

చ. పతి నియమించు కార్యములు ♦ భావమునం దతిభక్తితోడ సం
గతములు జేయుచుం బతికిఁ ♦ గౌతుక మేర్పడ సస్మితాస్యవై
యతివినయంపు వాక్యముల ♦ నాడుచుఁ గప్ప డతండు నల్గినం
బతిపయిఁ గోప మొందక తగ ♦ మంగళ నింతికి మేలు జానకీ. 94

తే. పతికి నొకవేళఁ బలువురు ♦ పడఁతు లున్న, వారిఁ జెల్లెళ్ళగాఁ జూడ ♦ వలెనుగాని
వారిఁగని కోపమొంది నీ ♦ వతితనంపు, మాటలాడుట తగదుసూ ♦ మానవతికి. 95

మ. ధవుకన్న న్మును దా బసాపకుట సం ♦ ధ్యావేళ నిద్రించుటల్
ధవుకన్న న్మును రేయి నిద్రిలుటయుం ♦ దా ముందు మేల్కాంచకుం
ట విభుం డేపురికైన నేగుతరి నం ♦ దంబంచు భూషించుకొం
ట వరస్త్రీలకుఁ బాపహేతువులు నిం ♦ దాదాయకంబుల్ సుమా. 96

తే. అత్తమామల కెప్పుడు ♦ బత్తితోడ, సేవ సేయంగవలెఁ జుమ్మ ♦ భావ మలర
దానధర్మంబులను జేయు ♦ తరిని ధవుని,యనుమతినిఁ జేయుఁగా నొప్పు ♦ సతివలకును.

క, యాత్మవనాంవలఁ జూచినఁ, బ్రీతింగొని వారితోడఁ ♦ బ్రియము మాడుటయే
నీతి యగుఁగాని కూడని, మాతలతో వైర మొందఁ ♦ గూడదు సతికిన్, 98

సీ. పరపూరుషులతోడఁ ♦ బలుకఁ బాడఁగరాదు, పరగేహములఁ గేగఁ బాడిగాదు
పతికడ నవ్వంగ ♦ వలసియున్నను జిన్న, నవ్వుగాఁ గెకరింపు ♦ నవ్వు దగదు
చెడిపెకోమలులతోఁ ♦ జెల్మి సేయఁగరాదు, బావలచెంత ని ♦ ల్వంగఁ దగదు
ప్రియున కన్నము దానె ♦ పెట్టంగవలెఁ గాని, దాసిచేఁ బెట్టింపఁ ♦ దగదు పెద్ద.
తే. లేగు దెంచిన శయ్యపై ♦ కెక్కఁ రాదు, సిరులు గలిగిన గర్వంబుఁ ♦ జెందరాదు
అంగహీనులఁ జూచి న ♦ వ్వంగరాదు, దీనులను గాంచి యెప్పుడుఁ ♦ దిట్టరాదు. 99
తే. ఇట్టి సుగుణంబులే యుండు ♦ నట్టి సతికి, నైహికాముష్మికఫలంబు ♦ లబ్బు సాధ్వి
యని యశంబును గాంచును ♦ జనకకులము, బతికులం బుద్ధరించు నా ♦ పడఁతిమిన్న.
వ. కావున యుక్తపరిచారంబున సంచరింపు డని చెప్పి దీవించి వారలనంపిన జనకుండు
గొంతదవ్వు సాగనంప దశరథుండు కొడుకులతోఁ గోడండ్రతో బయలువెడలి పో
వుతఱి మధ్యమార్గంబున. 101
చ. కుపథ మావరించుచు మ ♦ హోగ్రరుతంబుల తోడఁ బైపయిం
గనుభయదప్రకారమునఁ ♦ గౌశికముఖ్యవిహంగసంఘముల్
సుడివడిపాటుతోఁ దిరుగఁ ♦ జొచ్చె మృగాళియు మాఱి మత్తఱి
న్నడచెఁ బ్రదక్షిణాకృతి న ♦ నంతము దావహసూచకంబులై. 102
ఉ. అంతట నాజి భీతిఁగొని ♦ యాత్మపురోహితుఁ జూచి యిట్లనెన్
శాంత యిదేమి దుష్టశకు ♦ నంబు గనంబడె నేమిసేతు నా
స్వాంత మనంతసాధ్వసని ♦ శాంతతఁ జెందెను దీననేఁడు దు
ద్భ్రాంతదురంతదుఃఖ మిటు ♦ రానయి యున్నదొ నాకు నక్కటా?. 103
వ. అనిన గురుండు శకునరుతమృగగతులఁ గాంచి తదనాగతఫలంబు లూహించి యిట్ల
మ దశరథా! శకునంబులు ఘోరధ్వనులు సేయుచున్నవి గాన మనకెక్కఁడ నల్పంబు
గా భయంబొకటి గల్గుగాని మృగంబులు బ్రదక్షిణంబుగాఁ జనుచున్నవి గానఁ బిద
ప సుఖంబె చేకూరు విచారింపక ధీరుండవై యుండుమని తాను దుశ్శకునదోషపరిహా
రసూక్తంబు లుచ్చరించుచుండె నంత నయ్యెడ. 104
సీ. పెనుగాలితోడనే ♦ బెందూళి చెలరేఁగి, కడల నాకసమును ♦ గప్పుచుండె
దిశలఁ గావిరి గప్పె ♦ దినకరరుచి మాసె, నుడుగణంబులు భూమి ♦ నుట్టిపడియెఁ
గుంకటివేళ్లతోఁ ♦ గుజములు భువిఁ గూలెఁ, జీకాకుఁ జెందెను ♦ లోక మెల్లఁ
బ్రళయమో యనిజనుల్ ♦ భ్రాంతిఁ జెందఁగనయ్యె, నిలయెల్లఁ జలియించె ♦ జలధికలఁగె

తే. పరశురాముని మానసంబంతఁ • దల్లడిల్లె, సైనికులకెల్ల ధైర్యంబు • సన్నమయ్యె
వాజివారణసంఘంబు • వసుధ మొగ్గె, వీరులే యత్తెరినిఁ జాల • భీరులైరి. 105

వ. భగ్నోత్పాతంబులు బొడమినపిదపఁ దత్పురోభాగంబున. 106

సీ. పరశుధారాభైరవకృతిఁ • బటురోషమూర్తియై, కోపాగ్నిజ్వాలా • తులు చెలంగ
గిరినుండి కరిఁ గాంచి • పరతెంచు హరిమాడ్కి, నరభసగమనంబు • బరిఢవిల్ల
వాలుగోల హరిచాప • మలయుచుండఁగను దా, పలుకేల గడగ్రిగో • డ్డలి చెలంగ
సారమ్ముటంచును బెద్ద • హుంకారములతోడఁ, బల్లగిటుచు ఘోర • భంగి దనర
భూసురామలవంశసం • భూతుఁడైన, నధికతామసగుణయుక్తుఁ • డౌట నఖిల
భూమిపాలకమనోభ్రాంత • సు • (భ్రాంతుఁడైన, రాముఁ డత్తరిఁ దోఁచె శ్రీ • రాముఁ గనఁగ

వ. ఇట్లేగుదెంచినపరశురాముని గని యుండిరు భీతులై చిత్రింబులట్లఁ గొంతదడవుండి
పిదపఁ దమయొడళ్లు గడగడవణంక నాతనిం జూడవెఱచి నిమీలితనేత్రులై యుం
డి రంతఁ బజ్జగుణుండు భయభ్రాంతులతో వేవేగ నర్ఘ్యపాద్యాగులు దండని భటులకొ
ననిడి చేతులు మొగిడించి జామదగ్న్యునకిఁ బ్రణిభవంబున నమస్కరించి రామా?
పాద్యాదికంబు గ్రహించి సపుత్రకుఁడనైనన న్ననుగ్రహింపుమని వేడుకొనుచు దో
సిలిఁబట్టె పార్శ్వంబున నుండెనంత. 108

తే. భయంతలేశుఁ డొసంగిన • పూజఁ గొనక, యాతనిం గాంచకే తాను • నతిరయమున
గదిసిఁగని వేగఁ బోవు సిం • గంబుకరణి, రామచంద్రుని దెసకేగె • రాముఁడపుడు

మ. అటు లేతెంచిన జామదగ్న్యుఁ గని సీ • తాధీశ్వరుం డత్తరి
న్నిటలన్యస్తకరాంబుజాంజలియునై • నేరాముఁడ న్మ్రొక్కెదం
బటుదోస్సార వినిర్జితాఖిలమదో • న్మత్తావనీనాయకా
నిటలాక్షోపమసార భూమిసుర మా • నీందోత్తమా భార్గవా. 110

వ. అని నమస్కరించిన రామచంద్రునిఁ జూచి దీవింపక తనసర్వస్వంబు నూరక యప
హరించినవానింగని కోపించురీతిఁ గోపించి కౌశిక దూర్వాసులకైన శిష్యులే యనం
దగి హుంకరించుచు నాసాపుటోష్ఠంబు లదర భ్రుకుటిఘటనాభీకరంబగు నిశ్వాసం
బు గదురఁ గన్గవను రోషస్ఫులింగంబులు రాల్పుచుం [illegible]

శా. ఔరా? క్షత్త్రియడింభకా మహనుభా • [illegible]
గౌరీనాయకుచాప మేలవిఱిచెఁ గం • గాఁ [illegible]

స్వారాధ్యుండ నటంచు నీకు మదిలో ♦ జన్మించెనే గర్వముల్
శూరాగ్రిణ్యుఁడు జామదగ్న్యుఁ గలఁడం ♦ చున్నీవు నాలింపవో?. 112

ఉ. భీమకుఠారసాధనుఁడు ♦ విష్ణుధనుర్ధరుఁ డీశశిష్యుఁడు
క్ష్మాభిధవావళీవనద ♦ వుంశు భృగూత్తమవంశజాతుఁడౌ
రాముఁ డొకండు భూమిపులఁ ♦ బ్రాణములోఁ దిరుగాఁడుచుండ నే
రాముఁడ నంచనంగ భళి ♦ రా మది నీకు భయంబు లేదొకో.

తే. శివునిచాపంబు విఱచిన ♦ శివుని శిష్యుఁ, డైన భార్గవుచే నేమి ♦ యార్తి యగునో
యని భయం బిందుకైన లేఁ ♦ గొనక భళిర, యెంతసాహసి వైతివి ♦ నృపతిడింభ.

తే. ఏను మనుభూవరాళి ము ♦ య్యేడుమార్లు, నెమకిబోలియించివారి శో ♦ ణితముచేత
నేనుమశువులు జేసిన ♦ యితిహ నీవు, వినఁగలేదాయెఁ గాబోలు ♦ వింతదోప. 115

శా. భూనాథార్భక చాపభంగమున సం ♦ పూర్ణాభిమానంబు నీ
లోనం గల్గెనటంచుఁ జూచి యిటు నా ♦ లోకాతిదోశ్శక్తి నీ
మానంబున్ హరియింప వచ్చితిఁ జుమా ♦ క్ష్మాపాల నీసారముం
గానంగావలె మున్ను బిమ్మట నినుం ♦ గాఱించి చెండాడెదన్. 116

తే. చివికిపోయిన యీమహా ♦ శివుని విల్లు, విఱచుటది గొప్పయే యెక్కు ♦ వెట్టనైన.
నబ్బురంబేమి యద్దాన ♦ నుబ్బఁ దగునె. యోరి కానిమ్ము నీయుబ్బు ♦ నడఁతునిపుడు.

వ. ఇదిగో నాచేతిది హరిచాపం బిదియు నదియు మున్ను హరిహరబలజిజ్ఞాసులైన సురలచేఁ జేయింపఁబడిన వది జనకకులంబుఁ జేరి తదుద్ధరణశక్తులు లేమిం జేసి చివికియుండెనుగాని యీచాపం బస్మద్వంశంబుఁ జేరి నాచేధరింపఁబడి నాటనుండియు బహురాజరణంబులఁ జేవలుదీరియుండె దీని నెక్కిడిన బలశాలివని నీతో దురం బపుడు చేతునని కయ్యంబునకుఁ గాలుద్రువ్వుచున్నంత దశరథుండు గడగడవడంకుచు జామదగ్న్యు కెఱఁగి దీనుండై యిట్లనియె. 118

క. రామా భృగుకులనీరధి, సోమా మారాముఁ గరుణఁ ♦ జూడుము నేఁడే
భూమిజఁగొని పురి కేగెను, కోమలదేహుండుఁ బెండ్లి ♦ కొమరుఁడు సుమ్మా. 119

ఉ. శాంతగుణప్రధానమగు ♦ సత్కులమందు జనించినాఁడు క్ష్మా
కాంతులఁ జంప రోషమునుఁ ♦ గైకొని తద్వ్యథఁ దీర్చియు న్మహో

[illegible] నాపుకద • శాబకుఁ డీతనిఁజూచి వెండియుఁన్
[illegible] కృథంగొనుట • వాయమె నీకిది భూసురాగ్రిణీ 120

[illegible] చుగిలిమదున్న నాతని నుఖవులఁ బెడచెవులఁబెట్టి యాతనిఁ దప్పించుకొని [illegible] రాగూనా ? నీవెడఁగుజోతల కేనుశాంతింపనుజూమా ? రాజమ [illegible] జూమా ? యనిన రామచంద్రుం డిట్లనియె. 121

[illegible] • నిలఁబడి నీకుఁన్
[illegible] నన్ను నీవు • [illegible] తగవే ? 122

తే. [illegible] • [illegible] సన్నిధిఁ • బోవు తరిని
[illegible] • [illegible], [illegible] నైజమిదిసుమ్మ • రామనమ్ము

ఉ. [illegible] • [illegible] యట్టి యా
[illegible] • [illegible] గన్మిచేఁ
[illegible] • [illegible] గాని భార్గవా
[illegible] • [illegible] రాఘవుల్. 124

వ. [illegible] నగ్ని నాజ్యంబిడిన ట్లారామవాక్యంబుల కత్యంత క్రోధంబుఁ [illegible] నియె. 125

తే. [illegible] • నాత్మయందుఁ, గలదొకో నీకు రాజులే • బిలువఁజనెదొ [illegible] నీకులే • లేరటంచు, వారిదయఁజూచి విడచితే • వీరమాని. 126

ఉ. [illegible] నీస్వపత్నియును • మాద్విజధర్మముగూడ నాజిలోఁ
[illegible] వేగఁ దినఁ • గల్గినదాని చవిం బ్రశంస గా
[illegible] యూరకొన • విప్రు లశూరులటంచు ఓండ్లు దా
[illegible] నన్నుఁబోలు ద్విజుఁ • డెకడ్డ నుండమి రాజకీటకా. 127

తే. [illegible] లు • భూపమదము, నడచుచుండంగవలెఁగాక • యడఁపనున్న
బ్రాహ్మణులచేత నహుషుని • పగిది వార, లందలంబుల మోయింప • రా మదించి

వ. [illegible] నీశరాసనం బెక్కువెట్టుమన రాముండు శాంతుండుగావునఁ జిరునవ్వు నవ్వు [illegible] గామా ? నానుడు లన్యంబుగా నన్వయించుకొంటివి వ్యంగ్యార్థప్రధానుండవై [illegible] యుండాక నేననఁగూడదుగాని రణపరాయణుండవొటఁ గాబోలు హారెంగిత [illegible] నీయందల్పంబుగాఁ దోఁచె లేకున్నఁ బెండ్లికై పసపుపుట్టములతో నింటి

కేఁగుచు మునివని నీకు జోతలిడ సాభావంబెన్నక దీవింపక పురాతనమదమత్తరా
జన్యగాథల నేల ప్రోవ్వ దిపుడైన నాకుదీవన లిచ్చి యాజ్ఞాపత్త్రిణియునుంగాక. 129

ఉ. పాలుటలనిందచే నహుష ♦ పార్థివుఁ డాపదఁ జెందె నాయమా
ఘోరమణోపమానమద ♦ భూపులఁ బట్టఁగ వచ్చుగా కిలం
బాలులయందు భక్తిగల ♦ వారలు మాత్రము లేరె పార్థివుల్
వారలు వీరలంచొక వి ♦ భాగము సేయక తిట్టవచ్చునే 130

తే. నీకు ధర్మంబు దెలసిన ♦ నేలవేల్ప, హైహయులుమాత్రమే నీకు ♦ ద్రోహులైన
వారిఁ జెండాడవలెఁ గాక ♦ వసుధనెల్ల, రాజులను జంపనేమిధ ♦ ర్మంబొ చెపుమ.

ఉ. వింటిని నీప్రతాప మతి ♦ వీరుఁడ నైతివిగాని నాడు నా
వంటి నృపాలుఁ డొక్కరుఁడుఁ ♦ బాల్పడకుండుటఁ జేసి యెల్లరం
గెంటి వధించినా విక ను ♦ గేశవచాపము దెమ్ము దీన నా
బంటుతనంబుఁ జూపెదను ♦ బాడబవంశపయోధిచంద్రమా. 132

వ. అని తచ్ఛరాసంబుఁగొని దానితోఁగూడఁ దద్భృగురామునిష్ఠంబైన వైష్ణవతేజంబుఁ
గూడ నాకర్షించి తనలోఁ నుంచుకొని నారిసారించి యొకకోల గీలించి యాకర్ణాంతం
బుగా నాకర్షించి భార్గవునిఁగని రామచంద్రుం డిట్లనియె 133

తే. ఇదిగో నీకార్ముకంబు నే ♦ నెక్కుపెట్టి, బాణమొక్కటి సంధించి ♦ పట్టియుంటి
దీన నీగర్వ మంతయుఁ ♦ దీర్తు నిపుడు, నిలుకడనుఁ జెందియుండుమా ♦ నేలవేల్ప.

చ. కడచనఁ జేయఁగాఁ దగును ♦ గాని నిను న్మదిఁ గొంతసైచితిం
బుడమిని వేల్పవౌటను న ♦ మోఘశరం బిదిగాన దీన నీ
యడుగులు ద్రుంచి కోలకు మ ♦ హాబలి యిచ్చెదఁ జూడుమంచు రా
ముఁడు వలుకం భయంబుఁగొని ♦ భూసురుఁడౌ భృగురాముఁ డత్తరిన్. 135

వ. విష్ణుతేజోహరణంబునఁ గేవలసాత్త్వికుండై యుద్యోగముద్రనపహరించిన పిదపనం
తకుమున్ను రాజసతామసంబుల నెంతవారినైన లెక్కఁగొనకయుండి క్రిందుమీఁదుం
గానని కన్నులకుఁ బూర్వస్థితిఁగూర్చి యున్నదియున్నది యను తెలివిగలిగి శాంతుండై వెం
డియు రాజానుగ్రహంబుఁ గోరుకొనుచున్న యుద్యోగిచందంబునఁ బరశురాముఁడు
శ్రీరామునిఁ బరంధామునిఁగాఁ దెలిసికొని మార్తాండకిరణముల మంచు విడియుమా
డ్కి గోపంబేగిన భక్తియుక్తంబైన మనంబుతో సవినయంబుగాఁ గేలుజోడించి
రామదేవునకు నమస్కరించి యిట్లనియె. 136

సీసము—మత్తేభకందగర్భితము.

సీ ♦ నుతిపాత్రి రఘు ♦ వీర రాక్షసజనా ♦ నూనాటవీపావ ♦ కా ♦ నరేంద్ర
వి. గతదోషా నత ♦ వృద్ధిదాయక శుభా ♦ కారా జగన్నాయ ♦ కా ♦ శుభాంగ
ప్రి ♦ నతసన్మానస ♦ రాజదంబుజదివా ♦ నాథా సుచంద్రాన ♦ నా ♦ మహాత్మ
వి. జితమాయాగుణ ♦ విశ్వరూపక ప్రే· ♦ శ్రీమానినీవల్ల ♦ భా ♦ ముకుంద
తే. నతవరద జానకీశ్వర ♦ వితతచరిత, మానివినుత, విశ్వజనక ♦ మాపతిపద
జితసరసిజసం, గతగుణ ♦ శ్రితసురకుజ, వరఖరకరకులజ రామ ♦ భవ్యనామ 137

మ. అకటా; మోసముఁ జెంది నిన్ను మదిలో ♦ నజ్ఞాత్ముఁ డంచెంచకే
వికలజ్ఞానుఁడ నౌటఁ దామసమున ♦ స్వీరాభిమానంబుచేఁ
బ్రకటక్రోధముఁ జెంది రాజనుచు ని ♦ న్నాభావించితి నమ్మందు నీ
వికలంకుండ వటంచుఁ దోఁచె నికరా ♦ మా; భక్తచింతామణీ 138

మ. హరివేగాక నరుండవైన వనిలో ♦ నాతాటకం జంపఁగాఁ
దరమా ? యేనరులైన జంపిరె భళీ ♦ తత్సూనులం జంపిరే
హరి వాటన్ శిలయైన గౌతమిని నీ ♦ యంఘ్రిస్థమౌ ధూళిచే
మరలం గాంతను జేసితీవహహ రా ♦ మా; భక్తచింతామణీ 139

మ. నిను నిందించిన తప్పు సైపు మదిలో ♦ నీరేజపత్రేక్షణా
నిను నీమాయ జయించి కాంచుట కహో ♦ నీరేజభూముఖ్యులౌ
మనులే శక్తులు గారటన్న నిఁక ని ♦ న్నానంగ నాశక్యమే
మనుజాకారగమాసతీశ రఘురా ♦ మా; భక్తచింతామణీ 140

శా. భూతాళీకృతకర్మసూత్రితతులం ♦ బొందొప్పఁ గైకొంచు మా
యాతీతస్థితిఁ జెంది మాయయను వ ♦ స్త్రాంతర్ని గూఢుండవై
భూతాళి న్బవి సూత్రధారునిబలెం ♦ బొల్పార నాడించు వి
ఖ్యాతిం జెందిన బ్రహ్మ మీవెకద రా ♦ మా; భక్తచింతామణీ 141

ఉ. తంతువుచేతఁ జేలమువి ♦ ధంబున మృత్తికచే ఘటాదికం
బంతటిమాడ్కి— మాధవుఁడ ♦ వై చెలువొందెదు నీకతంబునే
యంతజగంబు బుట్టి మరి ♦ యంతముఁ జెందును నీవుమాత్రమే
యంతములేక యుందువు న ♦ రాధిపరూప రమేశ రాఘవా 142

ఉ. అంబుజనేత్ర విశ్వము త్వ ♦ దాకృతిదర్పణమందు నీగతిం
బింబితమైన దందు రిటు ♦ బింబితవిశ్వమునందు నీవు గా
నంబడుచుంటఁ జూడఁగ మ ♦ నంబున విస్మయమౌనుగా దె య
ద్దంబునఁ దోచువస్తువుల ♦ దర్పణ ముందునె జానకీపతీ. 143

సీ. కాలమేఘచ్ఛాయ ♦ గలుగుదేహముతోడ, డంబైనవీరాస ♦ నంబుతోడఁ
జపలాకృతిసమాన ♦ జానకీసతితోడ, జానకిఁ గను కటా ♦ క్షములతోడ
జానువిన్యస్తహ ♦ స్తసరోరుహముతోడ, జ్ఞానముద్రాసమా ♦ కలనతోడ
భక్తపాలనకళా ♦ పటుమానసముతోడ, దరహాసలపనప ♦ ద్మంబుతోడ
తే. నలరు నీపెద్ద సాకుఁ బ్ర ♦ త్యక్ష మగుచు, వరదుఁడవు గమ్ము నీకిదే ♦ వందనమ్ము
సూరినుతనామ రణరంగ ♦ వైరిభీమ, రమ్యగుణసాంద్ర శ్రీరఘు ♦ రామచంద్ర.

చ. అని నుతియించి భార్గవుఁడు ♦ నాజిసుతుంగని రామచంద్ర నీ
ఘనశర మట్లమోఘ మనఁ ♦ గాఁ దగుఁగాని మదంఘ్రియుగ్మముం
గనికర ముంచి త్రుంపకుము ♦ కారణ మొక్కటి గల్గియుండె దా
నిని వచియించెద న్వినుము ♦ నీరజబాంధవతేజ రాఘవా. 145

తే. అఖిలనృపులను హింసింప ♦ నైనయఘము, బాసిపో నొకజన్నంబుఁ ♦ జేసి యపుడు
యజ్ఞదక్షిణకొఱకుఁ గ ♦ శ్యపున కెల్ల, భూమి దానంబుఁ జేసితి ♦ నృపతీంద్ర.

వ. అంతఁ గశ్యపుఁడు నాభూమి నుండవలదన వల్లెయని తదనుమతినిఁ బవలుమాత్రము భూసంచరణాధికారంబు వరంబుగాఁగొని రాత్రికిఁ బ్రత్యహంబును మహేంద్రాద్రి కేగుచుండుఁ గావున నాపాదంబుల హరించిన నే నెట్లేగెదుఁ గాన నాపుణ్యసోపానచయం బీయమోఘాంబకంబుచేఁ గొట్టి నన్ననుగ్రహింపుమని వేఁడుచుండె నంత.

తే. అడుగులను బట్టి సేవింప ♦ నర్హుఁడైన, రామచంద్రునిఁగని భృగు ♦ రాముఁడతని
శక్తి నరయక తిట్టితి ♦ నెన్నరమెఱిఁగి, తుదకుదీనతఁ బ్రతిమాల ♦ దొడఁగెమఱియుం.

చ. మొదటను రామదేవు గని ♦ భూసురుఁడౌ భృగురాముఁ డత్తరి
న్మదినిఁ బరేంగితజ్ఞతను ♦ మాని వివేచనలేక కోపియై
మదమునఁ దిట్టనేల బ్రతి ♦ మాలఁగనేల యనంతరం బహో
ప్రథమదురంతకోపులును ♦ బశ్చిమబుద్ధులుగారె బ్రాహ్మణుల్. 149

వ. ఇటుల వేఁడిన రామచంద్రుఁ డాయంబకంబుచే నాతనిపుణ్యపఙ్క్తి నడఁచియున్నతరి రామునకు నమస్కరించి పరశురాముఁడు మహేంద్రాద్రి కరిగె నంత. 150

సీ. రాముఁ డేగిన దశరథ ♦ రాజు మదినిఁ, గౌతుకంబంది గండంబు ♦ గడచె నార
రామపేరు గిన రాముఁడు ♦ రాము విడచి, పోవుటేది నాదుపూర్వపు ♦ పుణ్యఫలమొ
తే. అనినపిదప. 152

మ. జాఱిపోయిన కైదువుల్గొని ♦ సైనికు లభయయుక్తులై
యోరఘూత్తమ రండు పోదమ ♦ యోధ్యకుం జన నేమ మీ
దారివింకను జాఁగుసేసిన ♦! ధారుణీశ్వరు తుష్టిఁడై
పోఁడుఁ డింకను దారికడ్డము ♦ వచ్చునేమొ నృపాలకా. 152

వ. అనిన దశరథుండును సపరివారుండై పోవుచు మున్నొకపరిచారకునిఁ దమయాగతిం దెలుపఁ బొమ్మికంపిన విని పౌరులు పట్టణంబు సింగారించి సీతారామచంద్రదర్శనాభిలాషులై యెదురు జూచుచున్నతఱి. 153

తే. పురము చెంతనుఁ జేరి యా ♦ నరవరుండు, మంగళారావములతో న ♦ మందగతినిఁ
బుత్రులనుగూడి ముదముమఁ ♦ బురముఁ జేరి, వీధి నడచుచునుండ న ♦ వ్వీటివారు.

వ. ఫలపుష్పనీరాజనాదులు గైకొని కవాటంబుల చెంత నిలిచియున్నతఱి రామాదివరులు సీతాదికాంతలతో నేనుంగుల పైనుండి యరుదెంచుచున్నంత. 155

ఉ. ఆరతు లిచ్చువారు గను ♦ మావళిఁ జల్లెడువారుఁ గానుకల్
గోరిక నిచ్చువారు జయ ♦ ఘోషముఁ జేసెడువారు బాపురే
మారసమానుడయిగు ♦ మానినిఁ బెండిలిఁగూడి వచ్చె నో
హో రఘురాముఁ డెంతసుగు ♦ ణోత్తముఁ డంచనువారుగూడ పురికిఁ. 156

వ. సంతసించుచుండ సానందులై రాజగృహంబులలో వసిష్ఠాదిరితశుభముహూర్తంబునఁ బ్రవేశోత్సవంబుఁ జెంది కౌసల్యాదిమాతల కభివందనంబులు జేసినఁ దజ్జనను లానందబాష్పంబుల నానందమలదేహంబులు దడుపుచు వారలం దీవించి కౌఁగలించి కోడండ్ర నాదరించి యంతిపురంబునకుఁ దోడ్కొనిచని సుఖంబుగానున్నతఱి రామచంద్రునింగని కౌసల్య యానందంబున నిట్లనియె. 157

సీ. కౌశికయజ్ఞంబుఁ ♦ గావంగఁ జని నీవు, వైదేహిఁ బెండ్లాడి ♦ వచ్చినావె
పాషాణమును నిజ ♦ పాదరేణువుచేతఁ, గాంతఁగాఁ జేసితే ♦ కన్నతండ్రి
యెత్తశక్యముగాని ♦ యీశుని చాపంబు, విఱిచితే జనకుండు ♦! వింతఁ జెందఁ!
పరశురాముం డడ్డ ♦ పడినఁ దద్గర్వంబు, భంగంబు జేసితే ♦! పట్టి నీవు

తే. ఎప్పు డీరీతిఁ బెండ్లాడి ♦ యింతితోడ, వందనం బిడ వచ్చునో ♦ మందిరమున.
కంచు వేసుకపడుచుండ ♦ నట్టిమోద, మిప్పుడే కల్గె నాపుణ్య ♦ మేమొ తనయ.

వ. అనిపరమానందంబు జెందియుండెమఱియును. 159

ఉ. రాముఁడు రాజమాత్రుఁడె; వి ♦ రాట్పురుషుండు యోగిపుంగవుల్
నీమముతో ఘనంబులను ♦ నిల్పుచుఁ దారకమంత్ర మెప్పుడుం
బ్రేమఁ బఠించుచుండుటను ♦ వీతమ[illegible]ఁ జెంది శ్రీరఘు
స్వామిపదాబ్జభక్తిఁ గొని ♦ సమ్మద మందుచు నుందు రెప్పుడున్. 160

తే. రాజటంచును బ్రీతిచే ♦ రాజ్యజనులు, పుండరీకాక్షుఁ డని భక్తి ♦ మునిగణంబు
బ్రహ్మ మంచునుయోగులు ♦ బ్రణుతిఁ జేతు,రహహ శ్రీరాముఁడందర ♦ వల్లె బ్రోచె

తే. రామరామ యటంచను ♦ రాగ మొంది, యెల్లవారలు నుడువుదు ♦ రెల్ల యెడల
నతనిచరితంబె వర్ణింతు ♦ రహహ దాన, నవనియెల్లను రామమ ♦ యంబె యయ్యె.

ఉ. ఇప్పటివారు రాము నెద ♦ నెంచిన రామచరిత్ర భక్తితోఁ
జెప్పిన వారికా ముదమె ♦ చెప్పఁ గలే మదియింత యంచహో
యప్పుడు రాముఁ గాంచుచునె ♦ యాతనిమంత్రము నుచ్చరించు వో
నప్పటివారి కబ్బు ముద ♦ మయ్యది యెంతయొ చెప్ప శక్యమే.? 161

వ. అతుల నందరికి నయనానందుండై కువలయానందుండై సీతానందకందళితహృదయా
రవిందేందిందిరుండై కౌసల్యానందనుండు సర్వలోకశరణ్యుండై భక్తకల్పారణ్యుండై.
నిత్యనిరతిశయవైభవంబు లనుభవించుచు సుఖంబుగానుండె నని చెప్పఁబడిన యీశ్రీరా
మచంద్రవిలాసంబను మహాప్రబంధంబు. 162

మ. ఘనమై కీర్తిదమై సమస్తజనతా ♦ ఘధ్వాంతరవ్యాభమై
వినువాని న్వినుపింపుమన్ననరుని ♦ న్విన్పింపువానిం గృతా
ర్థునిగాఁ జేయుచు విష్ణుపాదకమలో ♦ ద్భూతాపగారీతి నా
వనరుడ్బాంధవచంద్రతారకమునై ♦ వర్ధిల్లుఁగా కీభువిన్. 163

చ. ఖితమతి తాను రాఘవున ♦ మేయచరిత్ర రసాన్వితంబుగా
గృతి నొనరింపలేదనుచుఁ ♦ గేళి యొనర్పక సత్కవీశ్వరుల్
కృతబహుమన్నమస్కృతుల ♦ నెల్ల గ్రహించి గుణజ్ఞతామతిన్
హితమిది రామగాథ యని ♦ యేనియు దీనిఁ బఠింతు రిగావుతన్, 164

మాలిని.

భవభయతతిభంగా • భక్తచిత్తాబ్జభృంగా
దివిషద[illegible]గంగా • దీప్యమానోత్తమాంగా
ధవళవృషతు[illegible]గా • దగ్ధమీనధ్వజాంగా
శివ[illegible]లగ్నవిషంగా • శ్రీభ[illegible]నీశలింగా. 165

స్రగ్విణి.

[illegible] • నాకభూపోపదా
భోగభాగ్యప్రదా • ముక్తిసంపత్ప్రదా
[illegible] • స్వప్న[illegible]దర్శితా
శ్రీ[illegible] • శ్రీభవానీశ్వరా. 166

భుజంగప్రయాతము.

[illegible] • విలోలాత్మమాలా
[illegible] • [illegible]
[illegible]భోగరత్న • స్తమోరూపభావా
పరం శాంతభావా • భవానీశదేవా. 167

గద్య

ఇది శ్రీ[illegible]కవితావిశేషశ్రీమద్గుండుస్వా
[illegible]రామస్వామిబుధేంద్రసూనుసుబ్బమాంబాగర్భశు
క్తిముక్తాఫలాశ్వలాయనసూత్రగార్గ్యగోత్రోద్భవలక్ష్మణా
హ్వయవిరచితశ్రీరామచంద్రవిలాసమహాప్రబంధంబు
నందుసర్వంబును బంచమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీపరమేశ్వరార్పణమస్తు.

తే. శాలివాహనశకసంఖ్య • శరగుణవసు
ధరలఁదగఁబ్రమాదీచవ • త్సరపుమాఘ
మాసమునఁనీప్రబంధంబు • మాన్యులలర
శ్రీశివార్పణముగఁబ్రచు • రింపఁబడియె.



శ్రీమదుభయభాషావిద్వత్కవీంద్రులారా !

నేను కవిత్వము నేర్చినపిదప ప్రబంధరచన కిదియే మొదలగుటఁ దీనిలో ప్రమాదము లనేకములుగా నుండవచ్చు ననుటకు సందియంబులేదు సాధ్యమైనంతవఱకు దిద్దితి నదియుంగాక నచ్చటచ్చట నఱసున్నలు శకటరేఫలు యుక్తస్థలములం దుండక తారుమారుగా నుండియుండును వానిని దీనిరెండవకూర్పునందు సవరింపఁ గలవాఁడనై యిప్పటికి వానిని సరిగా జదివికొనుభారము మీయందే యుంచి విరమించితి నదియుంగాక పురాతనమహాకవిప్రబంధాధారముగా నచ్చటచ్చట నఖండయతు లుంచఁబడినవి. నేను శుద్ధపత్రికయందుఁ గనఁబఱచి దిద్దినవిగాక మఱియు నెక్కడేనిఁ బ్రమాదంబునఁ దప్పు లుండవచ్చును వానిని గుణజ్ఞశ్రీమతులరై మీరలు నాకుం దెలిపితిరేని రెండవకూర్పున సవరింపఁ గలనని మిమ్ముఁ బ్రార్థించుచున్నాఁడను.

ఇట్లు,

ఉభయభాషావిద్వత్కవివిధేయుఁడు,

గుండు లక్ష్మణశాస్త్రి,

వేళంగి.

శ్రీరామచంద్రవిలాసము.

([illegible])

(5 ఆశ్వాసములుగలది)

నాచే రచింపబడినది.

వెల రు 0-12-0.

ఉషాపరిణయము.

(సంస్కృతనాటకము)

(7 అంకములుగలది)

ఇది మాతండ్రిగారగు బ్ర॥ రామస్వామిశాస్త్రి[illegible] [illegible]చేసినది. దీనిసారస్యము [illegible]. వెల రు 0-[illegible]-0.

ఈగ్రంథములు వలయువారు కాకినాడ [illegible] గారికిగాని యీక్రిందిపేరుగలవారికిగాని వ్రాసి[illegible] వి. పి. [illegible] ను. పోస్టుఖర్చు కొనువారే భరింపవలెను.

ఇట్లు,
[illegible] లక్ష్మణశాస్త్రి,
[illegible]
[illegible],
[illegible].

కీచకవధ.

ఇది 7 అంకముల నాటకము మిక్కిలి సరసమైనది [illegible]

వెల రు 0-10-0

గ్రంథకర్త [illegible] కృష్ణమూర్తి [illegible]

కాకినాడ.

అని కావలసినవారు దరఖాస్తు చేసుకొ[illegible]